తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-2-2019 శనివారం సంపుటి : 25 సంచిక : 2 పేజీలు :16 వెల : 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


శుక్రవారం బడ్జెట్ పత్రాలతో పార్లమెంటుకు వస్తున్న రైల్వే, ఫైనాన్స్ మంత్రి పీయూష్ గోయెల్

ఎన్నికల వేళ.. వరాలే వరాలు

జై కిసాన్ మంత్రం పఠించిన ఎన్‌డిఎ

రైతులకు సాలీనా రూ. 6 వేలు

రూ.10లక్షల కోట్ల ఆర్థిక శక్తిగా భారత్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1: శరవేగంగా అభివృద్ధిచెందుతున్న భారత్ రానున్న ఎనిమిదేళ్లలో పదిలక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారుతున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి పియూష్‌గోయల్ వెల్లడించారు. పార్లమెంటులో గురువారం తన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన గోయల్ తన బడ్జెట్‌ప్రసంగంలో రానున్న ఐదేళ్లలో 5లక్షలకోట్ల డాలర్లకు చేరుతున్నదని, ఎనిమిదేళ్లలో 10లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థకు చేరడం ఖాయ మన్నారు. గడచిన ఐదేళ్లలో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వ ≫2



ఉద్యోగులకు ఊరట

ఆదాయంపన్ను మినహాయింపు పరిమితి రూ. 5 లక్షలకు పెంపు

టిడిఎస్ మినహాయింపు రూ.40 వేల నుంచి 50 వేలకు పెంపు

పిఎఫ్‌లో పెట్టుబడులు పెట్టేవారికి పలు ప్రోత్సాహకాలు

ఓటాన్ బడ్జెట్‌లోని కీలకాంశాలు

రైల్వే	-	రూ. 64,587 కోట్లు
రక్షణ రంగం	-	రూ.3,05,296కోట్లు
పెన్షన్లు	-	రూ.1,74,300కోట్లు
ప్రధాన సబ్సిడీలు	-	రూ.2,96,684కోట్లు
వ్యవసాయం, అనుబంధ రంగాలు	-	రూ.1,49,981 కోట్లు
వాణిజ్యం, పరిశ్రమలు	-	రూ.27,600 కోట్లు
ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి	-	రూ.3,000కోట్లు
విద్య	-	రూ.93,848 కోట్లు
ఇంధన రంగం	-	రూ.44,101 కోట్లు
విదేశీ వ్యవహారాలు	-	రూ.16,062 కోట్లు
ఆర్థికశాఖ	-	రూ.19,812 కోట్లు
ఆరోగ్య రంగం	-	రూ.63,538 కోట్లు
హోంశాఖ	-	రూ.1,03,927 కోట్లు
ఐటి, టెలికాం	-	రూ.21,549 కోట్లు
గ్రామీణాభివృద్ధి	-	రూ.1,38,962 కోట్లు
సాంఘిక సంక్షేమం	-	రూ.49,337 కోట్లు
రవాణా వ్యవస్థ	-	రూ.1,56,187 కోట్లు
పట్టణాభివృద్ధి	-	రూ.48,032 కోట్లు
ఇతర రంగాలు	-	రూ.75,822 కోట్లు

జనరంజక పద్దు

మొత్తం కేటాయింపులు రూ. 27.84 లక్షల కోట్లు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, న్యూఢిల్లీ,ఫిబ్రవరి1: నూతన ఆర్థిక సంవత్సరంలో కేంద్రం మొత్తం 27 లక్షల 84 వేల కోట్ల వ్యయంతో నూతన బడ్జెట్ ప్రతిపాదనలను శుక్రవారం ఆర్థిక మంత్రి(ఇన్‌చార్జ్) ప్రియూష్ గోయల్ లోక్‌సభకు సమర్పించారు. ఇది గత ఆర్థిక సంవత్సరం సవరించిన అంచనాలు 24 లక్షల 57 వేల కోట్ల రూపాయల కంటే 13.30 శాతం అధికం. నూతన బడ్జెట్‌లో కేవలం మూడు లక్షల 36 వేల కోట్ల రూపాయలు మాత్రమే పెట్టుబడి వ్యయంగా ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. కాగా కేంద్ర ప్రాయోజిత పథకాలకు మూడు లక్షల నాలుగు వేల కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. పీయూష్ తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆర్థిక మంత్రి ఆరుణ్ జైట్లీ అనారోగ్యం కారణంగా అమెరికాలో ఉండటంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జ్ మంత్రిగా పీయూష్ గోయల్ వ్యవహరిస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి ఇది ఆరో బడ్జెట్. ముందుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ త్వరగాకోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలు తమకు పూర్తి మెజారిటీ ఇచ్చారన్నారు. భారత్ ఇమేజ్ పెరిగిందని, భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడిలో పడిందని అన్నారు.గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను వెల్లడిస్తూనే వరుసగా వరాల జల్లులను కురిపించారు. ప్రతి ఒక్కరికీ టాయిలెట్లతో కూడిన గృహ వసతి కల్పించడమే ధ్యేయమని గోయల్ స్పష్టం చేశారు. ఎన్డీయే హయాంలో ఈ స్థాయిలో నజరానాలెప్పుడూ అందించలేదనే చెప్పాలి. అన్ని అస్త్రాలను ఎన్నికలకోసమే అపి ఒక్కసారిగా ప్రయోగించారా అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం సాగింది. ముఖ్యంగా రైతులకు బలమైన ఊరట, వేతన జీవికి పన్ను మినహాయింపులు భారీగా **లభించాయి. ఈ వివరాలన్నీ సంక్షిప్తంగా...**

- ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ కింద 5 ఎకరాల లోపు రైతులకు ఏటా రూ.6000 చెల్లిస్తారు. దీనిని రూ.2000 చొప్పున మూడు విడతలుగా అందిస్తారు. ఈ మొత్త ం నేరుగా బ్యాంక్ ఖాతాల్లో పడుతుంది. మొత్తం 12 కోట్ల మంది చిన్న రైతులు దీని నుంచి లబ్ది పొందుతారని అంచనా. దీనికోసం మొత్తం రూ.75వేల కోట్ల్లను కేటాయించారు.
- ఆదాయ పన్ను పరిమితి రూ.5లక్షలకు పెంపు. ఈ రూ.6.5 లక్షల వరకు ఉదాయం ఉండి ప్రావిడెంట్ ఫండ్,ప్రతిపాదిత పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టేవారు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.2లక్షల వరకు గృహరుణాలు, ఆరోగ్య బీమా, జాతీయ పింఛను పథకానికి చెల్లించే వారికి మినహాయింపు లభించనుంది. దీంతో మూడుకోట్ల మంది ప్రజలకు రూ.18,500 కోట్ల మేరకు లబ్ది ≫2



ఇది ట్రైలరే.. అసలు సినిమా ముందుంది..

\- ప్రధాని మోడీ 2లో

స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వన్యమృగాల వేటగాళ్లు

రెండు నాటు తుపాకులు, ఏడు జతల జింక కొమ్ములు, వేటకు ఉపయోగించే సామాగ్రి స్వాధీనం


వేటకు ఉపయోగించిన ఇనుప వల, గొడ్డళ్లు తదితర వస్తువులను పరిశీలిస్తున్న ఎస్పీ అన్నపూర్ణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా అటవీ ప్రాంతంలో వేటకు గురౌతున్న వన్యప్రాణుల అంతకుల ఆచూకీ శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక సోదాల్లో పట్టుబడ్డాని జిల్లా ఎస్పీ అన్నపూర్ణ, ఫారెస్టు అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. వికారాబాద్ జిల్లా యాలాల మండలం సంగాయ్‌పల్లి తండా, భాణాపూర్ తండాల్లో ఎస్పీ అన్నపూర్ణ ఆధ్వర్యంలో డిఎస్పీలు రామచంద్రుడు, ధారూర్ రేంజ్ ఆఫీసర్ వెంకటయ్య, సిఐలు ఉపేందర్, ప్రతాపలింగం, ఐదుగురు ఎస్ఐలు, ఇద్దరు ఎఎస్ఐలు, నలుగురు హెడ్‌కాన్సిస్టేబుళ్లు, అటవీశాఖ సెక్షన్ అధికారులు రాజేందర్‌రెడ్డి, ఎమ్‌డి మోహినోద్దీన్, తాజోద్దీన్, సురేష్, సురేందర్‌రెడ్డితోపాటు పది మంది అటవీ శాఖ సిబ్బంది, 40 మంది పోలీసు సిబ్బంది ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్నారు. అధికారులు జరిపిన తనిఖీల్లో సంగాయ్‌పల్లి తండాకు చెందిన శ్రీనివాస్ నాయక్, మిట్టు నాయక్‌ల ఇళ్లను సోదాలు చేయగా ఏడు జతల జింక కొమ్ములు, వేటకు ఉపయోగించే నైలాన్ వలలు, ఉనుప ఉచ్చులు, 4 టార్చ్‌లైట్లు, రెండు నాటు తుపాకులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై యాలాల పోలీసుస్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తును ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. 2లో



రైతుబంధు అనుకరణను మించిన ప్రశంస లేదు: కెటిఆర్


హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: అనుకరణను మించిన ప్రశంస మరొకటి లేదని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు బంధు స్ఫూర్తితో ఎన్డీఎ ప్రభుత్వం ఈ పథకం పేరుమార్చి బడ్జెట్‌లో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన 2లో

రైల్వేకు రూ.64,587 కోట్లు

- ఛార్జీల పెరుగుదల లేదు
- భద్రతకు పెద్ద పీట
- లెవెల్ క్రాసింగ్‌ల వద్ద కాపలా పెంపు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్‌లో 2018-2019 ఏడాదికిగాను రైల్వేకు 64,587 కోట్ల రూపాయలను కేటాయింపు జరిగింది. రైల్వే బడ్జెట్‌ను కేంద్ర బడ్జెట్‌లో కలిపాక తొలిసారిగా ఇంత భారీస్థాయిలో కేటాయింపులు జరగడం గమనార్హం. ఈ బడ్జెట్‌లో ఛార్జీల పెరుగుదల లేకపోగా, లెవల్ క్రాసింగుల వద్ద కాపలాను మరింత పెంచేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా వెల్లడించారు. రైల్వేలో భద్రతకు మరింత పెద్దపీట వేస్తామని, ఇందుకోసం తగినన్ని నిధులను మంజూరుచేస్తామని, ఇదే సమయంలో బ్రాడ్‌గేజ్ లైన్లవద్ద కాపలా లేని లెవల్ క్రాసింగుల వద్ద కాపలా ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. లెవెల్ క్రాసింగుల వద్ద ప్రమాదాల నివారణకు మరిన్ని కఠినచర్యలు తీసుకుంటామని గోయల్ తెలిపారు. భారత రైల్వే చరిత్రలో తొలిసారిగా ప్రవేశపెట్టిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సెమీ హైస్పీడ్‌తో పయనించనుందని, ఇందులో ప్రయాణించే ప్రయాణీకులకు అధునాతన సౌకర్యాలతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని గోయల్ తెలిపారు. మేక్ ఇండియాలో భాగంగా రైల్వేలో భారీగా ఉద్యోగాలను 2లో



రిలయన్స్‌పేరిట కుచ్చుటోపీ

వరంగల్ కేంద్రంగా కోట్లాది రూపాయల అక్రమ దందా

వరంగల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రముఖ రిలయన్స్ సెక్యూరిటీ సంస్థ పేరిట కోట్లాది రూపాయలను కుచ్చుటోపీ పెట్టిన అవినీతి భాగోతమిది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా విలాసవంతమైన భవనం సాక్షిగా కోట్లాది రూపాయల అక్రమ దందాకు తెరలేచి పట్టుమని పది నెలలు కాలేదు. ఆ సంస్థ అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూపు రిలయన్స్ క్యాపిటల్ కంపెనీకి అనుబంధంగా ఏర్పాటైందని చెప్పుకుంటూ కోట్లాది రూపాయలు వసూలుచేశారు. ఇలా సంస్థ ఎమ్‌డి.అరుణ్‌కుమార్ నేతృత్వంలో రిలయన్స్ సెక్యురిటీస్ లిమిటెడ్ చేపట్టిన అవినీతి అక్రమ లావాదేవీల్లో రూ. లక్ష డిపాజిట్ చేస్తే.. నెలకు రూ.15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ సంస్థ నిర్వహణకోసం ఓరుగల్లులోని ప్రముఖ విద్యాసంస్థల్లో క్యాంపస్ సెలక్షన్స్‌ను నిర్వహించి మరీ.. ఉద్యోగులను నియమించుకున్నారు. పెట్టుబడి అందిన వెంటనే బాండుపత్రాలతో రశీదులు అందజేసిన సంస్థ నెలకు 15 శాతం 2లో

అనుకరణను మించిన ప్రశంస లేదు



≫ తెలిపారు. సిఎం కేసిఆర్ మానస పత్రికలైన రైతుబంధుతో దేశప్రజలకు సాయం అందనుండటం హర్షణీయమన్నారు. అయితే తెలంగాణలో తమ ప్రభుత్వం ఏదాదికి ఎకరానికి రైతుకు రూ. 10 వేలు పంట పెట్టుబడి సాయం అందిస్తుండగా.. కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో కేవలం 6 వేల రూపాయలే కావడం సరైందికాదని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

కెసిఆర్ రైతుబంధును కేంద్రం కాపీకొట్టింది: కవిత

తెలంగాణ సిఎం కెసిఆర్ చేపట్టిన రైతుబంధు పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కాపీకొట్టిందని టిఆర్ఎస్ ఎంపీ కవిత ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్‌పై శుక్రవారం ఆమె ట్విట్టర్ ద్వారా స్పందించారు. కేసిఆర్ రైతు బంధు స్కీమ్‌నే కేంద్రం కాపీ కొట్టిందిన కానీ..అది సరిగా లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరాకు రెండు దఫాలుగా 5 వేలు ఇస్తోందని, కానీ కేంద్ర ప్రభుత్వం తమ పథకంలో 2 హెక్టార్లలోపు (5 ఎకరాలు) ఉన్న ప్రతి రైతుకు ఏడాదికి రూ.6 వేలు ఆర్థిక సాయం ప్రకటించినట్లు ఆమె చెప్పారు.మోడీ రైతు బంధును మరింత రిఫైన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయినా ఈ పథకాన్ని స్వాగతిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. 33% మహిళల రిజర్వేషన్ అంశాన్ని తమ బడ్జెట్‌లో వెల్లడించలేదన్నారు. ఖచ్చితంగా ఇది ఎలక్షన్ బడ్జెట్ అని ఆమె పేర్కొన్నారు వేతన జీవులకు పన్ను మినహాయింపులు కల్పించారని కవిత తెలిపారు.

ఓట్లకోసం ప్రవేశపెట్టిన బడ్జెట్: ఎంపి వినోద్‌కుమార్

శుక్రవారం కేంద్రం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్..ఓట్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లా ఉందని టిఆర్ఎస్ ఎంపీ వినోద్‌కుమార్ ఆరోపించారు. ఐదేళ్లకు ఎన్నికైన ప్రభుత్వం..ఐదు సాధారణ బడ్జెట్‌లు ప్రవేశపెట్టిందని, ఇప్పుడు మూడు మాసాల కోసం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. అయితే ఇది ఓటాన్ బడ్జెట్‌లా కాకుండా సాధారణ బడ్జెట్‌లా ఉందని..ఓటాన్ బడ్జెట్ పరిమితిని అతిక్రమించి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టారని ఆయన దుయ్యబట్టారు. ఇది ఎన్నికల ప్రసంగంలా ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. రైతుబంధును కాపీ కొట్టినందుకు సంతోషంగా ఉందన్నారు. కానీ ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తే రైతు సంతోషిస్తాడన్నారు. మోడీ రైతుబంధు కంటే తెలంగాణ రైతుబంధే మెరుగైందన్నారు. ఈపథకాన్ని అమలు చేసే సమయానికి ఎన్నికల కోడ్ వస్తుంది కాబట్టి..ఈపథకం అమలు చేయడం సాధ్యం కాదని వినోద్ స్పష్టం చేశారు.

ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది! ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్ పార్మలోంటులో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన వెంటనే ప్రధాని నరేం ద్ర మోడీ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. తాత్కా లిక బడ్జెట్ కేవలం ట్రైలర్ మాత్రమేనని, పూర్తి సినిమా ముందున్నదని పేర్కొన్నారు. ఎన్నికల తర్వా త భారత్ ప్రగతిని అభివృద్ధి దిశగా మరింత దూసు కునిపోయేవిధంగా బడ్జెట్ ఉంటుందని పేర్కొన్నారు. మధ్యతరగతినుంచి కార్మికులు, వ్యవసాయదారుల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. అలాగే చిన్న వ్యాపారులు, ఎంఎస్ఎంఇ రంగం అభివృద్ధికి అవసరమైన కార్యాచరణను తక్షణమే ప్రవేశపెట్టాలని నిర్ణయించి తాత్కాలిక బడ్జెట్ రూపకల్పన జరిగిం దన్నారు. నవీనభారతావని మరింత అభివృద్ధికి వీలైన బడ్జెట్ ఇది అని ఆయన పేర్కొన్నారు. తాత్కాలిక బడ్జెట్‌లో ప్రతి ఒక్కరంగానికి భద్రత చేకూర్చేవిధంగా కేటాయింపులున్నా యన్నారు. మధ్యగరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా పన్నులు చెల్లిస్తున్నారని, దేశంలో అభివృద్ధి పథకాలన్నీ నిరుపేదల సంక్షేమం కోసమే రూపకల్పన చేసారని అన్నారు. పన్నులవిధానంనుంచి మినహాయింపులు పెంచామని, వ్యక్తిగత ఆదాయపు సపన్ను పరిమితి రూ.5లక్షలకు పెంచి ఎంతో ఊరట నిచ్చామని మోడీ పేర్కొన్నారు. రైతులపరంగా మాట్లా డుతూ అనేకపథకాలను రూపకల్పన చేసామన్నారు. 2-3కోట్లమంది రైతులకు లబ్దిచేకూర ఎతుందని వెల్లడించారు. ఇపుడుప్రవేశపెట్టిన పిఎం కిసాన్‌సమ్మాన్‌నిధి స్కీం సుమారు 12కోట్ల మంది రైతులకు మేలుచేకూరుస్తుందని అన్నారు. ఐదెకరాలలోపు ఉన్న రైతులు మొత్తం లబ్దిపొందుతారన్నారు. సాలీనా ఆరువేల రూపాయలు వారి ఖాతాల్లోనికే నేరుగా జమ అవుతుందని వెల్లడించారు. వ్యవసాయ కూలీలకు సైతం 100 రోజుల ఉపాధి కల్పించేందుకువీలుగా గ్రామీణాభివృద్ధిరంగానికి 60వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ట్రైలర్ మాత్రమే ఈ తాత్కాలిక బడ్జెట్‌అని పూర్తిస్థాయి బడ్జెట్ నవభారత్‌నిర్మాణానికి అవసరమైన కేటాయింపులతో మేనెల తర్వాత మళ్లీ ఎన్‌డిఎప్రభుత్వం ప్రవేశపెడుతుందని వెల్లడించారు.

ఆర్థిక శక్తిగా భారత్

≫ ర్యంలోని ప్రభుత్వం భావితరం నిర్మాణాత్మక సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా ఒక్కసారిగా అభివృద్ధిర్యాలీ జరిగిందన్నారు. గడచిన ఐదేళ్లలో భారత్‌ను ప్రపంచ దేశాలన్నీ పెట్టుబడుల గమ్యస్థానంగా గుర్తించాయని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు నేడు భారత్ కీలకంగా మారిందని పేర్కొన్నారు. స్థూల ఆర్థికవ్యవస్థలో స్థిరత్వానికి చోటు లభించిందని జిడిపి వృద్ధిధకూడా గడచిన ఐదేళ్లలో ఎన్నడూలేనివిధంగాపెరిగిందని గతలో పాలించిన ప్రభుత్వాలు ఈ స్థాయి వృద్ధిని సాధించలేకపోయాయయన్నారు.11వఆర్థికవ్యవస్థఉన్న దేశంగా 2013-14లో నమోదయితే ఇపుడు ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా నిలిచిందని, భారత్‌లో బిజినెస్ సానుకూలతపెరిగిందని ప్రపంచదేశాలసూచీలో స్పష్టమైందని అన్నారు.ఆర్థికలోటును జిడిపిలో 3.4శాతానికి తెస్తామని అన్నారు. ప్రధాని కిసాన్ సమృద్ధి నిధిద్వారా పేదరైతులకు రు.6వేలు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. అసంఘటితరంగ కార్మికులకురూ.3వేల నెలసరి పింఛన్ అందుతుందని, 60ఏళ్లు వచ్చేసరికి వారికి మెగా పింఛన్‌స్కీం అమలుచేస్తామన్నారు. ఐదులక్షలవరకూ ఆదాయపు పన్నులేనేలేదని వెల్లడించిన పియూష్‌గోయల్ ప్రామాణిక తగ్గింపును 40 నుంచి 50వేలకు పెంచామన్నారు. కరెంటుఖాతాలోటు ప్రస్తుతం జిడిపిలో 2.5శాతంగా ఉందని వెల్లడించారు. ఐదెకరాలరైతులకు పిఎం కిసాన్ స్కీం వెలువడుతుందన్నారు. మొత్తం 12కోట్లమంది సన చిన్నకారు రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. దివాలా కోడ్ కింద ఇప్పటివరకూ రానిబాకీలను మూడులక్షలకోట్లకుపైబడి వసూలుచేయగలిగామని ఇదొక ఆర్థికప్రగతికి నిదర్శనమన్నారు. జాతీయంచేసిన మూడు బ్యాంకులను ఈసారి ఆర్‌బిఐ నిర్దేశించిన తక్షణ సర్దుబాటు కార్యాచరణ(పిసిఎ)నుంచి మినహాయిస్తున్నట్లు గోయల్ పేర్కొన్నారు.3 వాయిదాల్లో రెండువేలచొప్పున ఐదెకరాల రైతులకు ఈ మొత్తం అందుతుందన్నారు. ఇందుకోసం 2020 ఆర్థికసంవత్సరానికిగాను 75 వేల కోట్లు కేటాయించామని, డిసెంబరునుంచే అమలుచేసేలక్ష్యంతో 20వేల కోట్లు అదనంగా చేర్చినట్లు తెలిపారు. గోసంరక్షణకోసం రూ.750 కోట్లుకేటాయించామన్నారు. రైతులందరికీ 2-5శాతం వడ్డీరాయితీని అమలుచేస్తామని పేర్కొన్నారు. పిపిఎఫ్‌లలో పొదుపుచేసేవారికి పన్నురాయితీ, ఉద్యోగులకు పెట్టు బడుల్లో పొదుపుచేసేవారికి 6.5 లక్షలవరకూ ఆదాయపరిమితిమినహాయింపును తెస్తున్నామని అన్నారు. మెడిక్లయిమ్‌పాలసీపై 25వేలవరకూ ప్రీమియంపై పన్నురాయితీ కల్పించినట్లు వెల్లడించారు. ఎన్‌పిఎస్‌లో 50వేలు పెట్టుబడులుపెట్టే వారికి రాయితీలు పెంచారు. రూ. 4.75 లక్షలవరకూపెట్టుబడులపై వడ్డీరాయితీ ఉంటుంది. దీన్నింట్టిచూస్తే 9.75 లక్షలు సంపాదించుకుంటున్నా ఎలాంటి పన్నులు చెల్లించే అవసరం లేదని అన్నారు. రెండో ఇంటిని కొనుగోలుచేసినా పన్ను ప్రయోజనాలన్ని కల్పించామన్నారు.

జనరంజక పద్దు

పెరుగుతుంది.

- ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యూటీ మొత్తాన్ని రూ.10లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంపు.
- రూ.40వేల నుంచి రూ.50వేలకు స్టాండర్డ్ డిడక్షన్ పెంపు
- రెండో గృహానికి కూడా అద్దె చెల్లించే వారికి ఆ మేరకు ఆదాయ పన్ను మినహాయింపు
- పోస్టాఫీస్ పొదుపు పథకాలపై వచ్చే వడ్డీపై టిడిఎస్ రూ.10 వేల నుంచి రూ.40వేలకు పెంపు.
- ఇంటి అద్దెలపై టిడిఎస్ రూ.1.80 లక్షల నుంచి రూ.2లక్షలకు పెంపు
- ఆదాయ పన్ను చట్టం సెక్షన్ 54 కింద రెండు ఇళ్లపై పెట్టుబడులు పెట్టవచ్చు. దీనికి సంబంధించి రూ.2 కోట్లు వరకు మూలధన లబ్ది(కేపిటల్స్ గేయిన్ స్) నుంచి మినహాయింపు.జీవిత కాలంలో ఇది ఒక్కసారి మాత్రమే వర్తిస్తుంది. అలాగే పేదలకు ఇళ్ల పథకం కింద 2020లోపు రిజిస్టర్ చేసుకొన్న గృహ ప్రాజెక్టులకు ఆదాయ పన్ను మినహాయింపు.
- పన్ను చెల్లింపుదారులు,పన్ను అధికారులకు మధ్య ఎటువంటి సంబంధం లేకుండా చేస్తామని పీయూష్ గోయల్ చెప్పారు. పన్ను వ్యవస్థను పూర్తిగా కంపూ ్యటరీకరిస్తాం అని వెల్లడించారు.
- ఎస్సీ,ఎస్టీ సంక్షేమ నిధిని రూ.62,574 కోట్ల నుంచి రూ.76,800 కోట్లకు పెంచారు. కేటాయింపుల్లో 35శాతానికి పైగా పెంపు.
- రాష్ట్రీయ గోకుల్ మిషన్‌కు రూ.750 కోట్ల కేటాయింపు, దీంతో పాటు పాడిపరిశ్రమ,మత్స్య పరిశ్రమకు చెందిన రైతులు తీసు కొన్న కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలపై 2శాతం వడ్డీ రాయితీ.
- ప్రకృతి విపత్తులకు గురైన ప్రాంతాల్లోని రైతులు తీసుకొన్న రుణాలపై 2శాతం వడ్డీ రాయితీ. దీంతో పాటు సకాలంలో చెల్లింపు చేసిన వారికి 3శాతం వడ్డీ రాయితీ.
- ప్రధాన మంత్రి శ్రమ్ యోజన కింద నెలకు రూ.3000 పింఛను చెల్లిస్తారు. 60 ఏళ్లు నిండిన వారందరికీ ఈ ఫించన్ చెల్లిస్తారు. దీనికోసం సంఘటిత రంగ కార్మికులు నెలకు రూ.100 చెల్లించాలి. ఈ పథకం కింద ఐదేళ్లలో 10 కోట్ల మంది లబ్ది పొందే అవకాశం ఉంది. 18 ఏళ్లు దాటిన వారు నెలకు రూ.55,39 ఏళ్లు దాటిన వారు నెలకు రూ.100 చెలి ్లస్తే ప్రభుత్వం మొత్తంలో పెన్షన్ ఫండ్‌కు జమ చేస్తుంది.
- సైనిక దళాల వేతనాల పెంపు, వన్ ర్యాంక్ వన్ పింఛన్‌కు రూ.35,000 కోట్ల కేటాయింపు
- నీతి అయోగ్ గుర్తించిన తొమ్మిది విభాగాల్లో కృతిమ మేధకు సంబంధించిన పోర్టళ్ల అభివృద్ధి.
- మారుమూల ప్రాంతాల్లో పక్కా రోడ్ల నిర్మాణానికి రూ.19,000 కోట్లు.
- హైడ్రో కార్బన్ల దిగుమతులు తగ్గించుకోవడానికి చర్యలు.దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన సిఫార్సుల అమలుకు ప్రయ త్నాలు.
- ఈశాన్య భారత దేశానికి కేటాయింపులు రూ.58,166 కోట్ల కు పెంపు. గత ఏడాదితో పోలిస్తే ఇది 21శాతం అదనం.
- భారతీయ సినీ నిర్మాణ సంస్థలకు సింగిల్ విండో క్లియరెన్స్. ఇది ఇప్పటి వరకు విదేశీ సంస్థలకు మాత్రమే ఉంది. సినీ పైరసీ అరికట్టడానికి సినిమాటోగ్రఫీ చట్టం.
- రూ.5కోట్ల కంటే తక్కువ టర్నోవర్ ఉన్న వారు మూడు నెలలకోసారి జిఎస్టీ రిటర్నులు దాఖలు చేయవచ్చు.
- వచ్చే ఐదేళ్లలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వచ్చే ఎనిమిదేళ్లలో 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుంది.

రక్షణ రంగానికి రూ.3లక్షల కోట్లు

'మన సైనికులే మనకు గర్వకారణం. దేశ రక్షణలో వారి త్యాగాలు చిరస్మరణీయులు' అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. శుక్రవారం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.3లక్షల కోట్లు కేటాయించారు. దీంతో పాటు అదనపు నిధులు కూడా అందిస్తామని గోయల్ వెల్లడించారు. 40 ఏళ్ల పాటు పెండింగ్‌లో ఉన్న వన్ ర్యాంక్ వన్ పెన్షన్‌ను తమ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే రూ.35వేల కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.

గోకుల్ మిషన్‌కు రూ.750 కోట్లు

గోకుల్ మిషన్ కోసం రూ.750 కోట్లు కేటాయిస్తున్నాం. గో ఉత్పాదత పెంచడానికి రాష్ట్రీయ కామ్‌ధేన్ అయోగ్ ఏర్పాటు.

రైల్వేకు రూ.64.500 కోట్లు

భారతీయ రైల్వేలకు రూ.64,500 కోట్లు కేటాయిస్తున్నాం. బ్రాడ్‌గేజ్‌లో కాపలా లేని లెవల్ క్రాసింగ్‌లను తొలగించాం.

క్రీడా పద్దుపై కనికరం

కేంద్ర ప్రభుత్వం ఈసారి క్రీడా పద్దుపై కాస్త కనికరం చూపించింది. 2019-20కిగాను రూ.214-20 కోట్లను అదనంగా కేటాయించింది. క్రీడాకారులకు ప్రోత్సాహకాలను పెంచింది. కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో క్రీడలకు రూ.2216.92 కోట్లు కేటాయించారు. గతేడాది ఇది రూ.2002.72 కోట్లు కావడం గమనార్హం. దీనివల్ల భారత క్రీడా ప్రాధికార కేంద్రాలు(సాయ్),జాతీయ క్రీడా అభివృద్ధి నిధి(ఎన్ఎస్‌డీఎఫ్)కి కేటాయింపులు పెరిగాయి. దీంతో ఈ పద్దు రూ.395 కోట్ల నుంచి రూ.450 కోట్లకు పెరిగింది. ఎన్‌డిఎస్ఎఫ్‌కు కేటాయింపులు రూ.2 కోట్ల నుంచి రూ.70 కోట్లకు పెంచారు. క్రీడాకారులకు ప్రోత్సాహకాలను రూ.63 కోట్ల నుంచి రూ.89 కోట్లకు పెంచారు. జాతీయ క్రీడా సమాఖ్య కేటాయింపుల్లో మార్పులేమీ లేవు. రూ.245 కోట్ల నుంచి రూ.245.13కోట్లకు సరిపెట్టారు. క్రీడాకారులకు పురస్కారాలు ఇచ్చేందుకు అదనంగా రూ.94.07 కోట్లను ప్రకటించారు. ఈ పద్దు రూ.316.93 కోట్ల నుంచి రూ.411 కోట్లకు పెరిగింది. ఖేలో ఇండియా పద్దు సైతం రూ.50 కోట్లు పెరిగి రూ.601 కోట్లకు చేరింది.

స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ

≫ వికారాబాద్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో రాత్రి పూట వేటకు వెల్లి, వన్యప్రాణులను అతమార్చి వాటి చర్మాలు, కోమ్ములు, ఇతర అవయవాలను అమ్మి సోమ్ము చేసుకుంటున్న విషయం పక్కాగా తెలుసుకున్న పోలీసు, అటవీ శాఖ అధికారులు పకడ్బందీగా ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించిన్నట్లు తెలిపారు. పట్టుబడిన వ్యక్తులతో ఇతరులకు ఉన్న సంబంధాలను ఇంకేవరైన వేటలో పాల్గొంటున్నారా అనే కోణంలో విచారణ ప్రారంభించిన్నట్లు జిల్లా ఎస్పీ అన్నపూర్ణ ప్రకటించారు. వన్యప్రాణులు, అడవుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆదేశాలు జారీచేశాయని తెలిపారు. మన జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకోవాల్సి న బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉంటుందని, వేటగాళ్ళ వివరాలు తమకు తెలియజేస్తే, వారి పేర్లను గోప్యంగా ఉంచి సదరు నింధుతులను కట్టడి చేస్తామని ఆమే తెలిపారు. ఇక ముందు ఎవరైన అటవీలో లైసెన్సు లేని తుపాకులు, ఇతర మరణాయుదాలు, గొడ్డలి, కత్తి, కొడవలి వల, వేటకు ఉపయోగించే ఎలాంటి వస్తువులు పట్టుబడిన కఠిన శిక్షలు అమలు చేస్తామని హెచ్చరించారు.

కెసిఆర్‌లాంటి నేతలే దేశానికి దిక్సూచి: ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేసిఆర్ లాంటి నేతలే దేశానికి దిక్సూచి అని.. తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన రైతుబంధును మోడీ సర్కార్ కాపీకొట్టడం నిజంగా కేసిఆర్ ఔన్నత్యానికి నిదర్శమని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. దేశానికి వెన్నుముకగా నిలిచే అన్నదాతకు మళ్లీ మంచి రోజులొచ్చాయన్నారు. కేసిఆర్ చురుకుదనం, ముందుచూపు, ఆయనలోని అమోఘమైన జ్ఞానం దేశానికి రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతోందని ఆయ తెలిపారు. శుక్రవారం కేంద్ర బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ నిధిని ప్రకటించిన తర్వాత ఓవైసీ తన ట్విట్టర్‌లో స్పందించారు. వ్యవసాయ సమస్యలపై కేసిఆర్‌కు ఉన్న లోతైన అవగాహన మరే నేతకు లేవన్నది ఓవైసీ ట్విట్‌లో స్పష్టం అవుతోందన్నారు. తెలంగాణ చేపట్టిన పథకాలనే ప్రధాని అమలు చేస్తున్నారన్నారు. ప్రధాని మోడీకి స్వంత ఆలోచనలు లేవన్నారు. దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కేసిఆర్ లాంటి నేతలు అవసరమని ఓవైసీ పేర్కొన్నారు.

కేంద్ర రక్షణ శాఖమంత్రి నిర్మలా సీతారామన్‌తో టిఆర్ఎస్ ఎంపీల భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర ్మలా సీతారామన్‌ను టిఆర్ఎస్ ఎంపీలు శుక్రవారం పార ్లమెంటులో కలిశారు. ఈ సందర్భంగా వారు బైసన్‌పోలో గ్రౌండ్‌ను తెలంగాణ సెక్రటేరియట్ నిర్మాణానికి కేటాయించాలని వారు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వారు నిర్మలా సీతారామన్‌కు వినత్రి పత్రం అందజేశారు. టిఆర్ఎస్ ఎంపీలు జితేందర్‌రెడ్డి, కల్వకుంట్ల కవిత, వినోద్‌కుమార్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, జోగినిపల్లి సంతోష్‌కుమార్, తదితరులతో కూడిన బృందం కేంద్రమంత్రిని కలిసింది.

రైల్వేకు రూ.64.587 కోట్లు

≫ భర్తీ చేయనున్నామని, నిరుద్యోగులకు ఇంది ఎంతగానో మేలు చేస్తుందని ఆయన చెప్పారు. రైల్వేలో అధు నాతన టెక్నాలజీని అమల్లోకి తేనున్నామని, దీనివల్ల రైళ్ల సమయపాలన సవ్యంగా వుండడంతో పాటు ప్రయాణీకులు సకాలంలో గమ్య స్థానాలకు చేరుకునేందు కు వీలుంటుందని ఆయన చెప్పారు. ప్రస్తుతంవున్న 96.2 ఆపరేషన్ నిష్పత్తిని త్వరలో 95 శాతానికి పెంచనున్నామని ఆయన తెలిపారు. ఈసారి రైల్వే బడ్జెట్‌లో ఛార్జీల పెరుగుదల లేదని ఆయన వెల్లడించారు. రైల్వేలో ప్రణాళికా ఖర్చులు 2014 నుంచి 148 శాతం పెరిగాయని గోయల్ లోక్‌సభకు తెలిపారు.

రిలయన్స్‌పేరిట కుచ్చుటోపీ

≫ చెల్లించడంతో భారీగా డిపాజిట్ దారులు ఇందులో చేరిపోయారు. ఇలా మోసపోయిన వారిలో పోలీసులు, ప్రజా ప్రతినిధులు, త్రినగరిలోని ప్రముఖులు ఉన్నారు. కనీసం సంస్థ పరిస్థితి పరిశీలించకుండానే రిలయన్స్ గ్రూపు ప్రాముఖ్యతను గుర్తించి ఈ నకిలీ భోగస్ సంస్థలో కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టడం సంచలనం కలిగిస్తోంది. రిలయన్స్ సెక్యూరిటీస్ సంస్థ పేరిట ఓరుగల్లు ప్రముఖులకు వల వేసి కోట్లాది రూపాయల కుచ్చుటోపి పెట్టిన అవినీతి భాగోతంపై 'ప్రభాతవార్త ప్రతినిధి' ప్రత్యేకంగా జరిపిన పరిశీలనలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయి. చారిత్రక ఓరుగల్లు ప్రాంతంలోని హన్మకొండ - వరంగల్ ప్రధాన మార్గంలోని హంటర్ రోడ్డులో విలాసవంతమైన భవనంలో రిలయన్స్ సెక్యూరిటీస్ లిమిటెడ్ పేరిట 10 నెలల క్రితం సంస్థ ఆవిర్భవించింది. తాటికాయంత అక్షరాలతో అనిల్ ధీరూభాయ్ అంబాని గ్రూపు రిలయన్స్ క్యాపిటల్ కంపెనీగా భారీ బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. భవనం లోపల ఖరీదైన ఫర్నిచర్‌కు తోడు మహిళలు, పురుషులతో కూడిన ఉద్యోగులను ఏర్పాటు చేశారు. అంతకుముందు హన్మకొండ, వరంగల్, ఖాజీపేట ప్రాంతాల్లోని ప్రముఖ విద్యా సంస ్థల్లో క్యాంపస్ సెలక్షన్‌లు చేపట్టి డిగ్రీలు చేసిన విద్యార్థులను సంస్థ ఉద్యోగులుగా నియమించుకుంది. వారికి కూడా డిపాజిట్లు సేకరిస్తే ప్రోత్సహకాలను అందిస్తామని ప్రకటించి మరీ.. నియామక పత్రాలను అందజేశారు. తొలుత రూ.50 వేలు చెల్లిస్తే నెలకు రూ.7,500ల చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చిన సంస్థ.. ఆ తరువాత లక్షలు, కోట్ల రూపాయల వరకు వసూళ్లు చేపట్టింది. త్రినగరి ప్రజలు డిపాజిటు ్లగా చెల్లి ంచిన సొమ్ముకు ప్రత్యేకంగా బాండు పేపర్లను ఈ సంస్థ అందజేసింది. ప్రతి డిపాజిట్‌కు రక్షణ ఉంటుందని చెప్పి విధిగా మూడు నెలల పాటు లాకింగ్ పీరియడ్ ఉందని, అప్పటి వరకు డిపాజిట్ చేసిన సొమ్మును తీసుకోరాదని షరతు విధించింది. దీనికి తోడు రూ.లక్షకు నెలకు రూ.15 వేలు ఇస్తామని నమ్మబలికింది. ఒకేసారి 15 శాతం వస్తూండడంతో ప్రముఖులు సైతం భారీగా డబ్బు తెచ్చి రిలయన్స్‌లో జమ చేశారు. ప్రారంభంలో కొంతమందికి 15 శాతం చెల్ ్లంచడంతో పెట్టుబడులు పెరిగాయి. కుప్పలు తెప్పలుగా డిపాజిట్లు వచ్చి చేరాయి. కనీస అంచనాలు లేకుండానే కోట్లాది రూపాయలు వస్తూండడంతో ఈ రిలయన్స్ సంస్థ పేరు దశ దిశలా విస్తరించింది. అయితే పెరిగిన డిపాజిట్లకు అనుగుణంగా చెల్లింపులు జాప ్యం కావడంతో డిపాజిట్ దారుల్లో గందరగోళం నెలకొంది. రిలయన్స్ సెక్యూరిటీస్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ప్రకటించుకున్న ఐ.అరుణ్‌కుమార్ నేతృత్వంలోనే లావాదేవీలు జరిగినట్లు భావిస్తున్నారు. ప్రముఖ హోటళ్లలో విలాసవంతమైన సమావేశాలు నిర్వహించి భారీగా డిపాజిట్లను సేకరించడంలో ఆయన కీలకపాత్ర వహించారని భావిస్తున్నారు. ఇలా రిలయన్స్ పేరిట కుచ్చుటోపీ పెట్టిన అరుణ్‌కుమార్ బాధితులంతా 10 నెలల్లోనే మోసపోయినటు ్లగా గుర్తించారు. అయితే అలాంటిదేమీ లేదని.. తీసుకున్న డిపాజిట్లకు అవసరమైన చెల్లి ంపులు జరిపామని సంస్థ చెబుతోంది. డిపాజిట్ దారుల కాల వ్యవధి ముగిశాక ఆయా చెల్లింపులను జరుపుతామని హామీ ఇచ్చినా.. అందులో వాస్తవం లేదన్న భావన వ్యక్తమవుతో ంది. దీంతో పోలీసులను ఆశ్రయించేందుకు డిపాజిట్‌దారులంతా సమాయత్తం కావడం కలకలం రేపింది. అత్యంత రహస్యంగా సీనియర్ పోలీసు అధికారుల బృందం ఈ అవినీతి భాగోతంలో భాగస్వాములైన వారి అన్వేషణలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర స్థాయిలో తీవ్ర ప్రకంపనలు రేపే రిలయన్స్ సెక్యూరిటీస్ అక్రమ లావాదేవీలపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించి బాధితులైన డిపాజిట్ దారులకు న్యాయం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది. అయితే కనీసం డిపాజిట్ దారులకు జవాబు ఇచ్చేందుకు సంస్థ నిర్వాహకులు ఎవరూ అందుబాటులో లేకుండా అజ్ఞాతంలో ఉండడంతో డిపాజిట్ దారులు గగ్గోలు పెడుతూండడం విశేషం.

వారం - వర్జ్యం

2-2-2019 శనివారం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ

త్రయోదశి రా. 9.19
పూర్వాషాఢ రా. 11.55
వ ఉ. 7.51-9.38వ
రా. ఉ. 9.00-10.30
యమ మ. 1.30-3.00

వార్తాఫలం

మేషం: అభిలాష పెరుగుతుంది. స్థలమార్పుల ఆలోచనలు, శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

వృషభం: ఉద్యోగులకు యోగం బాగుంది. చెడుకాలం సంప్రాప్తమున్నా భయం లేదు.

మిథునం: విద్యా వైజ్ఞాన రంగాలందు విస్తృత శ్రమ చేస్తారు. ఫలితాలు పొందుతారు.

కర్కాటకం: అభిలాష పెరుగుతుంది. స్థల మార్పుల ఆలోచనలు చేస్తారు. శాశ్వత పరిష్కారం ఉంది.

సింహం: మీ అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలిస్తుంది. కొన్ని సాహసోపేత కార్యములు చేస్తారు.

కన్య: అభిలాష పెరుగుతుంది. స్థల మార్పుల ఆలోచనలు పెరుగుతాయి. శాశ్వత పరిష్కారం.

తుల: రావలసిన ధనం గూర్చి ఆలోచనలు చేస్తారు. ఇంటికి సంబంధించి వస్తువులు కొంటారు.

వృశ్చిక: అభిలాష పెరుగుతుంది. స్థల మార్పుల ఆలోచనలు, శాశ్వత పరిష్కారం ఉంది.

ధనస్సు: రావలసిన ధనం గూర్చి ఆలోచనలు చేస్తారు. ఇంటికి సంబంధించి వస్తువులు కొంటారు.

మకరం: స్థల మార్పుల ఆలోచనలు పెరుగుతాయి. శాశ్వత పరిష్కారం ఉంది.

కుంభం: రావలసిన ధనం గూర్చి ఆలోచనలు చేస్తారు. ఇంటికి సంబంధించిన వస్తువులు కొంటారు.

మీనం: దైవబలంతో సమస్యలు పరిష్కారం. అప్పులు తీరుతాయి. జాగ్రత్త అవసరం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY : Draw No:190 DrawDate on:01/02/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 327840
2nd Prize Rs.7,000/- 77009
3rd Prize Rs.3,500/-
05444 11105 17486 19221 45073 45643 46680 72733 91574 98522
4th Prize Rs.200/-
0172 0607 1213 1526 4865 5390 6920 7529 8460 8504
5th Prize Rs.100/-
0451 0534 3407 4507 5022 5246 5562 7650 8587 8636
6th Prize Rs.50/-
0074 1199 3445 4780 5827 7526 9096 0230 1479 3483 4833 6142 7564 9239 0233 1930 3797 4896 6310 7656 9366 0251 2163 3835 4918 6397 7676 9402 0276 2228 4108 4921 6480 7772 9434 0304 2277 4170 4938 6629 7799 9680 0391 2472 4173 5024 6819 7852 9762 0427 2525 4226 5113 6840 8140 9807 0453 2672 4246 5128 7054 8260 9828 0742 2678 4268 5166 7096 8575 9973 0857 2748 4282 5351 7097 8664 0978 2783 4288 5397 7340 8969 1009 2860 4388 5412 7342 9001 1132 3187 4427 5658 7346 9037 1166 3202 4488 5771 7440 9048

KUIL SERIES
1st Prize Rs.50,000/- 888010
2nd Prize Rs.7,000/- 52621
3rd Prize Rs.3,500/-
01449 05899 24714 27964 34236 35716 49045 58515 61566 82856
4th Prize Rs.200/-
0664 3947 4275 4897 5190 6179 6278 6888 8699 8928
5th Prize Rs.100/-
0297 1060 1230 2313 3873 4765 5758 6269 7085 8652
6th Prize Rs.50/-
0087 1943 3521 4434 5958 7487 9078 0118 1966 3587 4480 5980 7542 9130 0347 1972 3599 4575 6279 7651 9177 0723 2204 3633 4735 6434 7713 9228 0763 2339 3674 5036 6541 8007 9353 0866 2357 3734 5154 6548 8069 9435 0899 2434 3793 5197 6576 8151 9440 1070 2440 3810 5289 6644 8200 9555 1135 2512 3950 5353 6721 8208 9654 1138 2526 4017 5373 6754 8222 9994 1315 2813 4065 5460 7005 8223 1378 2819 4096 5468 7170 8410 1742 2989 4154 5474 7254 8516 1743 3254 4362 5581 7355 8563 1874 3383 4376 5804 7471 9025

ROSA DEER GOLD FRIDAY : Draw No:190 DrawDate on:01/02/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 448681
2nd Prize Rs.7,000/- 61374
3rd Prize Rs.3,500/-
18079 24788 55078 57498 58607 63845 65427 68045 83215 89471
4th Prize Rs.200/-
0317 1118 1987 3675 4072 5065 5347 5609 5663 8385
5th Prize Rs.100/-
0023 0057 0831 4352 4809 4945 5238 7323 8320 9657
6th Prize Rs.50/-
0414 1537 3147 4243 5352 7206 8572 0458 1713 3347 4338 5554 7549 8625 0488 1843 3363 4378 5572 7639 8806 0731 1939 3368 4383 5620 7700 8827 0775 2087 3498 4749 5695 7767 9370 0900 2386 3520 4825 5881 7929 9453 0948 2413 3635 4930 5919 7975 9513 1032 2437 3780 5020 5965 7994 9559 1037 2477 3813 5070 6362 8009 9897 1044 2537 3875 5082 6425 8058 9931 1140 2636 3957 5093 6451 8073 1218 2671 4059 5104 6508 8307 1248 2711 4080 5153 6550 8350 1320 2916 4123 5239 6636 8430 1499 2949 4162 5329 6770 8524

DEER SERIES
1st Prize Rs.50,000/- 731345
2nd Prize Rs.7,000/- 53318
3rd Prize Rs.3,500/-
29070 30479 34050 42503 49699 51960 58134 62671 82512 85658
4th Prize Rs.200/-
0286 1823 3195 3343 5529 7268 8884 9515 9690 9959
5th Prize Rs.100/-
1413 1490 1962 3406 3584 3657 7157 7533 8541 8977
6th Prize Rs.50/-
0020 1812 2938 3923 5606 7585 8875 0063 1909 2983 3930 5614 7614 8916 0076 1958 3056 4038 5627 7756 9271 0287 2048 3066 4044 5697 7891 9395 0312 2148 3100 4062 5778 7986 9451 0995 2199 3148 4119 6141 8022 9606 1061 2223 3174 4555 6352 8129 9652 1094 2279 3218 4557 6405 8230 9715 1189 2369 3226 5072 6685 8278 9745 1192 2412 3230 5287 6699 8471 9833 1281 2423 3302 5321 6715 8501 1381 2459 3328 5354 6751 8570 1440 2630 3382 5491 6786 8606 1636 2680 3790 5493 6933 8658 1723 2709 3831 5510 7426 8788

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:190 DrawDate on:01/02/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 427422
2nd Prize Rs.7,000/- 15751
3rd Prize Rs.3,500/-
05799 12772 24453 25221 25856 36397 52401 63080 68523 90383
4th Prize Rs.200/-
0902 2038 3371 3832 5242 5335 5889 7623 8248 9486
5th Prize Rs.100/-
2006 2589 3374 4335 5370 6578 8160 8464 8558 9563
6th Prize Rs.50/-
0041 2101 3083 4403 5832 7356 8589 0145 2141 3085 4448 6351 7664 8883 0179 2270 3119 4525 6454 7685 8924 0389 2415 3146 4614 6465 7718 9051 0463 2421 3306 4646 6510 7768 9067 0644 2509 3348 4657 6532 7837 9284 0715 2539 3468 4853 6775 7860 9285 0832 2540 3533 5123 6805 8216 9465 0908 2565 3575 5355 6875 8252 9858 1270 2727 3990 5371 6905 8255 9972 1548 2778 4160 5381 7008 8332 1672 2918 4200 5415 7062 8398 1789 2970 4214 5450 7173 8446 1805 3028 4361 5632 7204 8509 2060 3031 4371 5764 7208 8540

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 632329
2nd Prize Rs.7,000/- 70059
3rd Prize Rs.3,500/-
10163 27012 44024 50528 58971 66860 68582 86830 91007 92435
4th Prize Rs.200/-
2650 4503 5677 6132 6265 7859 8608 9042 9349 9910
5th Prize Rs.100/-
0155 0200 3090 5648 5750 6767 8324 8728 8943 9191
6th Prize Rs.50/-
0018 1659 3385 4539 5972 7205 8869 0308 1996 3408 4583 5985 7257 9018 0340 2019 3485 4597 6181 7411 9021 0470 2068 3554 4625 6189 7502 9264 0595 2153 3560 4677 6198 7681 9503 0783 2294 3713 4792 6306 7748 9568 0822 2321 3773 4915 6505 7862 9671 0965 2383 3781 5010 6562 7922 9790 0974 2441 3794 5064 6589 7960 9936 1093 2545 3823 5303 6673 8066 9937 1141 2592 4155 5384 6803 8094 1205 2814 4181 5564 6892 8517 1364 2899 4251 5687 6950 8567 1483 3077 4286 5710 7036 8713 1588 3345 4398 5821 7044 8819

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:190 DrawDate on:01/02/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 256627
2nd Prize Rs.7,000/- 01740
3rd Prize Rs.3,500/-
13395 21590 29571 31737 33404 49497 65529 75099 75958 87293
4th Prize Rs.200/-
0507 2722 2763 5767 6091 7243 7457 8326 9634 9813
5th Prize Rs.100/-
0382 0562 1473 1745 2262 2594 3469 4426 7643 8439
6th Prize Rs.50/-
0033 1726 3122 5108 5864 6813 8723 0274 2009 3131 5114 6022 6859 8765 0374 2102 3169 5207 6095 6904 9092 0385 2116 3242 5391 6121 6986 9310 0473 2150 3253 5394 6149 7040 9439 0474 2303 3513 5413 6183 7496 9534 0745 2494 3815 5428 6215 7503 9543 0836 2502 3895 5513 6229 7572 9575 0861 2528 4013 5575 6408 7747 9681 1026 2643 4142 5584 6414 7755 9706 1228 2776 4375 5597 6430 7865 1275 2799 4489 5745 6575 8168 1474 2843 4645 5800 6587 8241 1615 2868 5045 5801 6794 8626 1663 2960 5085 5835 6804 8647

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 176706
2nd Prize Rs.7,000/- 58725
3rd Prize Rs.3,500/-
01919 20218 26257 51170 55576 68263 70870 72396 77592 82537
4th Prize Rs.200/-
1389 3044 4125 4532 5549 6790 7896 8008 8113 9238
5th Prize Rs.100/-
2214 2677 4483 5536 5879 6540 6908 7288 7469 7704
6th Prize Rs.50/-
0001 1123 2691 4219 5539 6930 8705 0010 1168 2714 4221 5886 7100 8741 0166 1367 2764 4535 5895 7135 8767 0195 1623 2796 4577 5942 7290 8841 0343 1768 2911 4602 6031 7420 9071 0443 1889 2952 4745 6047 7438 9316 0535 1964 2999 4756 6077 7819 9319 0698 2011 3503 4795 6118 7850 9678 0804 2090 3643 4913 6345 7926 9876 0835 2122 3672 4924 6353 8290 9998 0885 2129 3786 5096 6358 8416 0921 2216 3976 5120 6382 8444 1033 2353 4004 5368 6389 8637 1063 2378 4070 5424 6479 8650 1100 2506 4145 5483 6728 8703

SWARNALAXMI DIAMOND FRIDAY
Draw No:190 DrawDate on:01/02/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 869440
2nd Prize Rs.7,000/- 07758
3rd Prize Rs.3,500/-
07793 16091 46462 50283 60206 66205 67835 76370 77009 87122
4th Prize Rs.200/-
0403 1575 2105 2212 2673 2724 3609 7658 8338 9599
5th Prize Rs.100/-
0744 3197 3441 4124 5077 6061 6100 6456 8600 8688
6th Prize Rs.50/-
0005 0957 1857 2419 3152 4293 4823 5492 5847 6220 7181 7804 8167 8803 9692 0183 1150 1868 2577 3437 4318 4835 5541 5869 6380 7281 7831 8269 8887 9966 0333 1208 1923 2693 3850 4360 4962 5661 5902 6424 7321 7834 8349 9145 0514 1224 1924 2793 3903 4520 5129 5776 5937 6472 7488 7848 8499 9324 0526 1283 1936 2840 3914 4529 5259 5794 5948 6502 7547 8081 8655 9331 0892 1414 2253 2841 3969 4697 5282 5815 6019 6598 7678 8100 8678 9631 0905 1666 2316 2908 4146 4727 5443 5822 6062 7143 7800 8135 8790 9676

అనంత బంద్ ప్రశాంతం, పాక్షికం

- ధర్మవరంలో ఎమ్మెల్యే గోనుకుంట్ల నేతృత్వంలో బంద్
- ఆర్టీసి బస్సులను అడ్డుకున్న సిపిఐ, సిపిఎం నేతలు
- ర్యాలీలు నిర్వహించిన టిడిపి, కాంగ్రెస్ పార్టీలు

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలోనూ.. విభజన చట్టంలోని హామీలను అమలు పరిచే విషయంలోనూ.. కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ.. అనంతపురం జిల్లాలో శుక్రవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా సాగింది. బంద్‌లో టీడీపీ, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల నేతలు కార్యకర్తలు వేర్వేరుగా పాల్గొన్నారు. వైసీపీ, జనసేన, బీజేపీలు బంద్‌లో పాల్గొనలేదు. బంద్ ప్రశాంతంగా, పాక్షికంగా ముగిసింది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ పాటించాయి. ఆర్టీసి బస్సులు తిరగకుండా ఆందోళన కారులను అడ్డుకున్నారు. డిపోల వద్దే కూర్చొని నిరసన చేశారు. ఆర్టీసి బస్సులు పలు డిపోల నుంచి మధ్యాహ్నం నుంచి తిరిగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాలలో టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం ర్యాలీలు నిర్వహించాయి. బంద్ విజయవంతం కోరుతూ దుకాణాలు, విద్యాసంస్థలు బంద్ చేయించేందుకు ఆందోళనకారులు యత్నించారు. అయితే అనుకున్నంత స్థాయిలో బంద్ విజయవంతం కాలేదని చెప్పవచ్చు. పలు చోట్ల ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకుని విడిచి పెట్టారు. ధర్మవరం పట్టణంలో టీడీపీ నేత ఎమ్మెల్యే గోనుకుంట్ల సూర్య నారాయణ ఆధ్వర్యంలో బంద్ విజయవంతానికి కోరుతూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతపురం నగరంలో జిల్లా చైర్మన్ పూలనాగరాజు, మేయర్ స్వరూప, అనంతపురం పట్టణ టీడీపీ అధ్యక్షులు ఆదినారాయణ, టీడీపీ ఎంపీపీ మాధవి, గార్లదిన్నె



ధర్మవరంలో బంద్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే గోనుకుంట్ల సూర్యనారాయణ

జడ్పీటీసి గాండ్ల విశ్వలక్ష్మి, నల్లజ్యోతిలు ధరించి నిరసన తెలియజేశారు. అనంతపురం నగరంలో ఉదయం 6 గంటల నుంచే సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో బస్టాండ్‌ వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, రాయలసీమ సీపీఎం కన్వీనర్ ఓబులు, నాగేంద్రకుమార్, ఓబుల కొండారెడ్డి తదితరులు బస్సులను ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. బస్సులన్నీ కూడా డిపోలకే పరిమితమయ్యాయి. కొన్ని బస్సులు అడపాదడపా తిరుగుతున్నా.. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు ఆ బస్సులను అడ్డుకోవడం జరిగింది. బస్టాండ్‌లోనే బస్సులన్నీ నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగింది. అదే విధంగా కాంగ్రెస్‌పార్టీ తరుపున పలువురు నాయకులు, కార్యకర్తలు నగరంలోని ప్రధానవీధుల్లో తిరుగుతూ బంద్ విజయవంతం చేసేందుకు యత్నించారు. కాంగ్రెస్ నగరా ధ్యక్షులు దాదాగాంధీ, అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు కూడా బంద్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పనిచేస్తున్న ఉద్యోగులను బయటికి వెళ్లాలని బంద్ చేయాలని చెప్పడం జరిగింది.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను కూడా బంద్ చేశారు. నగరంలోని ప్రధాన వీధులలోని దుకాణాలను కూడా మూసివేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, నారాయణ స్వామి, శ్రీరాములు, మహిళా విభాగం పద్మావతి తదితరులు బంద్ పాటించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యు లు ఓబులకొండారెడ్డి, నగర కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, నాయకులు బీహెచ్.రాముడు, ఆర్వీ.నాయుడు, రామిరెడ్డి, వెంకట నారా యణ, గోపాల్, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, మనూర్, సికిందర్, శ్రీనివాసులు తదితర సీపీఎం నాయకులు, కార్యకర్తలు టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నరేంద్ర మోదీ శవయాత్ర చేస్తూ టవర్ క్లాక్ బ్రిడ్జి వద్ద కాలువలోకి విసిరే శారు. ఈ విధంగా అనంతపురం నగరంతోపాటు గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం, మడకశిర, ధర్మవరం, కదిరి, తాడిపత్రి తదితర నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో బంద్ జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ విలేకర్లతో మాట్లాడుతూ, విభజన చట్టంలోని హామీలను అమలు పరిచే విషయంలో కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం తీవ్ర మోసానికి, ద్రోహానికి పాల్పడిందని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ తన చిత్తశుద్ధి నిరూపించుకునేందుకు చివరి అవకాశం పార్లమెంట్ సమావేశాల రూపంలో వచ్చిందని, ఆయన పార్లమెంట్ వేదికగా ప్రత్యేక హోదాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో రాజకీయ పార్టీలన్నీ కలిసి నరేంద్ర మోదీని సాగనంపుతామని వారు వేరువేరు ప్రకటనల్లో హెచ్చరించారు.

కొండపల్లి ఉత్సవాలకు సుందరంగా ముస్తాబవుతున్న కోట

- సాహస క్రీడలకు దేశ విదేశాల నుంచి యువక్రీడాకారుల రాక
- బొమ్మలు మాట్లాడడం, నృత్యం చేయడం స్మార్ట్‌ఫోన్‌లలో చూసే అవకాశం: ఎపి పురావస్తుశాఖ కమిషనర్ డా.జి.వాణీమోహన్

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త : రాజధాని అమరావతి పరిధిలోఉన్న చారిత్రక ప్రాధాన్యత గల కొండపల్లి ఖిల్లాపై పిబ్రవరి3,4 తేదీలలో కొండపల్లి ఉత్స వాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర పురావస్తుశాఖ, మరియు మ్యూజియంల కమీషనర్ డా.జి.వాణీమోహన్ తెలిపారు.ఖిల్లాపై ఏర్పాట్లను పర్యవే క్షించేంవుకు విచ్చేసిన సందర్భంగా కమీషనర్ మీడియాతో మాట్లాడుతూ ఎంతో చారిత్రక ప్రాధాన్యతగల ఈ కోట శిధిలావస్థకు చేరుతోం దని, భావితరాలకు గత జ్ఞాపకాలను చరిత్రను అందిం చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పురుద్ధరణపనులు చేపట్టాలని నిర్ణయిం చారని తెలిపారు. కోటలో వివిధ పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం రు.10.9 కోట్లతో పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కోట ముఖద్వారం, గజశాల, దర్బారుహాలు, నర్తనశాల ప్రాంత్రాలను పూర్వ రూపం దెబ్బతినకుండా ఆధునీకరించుతున్నట్లు తెలిపారు. 13 వతాబ్దంలో అనవేమారెడ్డిచే నిర్మించబడిన ఈ కోట అనంతరకాలంలో గజపతులు, విజయ నగర రాజులు, నవాబులు, హయాంలో గొప్ప రాజధానిగా వెలుగొం దిందన్నారు. శత్రుదుర్భేద్యమైన ఈ దుర్గాన్ని తరువాత వచ్చిన బ్రిటిస్‌వారు సైనిక కేంద్రంగా వినియోగించారని తెలిపారు. ఇందుకు సాక్షీభూతంగా కొండ పల్లిలో కోట దిగువ ప్రాంతంలో బ్రిటిష్ సైనికాధికారుల, వారి కుటుంబీకుల సమాధులు నేటికీ నిలిచి ఉన్నాయన్నారు. ఇప్పటివరకు షుమారు రు.10 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. కొండపల్లి ఉత్స వాలలో భాగంగా అంతర్జా



అగ్‌మెంటెడ్ రియాలిగీ టెఎక్నాలజీ ద్వారా చిత్రపటాలు మాట్లాడటం, బొమ్మలు నృత్యం చేయటాన్ని ప్రదర్శిస్తున్న అధికారులు

తీయ సాహస క్రీడలు నిర్వహించనున్నట్లు ఆ మె తెలిపారు.6 దేశాల నుంచి, మనదేశంలోని 16 రాష్ట్రాలకుచెందిన 250 మంది యువతీ యు వకులు పాల్గొననున్నారని తెలిపారు. ట్రెక్కింగ్, కొండలపైకి ఎక్కటం,ఒక కొండపై నుంచి మరో కొం డపైకి వెళ్ళటం వంటి సాహస క్రీడలను రాష్ట్ర యువజన విభాగం, పర్యాటకశాఖల మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్నా యన్నారు. ఉత్స వాల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కోట సం దర్శనకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కోటలో ఆనాటి రాజుల, నవాబుల, చిత్ర పటాలను, కోట యొక్క మోడల్‌నుఏర్పాటు చేశామని తెలిపారు.దీనితోపాటు తమస్మార్ట్ ఫోన్‌లు ఉన్నవారు తమ ఫోన్‌లలో కొండపల్లి ఫోర్ట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఉంటే ఆయా చిత్రపటాలు, శిల్పాలు, కోట మోడల్‌లలో యాప్ ఆన్ చేసినపుడు ఫోన్ వాటిపై ఫోకస్ చేయగానే తమపేరు పరిపాల నా కాలం, చేసిన పనుల గురించి వివరిస్తాయని తెలిపారు. అగ్‌మెంటెడ్ రియా లిటీ ఆబ్జెక్టివ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని పయోగించటం ద్వారా భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ విధంగా ప్రదర్శన ఏర్పాటు చేశామని అన్నారు. బొమ్మల నాట్యచేయటాన్ని కూడా మీ ఫోన్‌లలో చూడవచ్చుని అది ఇక్కడ ఒక ప్రత్యేకతగా నిలుస్తుందన్నారు. కోట మోడల్‌పై ఫోకస్ చేస్తే ఆయా ప్రదేశాల ప్రాధాన్యతను ఇంగ్లీష్, తెలుగుభాషలలో తెలియ చేస్తాయని తెలిపారు.బొమ్మలు మాట్లాడటం ఒక ప్రత్యేకతగా తెలిపారు. సాయంత్రం 5.30 గంటల నుంచి ప్రతిరోజు రెండుసార్లు అర్ధగంట పా టు త్రీడి ప్రొజెక్షన్ మ్యాపింగ్ టెక్నాలజీ ద్వారా(లేజర్ షో)ద్వారా ఈ కోట ప్రాధాన్యతను వివరి స్తారని తెలిపారు.పిల్లలను ఆకర్షించేందుకు రాజురాణిల వేషధారణలో కోట మోడల్‌వద్ద డ్రస్‌తో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఇక్కడి బొమ్మలు మాట్లాడటాన్ని వినేందుకు ఇయర్ హెడ్ ఫో న్స్‌ను కూడా ఏర్పాటు చేయటం జరుగుతందని కమీషనర్ తెలిపారు.కోటకు సంబంధించిన భూ ముల పరిరక్షణకు కూడా చర్యలు తీసుకొంటున్నట్లు పురావస్తుశాఖ డిప్యూటీ డైరెక్టర్ మల్లిఖార్జు న్ తెలిపారు.కొండపల్లి గ్రామం వైపునుంచి ఖిల్లా పైకి వచ్చే మెట్ల రహదారిని కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురావస్తశాఖ సహాయ సంచాలకులు ఫల్గుణరావు, సుబ్బారెడ్డి, మ్యూజియంల ఎ.డి.నాయక్, వివిధ జిల్లాలనుంచి వచ్చిన ఆశాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది,కాంట్రాక్టర్ బొర్రా క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మానసికస్థితి బాగోలేదు!

- రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్త్‌రఫ్ చేయాలి
- 4న అమిత్‌షా విజయనగరం పర్యటన
- బిజెపి ఎపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

ప్రభాతవార్త జిల్లాప్రతినిధి -విజయనగరం : ఎన్నికల సమీపిస్తున్న కొద్దీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వత్తిడికి గురై తన స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ విమ ర్శించారు. ఫ్లోర్ లీడర్‌పై బెదిరింపు దోరణిపై మాట్లాడటం సిగ్గు చేటని దీనిపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నశించాయని, అసెంబ్లీలో చంద్రబాబు బాష సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని నిప్పులు చెరిగారు. శుక్రవారం విజయ నగరం పర్యటనలో పాల్గొన్న ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడా రు. విచిత్రమైన మానసిక వ్యాధితో చంద్రబాబు బాధపడుతున్నారని నిస్సిగ్గుగా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. కేంద్రప్రభుత్వ పథకాలను పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకోవడం దారుణమన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద,బడుగు,బలహీన వర్గాలకు మేలు కలిగిస్తుందన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఐదు బడ్జెట్‌లు కూడా పేదల సంక్షేమం, అభివృద్ధి ఆర్థిక భద్రతా భరోసాను ఇచ్చాయని దేశవ్యాప్తంగా 126 సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధిచేసే ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సంపూర్ణ ప్రజాబడ్జెట్‌ను అమలు చేసిన మోడీకి అబినందనలు తెలుపుతున్నామన్నారు. అలాగే ఈ నెల 4వతేదీన స్థానిక మెసానిక్ టెంపుల్లో బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా పాల్గొంటారని తెలిపారు. అదేరోజు స్వచ్ఛమేవ జయతే బస్సుయాత్ర ప్రారంభమవు తందని, సాయంత్రం శ్రీకాకుళంలో కార్యక్రమం ఉంటుందన్నారు.

16న విశాఖలో మోడీ బహిరంగ సభ : కన్నా

ఎంవిపికాలనీ (విశాఖపట్నం), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ఫిబ్రవరి 10వ తేదీన గుంటూరులో నిర్వహించనున్న ప్రధాని మోడీ బహిరంగ సభకు విశాఖపట్నం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరుకావాలని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం బిజెపి నగర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నగర పధాదికారుల సమావేశంలో ఆయాన మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదిన విజయనగంలో బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా 7 పార్లమెంట్ నియోజకవర్గాల శక్తి కేంద్రాల ఇంచార్జీలతో నిర్వహించనున్న సమావేశం గురించి వివరించారు.

అవసరమైన సాయాన్ని అందించండి

జనసేన ఎన్ఆర్ ప్రతినిధులకు పవన్ కళ్యాణ్ విజప్తి

అమరావతి, ఫిబ్రవరి 1: అమెరికాలో ఇమిగ్రేషన్ అధికారుల అదుపులో ఉన్న భారతీయ విద్యార్థులకు అవసరమైన న్యాయసహాయం అందించి విడుదల చేయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలను తక్షణం తీసుకోవాలని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ కోరారు. శుక్రవారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ ఆ దేశానికి ఎంఎస్ చదివేందుకు వెళ్లి కేసుల్లో చిక్కుకోవడంతో వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అరెస్టు అయిన వారిలో ఎక్కువమంది తెలుగు వారు ఉన్నారనే వార్తలు బాధను కలిగిస్తున్నాయన్న పవన్... అమెరికా ప్రభుత్వమే మిషిగన్ రాష్ట్రంలో నకిలీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి ట్రాప్ చేసి చేరిన విద్యార్థులను అదుపులోకి తీసుకోవడం విచారకరమని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇబ్బందులు పడు తున్న విద్యార్థులకు అవసరమైన సాయాన్ని అందించాలని ఎన్ఆర్ఐ జనసేన ప్రతినిధులను ఆయన విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యకోసం వి దేశాలకు వెళ్లే విద్యార్థులకు కళాశాల దశనుంచే అవగాహన శిబిరాలను నిర్వహించాల్సిన బాధ్యతను విద్యాశాఖతో పాటు కళాశాలలు తీసు కో వాలన్నారు. ఇదిలా ఉంటే నకిలీ వీసాలు పొంది, ఇమ్మిగ్రేషన్ రూల్స్‌ను ఉల్లంఘించిన 130 మంది విదేవీ విద్యార్థులను అరెస్టు చేసినట్లు ఐసిఈ ప్రతినిధి కారిసా కట్రెల్ తెలిపారు. అరెస్టుల సంఖ్య మున్ముందు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అందులో తెలుగువారే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. బాధిత విద్యార్థులు హోమ్ లాండ్ సెక్యూరిటీ అధికారులతో మాట్లాడవచ్చని అమెరికా అధికారులు తెలిపారు.

గుంతకల్లుకు చేరిన బడ్జెట్ రైలు

- గుంతకల్లు డివిజన్‌కు పుష్కలంగా నిధులు

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం 2019-20 ఆర్థిక సంవత్సరంలో తొలి నాలుగు మాసాలకు గాను శుక్రవారం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో గుంతకల్లు రైల్వే డివిజన్‌కు పుష్కలంగా నిధులు మంజూరు చేసింది. దక్షిణ మధ్య రైల్వేకి రూ.5924 కోట్లు నిధులు కేటాయించగా గుంతకల్లు డివిజన్‌కు దాదాపు 1849.45 కోట్ల నిధులను కేటాయించారు. సురక్షిత ప్రయాణం, ఆధునిక సదుపాయాలు, పెండింగ్ ప్రాజెక్టులకు పుష్కలంగా నిధులు మంజూరు చేశారు. వివరాల్లోకి వెళితే గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ప్రస్తుతం నడుస్తున్న నూతన రైలు మార్గాలైన ఓబుళవారిపల్లె - క్రిష్ణపట్నం రైలు మార్గానికి 30 కోట్లు, నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గానికి రూ.700 కోట్లు, మునీరాబాద్-మహబూబ్‌నగర్ రైలుమార్గానికి రూ. 275 కోట్లు, కడప-బెంగళూరు రైలుమార్గానికి రూ.210 కోట్లు కేటాయించారు. డబ్లింగ్ రైలుమార్గానికి సంబంధించి గూడూరు-రేణిగుంట మార్గానికి రూ.5 కోట్లు, గుంతకల్లు -కల్లూరు రైలుమార్గానికి రూ.15 కోట్లు, గుత్తి-ధర్మవరం మార్గానికి రూ.125 కోట్లు, గుంటూరు -గుంతకల్లు డబ్లింగ్ రైలుమార్గానికి రూ.280 కోట్లు చొప్పున కేటాయించారు. డివిజన్‌లో చేపట్టనున్న రేణిగుంట (9.6కిలోమీటర్లు), గుత్తి (3.8కిమిలు), వాడి (7.65 కిమిలు)లతో పాటు విజయవాడ, ఖాజీపేట్‌లలో నిర్మించనున్న బైపాస్ రైలుమార్గాలకు రూ.143 కోట్లు, కర్నూలులో నిర్మిస్తున్న మిడిల్‌లైప్ రీహాబిటేషన్ ఫ్యాక్టరీకి రూ.80 కోట్లు, తిరుపతి రైల్వేస్టేషన్ ఆధునీకరణకు మరో 80 కోట్లు, తిరుపతి ఆధునీకరణకై 12.45 కోట్లు, తిరుచానూరు స్టేషన్ ఏర్పాటకు 6 కోట్ల రూపాయల చొప్పున రైల్వే మంత్రి పీయూష్ గోయల్ నిధులను కేటాయించారు.

బడ్జెట్ సంతృప్తిగా వుంది : డిఆర్ఎం

శుక్రవారం కేంద్ర ఆర్థికశాఖ, రైల్వేశాఖల మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో గుంతకల్లు డివిజన్‌లో నడుస్తున్న ప్రాజెక్టులకు సంవృద్ధిగా నిధులు కేటాయించారని డిఆర్ఎం విపి సింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అయినప్పటికి నడుస్తున్న ప్రాజెక్టులకు నిధులు అవరోధం కారాడనే ఉద్దేశ్యంతో రైల్వే మంత్రి ప్రాజెక్టులకు తగినన్ని నిధులు మంజూరు చేయడం హార్షణీయమన్నారు.

పాలకుల నిర్లక్ష్యంతోనే ఉద్యమాలు తలెత్తుతున్నాయి

- ఎస్‌సి వర్గీకరణ ఉద్యమానికి పాతికేళ్లు
- తమకు నచ్చిన పనులకు చట్టబద్ధతతో పనిలేదు
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలది ఒకేతీరు
- మీట్ ది ప్రెస్‌లో మంద కృష్ణ మాదిగ



రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి: పాలకుల నిర్లక్ష్య ధోరణితోనే సమాజంలో ఉద్యమాలు పుట్టుకొస్తాయని, సమాజంలో అసమానతలకు తావులేకుండా పాలన చేసినపుడు ప్రజలకు ఉద్యమాలతో పనిలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసం గించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్‌క్లబ్ కార్యదర్శి జుట్టా గణపతి స్వాగతం పలకగా, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారధి అధ్యక్షత వహించారు. సీనియర్ పాత్రికేయుడు కృష్ణకుమార్ సంధానకర్తగా వ్యవహరించారు. పాలకులు తమకు నచ్చినది క్షణాల్లో చట్టబద్దతతో పనిలేకుండా అమలు చేసేస్తున్నారని, సమాజంలోని జనాభా దామాషా ప్రకారం చట్టబద్దత కలిగిన అంశాలను అమలు జరపమనికోరితే ఏళ్ల తరబడి పెండింగులో ఉంచుతున్నారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. ప్రజలకు ఏమికావాలో అది చేయడం మానేసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని, రాజకీయ పార్టీలు తమమనుగడ కోసం సమాజంలో వర్గాల మధ్య చిచ్చుపెడు తున్నారని, అలాగని ఏ వర్గానికి సరియైన న్యాయం చేయడంలేదని, రాజకీయ కోణంలోనే పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మార్పీఎస్ ఏర్పడి పాతికేళ్లు అయిందని, 1994లో ప్రకాశం జిల్లాలో పురుడు పోసుకుని మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయికి విస్తరించిందని, ఏళ్ల గడుస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్‌సి వర్గీకరణ విషయంలో స్పష్టత ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమది కుల పోరాటం, వర్గ పోరాటంకాదని, సామాజిక పోరాటం కూడా చేస్తున్నామని చెప్పారు. సమాజంలో అన్నివర్గాల వారికి వారివారి హక్కులను కాపాడేందుకు అనేక సందర్భాలలో తమ సంఘం పోరాడిందని గుర్తుచేశారు. ఒకసారి సినీ నటుడు మోహన్‌బాబు ఒక సినిమాలో బ్రాహ్మణ కులస్తులను కించపరిచే విధంగా మాట్లాడితే బ్రాహ్మణ సంఘాలకు అండగా నిలిచి బహిరంగ క్షమాపణ చెప్పించామన్నారు. అలాగే వైశ్యులను కించపరుస్తూ కంచె ఐలయ్య రాసిన నవలపై జరిగిన ఆందోళనలో వైశ్యులతో కలిసి పోరాటం చేశామన్నారు. తమది హక్కుల పోరాట సంఘంకూడా అని గుర్తించాలన్నారు.

ఎపిపై కేంద్రం వివక్ష : ఆర్థిక మంత్రి యనమల

విజయవాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపి విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టం హామీలు అమలు చేయాలని రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన శుక్రవారం శాసనమండలిలో తీర్మానం చేశారు. ఈ తీర్మానం ప్రకారం, విభజన చట్టం ప్రకారం అమరావతి నిర్మాణానికి కేంద్రం ఆర్థిక సాయం చేయలన్నారు. కేంద్రం రైల్వే జోన్ ఇవ్వడం సాధ్యంకాదంటున్నారని, కడప ఉక్కు ఫ్యాక్టరీ లాభసాటి కాదంటున్నారన్నారు. ఓడరేవుకు అభ్యంతరాలు పెడుతూ తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. పెట్రో కెమికల్‌పరిశ్రమకు సుమారు రు.5వేల కోట్ల వయబిలిటి ఫండ్‌ను రాష్ట్రమే భరించాలంటున్నారన్నారు. విద్యాసంస్థల శాశ్వత భవన నిర్మాణాలకోసం అరకొర నిధులు కేటాయించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని సంస్థల విభజన నత్తనడకన నడుస్తున్నాయన్నారు. విజయవాడ, గుంటూరు పట్టణాలకు డ్రైనేజ్ కోసం ఇచ్చిన డబ్బు కూడా రాజధాని అమరావ తికి ఇచ్చినట్లు కేంద్రం చెప్పడం శోచనీయమన్నారు. రాష్ట్రం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇచ్చినా ఇవ్వలేదన్నట్లు కేంద్ర ప్రకటనలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.

పసుపు కుంకుమ క్రింద పశ్చిమ డ్వాక్రాకు రూ.767.51 కోట్లు

- తొలి విడతగా రూ.191.87 కోట్లు అందజేత

ప్రభాతవార్త-ఏలూరు: ఈనెల 2,3,4 తేదీల్లో జిల్లాలోని 15 నియోజకవర్గాల పరిధిలోని వున్న 48 మండలాల్లో గల 909 పంచాయతీలు, 9 మున్సిపాల్టీల్లో అత్యంత ఘనంగా ఈ పసుపు కుంకుమ కార్యక్రమాన్ని నిర్వహించి డ్వాక్రా మహిళలకు సొమ్ములు అందజేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. ఆయా నియోజకవర్గాల్లోని మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో ఈ సొమ్ములను బహిరంగ సభల ద్వారా అందజేస్తారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సొమ్ము తీసుకోవడానికి 2019వ సంవత్సరం జనవరి 18వ తేదీలోగా గ్రూపు ఏర్పాటై బ్యాంకు అక్కౌ ంట్ తీసిన వారు అర్హులుగా ప్రకటించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 లక్షల 65 వేల మంది మహిళలకు ప్రయోజనం చేకూరనుంది. పశ్చిమగోదావరి జిల్లాలో 79021 డ్వాక్రా గ్రూపులు వున్నాయి. వీటిలో 67 వేల గ్రూపులు గ్రామీణ ప్రాంతాల్లో వుండగా 12 వేల గ్రూపులు అర్బన్ ప్రాంతాల్లో వున్నాయి.

హంద్రీనీవా సుజల స్రవంతి రెండోదశ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

- రూ.1409 కోట్లతో టెండర్లు
- కుప్పం వరకు కృష్ణాజలాలు

రాజంపేట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: రాయలసీమ కరవును శాశ్వతంగా పారదోలేందుకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రాణం పోసిన హంద్రీనీవా సుజల స్రవంతి రెండోదశ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చజెండా ఊపారు. మొదటిదశ పనులు దాదాపు పూర్తి కానున్న నేపథ్యంలో రెండోదశ పనులను ఎన్నికల్లోపే చేపట్టేందుకు జలవనరులశాఖను సిఎం ఆదేశించారు. రెండోదశ పనులను 1409.32 కోట్లతో చేపట్టేందుకు జలవనరులశాఖ అంచనాలు సిద్ధం చేసింది. ఈమేరకు గురువారం టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. హంద్రీనీవా సుజల స్రవంతి ఎస్ఇ కె.నాగరాజు టెండరు నోటిఫికేషన్ ఉత్తర్వులను జారీ చేశారు. కడప జిల్లాలోని చిత్రావతి జలాశయం నుంచి అనంతపురం జిల్లాలోని యోగివేమన జలాశయం ద్వారా ప్రాజెక్టు కింద రెండోదశలోని ప్రధాన కాలువకు, పుంగనూరు ఉపకాలువ, కుప్పం ఉపకాలువకు ఎత్తిపోతల ద్వారా నీటి సరఫరా పనులు చేపట్టేందుకు టెండర్లను ఆహ్వానించారు. 1409 కోట్ల అంచనా వ్యయంలోనే ఎత్తిపోతల పనులు, హైడ్రో, ఎలక్ట్రో మెకాని కల్ పనులు, కాలువ తవ్వకం పనులు, కట్టడాల నిర్మాణం మొత్తం చేపట్టను న్నారు. రెండు సంవత్సరాలు లోగా ఈ పనులను పూర్తి చేసేలా నిర్దేశించారు. ఈనెల 18 నాటికి టెండర్ల గడువు ముగుస్తుంది. సాంకేతిక బిడ్‌లు 18వ తేదీ సాయంత్రమే తెరవనున్నారు. ఈనెల 20న ఆర్థికబిడ్‌ను కూడా తెరిచి గుత్తేదారు లను ఖరారు చేయనున్నారు. విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు హంద్రీనీవా రెండోదశ పనులకు ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

'నన్నయ' ఇన్‌చార్జి విసిగా ప్రసాదరావు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త ప్రతినిధి : నన్నయ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి విసిగా ప్రసాదరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం వెలుగుబందలోని నన్నయ విశ్వ విద్యాలయం విసి ఛాంబర్‌లో ఆయన పదవీబాధ్యతలు చేపట్టారు. కొంత కాలం కిందటవరకు పూర్తిస్థాయి విసిగా పనిచేసిన ముర్రు ముత్యాల నాయుడు పదవీ విరమణతో రెండు నెలల క్రిందట సుంకర రామ కృష్ణారావు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. ఆయన రిటైర్ కావడంతో రాయలసీమ విశ్వవిద్యాలయం విసి ఎవి ప్రసాదరావుకి ఇన్‌చార్జిగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. దానితో ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రసాదరావు ఆంధ్రా యూనివర్శిటీ లో కెమిస్ట్రీ విభాగంలో సుదీర్ఘ కాలం పనిచేశారు. ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులను రసాయన శాస్త్ర విభాగంలో గొప్ప పరిశోధకులుగా తీర్చిదిద్దారు. అలాగే ప్రభుత్వ పరంగా అనేక పదవులను అధిరోహించారు. ప్రసాదరావును సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ చైతన్య స్కూల్ మలేషియా-సింగపూర్ ఎడ్యుకేషనల్ టూర్



హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: భారతదేశంలోనే పాఠశాల విద్యకు పెట్టింది పేరు శ్రీ చైతన్య స్కూల్. హైస్కూల్ నుండే ఐఐటీ-జేఈఈ, నీట్‌లకు తిరుగులేని ఫౌండేషన్ శిక్షణను అందిస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రికార్డ్ విజయాలు సాధిస్తూ అగ్రస్థానంలో దూసుకెళ్తున్న శ్రీ చైతన్య స్కూల్ మరో వినూత్న ప్ర క్రియకు శ్రీకారం చుట్టింది. చదువుతో పాటు విద్యార్థులకు వినోదం, వికాసం, విజ్ఞానం ప్రపంచ అవగా హన కల్పిస్తూ ఆల్‌రౌండ్ డెవలపర్స్‌గా, గ్లోబల్ లీడర్స్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎడ్యుకేషనల్ టూర్స్ నిర్వహిస్తోంది. ఈక్రమంలో ఇప్పుడు 105 మంది విద్యార్థులతో, 10 మంది ఉపాధ్యాయులతో 8 రోజులప ఆటు మలేషియా, సింగపూర్=దేశాల్లో టూర్‌ను విజయవంతంగా పూర్తిచేసి, విద్యార్తులకు జీవితాంతం మధుర జ్ఞాపకాన్ని అందించింది. ఈ ఎడ్యుకేషన్ టూర్‌కు సంబంధించి శ్రీ చైతన్య స్కూల్ విద్యా సంస్థల అధినేత డా.బియస్.రావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచాన్ని పరిచేయం చేసి ఇలాంటి దేశ, విదేశ విజ్ఞాన పర్యటనలు విద్యార్థులందరికీ చెరిగిపోని జ్ఞాపకాలుగా నిలుస్తాయనీ, వారు భవిష్యత్తులో అంతరిక్ష యాత్రి కులుగానూ, చరిత్రకారులుగానూ, కావాటానికి అవసరమైన స్ఫూర్తిని అంది స్తామని, గ్లోబల్ సిటిజన్స్‌గా వారు మారడానికి దోహదపడతా యన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ మా ట్లాడుతూ ఇదే ఉత్సాహంతో వచ్చే జూన్ నెలలో అమెరికాలోని వాషింగ్టన్ డిసిలో జరిగే అంతర్జాతీయ అంతరిక్ష అభివృద్ధి సమావేశాలు (ఐఎస్‌డిసి- ఇంటర్నేషనల్ స్పేస్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్)కు విద్యార్థులను సమాయత్తం చేస్తున్నామని ఆమె వివరించారు.

ఇక ప్రజాక్షేత్రంలోనే అమీతుమీ

- బిజెపిపై సిఎం చంద్రబాబు ఫైర్
- ఎలక్షన్ మిషన్ 2019పై సిఎం టెలికాన్ఫరెన్స్

విజయవాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: పార్లమెంట్ చివరి సమావేశాలు ప్రారంభ మయ్యాయి. కేంద్రం ఆఖరి బడ్జెట్ వరకు ఎదురుచూశాం. ఏపికి న్యాయం చేస్తారని ఇన్నాళ్ళు ఎదురుచూశాం. మన సహనం ఇక పూర్తిగా నశించిపోయింది. 5 ఏళ్లు ఎదురుచూసినా ప్రధాని మోదీ మన రాష్ట్రానికి చేసిందేమీ లేదు. విశాఖదృక్పథంపై ప్రధాని మోడీ మాట్లాడడం హాస్యాస్పదం. అసలు బిజెపికి విశాల దృక్పథమెక్కడుంది. ఏపిపై కక్ష సాధించడం విశాల దృక్పథమా? సంకుచిత వ్యక్తులు విశాల దృక్పథంపై మాట్లాడడమా? ప్రతిపక్షాలపై ఈడి, ఐటి దాడులు విశాల దృక్పథమా? మొన్న అఃలేష్‌పై, నిన్న మాయావతిపై దాడులు చేశారు. బిజెపియేతర పార్టీలే లక్ష్యంగా వేధింపులకు పాల్పడుతున్నారు. ఇక ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందాం అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ ముఖ్యులతో, ఇతర నేతలతో టెలికాన్ఫరెన్సులో మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రతిరోజూ ఎంతో ప్రధానం అనుక్షణం అప్రమత్తంగా వుండాలి. కార్యకర్తలతో మాట్లాడితే కలిగే ఆనందమే నాశక్తి. అందుకే కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇస్తాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అగ్రగామికావాలన్నదే నా కల అన్నారు. రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళా ళ్లన్నారు. ప్రత్యేక హోదా ఉద్యమంలో పాల్గొన్న వారిపై కేసులు ఎత్తివేశామన్నారు. సమైక్యాంధ్ర ఆందోళనల్లో పాల్గొన్న వారిపై కేసులు ఎత్తేశామనా న్నరు. ఈరోజు శాంతియుతంగా నిరసనలు తెలపండని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. అ గ్రిగోల్డ్ బాధితులకు వారి కుటుంబాలకు భరోసాగా నిలబడాలన్నారు. హైకోర్టులో రు.250 కోట్లు డిపాజిట్ చేస్తామ న్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు. అగ్రిగోఒల్డ్ వైఎస్ హయాంలో జరిగిన కుంభకోణం. టిడిపి అధికారంలోకి రాగానే అరెస్టు చేశా మన్నారు. అగ్రిగోల్డ్‌ను అగ్రిగోల్డ్‌ను ప్రోత్సహించిన వారే టిడిపిపై నిందలేస్తున్నారని ఆరోపించారు.

వార్త

మనం ఎంత ఎక్కువగా అధ్యయనం చేస్తే మన అజ్ఞానం అంత తెలుస్తుంది.

--సెయింట్

-సెయింట్ థెరిస్సా

ఇది మోడీ ఎన్నికల బడ్జెట్!

కేంద్రంలోని నరేంద్రమోడీప్రభుత్వం ఎన్నికల బడ్జెట్‌ను ప్రకటించింది. ఓటుబ్యాంకుకు గండిపడుతున్న రంగాలపైనే ఎక్కువ దృష్టిసారించింది. ముందునుంచీ చెపుతున్నట్లుగానే రైతాంగంపై అపారమైన ప్రేమాభిమానాలు చూపించింది. రైతుల నిరసన, పాదయాత్ర, మాండ్‌సార్ రైతు ప్రదర్శనపై కాల్పులు జరిగిన సంఘటనలతో ఐదు రాష్ట్రాల్లో ఇటీవల భారీఎత్తున ఓటమిని చవిచూసిన తర్వాత కేంద్రం ఇపుడు ఈ రంగంపైనే ఎక్కువ దృష్టిసారించింది. అంతేకాకుండా ఎంఎస్‌ఎంఇ రంగానికి సైతం ఎక్కువకేటాయింపులు జరిపింది. రక్షణ సంపత్తిని పెంచుకోవాలని, దేశ ఆయుధ పాటవాలను మరింతగా చాటిచెప్పేందుకువీలుగా ఇటీవలి కొనుగోళ్ల దృష్ట్యా రక్షణరంగానికి కేటాయింపులు పెంచింది. దేశవ్యాప్తంగా రైతులకు రెండు హెక్టార్ల భూమి ఉన్న వారికోసం ప్రత్యేకించి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు తరహాలోనే పిఎం కిసాన్ స్కీంను ప్రకటించింది. ప్రతి ఒక్కరికి ఆరువేల రూపాయలు ఏడాదిలో మూడు విడతలుగా అందచేసేందుకు నిర్ణయించింది. అలాగే సామాజికభద్రత పథకం కింద అసంఘటిత కార్మికరంగం కోసం నెలకు మూడు వేల రూపాయల మెగాపింఛన్‌పథకాన్ని రూపొందించింది. అందరు రైతులు ప్రకృతి వైపరీత్యాల్లో దెబ్బతిన్నవారికి రెండుశాతం వడ్డీ రాయితీ ఉంటుంది. అక్కడితో ఆగకుండా సకాలంలో పంటరుణాలు చెల్లిస్తే వడ్డీపూర్తిగా మాఫీ అమలుకు తెచ్చింది. పిఎంకిసాన్ పథకంకోసం ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో 75 వేల కోట్లు రూపాయలు కేటాయించింది. 2019 ఆర్థికసంవత్సరంలోనే రూ.20వేల కోట్లవరకూ లబ్ధిపొందుతారు. గత ఏడాది డిసెంబరు నుంచే అమలుకు వచ్చేవిధంగా ఈ పథకానికి రూపకల్పనచేసింది. ప్రభుత్వం గోసంరక్షణ కోసం ప్రత్యేక మిషన్‌ను కేటాయించింది. దీనికి 750 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ.20 లక్షలవరకూ రెట్టింపుచేసింది. అసంఘటితరంగ కార్మికులకోసం పింఛన్‌పథకం వల్ల దేశంలో 10 కోట్లమంది కార్మికరంగానికి మేలు జరుగుతుందని అంచనా వేసింది. అంతేకాకుండా 14శాతం కొత్త పింఛన్‌పథకం కంట్రిబ్యూషన్‌గా నిర్ణయించింది. ఈ ఏడాది ప్రధానమంత్రి ఉజ్వలయోజన కింద 8 కోట్ల వంటగ్యాస్ సిలిండర్లను పంపిణీచేయాల్సి ఉంది. ప్రభుత్వసంస్థల కొనుగోళ్ల ఈ విధానంలో కేవలం స్థానికసంస్థల నుంచే కొనుగోలు చేయాలి. మహిళా సంస్థలకు మూడుశాతం ప్రత్యేకించి కేటాయించింది. రక్షణరంగానికి ఈ ఏడాది మూడులక్షల కోట్లు కేటాయిం పులు పెంచింది. రైల్వేలకు సైతం ఈ ఏడాది కేటాయింపులు పెంచింది. నిర్వహణ శాతాన్ని 96కు పెంచింది. ఈశాన్యరాష్ట్రాల్లో పార్టీ ఓటుబ్యాంకుకు గండిపడకుండా ఈసారి కేటాయింపులను పెంచుకున్న కేంద్ర ప్రభుత్వం ఆదిశగా కూడా సార్వత్రిక ఎన్నికల బడ్జెట్‌గానే ప్రకటనలు గుప్పించింది. ప్రత్యేకించి వ్యవసాయం, విద్య,రక్షణ రంగ కేటాయింపులతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నింపుతామన్న ప్రచారానికి సంకేతాలిచ్చింది. ఇక ఆదాయపు పన్ను పరంగాచూస్తే ఐదు లక్షలవరకూ ఎలాంటి పన్నులేకుండా పరిమితిని పెంచింది. వేతన జీవులైతే 6.5లక్షలవరకూ పన్నురాయితీలను పొడిగించింది. గ్రామీణ ఉపాధి హామీకి ఐదువేల కోట్లు అదనంగా పెంచి మొత్తం ఈ ఏడాదినుంచి 60వేల కోట్లుగా కేటాయింపులుపెంచేసింది. గ్రామీణ ఓటుబ్యాంకు పటిష్టం కోసంముందుగా నరేంద్రమోడీ ప్రభుత్వం వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పక్కాగృహనిర్మాణం,హెల్త్‌కేర్ వంటి వాటికే సింహభాగం కేటాయింపులు జరిపింది. మొత్తం మీద మోడీప్రభుత్వం రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటుబ్యాంకుకు గండిపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఆదాయపు పన్నుచట్టం కిందమినహాయింపును 12,500కు పెంచింది. అదనపు ఇల్లు ఉన్నవారికిసైతం పన్ను మినహాయింపును కల్పించింది. ప్రామాణిక తగ్గింపులను 40 నుంచి 50వేలకు పెంచింది. టిడిఎస్‌లపరంగా కూడా మినహాయింపులు కల్పించింది. పింఛన్‌పథకానికి గరిష్టవయోపరిమితి 60గా నిర్ణయించింది. జాతీయ పింఛన్ పథకంలో పొదుపు చేసేందుకు అదనపు తగ్గింపులను 50వేలవరకూ పొడిగించింది. స్వయం ఉపాధి కలిగినవారు, చిన్న వ్యాపారులు, వేతన జీవులు, పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లకు ఎంతో మేలు చేసినట్లవు తుందని ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. ఇక ప్రత్యక్ష పన్నులరాబడు లు పెంచుకుంటామని 12 లక్షలకోట్లకు పెరుగుతుందని అంచనా. స్థూల పన్నులరాబడులు 19.4శాతంపెరిగాయి 10.5 లక్షలనుంచి 11.5 లక్షలకోట్లకు పెరిగిందన్నారు. జిఎస్‌టి అమలుద్వారా పరోక్షపన్నులరంగంలో భారీ సంస్కరణలు తెచ్చామని, పన్నుల ఎగవేతను అరికట్టి నెలకు లక్షకోట్ల రాబడులకు పెంచుకోగలిగామన్నారు. జిఎస్‌టి ద్వారా పన్నులు చెల్లించేవారి సంఖ్యను పెంచినట్లు వెల్లడించారు. అలాగే 2.5 నుంచి ఐదులక్షల పనున శ్లాబ్‌లో ఉన్న చిన్న పన్ను చెల్లింపుదారులకు పన్నుల్లో కోత విధించడం ద్వారా ప్రత్యేకించి ఓటుబ్యాంకుకు గండిపడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలను తీసుకున్నట్లు నేటి బడ్జెట్‌స్పష్టంచేస్తోంది. ఎక్కడ ఓటుబ్యాంకు అధికంగా పుష్కలంగా వస్తుందని భావించిందో ఆ రంగానికి కేటాయింపులను పెంచింది. రవాణారంగపరంగా రైల్వేలకు కేటాయింపులు పెరిగాయి. రక్షణరంగం, విద్యహెల్త్‌కేర్, పక్కాగృహనిర్మాణం వంటి వాటితో సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ విజయం ఖాయమన్న ధీమాతో కేటాయింపులు పెంచినట్లుగా అవగతం అవుతున్నది. అయితే కేటాయింపులు ఎంతపెంచినా కార్యాచరణ కట్టుదిట్టంగా లేకపోతే మళ్లీ ఓటుబ్యాంకుకు గండిపడుతుందనడంలో ఎలాంటి సందేహంలేదని పాలకులు గుర్తెరగాలి. ఆదిశగా విధాన నిర్ణేతలు కృషిచేయాల్సిన అవసరాన్ని బడ్జెట్ కేటాయింపులు స్పష్టంచేస్తున్నాయి.

21వ శతాబ్దానికి తగ్గట్టు భారత్‌ను శక్తిమంతమైన, స్వావలంబన దేశంగా తీర్చిదిద్దే అవకాశం ఈ ఏడాది ప్రజలకు సార్వత్రిక ఎన్నికల రూపంలో వస్తోంది.



రామ్‌నాథ్‌కోవింద్

రాష్ట్రపతి

మహాత్ముడు కలలుగన్న గ్రామస్వరాజ్యం సాకారమవ్వాలంటే గ్రామీణ పరిశ్రమలు, చేతివృత్తులను ప్రోత్సహించాలి.



ఎం.వెంకయ్యనాయుడు

ఉపరాష్ట్రపతి

ప్రజావాక్కు



అవినీతిని తిరిమికొడదాం

భారతదేశంలో అవినీతి, అక్రమాలు విలయతాండవం చేస్తున్నాయి.ప్రజాప్రతినిధులు, అధికారులు అవినీతికి పాల్పడుతూ కోట్లాది రూపాయలను అక్రమంగా సంపాదిస్తున్నారు. ఇటీవల ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ వెల్లడించిన నివేదికలో భారత్ మరింత అవినీతిగల దేశాలలో ముందంజలో ఉందని తెలిసింది. అవినీతి అభివృద్ధిని కబలిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి అధికారుల హవా కొనసాగుతుంది. రెవెన్యూ రిజిస్ట్రార్ శాఖలలో అవినీతి అధికంగా జరుగుతున్నట్లు సర్వేలో వెల్లడైంది.గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారు. సాదా బైనామానుండి భూముల క్రమబద్ధీకరణలో అవినీతికి పాల్పడవద్దని ప్రభుత్వంఆదేశాలు జారీచేసినా అవేమిపట్టించుకోకుండా బాహాటంగానే జనాల నుంచి జలగల్లా డబ్బులు గుంజుతున్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి గూర్చి అందరికీ విదితమే. వివిధ శాఖల అధికారులు కోట్లకు పడగలెత్తి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.అవినీతి అధికారులను సర్వీస్ నుండి తొలగించాలి. కఠినంగా శిక్షించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, జయశంకర్‌జిల్లా

అకడమిక్ కేలండర్ అవసరం

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహా తెలుగు రాష్ట్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కూడా నిరుద్యోగుల ఉపయోగార్థం నిర్ణీత వ్యవధిలో ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అకడమిక్ కేలండర్‌ని రూపొందించాలి. నోటిఫికేషన్లు వెలువడటానికి, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చాలా సమయం పట్టడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. వారు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు. నోటిఫికేషన్స్‌కు ముందే న్యాయపరమైన చిక్కులని పరిష్కరిస్తే, ఉద్యోగాల భర్తీలో జాప్యం లేకుండా ఉంటుంది. మరోవైపు వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పడుతుంది.

-ఎం.రాంప్రదీప్,హైదరాబాద్

రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రతిహిందూ దేవాలయానికి హిందూమతం పరిరక్షణ కమిటీఉండాలి.మతమార్పిడులుబలవంతంగా చేయరాదు. మతం మార్చుకున్నవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ (ఉచితంగా) చేసుకోవాలి. అన్నిమతాలు ఒక్కటే అనేభావంతో ఉండాలి.ఏమతం మార్చుకున్నా మనిషి అన్నవాడు మంచి మనిషిగా బతుకుతేనే ఆ బతుకుకు అర్థం ఉంటుంది.

-వి.వివేక్,విశాఖజిల్లా

రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. వాటన్నింటిని రాజకీయ పార్టీలు గాలికి వదిలేసి ఒకరిమీద ఒకరు బురదచల్లుకోవడంతో ప్రజలు విసిగెత్తిపోతున్నారు. రాష్ట్రంలోని నాయకులందరూ సమర్థులే కాదనలేం. కానీ, ఎవరి సమర్థత ఎంతో ప్రజలకు తెలుసు. రాష్ట్ర విభజన జరిగాకఈ నాలుగేళ్లలో కష్టనష్టాలను అధికమిస్తూ, ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అభివృద్ధేకాదని విషప్రచారం చేయడం కూడా మంచి పద్ధతికాదు. రాష్ట్ర విభజన చేసిన గాయం ఇంకా మానలేదు. రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు సహకరించడంతో రాష్ట్రం వాస్తవ రూపంలోకి ఇప్పుడిప్పుడే రావడం మొదలయింది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

అసమానతలు ఉన్నంతకాలం..

సభ్యసమాజానికి పరువుహత్యలు మచ్చగా మారుతున్నాయి. ఇష్టంలేని వివాహం చేసుకుందని కన్నకూతురినే చంపారు. సమాజంలో కుల అసమానతలు ఉన్నంత వరకు ఇలాంటి హత్యలు అనేక రూపాల్లో జరుగుతూనే ఉంటాయి. ఇది ఒక సామాజిక సమస్య. ఇలాంటి పెడపోకడలు సమాజంలో ప్రబలకుండా నిలువరించాలంటే మూలాల వద్దే పరిష్కారాలు కనుగొనాలి. భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు అన్న స్ఫూర్తిని ప్రతిపౌరుడు నరనరాన జీర్ణించుకున్నప్పుడే కుల నిర్మూలన సాకారమవుతుంది. ఇలాంటి హత్యల దురాగతాలకు తెరపడుతుంది.

-వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

బంగ్లాదేశ్‌తో స్నేహసంబంధాలు

బంగ్లాదేశ్ ఎన్నికలలో వరసగా మూడోసారి విజయం సాధించి షేక్‌హసీనా చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంలో ప్రధాని నరేంద్రమోడీ ఆదేశంతో సత్సంబంధాలను బలోపేతం చేసే దిశగా పలుచర్యలు చేపట్టడం హర్షణీయం. దక్షిణాసియాలో పెరుగుతున్న చైనా ప్రాబల్యాన్ని అడ్డుకునేందుకు భారత్‌కు బంగ్లా మద్దతు తప్పనిసరి. ఒకవైపు భారత్,బంగ్లాలమధ్య స్నేహసంబంధాలు గట్టిపడుతున్నాయి. వాణిజ్య సంబంధాలలో చైనా బంగ్లాతో అగ్రస్థానంలో ఉంది. బంగాళాఖాతలంఠ చైనా తన ప్రాబల్యం పెంచుకునేందుకు భారత్‌తో మిగతా దేశాల మధ్య ఉన్న సంబంధాలనుపాడు చేసేందుకుప్రయత్నిస్తోంది. అందుకే బంగ్లాదేశ్‌లో భారత్ మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాలి.

- సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

అధికార వికేంద్రీకరణే పంచాయతీలకు మోక్షం

ఏ కోణంలో నుంచి చూసినా పంచాయతీరాజ్ వ్యవస్థను అంతోఇంతో నిర్వీర్యం చేయాలని అందరూ ప్రయత్నం చేసినవారే. తమ అధికారాల ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పొచ్చు. అందుకే పంచాయతీరాజ్ వ్యవస్థను బలపడకుండా ఎప్పటికప్పుడు అడ్డుపడుతూనే ఉన్నారు. ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు నాయకులు కూడా పంచాయతీని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం అత్యంత బాధాకరం. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ, ఎంతో సమర్థవంతులుగా పేరుతెచ్చుకున్న నాయకుల్లో అధికశాతం పంచాయతీరాజ్ వ్యవస్థ నుండి వచ్చినవారే.

దామెర్ల సాయిబాబ

'మొక్కులు, కానుకలు, దక్షిణతాంబూలాలు అన్నీ సమర్పించుకున్న తర్వాత కూడా దైవం కోరిన వరాలు ఇవ్వకపోతే, కోర్కెలు తీర్చకపోతే పోయావు, తాము చెల్లించిన కానుకలు, దక్షిణలు తిరిగి ఇవ్వాలంటూ 'మాదన్నమాకీ రాజన్నదేవుడా' అంటూ భక్తులు వేములవాడలోని రాజరాజేశ్వర స్వామిని వేడుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. భక్తులు సమర్పించిన కానుకలు చెల్లించడానికి ఆయన దగ్గర లక్ష్మీ ఉండదు. కనుక ఏదో ఒక వరం ఇచ్చి పంపుతారనేది భక్తుల విశ్వాసం. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్థంభాలైన స్థానిక సంస్థల ప్రతినిధుల పరిస్థితి అందుకు అద్దంపడుతున్నదేమోననిపిస్తున్నది. పంచాయతీలకు విధులు, నిధులు ఇస్తాం. చట్టాలు తెచ్చాం, తెస్తున్నాం.గ్రామ సమస్యలను గుర్తించి స్థానికంగానే పరిష్కరించేందుకు అవసరమైన నిధులు, అధికారాలిస్తున్నామని ఎంతోకాలంగా పాలకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉన్నారు. కానీ 'అయ్య మాకేమి కొత్తగా చట్టాలు చేసి అదనంగా నిధులు ఇవ్వాల్సిన అవసరం లేదు, రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించిన 39 ప్రభుత్వశాఖలను గ్రామస్థాయిలో తమకు అప్పగిస్తే అదే పదివేలు' అని వారు ఎంతో కాలంగా వేడుకుంటున్నారు. చట్టంలో ఉంది కనుక ఇవ్వమని చెప్పలేరు. అలాని ఇవ్వరు. ఇప్పటివరకు రాజ్యాంగం కల్పించిన 29 అధికారాల్లో కేవలం 13మాత్రమే ఇచ్చారు. ఈ 13 కూడా అధికశాతం కాగితాలకే పరిమితం చేశారు. మరోకపక్క విద్యాకమిటీలు, వనరక్షణ కమిటీలు, నీటి సంఘాలు అంటూ స్థానిక సంస్థలకు సమాంతరంగా వ్యవస్థలను ఏర్పాటు చేసి సర్పంచ్ పదవులను ఉత్సవ విగ్రహాలుగా తయారు చేశారు. స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రేమయం లేకుండానే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చివరకు లబ్ధిదారి గుర్తింపులు కూడా జరిగిపోతున్నాయి. ఇదిఇప్పటికిప్పుడు ఆరంభమైంది కాకపోయినా రెండు, మూడు దశాబ్దాలుగా ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను బలహీనపరిచే కార్యక్రమం జరుగుతున్నది. చివరకు చీపురుకట్ట కొనడానికి కూడా స్వతంత్రంగా స్థానిక సంస్థలు వ్యవహరించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. మరోకపక్క ఆదాయం తగ్గిపోయింది. ఆస్తిపన్ను తప్ప మరోపెద్ద ఆదాయ వనరు లేకుండాపోయింది. ఇక గ్రామంలో ఏ అభివృద్ధి చేయాలన్నా అటు కేంద్రప్రభుత్వం వైపో, ఇటు రాష్ట్ర ప్రభుత్వంవైపో చేయిచాపి చూడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఏ కోణంలో నుంచి చూసినా పంచాయతీరాజ్ వ్యవస్థను అంతోఇంతో నిర్వీర్యం చేయాలని అందరూ ప్రయత్నం చేసినవారే. తమ అధికారాలకు, ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణమని చెప్పొచ్చు. ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు నాయకులు కూడా పంచాయతీని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం అత్యంత బాధాకరం. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ, ఎంతో సమర్థవంతులుగా పేరుతెచ్చుకున్న నాయకుల్లో అధికశాతం పంచాయతీరాజ్ వ్యవస్థ నుండి వచ్చినవారే. సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా జిల్లాపరిషత్ అధ్యక్షులుగా పనిచేసిన వారికి ప్రజాసమస్యలను ముఖ్యంగా గ్రామీణ సమస్యల పట్ల మంచి అవగాహన ఉంటుంది. ఏ సమస్య వచ్చినా తమ తరపున మాట్లాడటానికి తమ సర్పంచ్ ఉన్నాడనే ధైర్యం ఆనాడు గ్రామప్రజల్లో అపారంగా ఉండేది. ఇలా ప్రజల హృదయాల్లో చోటుచేసుకున్న గ్రామనాయకులు ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు నుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు చరిత్ర చెప్తున్నది. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికం వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండే గ్రామవ్యవస్థ ఏదో ఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూ వచ్చింది. 1882లో ఆనాటి బ్రిటిష్‌ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తి కల్పించాలి. స్వాతంత్య్రం అనంతరం 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలోనే కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష

ఒక్క మాట

జనాభాతో ఒక యూనిట్‌ను ఏర్పాటు చేసి సామాజికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కొంతకాలం కొనసాగిన పిదప ఇవి ఏ మేరకు లక్ష్యసాధనలో గ్రామప్రజలకు ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో ఒక కమిటీని వేశారు. బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఈ బృందం దేశంలోని అనేక ప్రాంతాలు పర్యటించి సమగ్రంగా పరిశీలించి 1958లో ఒక నివేదిక సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ స్థానిక సంస్థలకు ఉండాలని అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకు దేశంలో మొదట రాజస్థాన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీల చట్టం తీసుకువచ్చారు. ఎంపి పాయ్ కమిటీ నివేదికను అనుసరించి 447 బ్లాకులను 321కి కుదింపు చేశారు. 1985లో సమితులను రద్దు చేసి అంతకుముందు అశోక్‌మెహతా కమిటీ చేసిన సూచనల మేరకు 1986లో మండల ప్రజాపరిషత్, జిల్లాప్రజాపరిషత్‌ను ఏర్పాటు చేశారు. ఇక ఇలా ఎన్నో మార్పులు చేర్పులు జరిగాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1994 మే 30వ తేదీనుండి ఈ శాసనం అమలులోకి వచ్చింది. ఈ చట్టప్రకారమే రాష్ట్రంలో ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇలా ముఖ్యమంత్రులు మారినప్పుడు, అధికారంలో పార్టీలు మారినప్పుడు ఎవరికి తోచిన విధంగా ఈ పంచాయతీరాజ్ వ్యవస్థను మార్పులు, చేర్పులతో ముంచెత్తారు. అయితే ఎన్ని మార్పులు చేసినా, మరెన్ని కూర్పులు చేసినా అధికార వికేంద్రీకరణలో మాత్రం మొదటి నుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూనే వచ్చారు. రాజ్యాంగం ప్రకారం పంచాయతీలకు ఇవ్వాల్సిన 29 అధికారాల్లో రెండున్నర దశాబ్దం కాలంలో వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్యపరిశ్రమ, భూమి అభివృద్ధి, చిన్నతరహా పరిశ్రమలు, నీటి నిర్వహణ, సాగునీరు, వైద్యం, పారిశుద్ధ్యం, స్త్రీ, శిశుసంక్షేమం, దారిద్ర్యనిర్మూలన లాంటి 13 అధికారాలను మాత్రమే కేటాయించారు. ఇక మరో పదహారు విభాగాలకు చెందిన అధికారాలు ఇచ్చేందుకు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. దేశంలో అనేక రాష్ట్రాలు పంచాయతీలకు రాజ్యాంగం ప్రకారం ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వడం లేదని ఇటీవల పార్లమెంట్ స్టాండింగ్ ఆవేదన వ్యక్తం చేసింది. కేరళలో లాగా పంచాయతీలకు అధికారాలు ఇస్తే అవి స్వయంపాలనతో ప్రగతిపథంలో పయనించేందుకు అవకాశాలు ఏర్పడతాయని ఇందుకు కేంద్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ ప్రయత్నాలు చేయాలని స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం పాత చట్టాన్ని రద్దుచేసి 2018 ఏప్రిల్ నుంచి కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం మరి కొన్ని అధికారాలతోపాటు ఆదాయాన్ని పెంచుకునే మార్గాలకు అవకాశం ఇచ్చింది.తెలంగాణాలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు శనివారం అధికారికంగా కొలువుతీరబోతున్నారు. వారిముందు అనేక సమస్యలున్నాయి. ఏళ్లతరబడి పేరుకుపోయాయి. దీనికి తోడు కొత్తగా నాలుగువేల మూడువందల ఎనభైమూడు పంచాయతీలు కొత్తగా ఏర్పాటు కావడంతో సంఖ్య ఒక్కసారిగా 12,751కి చేరుకుంది.దీంతో 95 శాతంపైగా చిన్న పంచాయతీలుగా మారిపోయాయి. వనరులు కూడా పరిమితమవుతాయి. మరొకపక్క ప్రగతికి మూలం కావాల్సిన పల్లెలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. ప్రతిగ్రామంలో ఏదోరకమైన ఇబ్బందులున్నాయి. వేలాది చేతిపంపులు వట్టిపోయాయి. స్థానిక సంస్థలను భాగస్వామ్యం చేయక పోవడంతో లబ్ధిదారుల గుర్తింపుల్లో కూడా అనేక అవకతవకలు జరుగుతున్నాయి. గ్రామీణాభివృద్ధికి చేపడుతున్న పనులు పంచాయతీల పరిధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏదిఏమైనా రాజ్యాంగపరంగా పంచాయతీలు ఇవ్వాల్సిన అధికారాలు వాటికి ఇవ్వడంలో జాప్యం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రంముందు గావుకేకలు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలనేతలు స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వడానికి వెనుకాడటం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి.అందుకే మాదన్న మాకీ రాజన్నదేవుడా అనే పంచాయితీ ప్రతినిధుల ఆవేదనతోకూడిన అబ్బ అభ్యర్థనను పాలకులు మనసు పెట్టి అలోచించాలి ●

కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోండి

ఎస్.శంకరాంజనేయులు

ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్నాయి. ప్రభుత్వానికి కార్మికులు గుర్తుకువస్తున్నారు. నాలుగున్నర సంవత్సరాలు పుణ్యకాలం పూర్తి చేసి నేడు ఆపదమొక్కులు చెల్లిస్తున్నారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తాం అని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన తరువాత, మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. నాలుగున్నర సంవత్సరాల కాలం నోరు మెదపకుండా మిన్నకుండి కార్మిక సంఘాలు ఆందోళన చేస్తే ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలు అడ్డు వస్తున్నాయి. రెగ్యులర్ చేయలేం అని ప్రభుత్వం చేతులెత్తేసింది. కార్మికులకు ఏదో మంచి చేస్తున్నాం అని నమ్మించే ప్రయత్నంలో ఇటీవల ప్రభుత్వం జి.ఓ 12 జారీ చేసింది. అందులో ఉన్న షరతుల ప్రకారం రాష్ట్రంలో ఉన్న మొత్తం కార్మికుల్లో పది శాతం మందికి మాత్రమే లబ్ధి చేకూరుతుంది. మిగిలిన కార్మికులకు నష్టం కలుగుతుంది. దీన్ని బట్టి చూస్తే కార్మికుల మీద ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది. అయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో వడ్డించినట్లు కనిపిస్తుంది. కాంట్రాక్టు కార్మికుడు అనే మాటకు వక్రభాష్యాలు చెప్పి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, కంటిజెంట్, దినసరి కూలీలు, స్కీం వర్కర్లు అని అందరిని విభజించారు. అయితే ఏ పేరు పెట్టినా కార్మికుడే, కానీ ప్రభుత్వ ఉద్యోగి కాదు. కాబట్టి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని కార్మిక సంఘాలు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. అయిన ప్రభుత్వం పట్టించుకోలేదు. సాధారణంగా జరగాల్సిన వేతన సవరణ కూడా జరగలేదు. 2012లో వచ్చిన కాంట్రాక్టు కార్మికుల జి.ఓ 11, ఇతర జి.ఒలు నేటికి అమలులో ఉన్నాయి. వాటిలో కూడా వృత్తిపరమైన వేతనాలు అమలు జరగలేదు. కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారు. చాలీచాలని జీతాలతో అర్థాకలితో కాలం వెల్లదీస్తున్నారు. నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. కనీసవేతనాలు మాత్రం రాలేదు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అందులో కూడా రెగ్యులర్ ఉద్యోగుల మినిమం బేసిక్ అమలు చేయాలని చెప్పింది. అదేవిధంగా అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 18వేలు నిర్ణయించింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన జి.ఒ 12లో కనీసవేతనం 12వేల రూపాయలు ఉంది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు కూడాఅమలు జరగలేదు. కాబట్టి కార్మికులు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనే ఊహాలోకం నుండి బయటపడి నిజ జీవితం గురించి ఆలోచించుకోవాలి. కార్మికుల ఆకలి గోస ప్రభుత్వానికి వినిపించాలి. ●

బెంగాల్ విభజన తెలుగువారి స్పందన



దేశిరాజు లక్ష్మీనరసింహారావు

భారత జాతీయోద్యమాన జరిగిన మిగతా సంఘటనల వలెనే 1905లో జరిగిన బెంగాల్ విభజనకు భారతదేశ చరిత్రలో అమిత ప్రాధాన్యం ఉంది. సాంఘిక సాంస్కృతిక పునరుజ్జీవనానికై జరిగిన సంఘటనల వలెనే బెంగాల్ విభజన కూడా తన ప్రభావం సమకాలీన భారతదేశంపై చూపింది. అది మొదట బెంగాలులో మొదలైంది. (బెంగాల్ అంటే నేడు భారతదేశపటాన కన్పించే పశ్చిమ బెంగాల్ మాత్రమేగాక, నేడు బంగ్లాదేశ్‌గా పిలువబడే తూర్పు బెంగాల్, ఒడిశా మొదలైన ప్రాంతాలు బెంగాల్‌గా పిలువబడేవి బ్రిటిష్ వారి పాలనలో) అప్పటి వైస్‌రాయ్‌లార్డ్ కర్జన్ పరిపాలనా సౌలభ్యం కోసం పైన చెప్పడిన బెంగాల్ ప్రాంతాన్ని 1905లో రెండు భాగాలుగా చేయగా, ఆ రెండు భాగాల పునరేకీకరణకు, కేవలం ఆనాటి బెంగాల్ ప్రాంతాన్నేకాక, క్రమేణా యావద్భారత దేశంలోనూ వ్యాప్తి జరిగినదే 'బెంగాల్ పునరేకీకరణ ఉద్యమం'. బ్రిటిష్ వారి పునాదులు భారతదేశంలో కదలటానికి జరిగిన రెండవ అతిపెద్ద సంఘటన ఈ ఉద్యమం. (మొదటిది 1875లో జరిగిన సిపాయిల తిరుగుబాటు), 1885 నుండి 1905 వరకు భారత స్వాతంత్య్రం ఉద్యమం మితవాదుల నేతృత్వన ప్యాసింజర్ రైలులా నడిచింది. 1905-1920 మధ్య కాలాన ఆ రైలు వేగం అందుకుని ఎక్స్‌ప్రెస్ రైలులా నడిచింది. ఆ రైలు బైలుదేరిన మొదటి స్టేషన్ బెంగాల్ విభజన.1898-1905 మధ్యకాలాన లార్డ్ కర్జన్ మనదేశంలో వైస్‌రాయ్‌గా పనిచేశాడు. బ్రిటిష్‌వారి సామ్రాజ్య విస్తరణ కాంక్షను ఆయన అర్థం చేసుకున్నాడు.బ్రిటిష్ వారి విధానాలు ఇండియాలో అమలు చేయదగిన సమర్థత తనకే ఉందని కర్జన్ తనను తాను అమితంగా ఊహించుకున్నాడు. భారతీయులు తమను తాము సమర్థవంతంగా పరిపాలించుకోలేనివారు అని ఆయన ఊహించాడు. వారికి స్వేచ్ఛ అనర్హమైనది. ఆనాటి ప్రభుత్వ ఉద్యోగాలు చేయడానికి వారు పనికిరారు. ఉద్యోగాలు ఇస్తే సరిగ్గా చేయరు ఇలా భావించిన ఆయన భారతీయుల ఆత్మగౌరవాన్ని తక్కువగా అంచనా వేశాడు. ఆయన చేసిన బెంగాల్ విభజన యావద్భారత జాతినే అవమానపరిచింది. పరిపాలనా సౌకర్యం కోసం బెంగాలు విభజన జరిగింది. తూర్పు బెంగాలు (ఇప్పటి బెంగ్లాదేశ్, అస్సాం ఒక రాష్ట్రమైంది. అంటే ఒక భాగమైంది. పశ్చిమ బెంగాల్, బీహారు, ఒడిశా మరొక బ్రిటిషు పాలిత రాష్ట్రమైంది. అంటే రెండవ భాగం అయింది. కర్జన్ ఉద్దేశం ప్రకారం అవిభజిత బెంగాలు రాష్ట్రం అతిపెద్ద రాష్ట్రం. కావున పరిపాలన వికేంద్రీకరణ కోసం అవిభజిత బెంగాలు రాష్ట్రం రెండు ముక్కలు కావాల్సి వచ్చింది. ఇది మొదటికారణం. భారతదేశంలో బ్రిటిష్ వారి పాలన లార్డ్ క్లైవ్‌ప్లాసీ, ఒక్సారు యుద్ధాలు గెలవటంతోనే మొదలైంది. అప్పటి నుండి బ్రిటిషువారు 'విభజించు-పాలించు' పద్ధతిని అనుసరించారు. తమ పాలిత ప్రాంతాలలాగానే భారతీయుల్ని విభజించదలిచారు. భారతీయుల మధ్య ఒక అగాధం సృష్టించదలచారు. అందుకనే ముస్లింలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని, తద్వారా హిందూ ముస్లింల ఐక్యతను దెబ్బతీయాలని పథకం వేసి కర్జన్ దాన్ని అమలు పరిచారు. కర్జన్ తర్వాత వచ్చిన లార్డ్ మింటో పాలనలో హిందూ ముస్లింల ఐక్యత మరింత దెబ్బతిన్నది. నిజానికి బెంగాలును విభజించాలనే ఉద్దేశం కర్జన్‌కు 1903లోనే కలిగింది. అది కార్యరూపం కడకు 1905 జూలై 7వ తేదీన అధికార ప్రకటన ద్వారా వెలువడింది. వెంటనే బెంగాలీలంతా తమ నిరసన తెలియచేశారు.బెంగాల్ విభజన తెలుగువారిని ఏకం చేసింది. మిగిలిన రాష్ట్రాల ప్రజలు తమ నిరసన తెలియచేసినట్లే తెలుగువారూ బాగానే స్పందించారు. బెంగాలీలు తమకు సోదరులుగా భావించారు. బెంగాలీలు కష్టాలు తమ కష్టాలని అనుకున్నారు. బెంగాలీలు ప్రకటించిన స్వరాజ్య ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు. తెలుగువారు తమ మధ్యగల కుల,మత, వర్గ, వర్ణ, శాఖ పట్టింపులను పక్కన బెట్టి అంతరాలను మరిచి స్వరాజ్య సాధనవైపు మళ్లారు. 1906లో కోల్‌కతాలో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఆ సమావేశానికి వచ్చిన వారు అంతా బెంగాలు విభజనకు నిరసనగా బంకించంద్ర చటర్జీ అప్పటికే రాసిన వందేమాతరం గీతం జాతీయ గీతం కావాలని ఏకగ్రీవంగా కోరారు. బెంగాలు విభజనకు నిరసనగా మొదలైన రాజకీయ ఉద్యమం, వందేమాతరం ఉద్యమంగా మార్పు చెందింది. 1906 నాటికే భారత జాతీయ కాంగ్రెస్ రెండుగా చీలింది. మితవాదులు, అతివాదులు అని. మితవాదులలో సురేంద్రనాథ్‌బెనర్జీ గోపాల కృష్ణ గోఖలే వంటి వారు ఉండగా అతివాదులలో లాలాలజపతి రాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్ వంటి వారున్నారు. స్వదేశీ అనే పిలుపును సభకు పరిచయం చేశారు. స్వదేశీ అనగా మనదేశాన్ని మనమే పాలించుకోవడం. మనదేశంలో తయారైన వస్తువులు మాత్రమే వాడటం. కాబట్టి వందేమాతరం ఉద్యమంతోనే స్వదేశీ ఉద్యమం మొదలైంది. విదేశీ వస్తువులు-వస్త్రాలు వాడకం బహిష్కరణ జరగగానే, వాటి స్థానాన స్వదేశీ వస్తు వాడకం కోసం విదేశీ వస్తు-వస్త్రాలు వాడేవారి అవసరాలు త్వరగా తీరడం కోసం స్వదేశీ వస్తు, వస్త్ర తయారీ పరిశ్రమలు అన్ని రకాలవి స్థాపించబడ్డాయి. కేవలం స్వదేశీ వస్తువులు అమ్మడానికి రాజమండ్రిలో ఒక పారిశ్రామికవాడను ఏర్పాటు చేయాలని ఒక తీర్మానం ఆమోదించడం జరిగింది. అలాగే బందరులో బిపిన్ చంద్రపాల్ పర్యటన జరిగినప్పుడు ఒక జాతీయ పాఠశాలను తన పర్యటన కార్యక్రమాల్లో భాగంగా స్థాపించారు. 1905- 1911 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా అశాంతి, అలజడులు, ఆందోళనలు అనూహ్యంగా జరగడం వల్ల ఎట్టకేలకు బ్రిటిష్ ప్రభుత్వం దిగివచ్చి, పునరాలోచించి, తన వైఫల్యాలను 1905 నుండి ఓసారి సమీపించి ప్రజల అసంతృప్తిని మరికొంత కాలం ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేక, సరికొత్త గరవ్నర్ జనరల్ లార్డ్ హార్డింజి వచ్చాక, మార్వారి ఛాంబర్ ఆఫ్ కామర్స్ చేసిన ప్రతిపాదన పరిశీలించి, 1911వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాల్ విభజన ప్రకటనను రద్దు చేసింది. లార్డ్ హార్డింజి తన ప్రతిపాదనను బ్రిటిషు పార్లమెంటుకు పంపాడు. అందులో బెంగాలును పునరేకీకరణ చేయమని కోరాడు. బ్రిటిషు చక్రవర్తి ఢిల్లీ దర్బారులో అందరి ముందు ఓ బహిరంగ ప్రకటన చేశాడు. బెంగాల్ పునరేకీకరణ ప్రతిపాదన సాధ్యమైనంత త్వరగా ఆమోదం పొందుతుందని, బెంగాల్‌కు గవర్నరే అధిపతిగా ఉండడాన్ని ప్రకటించాడు. భారతీయుల సంతోషానికి అవధుల్లేవు. ఏదైతేనేం బెంగాల్ విభజన తెలుగువారిలో ఐక్యత పెంచింది. స్వదేశీ వస్తు-వస్త్ర వాడకం పెంచింది. జాతీయ విద్యావశ్యకత ప్రజలకు తెలిసింది. బ్రిటిష్ వారిపై ఓ విధంగా తాము విజయం సాధించామనే అనుకున్నారు. వందేమాతరం - మనదే స్వరాజ్యం నినాదంతో తాము బ్రిటిషువారిపై స్వాతంత్య్ర పోరాటం చేయగలం, స్వాతంత్య్రం సాధించగలం అనే ధీమా తెలుగువారిలోనూ వచ్చింది. ఇంత చరిత్ర ఎందుకు జరిగిందంటే బెంగాల్ బ్రిటిషువారికి రాజధాని కావడమే. 1911 నుండి బ్రిటిష్ ఇండియాకు రాజధాని ఢిల్లీ అయింది. ●



శిక్షలు పటిష్టంగా అమలుచేయాలి



మనదేశం ఒక ప్రజాస్వామ్య దేశం. మన రాజ్యాంగం ద్వారా ప్రజలందరికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం,కులమత లింగబేధాలు లేకుండా సంక్రమిస్తాయి.
రాజకీయ సాధికారత కల్పించి తద్వారా స్త్రీలకు సామాజికంగా, ఆర్థికంగా వెసులుబాటు కల్పించడం ఒక ముఖ్య అంశంగా పరిణమించింది. ప్రస్తుత పరిస్థితులలో మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు అమలుచేయడం అవసరం. ఇది స్త్రీలకు సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు, దేశ పరిపాలనలో ఎటువంటి
♣ ప్రయోజనం పొందని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లభిస్తుంది. లింగవిబేధాలు దేశ సమాజంపై ప్రభావం కలిగి ఉన్నాయి. రాజకీయ కార్యకలాపాలలో స్త్రీలను మరింత మమేకం చేయాలంటే కార్యక్రమాలు చేపట్టవలసి ఉంది. సనాతన భారతీయ సమాజంలో పురుషునిపై స్త్రీ ఆధారపడడం అత్యంత సాధారణమైన విషయం. ఆర్యుల కాలంలో స్త్రీ గౌరవమర్యాదల విషయాలకు స్వర్ణయుగం అని చెప్పవచ్చు. మధ్యయుగకాలంలో స్త్రీల పరిస్థితి దిగజారింది.
♣ అనంతరం బ్రిటీష్ పాలనా కాలంలో స్త్రీ రక్షణ చట్టాలు అమలుపరచడం ప్రారంభమైనది. స్వాతంత్ర్యానంతరం భారతరాజ్యాంగ నిర్మాతలు మహిళలకు సమాన హక్కులు కల్పించారు. పురుషులతో సమానమైన హోదా ఉద్యోగనియామకంలో వివక్షత నిషేదించడం వంటి రక్షణ చర్యలు చేపట్టడం ద్వారా మన దేశంలో మహిళల హోదా పెరిగింది. సతీసహగమన నిషేధ చట్టం, వితంతుపునర్వివాహ చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, స్వాతంత్ర్యానికి ముందు తీసుకొచ్చిన చట్టాలు, హిందువారసత్వ చట్టం, వరకట్న నిషేధచట్టం, ప్రసూతిసౌకర్య చట్టం, స్త్రీ పురుష సమానవేతన చట్టం, వెట్టిచాకిరి నివారణచట్టం, అశ్లీలప్రదర్శన నిరోధచట్టం, బాలకార్మికుల నిరోధచట్టం,షెడ్యులు కులాలు తెగల చట్టం జాతీయమహిళ కమిషన్, మానవశరీర లింగ మార్పిడి నిషేద చట్టం, లింగనిర్ధారణ పరీక్షల నివారణచట్టం, గృహహింస నిరోధచట్టం మహిళల కోరకు స్వాతంత్ర్య అనంతరం తీసుకొచ్చిన చట్టాలు, మహిళల రక్షణ కొరకు ఇన్ని చట్టాలను అమలు పరుస్తున్నా విధాన లోపాలు, సామాజిక విలువ పతనం వలన ఇటీవల మన దేశంలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయి.

> **ఆడపిల్లలు**
> **ఇంటా, బయటా అడ్డంకులు అధిగమిస్తూ విజయాలను అందుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. ఆవకాయ పెట్టడం నుండి అంతరిక్ష ప్రయాణం వరకూ, పాడిపంటలు నుండి పరిపాలన వరకు అవకాశం దొరికితే తాము సాధించలేనిది ఏమీ లేదని నిరూపిస్తూనే వున్నారు. స్త్రీలు ఇంటిని వృత్తిని పురుషుల కన్నా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. పురుషులతో సమానంగా ఓటు హక్కు కలిగి ఉన్న మహిళలు, గ్రామస్థాయి నుంచి అత్యున్నత పార్లమెంటు ఎన్నికల వరకు పురుషులలో సమానంగా పాల్గొంటున్న వీరికి ఇంకా పూర్తిగా సాధికారత సమకూరలేదు.**

♣ నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. కానీ భారతీయ స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం ప్రథమార్ధంలో భారతీయ మహిళలు ఇంటికే పరిమితమై అక్షరాస్యతలో వెనుకబడి పురుషులతో సమానంగా స్వేచ్ఛ అవకాశాలను పొందలేకుండా ఉన్న సమయంలో కొంతమంది భారతీయ వనితలు ధైర్యసాహసాలతో ముందుకు వచ్చి నేటికి ముందు తరాలవారికి ఆదర్శ ప్రాయంగా నిలిచి నేడు మన దేశంలో మహిళలు అన్ని రంగాలలో పోటీ పడటానికి కారకులయ్యారు. సరోజినినాయుడు, విజయలక్ష్మీ పండిట్, అనిబిసెంట్, మదర్‌థెరిస్సా, ఇందిరాగాంధీ, రాజకుమారి అమృత కౌర్,కల్పనాచావ్లా, ప్రతిభాదేవీసింగ్ పాటిల్, మీరాకుమారి వంటి వారు ఉన్నారు.
♣ మనరాజ్యాంగంలో మహిళ రక్షణ నిబంధనల ప్రకారం ఆర్టికల్ 14 నిబంధన ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే. 15(1) ప్రకారం స్త్రీ_ పురుష వివక్షత చూపరాదు. 15(3)ప్రకారం స్త్రీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పించవచ్చును. 16(2) ప్రభుత్వ ఉద్యోగాలలో లింగవివక్షత చూపించకూడదు. 19-స్త్రీ,పరుషులకు వ్యక్తి_గత స్వేచ్ఛ హక్కులున్నివి. 23-మనుషులతో బలవంతపు వ్యాపారం వెట్టిచాకిరి నిషేదించాలి, 39 (ఏ) ప్రకారం స్త్రీ పురుషులందరికి సమానమైన జీవన బృతి హక్కులు కల్పించేటట్లు ప్రభుత్వ విధానాలు ఉండాలి. 39 (బి) ప్రకారం స్త్రీ పురుషులకు సమానమైన పనికి సమానమైన వేతనాలు ఇవ్వాలి. 42 ప్రకారం స్త్రీలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలి. 51(ఎ,సి) ప్రకారం స్త్రీల గౌరవానికి భంగం లేకుండా చర్యలు తీసుకోవాలి. లైంగిక నేరాల నిరోధక ఆర్డినెన్స్ 2013 క్రిమినల్‌లా అమెండ్‌మెంట్ బిల్ మహిళలకు రక్షణగా, కామాందుల పాలిట యమపాశంగా ఉన్నది. శిక్షాస్మృతి సెక్షన్‌లు 326(ఎ) 326(భి) ,354(బి),354(డి) 370, 375, 376(ఎ),376(సి) 376(డి) 376(ఇ) స్త్రీల రక్షణకు రూపొందించిన చట్టాలు ఉన్నాయి.
♣ ప్రభుత్వాలు అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలవల్ల స్త్రీల అభివృద్ధికి ప్రత్యేక రక్షణ సౌకర్యాల వలన నేడు స్త్రీలు సమాజంలో అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారు. మాహిళలపై జరిగే హింసలు నిరోధించడానికి కఠినమైన చట్టాలు ఉన్నప్పటికి విచారణ పద్దతులలో లోపాలు ఉండటం వల్లనే నిందితులు తప్పించుకుంటున్నారు. అన్ని రంగాలలో మహిళల స్థాయిని పెంచడం ద్వారా మరియు మానవతా విలువలు సామజిక చైతన్యం ద్వారానే సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం కాగలదు. సెక్షన్ 228 ప్రకారం మానభంగానికి గురైన స్త్రీ అనుమతి లేకుండా ఆమె పేరును గాని, గుర్తింపును గాని ప్రకటించకూడదు. భారతీయ శిక్షాస్మృతి 372,373 సెక్షన్‌ల ప్రకారం వ్యభిచారం కోసం బాలికల కొనుగోలు, అమ్మకం నిషేదిస్తుంది. అంతేకాక మానభంగానికి పాల్పడితే ఐపిసి సెక్షన్ 376 లైంగిక వేధింపులకు గురిచేస్తే ఐపిసి సెక్షన్ 354 ఎత్తుకు పోవడానికి పాల్పడితే 363,373 సెక్షన్‌లు, వరకట్న వేధింపులకు గురి చేస్తే 498 (ఎ) వరకట్న చావులకు ఆత్మహత్యలకు కారణమైతే 304 (బి) కిందకేసు నమోదు చేసి నిందితులపై చర్యలు తీసుకుంటారు.
♣ తమ గృహంలో పనులు నిర్వహించడంతో పాటు సమాజాభివృద్ధి అమలు చేయు ప్రాజెక్టు లలోనూ కార్యక్రమాలోలనూ, సమావేశాలలోనూ పాల్గొంటున్నారు. మహిళలు కేవలం మహిళల సమస్యలనే గాక, పురుషుల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నారు. పని చేసే చోట మహిళలకు రక్షణ నిమిత్తం 2006 లోనే ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించింది. మహిళ నిరంతర యోదురాలు, గెలుపు రుచి తెలిసిన కార్యసాధకురాలు. నిత్య చైతన్య శీలి, సత్యశోధకురాలు, అమ్మగా జోల పాడుతునే, నేతగా అవినీతిపరులను నిద్రపోనివ్వదు. అవసరమైతే తన దారి తానూ ఏర్పరచుకొని పెడదారిని ప్రశ్నిస్తుంది. ఇంత చైతన్యం వున్నా! కొంత సంధిస్తే ఆమెపై ఆత్యాచారాలు, అఘాయిత్యాలు, ఘోరాలు, నేరాలు పెరిగిపోతూనే వున్నాయి. మహిళల రక్షణ కొరకు ఎన్నో చట్టాలను అమలు పరుస్తున్నా విధాన లోపాలు, సమాజిక విలువల పతనం వలన ఇటీవల కాలంలో మన దేశంలో మహిళలపై దాడులు విశృంఖల చర్యగా పెరిగాయి. నేరాల సమస్యను పరిష్కరించేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం ఇదే మొదటిసారి. శిక్షల గురించి ప్రచార లోపాలు,మాదక ద్రవ్యాలు వీటిపై ప్రభుత్వం చోరవచూపి శిక్షలు పటిష్టంగా అమలు పర్చేలా చర్యలు తీసుకుని స్త్రీలను రక్షించడానికి కావల్సిన చర్యలు చేపట్టాలి.

- ఆర్‌వీఎం సత్యం

ఉద్యోగంలో నైపుణ్యత అవసరం

నమస్తే మేడమ్, నా పేరు శ్రావణి. నేను ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నా బాస్ నన్ను ఎప్పుడూ భయపెడుతూ ఉంటుంది. నిన్ను ఉద్యోగంలోంచి తీసేస్తానని అంటూ ఉంటుంది. నాకేమో చాలాబాధగా ఉంటుంది. నాకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు. నేను ఏం చేసి, ధైర్యంగా ఉండి, నిలదొక్కుకోగలను?

- శ్రావణి, హైదరాబాద్

మీరు తప్పక ఈ సమస్యల నుండి వెంటనే బయటపడగలరు. ఇందులో సందేహం లేదు. మీరు భయపడకూడదు. ధైర్యంగా ఉండండి. ఆత్మస్థయిర్యంతో ఉండండి. నిర్బలత్వం మంచిదికాదు. మీరు మీ వ్యక్తిత్వాన్ని దృఢంగా ఉంచుకోండి. భయపడితే, అంతా భయపెడుతూనే ఉంటారు. మీనైపుణ్యాలే మీకు రక్ష. మిమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు. ఈ ఉద్యోగం పోతే ఇంకో ఉద్యోగం వస్తుంది. మీ ఉద్యోగంలో మీరు సంతృప్తిగా పనిచేయండి. ఎవరేమన్నా, మీరు మీ పనిలో రాణించండి. అదే మీకు అండగా ఉంటుంది. మీ విజ్ఞానం, మీ నైపుణ్యాలు, మీ వ్యక్తిత్వం, మీ మూర్తిమత్వం (పర్సనాల్టీ) మీకు రక్ష. భయపడకుండా, మీ పని మీరు చేసుకుపోవాలి. సరైన సమాధానాలు ఇవ్వాలి. కుంచించుకుపోతే, అందరూ హేళన చేస్తారు. అందువల్ల అన్నీ సానుకూలంగా ఆలోచించాలి. అన్నీ మీ దృక్పథం మీద ఆధారపడి ఉంటాయి. వ్యతిరేక భావనల వల్ల అన్నీ వ్యతిరేకంగా కనబడతాయి. అన్నీ మీలోనే ఉన్నాయి. అన్ని సామర్థ్యాలు అన్నీ మీలోనే ఉన్నాయి. మీరు మంచి స్పష్టతతో, అవగాహనతో ఉండాలి. ఉద్యోగాన్ని ఆనందంగా చేయాలి. జీవితంలో అన్నీ ఆనందంగా పరిష్కరించుకోవాలి.



లివర్ సమస్య తీరడం లేదు

నమస్తే మేడమ్, నా పేరు సుజన, నాకు 28 సంవత్సరాలు. నాకు లివర్‌లో ఇన్ఫెక్షన్ వచ్చింది. చాలా నొప్పితో ఉన్నాను. డాక్టర్లకు చూపించాను. కానీ తగ్గటం లేదు. చాలా విరక్తి కలుగుతోంది. నేను ఏం చేస్తే నా జబ్బు పూర్తిగా నయం అవుతుంది?

- సుజన, వరంగల్

మీ జబ్బు పూర్తిగా నయం అవుతుంది. అందువల్ల మీరు ఆనందంగా ఉండండి. ఇప్పుడు ఎన్నో మానసిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఈ మానసిక చికిత్సల ద్వారా శారీరక సంబంధమైన వ్యాధులన్నీ నయమయిపోతాయి. ఇందులో సందేహం లేదు. కేవలం మందుల వల్లే జబ్బులు నయం కావు.

మనస్విని

వీటికితోడు మానసికంగా ప్రశాంతంగా ఉండాలి. ఒత్తిడి, కుంగుబాటు ఉండకూడదు. ముందుగా వ్యాధికి గల కారణాలు తెలుసుకొని, వాటిని నుంచి బయటపడాలి. తరువాత వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకోవాలి. శరీరంలోని మలినాలను పారద్రోలాలి. వ్యతిరేక ఆలోచనలకు స్వస్తి చెప్పాలి. వర్తమానంలో ఆనందంగా జీవించాలి. ఇవన్నీ జరగాలంటే, అయిదారు రకాలైన మానసిక, శారీరక చికిత్సలు నిపుణుల దగ్గర తీసుకోవాలి. వీటి గురించి ఎన్నో శాస్త్రీయ పరిశోధనలు జరిగాయి. వాటి ఫలితాలు శాస్త్రీయత పత్రికలలో ప్రచురితమయ్యాయి. వాటి గురించి తెలుసుకొని మంచి వృత్తి నిపుణుల దగ్గర వైద్యం చేయించుకోండి. తప్పక వెంటనే తగ్గిపోతుంది. కోపం, ఉద్రేకం, ఒత్తిడి లాంటి రుగ్మతలను దరిచేరనీయవద్దు. ఆనందంగా ఉండండి. ఆశావహ దృక్పథం చాలా మంచిది. ప్రతిరోజూ సంతోషంగా ఉండాలి. జీవితం అమూల్యమైనది. ❐



డా॥ ఎం. శారద
సైకాలజీ ప్రొఫెసర్

వృద్ధాప్యంలో చింతలేని జీవితానికి..



- వృద్ధాప్యంలో ఒంటరిగా ఉంటే సమస్యను గుర్తెరిగి సమయాన్ని తగ్గించుకొని పదిమందితో కలిసి తిరగటం చర్చించడం అలవాటు చేసుకోవాలి. చిన్న చిన్న వ్యాయామాలు సమయం కేటాయించి దానిని పాటించాలి. కొందరికి ధ్యానం మంచి చేయగలదు. యోగాభ్యాసం మరి మంచింది. పుస్తకాలు చదవడం, లైబ్రెరీకి వెళ్లడం, సంగీతం వినడం యివి కూడా మానసిక ఉల్లాసాన్ని కల్గించగలవు. ఉదయాన్నే చిన్న పాటి వ్యాయామాలు రోజంతా చురుకకుగా చలాకీగా ఉండేలా చేస్తాయి.

వృద్ధాప్యంలోని నిద్రలేవగానే తలుపు తెరచి బైట ప్రపంచాన్ని ఓ సారి చూడడం కూడా చక్కటి అనుభూతి కల్గిస్తుంది. రాత్రి భోజనానికి ముందుగాని, తర్వాతగాని ఓ అరగంట సేపు నడవాలి. అలా నడిచే వారికి, నడవని వారికన్నా గాఢ నిద్ర పడుతుందని ఓ పరిశోధనలో తేలింది. వయస్సు పైబడిన వారికున్న అసారమైన అనుభవం, మెరుగైన గట్టి తీవ్ర నిర్ణయం పనిలో ఉత్సాహం, ఏకాగ్రత, జాగ్రత్త చిన్న వారికంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వేళ ఆ వ్యక్తి తన బాధ్యతలు ఏ కారణంచేతనైనా నివ్వర్తించలేకపోయినా కుటుంబపరమైన, వృత్తిపరమైన, సామాజికపరమైన బాధ్యతలు ఆ వ్యక్తి వృద్ధాప్యంలో నిరుత్సాహానికి, నిరాశకి లోనవుతారు.

- వృధ్యాప్యంలో చేరిన వారందరూ నిండూ నూరేళ్లూ ఆరోగ్యంగా ఉండాలనుకుంటారు. ఎనభై ఏళ్ల వయసు వచ్చినవారు తమ కెరీర్‌లో యాక్టివ్‌గా కొనసాగాలనుకుంటారు. ఇంకనూ తమకు ఉత్సాహం ఉన్న రిటైర్‌మెంట్ పేరుతో వెనుదిరగతలవలసిస్తుందని వాపోతున్నారు. కాని అన్ని ఏళ్ల జీవించాలకునే వాళ్లల్లో తమ శరీరాన్ని, ఆ శరీరాన్ని (ప్రభావితం చేసే మనసునూ ఆరోగ్యంగా ఉంచుకోవడానికి తగిన కృషి అవసరం) జీవితంలోని కష్టాలకూ కల్లోలాలకూ కలత పడకుండా ఉండాలి. ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుంది. జీవితంలో ప్రతి ప్రశ్నకూ సమాధానం ఉంటుంది. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. వృద్ధాప్యంలో ఆత్మ విశ్వాసం, ఆశావాహ దృక్పథం రెండు కళ్లలాంటిది.

- వృద్ధాప్యంలో అసంతృప్తిని కలిగి ఉన్న వ్యక్తులో బాధలు అనుభవిస్తున్నట్లు లేని నొప్పిని ఊహించుకుంటూ కొంచెం కష్టాన్ని మరింత ఎక్కువగా చెప్పుకుంటారు ఆశావాదులకూ ఒక వేళ సమస్యలున్నా వాటిని ఎదుర్కొనే దారుల కోసం వెతుకుతారు. తగిన పనులు కల్పించకుంటున్నారు. ఇంట్లో వాళ్లకు పిల్లలకు సహకారం అందిస్తారు. మరికొంత మంది ఇంట్లో వారికి సమస్యగా మారుతారు. నువ్వు మాకోసం ఎంతో చేశావు. నువ్వు మాకెంతో విలువైన వ్యక్తివి, కావాల్సిన వ్యక్తివి, నువ్వు ఏ మాత్రం మాకు భారం కాదు అన్న విషయాలు అర్థం అయ్యేలా కుటుంబసభ్యులు ఎల్లవేళలా ప్రవర్తించాలి.

- వృద్ధాప్యంలో ఉన్న వారికి యింట్లో వున్న వారు సమతుల్య ఆహారం కాల్షియం, విటమిన్లు, ప్రోటీన్లు తగిన పిండి పదార్థాలు కొవ్వులు అందేలా చూడాలి. కనీసం ఒక పూటైనా పెద్ద వాళ్లతో కలిసి భోంచేయాలి. వారిని అడిగి అడిగి తినిపించాలి. ఆరోగ్యపరమైన సమస్యల్ని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయక పిల్లలకు ఎలా చూపించుకుంటావెరా అలా చూపించాలి. గౌరవం మర్యాద వారికి తగ్గకుండా కుటుంబం మసలుకోవాలి. చేయాలకున్నా పని సాధించాలకున్నా సరి చేయగల్గిన సాధించ ప్రయత్నంచగల్గిన వారు సంతోషంగా ఉండగలరు. వృద్ధాప్యలోనైనా సరే, వారే అసలైన సంపూర్ణులు. ❐

మౌనం సత్య సాక్షాత్కారాన్నిస్తుంది

సాధారణంగా ఆధ్యాత్మిక ప్రసంగాలను చేసే గురువులను గూర్చి వినియుంటాము. వారి ప్రసంగాలచే ఆకర్షింపబడి వేలమంది వారికి శిష్యులుగా కావటం, ఆశ్రమాలు వెలయటం వాటికి వచ్చే విరాళాలతో అన్నదానాలు చేయటం, విద్యాలయాలను నెలకొల్పటం, వైద్యాల యాలను స్థాపించటం-ఇవన్నీ జరుగుతుంటాయి. ఇక ఆ ఆశ్రమాల్లో భజనలు, కీర్తనలు జరగటం, ప్రాణాపాయం-యోగం-ఆసనాలు నేర్పించటం జరుగుతుంటుంది. అయితే ఓషో (రజనీష్) లావోట్జును గూర్చి చెప్పే విషయాలు వింటే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. లావోట్జుకు వేలమంది శిష్యులుండేవారు. శిష్యులతో పాటు లావోట్జు ఒక ప్రదేశంలో మౌనంగా కూర్చొనేవాడు. ఎలాంటి ఉపన్యాసము ఉండేది కాదు. ప్రతిదినము గంటల తరబడి ఆయన, ఆయన శిష్యులు మౌనంగా కళ్లుమూసుకొని కూర్చొనేవారు. ఎలాంటి చర్చగానీ, ప్రశ్నలు వేయటం గానీ, జవాబులు చెప్పటంగానీ, పాటలు పాడటం గానీ, భజనలు చేయటం గానీ, ఏవీ ఉండేవి కావు. ఆ మౌనంలో మాటలకందని, ఆలోచనలకు అతీతమైన ఏ వ్యవహారం ఆ గురుశిష్యుల మధ్య నడిచేదోగానీ అందరూ తృప్తిగా, హాయిగా ఆనందంగా లేచి వెళ్లిపోయేవారు. సత్యాన్ని దర్శించటానికి, ఆస్వాదించటానికి అదొక్కటే మార్గమని వారికి తెలుసు. శాస్త్రంగానీ, గురువుగానీ సత్యాన్ని ఉన్నదున్నట్టు ఎవ్వరికీ అందించటానికి వీలుకాదు. గ్రంధాలలో సత్యాన్ని గూర్చి ఉంటుంది గానీ సత్యమే ఉండదు. ఒకసారి శ్రీరామకృష్ణ పరమహంస వర్షపాతము ఎంత ఉందో పంచాంగాన్ని చూసి చెప్పు అన్నాడట ఒక అనుచరునితో. అతడు పంచాంగాన్ని చూసి 'ఇంత వర్షము' పడవచ్చు అని చెప్పాడట. రామకృష్ణుడు ఆ పంచాంగాన్ని చేతిలోకి తీసుకొని దాన్ని బాగా పిండి "ఏదీ! ఒక చుక్క కూడా పడలేదే!" అన్నాడట. సాక్షాత్కారము తప్ప వేదశాస్త్రాలు ఒక నిజమైన భక్తుని కోరికను తీర్చి తృప్తి కలిగించలేవు. నీరు, నీరు అని మనం ఎన్ని వేలసార్లు అనినా మన దప్పిక తీరదు. నీటిని తాగితేనే మన దప్పిక తీరుతుంది. అన్నము, అన్నము అని మనం ఎన్నికోట్ల సార్లు పలికినా మన ఆకలి తీరదు. అన్నాన్ని తింటేనే మన ఆకలి తీరుతుంది. ఎన్ని శ్లోకాలు కంఠస్థం చేసినా, ఎన్ని గ్రంథాలు చదివినా, ఎన్ని పుణ్యతీర్థాలు దర్శించినా, ఎన్ని పుణ్యనదుల్లో మునకలు వేసినా, ఎన్ని పూజలు చేసినా మనకు ఆధ్యాత్మికం కలుగదు, మనశ్శాంతి దొరకదు. ఇంద్రియాతీతమైన, వర్ణనాతీతమైన సత్యాన్ని చవిచూసినప్పుడే అఖండమైన ఆనందం, అవగాహనకు అందని పరమశాంతి లభిస్తుంది. అది జరిగేది స్వచ్ఛమైన మౌనంలోనేగాని మాటల్లో కాదు, మంత్రాల్లో కాదు. అందుకే లావోట్జు ఏ ఉపన్యాసాలూ ఇచ్చేవాడు కాదు, ఏ గ్రంథాలూ రాసేవాడు కాదు. ఎనభై ఏండ్ల వయస్సులో హిమాలయ పర్వత శిఖరంలో మౌనంగా శాశ్వతనిద్రలోకి పోదలచి అటువైపు నడిచాడు. విషయం తెలిసికొన్న చైనా చక్రవర్తి-(ఆయన కూడా లావోట్జు శిష్యుడే) ఆయన్ను అడ్డగించమని తన భటులను ఆజ్ఞాపించాడు. లావోట్జు భావితరాల శ్రేయస్సు దృష్ట్యా తనకు కలిగిన సత్యదర్శనానుభవాన్ని గ్రంథస్థం చేస్తే తప్ప ముందుకు పోనివ్వవద్దన్నది ఆ చక్రవర్తి భటులకు ఇచ్చిన ఆజ్ఞ. హిమాలయాల దరిదాపుల్లో భటులు సవినయంగా లావోట్జును అడ్డగించారు. వారి చక్రవర్తిగారి ఆజ్ఞను ఆయనకు విన్నవించారు. ఒక గ్రంధాన్ని రాసిపోవలసిందిగా విన్నవించారు. రాయక తప్పలేదు లావోట్జుకు. ఒక చిన్న పుస్తకాన్ని రాశాడు. అందులోని మొదటి వాక్యం-"సత్యము ఉన్నది-కానీ దాన్ని గూర్చి చెప్పటానికి ప్రారంభిస్తూనే అది అంతర్థానమవుతుంది. ఏమాట చివరకు నేను చెప్పేది కూడా దాన్ని చూపలేదని గుర్తుంచుకొని చదవండి"-అని రాశాడట. సత్య దర్శన విషయంలో మౌనం ప్రాధాన్యతను మాటల నిష్ప్ర యోజనాన్ని చక్కగా గ్రహించిన రమణ మహర్షి ఏనాడూ ప్రసంగాల జోలికి వెళ్లలేదు. ఆయన దానికి అంగీకరించలేదు. ఎవరైనా ఆధ్యాత్మిక ఉపన్యాసం చేస్తారని ఆయనకు చెప్పినప్పుడు, "ఉన్నది మౌనం, ఏమిటని గూర్చి ఉపన్యసిస్తారబ్బా!"అని ఏ వారు ఆ మహర్షి. శాస్త్రాలు, ఉపన్యాసాలు 'గొప్ప పండితు'డన్న పేరు, ప్రతిష్ఠలను, సన్మానాలను-సత్కారాలను తేవచ్చు. మౌనం సత్య సాక్షాత్కారాన్ని కలిగిస్తుంది. మౌనం అఖండానందాన్ని అందిస్తుంది. ఆ తర్వాత ఎన్ని ఉపన్యాసాలిచ్చినా, ఎన్ని గ్రంథాలు వ్రాసినా మన ప్రాధాన్యతను, మాట నిష్ప్రయోజనతను మనం మరచిపోక, ఇతరులకు గుర్తుచేస్తూ పోతే మంచిదేకాదు.

- రాచమడుగు శ్రీనివాసులు

ఉత్తేజం ఓ కెరటంలా...



ఎప్పుడూ అదే ఉద్యోగం...అవే లక్ష్యాలూ, కుటుంబ బాధ్యతలూ... అన్న భావన అప్పుడప్పుడూ మీలో కలుగుతోందా? కాస్త విసుగనిపిస్తోందా? మన జీవితంలో నిస్సారంగా మారిన కొన్ని రోజువారీ అలవాట్లే ఈ నిరుత్సాహానికి కారణం అంటున్నారు నిపుణులు. కొద్దిగా వాటిలో మార్పు చేసుకుంటే పాత ఉత్సాహం సొంతమవుతుందని చెబుతున్నారు. ఆ సమయంలో మామూలు కాలినడక కూడా అద్భుతంగా అనిపిస్తుంది. మీకు ఇష్టమైన 'అభిరుచుల్ని' ఆ సమయంలో చేయడం ఎంతో మంచిది. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ సమయాన్ని ఆఫీసు పనులకు ఉపయోగించవద్దు అంటున్నారు. ❐



దివంగత సిఎం వైఎస్‌జీవిత చరిత్ర ఆధారగా ఆయన చేపట్టిన పాదయాత్ర ఎంతో ప్రాముఖ్యతను సంపాదించుకుంది. ఆ యాత్రలో కీలక ఘట్టాలను ఆధారంగా చేసుకుని రూపొందించిన చిత్రం యాత్ర.. మలయాళ సూపర్‌స్టార్‌మమ్ముట్టి వైఎస్ పాత్రలో నటించారు. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహి వి .రాఘవ్ దర్శకత్వంలో విజయ్ చిల్లా, శశిదేవి రెడ్డి నిర్మించారు. ఈచిత్రం ఫిబ్రరి 8న విడుదల కానుంది. ఈసందర్భంగా ముమ్మట్టితో ఇంటర్వ్యూ..

నేను చేసేవన్నీ డ్రీమ్ రోల్స్..

తెలుగులో చాలా కాలం తర్వాత సినిమా చేయటానికి కారణం?

చాలా రోజుల తర్వాత నేను చేసిన సినిమా యాత్ర.. ఈసినిమా గురించి వినగానే నాకు సరిపోయే పాత్ర అన్పించింది.. స్వాతికిరణంలో ఎలా ఉన్నానో ఇపుడు అలాగే ఉన్నానని అంటున్నారు.అందుకు కారణం ఏంటో నాకు తెలియదు.. అయితే నేను ఎపుడు మంచి గురించే ఆలోచిస్తాను.

మహి వంటి కొత్త దర్శకుడితోఎందుకు పనిచేయాలనుకున్నారు?

నా కెరీర్‌లో నేను 70కిపైగా డెబ్యూ డైరెక్టర్స్‌తో పనిచేశాను.. అలా చూస్తే మహి డెబ్యూ డైరెక్టర్ కాదుగా.. ఈ 70 మంది దర్శకుల్లో ఎక్కువ మంది ఇంకా దర్శకులుగాకొనసాగుతున్నారు. ఇద్దరు తమిళంలో కూడ దర్శకులగా వర్క్ చేస్తున్నారు. ఇపుడు అంరదూ పెద్ద దర్శకులుగా మారారు.. కొత్త దర్శకులు ఓ విషయాన్ని కొత్తగా చెప్పటానికి ప్రయత్నిస్తారని బాగా నమ్ముతాను.

రాజకీయ నాయకుడిగా నటించారు ఎందుకు?

మహి పూర్తిస్క్రిప్టుతోపాటు నాపై నమ్మకంతో వచ్చారు.మంచి నిర్మాతలు ఉనానరు. ఓ లెజెండ్రీ క్యారెక్టర్ చేయాలి..నా వంతుగా ఏమైనా చేయవచ్చుననే భావన రావటంతో సినిమా చేయటానికి అంగీకరించాను.సాధారణంగా రెండు గంటల్లో ఓ మనిషి జీవిత చరిత్ర చెప్పలేమని నా భావన.. వైఎస్‌గారి జీవితంలో కొన్నిఘటనలు ఆధారంగా చేసుకుని తెరకెకి ంచిన బయోపిక్ ఇది.. ఇది ఆయన ఫుల్ బయోపిక్ కాదు. ఆయన పాదయాత్ర ప్రధానంగా సాగే కథ..

వైఎస్‌లా నటించారా?

నేను సినమాలో నటించేటపుడు వైఎస్‌గారిని ఇమిటేట్ చేయాలనుకోలేదు..ఆయనలా మాట్లాడి, నడిచి, ప్రవర్తించటం అనేది సాధ్యం కాదు.. ఆయనలా ఉండే పాత్రను ఆధారంగా చేసుకుని సినిమా చేస్తే అది మంచి కాదు. సక్సెస్‌కాదు.. ఆయన క్యారెక్టర్‌లోని పోల్‌ను ఆధారంగా చేసుకుని సినిమా చేశాం.

ఇప్పటి వరకు మీరు ఎన్ని బయోపిక్స్‌లో నటించారు?

అంబేద్కర్,బషీర్ అనే వారి బయోపిక్స్‌లో మాత్రమే నటించాను.. మరే బయోపిక్‌లో నటించలేదు.

డబ్బింగ్ చెప్పే సమయంలో ఇబ్బందుల ఎదురయ్యాయా?

తెలుగు, మలయాళంలో చాలా పదాలు ఒకేలా ఉంటాయి. కొన్ని చోట్ల కొన్ని పదాలను ఒత్తి పలకాల్సి ఉంటాయి..వాటి విషయంలో కాస్త జాగ్రత్తలు తీసుకుంటూ డబ్బింగ్ చెప్పాను.

తెలుగు సినిమాల్లో ఎలాంటి మార్పులు కన్పిస్తున్నాయి?

ప్రతి ఆర్టిస్టుల పాత్రల ఎంపికలో సెల్కెక్టివ్‌గానే ఉంటున్నాయి.. నేను ఒకపుడు విశ్వనాధ్‌గారి సినిమాలో నటించాను. ఓ రకంగా చెప్పాలంటే అందులో గ్రేషేడ్ ఉన్న పాత్రలో నటించాను.. తర్వాత కోడి రామకృష్ణగారి దర్శకతవ ంలో రైల్వేకూలి సినిమా చేయాల్సి ంది.కానీ కుదరలేదు.. ఇపుడు చేశాను. అయితే ఏదీ ప్లాన్ చేయలేదు.. తెలుగు సినిమా గురించి చెప్పాలంటే వైవిధ్యమైన సినిమాలకు ఆదరణ లభిస్తోంది. మంచి పరిణామమే.

ఈమధ్యకాలంలో తెలుగు సినిమాల ఏం చూశారు?

రంగస్థలం, భరత్ అనే నేను సినిమాలు చూశాను.

నేను 38 ఏళ్లుగా సినిమా రంగంలో ఉన్నాను. ఇపుడు రాజకీయాల్లోకి ఎందుకు వెళ్లాలి.. ఇవే నా రాజకీయాలు..



జీవితం ఎవరినీ వదిలిపెట్టదు.. పరిశ్రమకు ఎంతో మంది వస్తారు వెళ్తుంటారు. సర్దుబాటు తన ఇక్కడ ఇంపార్టెంట్ అని నేను అనుకుంటాను. అలాగే పనిచేశాననితెలిపారు ప్రముఖ గేయరచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి.. ఇంతకాలానికి తనకు పద్మశ్రీ వచ్చినందుకు ఎంతో సర్‌ప్రైజ్ అయ్యానని తెలిపారు. పద్మశ్రీ ఇవ్వండి అని బతిమాలుకోలేదని అన్నారు. సినీ సాహిత్యమనే వ్యవసాయంలో తనకు లభించిన ఫలసాయం పద్మశ్రీగా ఆయన అభివర్ణి ంచారు.. ఈ పురస్కారానికి తన పేరు సూచించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.. ఈసందర్భంగా సినీమీడియా అడిగినప్రశ్నలకు తనదైనశైలిలో 'సిరివెన్నెల' స్పందించారు..

ఇంజనీరింగ్ చేసినవారి కష్టాలు



వెండితెరపై సరికొత్త ప్రేమకథా చిత్రం '4 లెటర్స్' త్వరలో విడుదలకు ముస్తాబవుతోంది.. ఈసందర్భంగా చిత్ర నిర్మాత ఉదయ్‌కుమార్, దర్శకుడు రఘురాజ్ కలిసి శుక్రవారం మీడియాతో మాట్లాడారు..తొలుత దర్శకుడు ఆర్.రఘురాజ్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌ను దృష్టిలోపెట్టుకుని తీశామ న్నారు. ఈచిత్రాన్ని ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కు అంకితమిస్తున్నామని వెల్లడించారు.. ఇంజనీరింగ్ చేసినవారి కష్టాలు తెలుసుకున్నాను. అలాగే ఈస్టోరీ పుట్టిందన్నారు. ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కు మాసినిమాలో ఒక మెసేజ్ కూడ ఉంటుందన్నారు.. లవ్ ఎట్ సెకండ్ లుక్ అన్న కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందకు ఈచిత్రం రాబోతోందన్నారు. అందరికీ నచ్చుతుందని. యూత్‌కే కాదు పెద్దవాళ్లకు కూడ తప్పకుండా నచ్చుతుందన్నారు. రిచ్ లొకేషన్లలో చిత్రీకరించటం జరిగిందన్నారు. మొత్తం కలిపి 75 రోజుల్లో ఫస్ట్‌కాపీని రెడీ చేసినట్టు తెలిపారు.. షెడ్యూల్‌కు సహకరించిన దొమ్మరాజు భాస్కర్‌రాజుగారికి థ్యాంక్స్‌అ ని తెలిపారు.. హీరోహీరోయిన్లు ఈశ్వర్, తువా చక్రవర్తి, అంకిత మహారాఫిలకు మొదటి సినిమా అయినా చాలా చక్కగా నటించారన్నారు.. నిర్మాత ఉదయ్‌కుమార్ దొమ్మరాజు మాట్లాడుతూ ప్రస్తుతం యూత్‌ట్రెండ్‌కు కనెక్ట్ అయ్యే చిత్రమని తెలిపారు.. ప్రస్తుతం కొత్త హీరోల హవా సాగుతోందని, ఈ ఏడాది కూడ కొత్తనీరు జోరుగా ప్రవహిస్తోందన్నారు.. ఈశ్వర్‌లో మంచి యాక్టర్ ఉన్నాడని, సినిమాపై పాషన్ ఉందన్నారు.. తనని హీరోగా పెట్టి సినిమా తీయొచ్చు అని సత్యానంద్‌గారు చెప్పటంతో మాకు ఈశ్వర్‌పై మరింత నమ్మకం పెరిగిందన్నారు. తను డాక్టర్ కావాలన్నది నా కోరిక, కానీ తను యాక్టర్ అవుతున్నాడు. తన ఇష్టానికిప్రాధాన్యత ఇస్తూ ఎంకరేజ్ చేస్తున్నామన్నారు. అందుకే మేము బ్యానర్ స్థాపించి ఈశ్వర్‌ను హీరోగా 4 లెటర్స్ సినిమా ప్రారంభించటం జరిగిందన్నారు. కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా తీర్చిదిద్దామన్నారు ప్రజంట్ యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుందన్నారు.. ప్రేక్షకులకు నచ్చే రిలేషన్స్, ఎమోషన్స్ ఉంటాయన్నారు. సినిమా రిలీజ్ అయ్యాక ప్రేక్షకులు మెచ్చేలా మా సినిమా ఉంటుందని నమ్మకంగా చెప్పగలను అని అన్నారు.



జాతీయస్థాయిలో టీచ్ ఫర్ ఛేంజ్ ..



మేము సైతం కార్యక్రమంతో అపన్నులను ఆదుకోవటానికి ముందుకు వచ్చి తన పెద్దమనసుచాటుకున్న నటి లక్ష్మి మంచు.. మరో సామాజిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.. టీచ్ ఫర్ ఛేంజ్ పేరుతో ఎలాంటి లాభపేక్ష ఆశించనిసంస్థను ఏర్పాటు చేయటంతోపాటు దాని ద్వారా నిరుపేద



చిన్నారులకు చదువు చెప్పించే బాధ్యతను తీసుకున్నారు ఐటి సంస్థలకు కావాల్సి న సమాచారాన్ని ఇస్తూ డిజిటల్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్‌లోని పెగా సిస్టమ్స్‌తో కలిసి టీచ్ ఫర్ ఛేంజ్ ద్వారా జాతీయస్థాయిఓల సేవలు అందించనున్నట్టు ప్రకటించారు.. వసతుల లేమితో ఇబ్బందులు పడే చిన్నారుల్లో అక్షరాస్యత అభివృద్ధి చేయటంతోపాటు వారిలో నాయకత్వ లక్షణాలు , నైపుణ్యం పెంచేలా తీర్చిదిద్దనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో లక్షల సంఖ్యలో ఉన్న 3 నుంచి 5 సంవత్సరాల చిన్నారులకు మెరుగైన విద్యను అందించే దిశగా టీచ్ ఫర్ ఛేంజ్ కృషిచేయనుందని తెలిపారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వివిధ కమ్యూనిటీకలు చెందిన చిన్నారుల్లో అక్షరాస్యత నైపుణ్యాలను మెరుగుపరచటానికి ఈ ఎన్జీఒ పనిచేస్తుంది.. ఇందులో భాగంగా శిక్షణ పొందిన వాలంటీర్లు ఎన్జీఒ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లకు విద్యను బోధిస్తారు. ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ, వైజాగ్‌ల్లో చురుగా ఉన్న ఎనీ ్జఒ ఈ విద్యాసంవత్సరం నుంచి ముంబై, ఢిల్లీ , లక్నో, చెన్నైలకు కూడ కార్యకలాపాలను విస్తరించనున్నారు.. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు జయాబచ్చన్, రేణుకా చౌదరి, ఎంపిలు మూన్‌మూన్‌సేన్, రాజకీయనాయకురాలు గీతారెడ్డి, ప్రముఖనటుడు డాక్టర్ ఎం.మోహన్‌బాబుతోపాటు ఆదితిరావు హైదరి, సునీల్ సేట్, తాప్సీ, రకుల్‌ప్రీత్‌సింగ్, రియా చక్రవర్తి, రెజీనా కసాండ్ర, సూరజ్ పంచోలీ, కుబ్రాసైత్ సహా పలువురు సినీ,ఫ్యాషన్ ప్రముఖులు పాల్గొన్నారు.



'శివాజీ' తర్వాత డిఫరెంట్ పాత్ర



ఆల్ వెరైటీ మూవీ మేకర్స్ (ఎవిఎం) బ్యానర్ టైటిల్‌కు తగ్గట్టే వెరైటీ చిత్రం తీశారు.. వెరైటీ కంటెంట్‌తో సినిమా తీసి ఈ సీజన్‌లో హిట్ కొట్టేందుకు వస్తున్నారు అని అన్నారు సీనియర్ హీరో సుమన్.. ఆయన ఓ కీలక పాత్ర పోషించిన చిత్రం బిచ్చగాడా మజాకా.. ఫిబ్రవరి 1న విడులైంది.. అర్జున్ రెడ్డి, నేహా దేశ్‌పాండే హీరో హీరో యిన్లుగా నటించారు. కెఎస్ నాగేశ్వరరావు దర్శకుడు, ఎస్‌ఎ రెహమాన్ సమర్పణలో బి.చంద్రశేఖర్ నిర్మించారు.. శ్రీ వెంకట్ సంగీతం అందించారు.. ఈసందర ్భంగా సీనియర్‌హీరో సుమన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.. ఆయన మాటల్లోనే.. ఈ బ్యానర్ పేరు వెరైటీ ..అందుకు తగ్గ చిత్రమిది.. కథ వినగానే విభిన్నంగా అన్పించింది.. రెగ్యులర్ హీరోయిన్ ఫాదర్ తరహా పాత్ర కాదు.. అది పూర్తి కథ విన్నాను. ఇది రొటీన్ ప్రేమ కథా చిత్రం కానేకాదు.. దీంట్లో కామెడీ, ట్రాజెడీ, నెగెటివ్, పాజిటివ్ అన్ని కలిపి ఉన్న పాత్ర నాది.. చాలా ప్రాక్టికాలిటీ ఉన్న పాత్ర.. నెగెటివిటీకీ కారణం.. పాజిటివిటీ లాజిక్ ఉనన పాత్ర ఇది.. ఈ కారణాలన్నీ నాకు నచ్చాయి. పతాక సన్నివేశాదాకా టెన్షన్ ఉండేలా తెరకెకి ్కంచారు.. విభిన్నమైన పాత్రలోనటనకు ఆస్కారం ఉంటుంది.. అలాగే దర్శకుడు విన్పించిన స్క్రీన్‌ప్లే ఆకట్టుకుంది.. దర్శకుడు చాలా అనుభవజ్ఞుడు.. రియల్‌స్టార్ శ్రీహరితో మంచి సినిమాలు తీశారు.. ఆయన అనుభవానికి అడుసుమల్లి విజయ్ వంటి ఛాయాగ్రహకుడు తోడు అవ్వటం ప్లస్ అయ్యింది.. ఇందులో నా పాత్ర ఎంతో ప్రత్యేకమైందని చెప్పగలను.

హీరో అర్జున్‌రెడ్డి కొత్తకుర్రాడే అయినా తను బాగానే చేశాడు.. హీరో అంటే రొమాన్స్, లవ్ ట్రాక్ పక్కన పెడితే పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉనన పాత్రలో నటించాడు.. పాటలు, ఫైట్స్‌లోనూ చక్కగా చేశాడు.. అమ్మాయి..అబ్బాయి ప్రేమకథ రొటీన్ అయినా ఇందులో ఓ సందేశం ఆకట్టుకుంటుంది.. కష్టపడి పనిచేయటం ఎందుకు షార్ట్‌కట్‌లో డబ్బు వచ్చేస్తే.. ఎంజాయ్ చేసేద్దాం అనే ఆలోచన ఉన్న యువతరానికి సంబంధించిన కథను చూపించారు.. నిర్మాతల సహకారం ఎంతో గొప్పది.. దర్శక, నిర్మాతలు ఓ మంచి పాత్ర ఇచ్చినందుకు చాలా థ్యాంక్స్..సుమన్ ఓ వెరైటీ పాత్ర చేశాడన్న పేరొస్తుంది ఈ చిత్రంతో..

'దిక్సూచి' ఆడియో విడుదల



బాలనటుడుగా 30 సినిమాలు , నెంబర వన్ సినిమాతో 1993 లో సినిమాల్లోకి ఎంట్రీ, చైల్డ్ ఆర్టిస్టుగా కన్పించి ఆ బాలుడు కుర్రాడిగా మారి హీరోగా రూపాంతరం చెందిన నాలుగు సినిమాలు చేసేశాడు. నటుడిగా 25 సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్న ఆ కుర్రాడి పేరు దిలీప్ కుమార్ సల్వాది.. దిలీప్‌కుమార సల్వాది హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం దిక్సూచి.. డివోషనల్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని శైలజ సముద్రాల, నరసింహా రాజు రాచూరి నిర్మిస్తున్నారు.. బేబి సనిక సాయి శ్రీ రాచూరి సమర్పణలో వస్తున్న ఈచిత్రం ఆడియోను హైదరాబాద్‌లో విడుదల చేశారు.. హీరో, దర్శకుడు దిలీప్‌కుమార్ మాట్లాడుతూ, ఆడియెన్సే తన గెస్టులని చెప్పారు.. ఈసినిమా చాలా బాగా వచ్చిందని, ఫ్యామిలీతో వెళ్లి చూసే చిత్రమన్నారు.. 1970 బ్యాక్‌డ్రాప్‌లో స్టోరీ. డైరెక్టర్ పద్మనాభ్, నటుడు గాంధీ, బాలనటుడు దస్వీ, ప్రొడ్యూసర్ రాజు, నటుడు అరుణ్, సుమన్, చాందిని తదితరులు మాట్లాడారు.

హీరోతో పెళ్లి ఫిక్స్

అఖిల్ అక్కినేని నటించిన తొలి చిత్రం 'అఖిల్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది సయేషా సైగల్.. ఆ తర్వాత కోలీ వుడ్‌లో ఎంట్రీ ఇచ్చి అక్కడ బిజీగా మారిపోయింది.. ఇక ఈ భామ తమిళ హీరో ఆర్యను పెళ్లిచేసుకోనుంది.. కొంతకాలంగా వీరిమధ్య ప్రేమ నడిచిందట.. ఇరుకుటుంబాలు అంగీకరించినట్టు సమా చారం.. మార్చి 9, లేదా 10న హైదరాబాద్‌లో వీరి పెళ్లి గ్రాండ్‌గా జరగనుంది.

'రహస్యం'



సాగర్ శైలేష్, రితిక హీరో హీరోయిన్లుగా శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం రహస్యం. ఇక ఈ చిత్రం ఫిబ్రవరి 1న విడుదల కానుంది.. కబీర్ రఫీ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రాన్ని భీమవరం టాకీస్ అధినేత రామ సత్యనారాయణ నిర్మిస్తున్నారు. జబర్దస్త్ ఫేం అప్పారావు, ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. సుధాకర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.




వార్త, ఖమ్మం, శనివారం ఫిబ్రవరి 2 2019

స్వచ్ఛతకు పురస్కారం!

తేజస్విది ఒంగోలు. తండ్రి వ్యాపారి. తల్లి గృహిణి, వారికి ఆమె ఒక్కతే కూతురు. ఇంజనీరింగ్ చదువుతున్నప్పుడు ఒక పత్రికలో ఒంగోలు చాలా వెనుకబడి ఉందని చాలా బాధపడింది. అందుకు కారణాలేమిటని శోధిస్తే అపరిశుభ్రత ఎక్కువని తెలిసింది. తన వంతుగా ఏమైనా చేయగలదా అని ఆలోచించింది. అందుకు సొంతంగా ఒక ఫౌండేషన్‌ను ప్రారంభించింది. పదిమంది స్నేహితులతో కలిసి ఒంగోలులో భూమి ఫౌండేషన్‌ను ప్రారంభించింది. పట్టణాన్ని స్వచ్ఛంగా మార్చాలన్న లక్ష్యంతో శుభ్రం చేసిన ప్రాంతాలను రంగులు వేసి 'వన్ గోల్ క్లీన్ ఒంగోల్' అంటూ స్ఫూర్తి నినాదాలు రాయడం ప్రారంభించింది. చూసిన వాళ్లు బాగుందని మెచ్చుకున్నారు. అయితే చాలా ప్రాంతాల్లో శుభ్రం చేసినా చెత్త వేసేవారు. పోస్టర్లు అంటించేవారు. అధికారుల దృష్టికి తీసుకువెళితే మొదట్లో పట్టించుకున్నారు. తరువాత అదీ కరువైంది. దాంతో గాంధీగిరిని ఎనుకున్నారు. ఎన్నిసార్లు చెత్త వేసినా తిరిగి శుభ్రం చేయడం చేసేవాళ్లు. దాంతో కొన్నాళ్లకు చెత్త వేయడం మానేశారు. రంగులు వేసిన చోట్ల చక్కటి ముగ్గులు వేసి పూలమొక్కలు పెట్టారు. కొంతమంది పోకిరీలు వాటిని పగులగొట్టేవారు. అయినా మళ్లీ పెట్టేవారు. కొన్ని విసుగువచ్చి అసలు ఈ పనిని ఆపేయాలనుకున్నామని తేజస్వి అంది. ప్రతికూల పరిస్థితిలోనే సానుకూలత వెతుక్కోవాలని తండ్రి చెప్పడంతో తన బృంద సభ్యులే తన బలంగా సమస్యలను ప్రజలకు తెలియజేయాలనుకుంది. సంస్థ పేరుతో ఫేస్‌బుక్ పేజ్‌లో లైవ్ పెట్టింది. అది కాస్త వైరల్ అయింది. ఒక్కరోజులోనే యాభైవేల వ్యూస్ వచ్చాయి.





మరుసటి రోజు అధికారుల నుండి ఫోన్లు కూడా వచ్చాయి. కేరళలో వరదలు వచ్చినప్పుడు తేజస్వి బృందం కొంత సహాయాన్ని అందించింది. ఒంగోలు, దాని చుట్టుపక్కల దాదాపు 120 ప్రాంతాల శుభ్రం చేసారు. అలా హైదరాబాద్‌లోను వీరి సేవలు ప్రారంభించారు. పదిమందితో ప్రారంభమైన వీరి సంస్థలో ప్రస్తుతం మూడు వేలకు పైగా సభ్యులున్నారు. తేజస్వి బృందం చేస్తున్న పనులే వారికి గుర్తింపు తెచ్చాయి. వారి రాష్ట్ర ప్రభుత్వం నుండి మూడుసార్లు స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోను అవార్డు అందుకున్నారు. టెక్ మహేంద్రాలో ఉద్యోగం చేస్తున్నా తేజస్వి తన సంస్థ పనులు నిత్యం పర్యవేక్షిస్తుంటుంది. సంస్థ చేస్తున్న పనులను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడే అవకాశాన్ని కల్పించింది. ఇది తనకో మధుర జ్ఞాపకం అంటుంది. తేజస్వి. ఒంగోలును స్ఫూర్తిగా తీసుకోండి అని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న మాటలు తనకు సేవ చేయాలనే స్ఫూర్తిని పెంచాయంటుంది.

రచనలకు ఆహ్వానం

యువచైతన్యం, ఆశలు, ఆశయాలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, ఆసక్తి కలిగించే సంబంధిత అంశాలు, కొత్తపోకడలు తదితర విషయాలపై రచనలు'యువ' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

ఇ-పత్రిక

చదువు- ఉద్యోగం రెంటికీ మధ్యలో ఉన్న యువతీ యువకుల పరిస్థితి ఎలా ఉంటుందో హైదరాబాద్‌కు చెందిన శ్రీచరణ్ లక్కరాజుకు బాగా తెలుసు. పట్టాతో పాటు విద్యార్థులు ఇంకా ఏమేం సంపాదించాలో ఆ నైపుణ్యాలను ఎలా వినియోగించుకోవాలి వారికి చెప్పాలనుకున్నారు. అందుకు ఆన్‌లైన్‌ని వేదికగా ఎంచుకున్నాడు. కొంత కాలం ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేసిన ఇంజనీరు స్నేహితుడితో కలిసి స్టుమ్యాగ్జ్ అనే డిజిటల్ మ్యాగజైన్ ప్రారంభించాడు. ఏడు ప్రత్యేకమైన ఫీచర్లు ఉన్న స్టుమ్యాగ్జ్.కామ్ ద్వారా విద్యార్థులు చాలా పనులు చేసుకోవచ్చు. ఒక విధంగా ఆన్‌లైన్ విశ్వవిద్యాలయంలా పనిచేస్తుంది. చిన్న చిన్న నగరాలు, పట్టణాల్లో ఉండే మామూలు కాలేజీ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఎలాంటి వేదికా లేదని ఆ లోటును తాము తీరుస్తున్నామని అంటోంది స్టుమ్యాగ్జ్ బృందం. విద్యార్థుల్లో రకరకాల ప్రతిభానైపుణ్యాలు ఉంటాయి. ఆ నైపుణ్యాలు అసవరమైన సంస్థలు ఉంటాయి. ఇద్దరినీ కలిపే వేదిక ఈ డిజిటల్ మ్యాగజైన్. ఫీజుల్ని డిజిటల్ పేమెంట్స్ రూపంలో కట్టడం నుంచి అసైన్‌మెంట్స్ సబ్‌మిట్ చేయడం వరకూ విద్యార్థులు తమ నైపుణ్యాల గురించి రాసుకోవడం నుంచి ఉద్యోగావకాశాల వివరాల వరకూ అన్నీ ఇందులో ఉంటాయి. కాలేజీలు ఇందులో సభ్యత్వం పొందడం ద్వారా ఈ సౌకర్యాలను వినియోగించుకోవచ్చు. మామూలు వెబ్‌సైట్లు చాలా ఉన్నా ఇలా రెండు పక్షాలు నేరుగా కమ్యూనికేట్ చేసుకోవడానికి వీలయ్యే అవకాశం ఈ ఒక్క వెబ్‌సైట్‌కి మాత్రమే ఉంది. అందుకే ఇది ఫోర్బ్స్‌నీ ఆకర్షించింది. మొదట్లో సొంతంగా పెట్టుబడి పెట్టినా తర్వాత బయటి నుంచి పెట్టుబడులు వచ్చాయని గ్లోబల్ స్టూడెంట్స్ ప్లాట్‌ఫామ్‌గా దీన్ని తీర్చిదిద్దడమే తమ ఆశయమని అంటుటూ వివరించారు ఈ పత్రిక బృందం వారు.





పొదుపు అవసరం

నీరూశర్మ సంపాదించడానికి ముందే పొదుపు ఎంత అవసరమో బాగా అర్థం చేసుకుంది. చదవుకుంటున్న రోజుల్లో తన తండ్రి వ్యాపారంలో నష్టపోవడం చూసిన ఆమె ఆ కష్టాల్ని చూస్తూ పెరగడంతో నీరూశర్మకు డబ్బు విలువ బాగా తెలిసొచ్చింది. సంపాదిస్తున్నప్పుడు కూడా పొదుపు చేయాలన్న విషయాన్ని మరచిపోలేదు. అలా దాచుకున్న డబ్బుకు కాస్త బ్యాంకు రుణాన్ని జోడించి ఒక ఇల్లు కట్టింది. ఆ తర్వాత సంపాదించిన డబ్బును పెద్ద చదువులకు ఖర్చు చేసింది. కార్నెగీ మెలన్ యూనివర్సిటీ నుండి మేనేజ్‌మెంట్ డిగ్రీ అందుకుంది. అమెజాన్‌లో ఉద్యోగం నీరూ ఆలోచనల్ని మార్చేసింది. ఆ ఆవరణలో ఉన్నప్పుడే వ్యాపారవేత్త కావాలని నిర్ణయించుకుంది. కొద్దిమందితో కలిసి ఇన్ఫీబీమ్‌ను స్థాపించింది. కంపెనీ ఏర్పాటు కోసం ఏ సంస్థను ఆశ్రయించలేదు. ఉన్న డబ్బుతోనే పొదుపుగా ఖర్చు పెట్టింది. ఆ తర్వాత ఐపివో ద్వారా నాలుగు వందల యాభై కోట్ల రూపాయలు సమీకరించుకుంది ఇన్ఫీబీమ్ ద్వారా నీరూ.



పదిమందిని నవ్వించి..

ప్రతి ఒక్కరికి ఏదో సాధించాలని ఉంటుంది. ఆ పరుగులో ఆశలు, ఎక్కడో జారిపోతుంటాయి. మరికొందరు ఆశని ఆశయంగా మార్చుకుంటారు. అనుకున్నది సాధిస్తారు. అలా తన ఆశయాన్ని నెరవేర్చుకున్న యువకుడు నవీన్‌కు చిన్నప్పటి నుండి నటన అంటే ప్రాణం. చదువుకునేటప్పుడు నటుడు కావాలని నిశ్చయించుకున్నాడు. బుద్ధిగా చదువుకుని ఉద్యోగం సాధించాలని ఇంట్లో వాళ్ల కోరిక. బీటెక్ పూర్తి చేశాడు. చదువుకి తగినట్లు లండన్‌లో ఉద్యోగం. ఇక పెళ్లి చేద్దాం అనుకున్నారు. నవీన్ మనసు మాత్రం కెమెరా మీదే లగ్నమైంది. ఉద్యోగాన్ని వదిలిపెట్టి సినిమాల్లో నటించేందుకు ప్రయత్నించసాగాడు. చూసేందుకు బాగుంటాడు. అయినా అవకాశాలు రాలేదు. అడిషన్ జరిగే చోట్ల వందల మంది ఉన్న క్యూలో గంటల తరబడి నిలబడేవాడు. అయినా ఫలితం దక్కలేదు. రెండేళ్ల ప్రయత్నించినా అవకాశాలు రాలేదు. దేన్నైనా నవ్వుతూ స్వీకరించగల పరిపక్వతని అందించాయి. స్టాండప్ కమెడియన్‌గా మారి తన అనుభవాలతో పదిమందినీ నవ్వించడం మొదలుపెట్టాడు. దాంతో జీవితానికి ఊతం లభించినట్లయింది. నెమ్మదిగా తనలోని ప్రతిభను నిరూపించుకోసాగాడు. కొన్ని సినిమాల్లో నటించేందుకు అవకాశాలు దొరికాయి. డిజిటల్ మీడియాతో నవీన్ ప్రతి మొబైల్‌లోను కనిపించాడు. నవీన్ చెప్పే డైలాగులు వాట్సప్‌లో వైరల్ అయ్యేవి. ఒకప్పుడు ఎదురు చూసిన అవకాశాలు అతన్ని వెతుక్కుంటూ వచ్చాయి. ఒకరోజు దంగల్ సినిమా దర్శకుడి నుంచి పిలుపు వచ్చింది. తెలుగు సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. వెల్లువెత్తుతున్న అవకాశాలు నవీన్‌కు ఉక్కిరిబిక్కిరి చేశాయి. అదృష్టం అతన్ని ఆటపట్టించాలని చూసింది. పట్టించుకోకపోయేసరికి తనే ఒక మెట్టు దిగి వచ్చింది.



ఆరోగ్య సూత్రాలందించే వెబ్‌సైట్


టెక్నాలజీ చాలా రంగాల్లో మార్పులు తెచ్చినట్ల వైద్య రంగంలోను మార్పులు తెచ్చింది. ఆరోగ్య సమాచారంతోపాటు వైద్యులు ఇతర రకాల వైద్య సేవలు అందించేవారు ఇప్పుడు అందుబాటులో ఉంటున్నారు. అందుకు స్టార్టప్ సంస్థలు తోడ్పడుతున్నాయి.

అమ్మలు కాబోతున్న వారకీ, అమ్మ అయ్యే వాళ్లకి అనుభమున్న పెద్దవాళ్లు పక్కన ఉంటే ధైర్యంగా ఉంటుంది. ఉమ్మడి కుటుంబాల్లో ముందుతరం వాళ్లు తమ జ్ఞానాన్ని తరువాతి తరం వాళ్లకి అందించేవారు. చిన్న కుటుంబాల్లోని ఈతరం అమ్మలు పడుతున్న ఇబ్బందిని గుర్తించి ఆ లోటుని భర్తీ చేయడానికి 'మమ్స్‌ప్రెసో' వెబ్‌సైట్ ఆప్ వచ్చింది. ఇందులో ప్రెగ్నన్సీ సమయాల్లో పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలూ, చిట్కాలు ఇంకా పసి పిల్లలూ, చిన్నారుల పెంపకం గురించి అనుభజ్ఞులైన అమ్మలు తమ అనుభవాలను పంచుకుంటారు. ఏదైనా సందేహం ఉంటే సందేహాల విభాగంలో అడిగితే అది చదివిన వాళ్లు సమాధానాలు చెబుతారు. ఒక రకంగా ఇది అమ్మల సోషల్ నెట్‌వర్క్ అని చెప్పవచ్చు. దీన్ని ప్రారంభించింది. విశాల్, ప్రశాంత్, అసీఫ్. ఈ మధ్య అమ్మలకే కాకుండా అన్ని వయసుల వారికి నిత్య జీవితంలో ఉపయోగపడే సమాచారం ఈ వెబ్‌సైట్‌లో పెడుతున్నారు. ఇంగ్లీష్‌తోపాటు హిందీ, తెలుగు, బెంగాలీ, మరాఠీ, తమిళ భాషల్లో సమాచారం ఉంటుంది. ఇందులో కథనాలు రాసేవాళ్లకి గౌరవ వేతనాలు కూడా ఇస్తారు.



అందమైన వాచ్‌లు

వాలంటైన్ డే అనగానే అబ్బాయిలు, అమ్మాయిలు ఒకరికొకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. యువతకు క్రేజీగా ఉండేలా వారిన మనసుకు నచ్చేలా మార్కెట్‌లో రకరకాల వస్తువులు దొరుకుతున్నాయి. వాటిలో చేతికి అందంగా అమరే వాచ్‌లలో కొన్ని రకాలు ఇక్కడ మీకోసం..















ఆర్థికలోటు కట్టడి

జిడిపిలో 3.4% లక్ష్యం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఆర్థికలోటు జిడిపిలో 3.4శాతానికి తీసుకు రావాలని నిర్ణయించారు. ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్ శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎన్నికల వరాలు కురిపించారు. రైతులకు 75వేల కోట్లతో ప్యాకేజీ, రుణపరపతి పెంపు, గిట్టుబాటుధరల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆర్థికలోటు ఈ ఏడాది స్థూల దేశీయోత్పత్తిలో 3.4శాతానికి కుదించాలని నిర్ణయించామన్నారు. అన్ని ఆదాయపు పన్ను రిటర్నులు 24 గంటల్లోనే ప్రాసెస్‌చేసి రీఫండ్‌లు సైతం తక్షణమే అదేరోజు పంపిణీచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్ వాహనాలు, ఇంధన ఆదా వాహనాలు, ఇంధన సంరక్షణ, పునరుత్పత్తి విద్యుత్ వంటి వాటిపై ప్రభుత్వం భారత్‌ను కాలుష్యరహిత దేశంగా తీర్చిదిద్దాలని నిర్ణయించిందని వెల్లడించారు. రానున్న ఎనిమిదేళ్లలో భారత్ 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందన్నారు. ఐదేళ్లలోనే ఐదులక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారుతుందని, ఎనిమిదేళ్లకు పదిలక్షలకోట్ల డాలర్లకు చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదని పేర్కొన్నారు. ఇక ఈ సారి రైల్వే బడ్జెట్ 1.58 లక్షల కోట్లుగా నిర్ణయిం చారు. రైల్వే మౌలికవసరులు పెంచడమే లక్ష్యంగా వెల్లడించారు. 2018-19 సంవత్సరం అత్యంత భద్రతాపూర్వ సంవత్స రంగా రైల్వే చరిత్రలో నమోదయిందన్నారు. అంతేకాకుండా కాపలాలేని రైల్వే గేట్లను మొత్తం తీసివేయాలని నిర్ణయించామన్నారు. దీనివల్ల ప్రమాదాలు అరికట్టేందుకు వీలుంటుందన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న రైల్వేలను మెరుగుపరుస్తామని, 98.4శాతం నుంచి 95శాతానికి సౌకర్యాలు మరింత పెంచుతున్నట్లు వెల్లడించారు. వచ్చే రెండేళ్లలో ఆదాయపు పన్ను రిటర్నులు తక్షణమే ప్రాసెసింగ్ అదేరోజు తిరిగి పంపిణీ వంటివి ఉంటాయన్నారు. డిజైటైజ్‌చేయడంద్వారా ఎంతో మెరుగైన మైలకవసరులు కేటాయిస్తామన్నారు. జిఎస్‌టి భారాన్ని గృహవాసులపై తగ్గిస్తామని అఊన్నారు. ఒక మంత్రులబృందం ఈ అంశాన్ని పరిశీలిస్తోందన్నారు. కిసాన్ సమృద్ధి నిధి కింద ప్రధాని కిసాన్ స్కీం బడ్జెట కేటాయింపులు 75 వేల కోట్లు సాధించింది. 12కోట్ల రైతు కుటుంబాలు ఏడాదికి మూడుసార్లు రెండువేల చొప్పున ఆర్థికసాయం పొందుతారని వెల్లడించారు. పంటరుణాలపై వడ్డీ సబ్సిడీ, రెట్టింపు, సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రాయితీ వంటివి ఇచ్చారు. పన్ను వసూలు 12 లక్షలకోట్లకు పెరుగుతాయని ప్రస్తుతం ఆరు లక్షల కోట్లను పెంచి 12 లక్షల కోట్లకు పెరుగుతా యన్నారు. అన్ని రిటర్నులను 24 గంటల్లోనే ప్రాసెస్‌చేసి రీఫండ్‌లు ఇస్తామన్నారు. వచ్చేరెండేళ్లలోనే ఈసౌకర్యం పెరుగుతుందన్నారు. అసంఘటితరంగ కార్మికులకు ఎన్నికల హామీని పెంచారు. ఆర్థిక మంత్రి మెగా పింఛన్ పథకాన్ని ప్రకటించారు. రిటైర్ అయిన తర్వాత రూ.3వేల చొప్పున నెలావారీ చెల్లించేందుకు వీలుంటుంది. పది కోట్ల మంద ఇకార్మికులకు ఈ అసంఘటిత రంగంలో మేలు జరుగుతుందని తేలింది. దేశీయ కార్మికులు, బీడీ కార్మికులు, ఇంటిపనివాళ్లు, చిన్నషాపు కార్మికులు వంటి వారికి ఈ బీమా వర్తింపచేస్తామని, ప్రభుత్వం ఆదాయ పరిమితిని ఇప్పటికీ నిర్ణయించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ ఆర్థికసంవత్సరంలోనే రైల్వేలు 64,587 కోట్లు సాధిస్తాయని, రైల్వేల నిర్వహణ నిష్పత్తి 94.2శాతం నుంచి 95శాతంగా ఉంటుందని వెల్లడించారు.

> రైతాంగానికి 75వేల కోట్ల రైతుబంధు
> అసంఘటిత రంగ కార్మికులకు నెలకు రూ.3వేల పింఛన్
> కార్పొరేట్ రుణ బకాయిల రికవరీ మూడు లక్షల కోట్లు
> ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్

భారీ రుణ రికవరీ

కార్పొరేట్ రుణబాకిలపరంగా ఇప్పటివరకూ మూడు లక్షల కోట్ల రూపాయలు రికవరీచేసామని అన్నారు. తాత్కాలిక బడ్జెట్‌లో ఆయన తన బడ్జెట్‌రపసంగంలో యుపిఎ హయాంలోనే ఎక్కువగా ఈరుణాలు మంజూరయ్యాయన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియ,ఆ ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలను ఈసారి తక్షణ సర్దుబాటు కార్యాచరణ(పిసిఎ) నుంచి తొలగించినట్లు వెల్లడించారు. దివాలా నియమావళిని అమలుచేయడం ద్వారా నిరర్ధకా స్తుల రికవరీలో ఎంతో పనితీరు మెరుగుపడుతున్నదని వెల్లడించారు. ఇక గ్రామీణ ఉపాధి హామీ కింద రూ.5వేల కోట్లు కేటాయించామన్నారు. ఐదువేల కోట్లను పెంచి 55వేల కోట్లకు మొత్తం నిధులు పెంచామన్నారు. చిన్నస్థాయి రైతులు, వ్యవసాయ కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని, వందరోజుల ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
మారుతిసుజుకి	6930.00	4.35
హెచ్‌సిఎల్	1041.55	3.62
బయోకాన్	668.00	3.04
బాటాఇండియా	1153.60	3.13
డాక్టర్‌రెడ్డీస్	2811.05	3.32
ఏసియన్‌పెయింట్స్	1455.00	3.00
ఆయిల్ ఇండియా	171.00	2.00
టెక్‌మహీంద్రా	749.00	2.34
ఎంఅండ్ఎం	688.40	1.23
హిండాల్కో	211.40	1.39
అపోలోటైర్స్	208.00	1.79

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

ఎస్‌బ్యాంకు	185.10	-4.64
అదానీపవర్	44.20	-2.86
పిసిజ్యుయెల్లరీ	71.30	-2.33
రిలయన్స్ ఇన్‌ఫ్రా	265.80	-1.17
ఎన్ఎండిసి	95.05	-1.91
గ్రాఫైట్	553.90	-2.06
సన్‌ఫార్మా	422.15	-0.31
టైటాన్	992.30	-0.35
టాటాస్టీల్	475.00	-0.36
ఎసిసి	1416.30	-0.50
భెల్	64.35	-0.54

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	395	Hyderabad
నెక్ రేట్లు (2 - 2 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ4.55		(Retail Price Rs.4.55)
విజయవాడ	395	Vijayawada
గోదావరి	395	Godavari
విశాఖపట్నం	395	Visakha
వరంగల్	397	Warangal
చిత్తూరు	423	Chittoor
చెన్నై	430	Chennai
ముంబయి	450	Mumbai
న్యూఢిల్లీ	412	New Delhi
కోల్‌కతా	426	Kolkata
బెంగళూరు	425	Bangalore
నమక్కల్	420	Namakkal

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	80
డ్రెస్స్‌డ్	(Dressed)	102
విత్ స్కిన్	(with skin)	148
స్కిన్‌లెస్	(Skinless)	168

బడ్జెట్ జోష్‌తో మార్కెట్లు డబుల్ సెంచరీ

ముంబై, ఫిబ్రవరి 1: ఎన్నికల బడ్జెట్‌ను ప్రకటించడం వల్ల తాత్కాలిక ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ మార్కెట్లకు జోష్‌నిచ్చారు. ఆదాయపన్ను పరిమితిని రూ.5లక్షలకు పెంచడం ద్వారా దిగువ మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చారు. దీంతో మధ్యాహ్నన ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 500పాయింట్లు పెరిగి 36,778వరకూ పెరిగింది. చివరికి 213పాయింట్లు పెరిగి 36,469వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 150పాయింట్లు పెరిగి 10,980ని దాటింది. చివరికి 63పాయింట్లు పెరిగి 10,894 వద్ద నిలిచింది. బడ్జెట్ ప్రతిపాదనలు అమలైతే వినియోగ వ్యయాలు పెరగవచ్చని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడ్డారు. దీనికి తోడు గృహ, మౌలిక రంగాలకూ పథకాలు ప్రకటించడంతో ఎన్ఎస్ఇలో ఆటో, ఫార్మా, ఎఫ్ఎంసిజి, ఐటి, రియల్టీ రంగాలు 2.7శాతం నుంచి 1.25శాతం మధ్య పుంజుకున్నాయి. అయితే మెటల్, మీడియా, ప్రభుత్వ బ్యాంకులు 3.25శాతం చొప్పున క్షీణించాయి. నిఫ్టీ దిగ్గజాలలో హీరోమోటోకార్ప్ 7.5శాతం పెరగ్గా, మారుతిసుజుకి, హెచ్‌సిఎల్‌టెక్, ఐషర్ ఇండియా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్,టెక్ మహీంద్రా, ఐబి హౌసింగ్, హెచ్‌డిఎఫ్‌సి, ఆర్ఐఎల్ 4.4శాతం నుంచి 2.2శాతం మధ్య పెరిగాయి. అయితే వేదాంతా 18శాతం క్షీణించింది. ఈ దారిలోనే జీ 7.3శాతం, ఎస్ బ్యాంకు 4.5శాతం చొప్పున నీరసించాయి. ఇతర బ్లూచిప్స్‌లో ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, యూపిఎల్, అల్ట్రాటెక్, బిపిసిఎల్, యాక్సిస్ బ్యాంకు, కోల్ ఇండియా 3.8శాతం నుంచి 0.6శాతం మధ్య క్షీణించాయి. మార్కెట్ల దారిలోనే చిన్న షేర్లకూ కూడా డిమాండ్ పెరిగింది. దీంతో బిఎస్ఇలో మిడ్‌క్యాప్ 0.6శాతం పెరిగింది. ట్రేడైన మొత్తం షేర్లలో 1197లాభపడగా, 1340నష్టాలతో ముగిసాయి.



బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, ఎస్కార్ట్స్ పైపైకి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర షేరుపై ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఈ షేరు జోరందుకుంది. దీంతో పాటు ఓరియంటల్ బ్యాంకు ఆఫ్ కామర్స్, బ్యాంకు ఆఫ్ ఇండియా షేర్లపై కూడా దృష్టిసారించారు. దీంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర 6.5శాతం పెరిగి రూ.15.50వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.16.60వరకూ పెరిగింది. ఇక ఒబిసి 1.6శాతం పెరిగింది. ఇక ఒబిసి 1.6శాతం పైకెగిరి రూ.976వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.99కి చేరింది. బ్యాంకు ఆఫ్ ఇండియా 0.5శాతం పుంజుకొని రూ.103వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.107వరకూ పెరిగింది. మూడవ త్రైమాసిక ఫలితాల ద్వారా కేపిటల్ కన్వర్సేషన్ బఫర్, 6శాతంలోపు నికర ఎన్‌పిఎల నిబంధనలను సాధించడంతో బిఒఐ, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రను దిద్దుబాటు చర్యల జాబితా నుంచి తప్పించినట్లు ఆర్‌బిఐ పేర్కొంది. ఈ దారిలోనే ప్రభుత్వ రంగ పెట్టుబడులను అందుకున్న ఓబిసి కూడా ఆరు శాతంలోపు ఎన్‌పిఎలను సాధించడంతో పిసిఎ నుంచి తొలగించినట్లు వెల్లడించింది. జనవరిలో ఎస్కార్ట్స్ లిమిటెడ్ ట్రాక్టర్ల అమ్మకాలు దాదాపు 13శాతం పెరిగి 5,991 యూనిట్లకు చేరగా, వీటిలో దేశీయ అమ్మకాలు 12శాతం పెరిగి 5762 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు 47శాతం పెరిగి 229యూనిట్లకు చేరాయి. దీంతో ఇన్వెస్టర్లు ఈ షేర్లలో కొనుగోళ్లకు మొగ్గ చూపుతున్నారు. దీంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 2.6శాతం పెరిగి రూ.677 వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.682 వరకూ పెరిగింది.



బులియన్ ధరలు

	1 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజీ)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజీ)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజీ)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజీ)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజీ)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజీ)	42668	41528

వేదాంతా పతనం

ముంబై, ఫిబ్రవరి 1: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో నిరుత్సాహక పనితీరు సాధించడంతో అనిల్ అగర్వాల్ గ్రూప్ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ షేరుపై ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గుచూపడంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 18శాతం కుప్పకూలింది. దీంతో రూ.163దిగువన ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.161వద్ద 52వారాల కనిష్టానికి చేరింది. ఇందుకు కంపెనీ కార్పొరేట్ గవర్నెన్స్‌పై వెలువడ్డ వార్తలు కూడా ఇన్వెస్టర్లలో ఆందోళనలకు కారణమవుతున్నట్లు తెలుస్తోంది. దక్షిణాఫ్రికా మైనింగ్ సంస్థ ఆంగ్లో అమెరికన్‌లో మెజారిటీ వాటా కొనుగోలుపై తాజాగా ఆరోపణలు వినిపిస్తున్నట్లు పరిశ్రమవర్గాలు పేర్కొంటున్నాయి. మెటల్ రంగ బ్లూచిప్ వేదాంతా లిమిటెడ్ ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో అనుకున్న ఫలితాలు సాధించకపోయింది. దీంతో నికర లాభం 21శాతం క్షీణించి రూ.1574కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం మూడు శాతం తగ్గి రూ.23,669కోట్లకు చేరింది. నిర్వహణ లాభం 11 శాతం నీరసించి రూ.5953 కోట్లుగా నమోదైంది. ఇబిటా మార్జిన్లు కూడా 35శాతం నుంచి 29శాతానికి పతనమయ్యాయి. తమిళనాడులోని ట్యూటికోరన్ కాపర్ స్మెల్టర్ యూనిట్‌ను మూసివేయడంతో లాభాలు ప్రభావితమైనట్లు కంపెనీ తెలిపింది. కాపర్ ఉత్పత్తి 77శాతం క్షీణించి 23,000 టన్నులకు చేరింది.



ఎన్నికల బడ్జెట్‌తో కంపెనీల జోష్

> రక్షణ, వ్యవసాయరంగ కంపెనీల ర్యాలీ

ముంబయి, ఫిబ్రవరి 1: కేంద్ర తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టడం కీలకాంశాలు ఒక్కొక్కటిగా కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్ వెల్లడిస్తుండటంతో ప్రారంభం నుంచే మార్కెట్లు జోష్ అందుకున్నాయి. గ్రామీణ వ్యయ ఆధారిత రాబడుల ఆధారిత రంగాలకు చెందిన స్టాక్స్ బడ్జెట్ ప్రకటనలతో ఊపందు కున్నాయి. ఎంపిక చేసిన రంగాల్లో భారీ ర్యాలీ కనిపించింది. ప్రత్యేకించి వ్యవసాయాధారిత అనుబంధ రంగాల స్టాక్స్‌కు ఎక్కడేని డిమాండ్ పెరిగింది. 75వేల కోట్లు డిబిటిపద్ధతిలో రైతులకు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రకటన వ్యవసాయరంగ కంపెనీలకు ఊతం ఇచ్చింది. రుణపర పతి 12 లక్షల కోట్లకు పెంపు, రెండుశాతం వడ్డీరాయితీ, సకాలంలో చెల్లించిన వారికి వడ్డీపూర్తిరాయితీ వంటివి స్టాక్స్‌కు జోష్‌నిచ్చాయి. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడి రైతాంగ కుటుంబాల్లో కూడా విని మయవ్యయం పెరుగుతుందన్న అంచనాలు పెరిగాయి. సెన్సెక్స్ 500పాయింట్లకు పెరిగితే నిఫ్టీ 11వేల పాయింట్ల స్థాయిలో నడిచింది. షేర్లు నాలుగునెలల గరిష్టానికి చేరుకున్నాయి. అమెరికా, చైనా వంటి దేశాలు వాణిజ్య ఉద్రిక్తతలపై ఒక ఒప్పందానికి రాగలరన్న అంచనాలుసైతం ఇందు కు తోడయ్యాయి. టెలికాం రంగ స్టాక్స్ ఈ సారి లక్ష డిజిటల్‌గ్రామాల రూపకల్పనకు కేటాయించి నట్లు ప్రకటించడంతో ఈ కంపెనీలు ఊపందు కున్నాయి. భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియా, రిల్ వంటివి గరిష్టస్థాయికి చేరాయి. ఆర్థికలోటును 3.4శాతానికి కట్టడిచేస్తామన్న ప్రకటనలు, వినోదరంగ కంపెనీల స్టాక్స్‌కు పన్ను రాయితీలు పెరగడంతో భారీ ఎత్తున ర్యాలీతీసాయి. ముక్తా ఆర్ట్స్, ఇరోస్ ఇంటర్నేషనల్, ఇనాక్స్ లీజర్ వంటివి ప్రభుత్వం సింగిల్‌విండో క్లియరెన్స్ ప్రకటనతో ఒక్కసారిగా ముందుకు దూకాయి. ఇళ్లకొనుగోలుదారులకు ప్రభుత్వం జిఎస్‌టి రేట్‌ను తగ్గించడం కొంతమేలు యింది. రియాల్టీరంగానికి గృహనిర్మాణరంగానికి ఊతం ఇచ్చింది. హెచ్‌సిసి 1.2శాతం పెరిగింది. ప్రధానమంత్రి గ్రామ షడక్ యోజనకు రూ.19 వేల కోట్ల కేటాయింపుతో హెచ్‌సిసి పెరిగింది. రక్షణరంగానికి మూడు లక్షల కోట్లకు కేటాయిం పులు పెంచడంతోనే ఈ సారి ఈ రంగ కంపెనీల స్టాక్స్ భారీర్యాలీ తీసాయి. వ్యవసాయరంగ పరంగా ఆటోమేకర్లు ఎస్కార్ట్స్, ఎంఅండ్ఎం కంపెనీలు రెండుశాతం పెరిగాయి. రైతు ప్రోత్సాహకాలకింద రూ.75వేల కోట్ల కేటాయింపు వంటివి ఫలితాలిచ్చాయి,. 2-5శాతం వడ్డీరాయితీ కూడా ఇందుకు తోడయింది. ఇక విత్తనకంపెనీల పరంగా కావేరీసీడ్, మోన్‌శాంటో ఇండియాలు భారీ లాభాలతో నడిచాయి. బాండ్ల రాబడులు ఆర్థికలోటు కట్టడి లక్ష్యంతో మంచి రాబడులు ఇచ్చాయి. ఆర్థికలోటు కట్టడి 3.4శాతానికి కుదిస్తామన్న ప్రకటన 2019లో జిడిపిలో 2.5శాతానికి తెస్తామని చెప్పడం ఆర్థికరంగ కంపెనీలకు మేలుచేస్తోంది. జెట్‌ఎయిర్‌వేస్ ఎతిహాద్ కంపెనీ బెయిల్ ఔట్ ప్యాకేజి నిబంధనలకు ఆమోదం తెలపడంతో జెట్‌షేర్లు 9శాతంపెరిగి రూ.258కి చేరాయి. మారుతిసుజుకి షేర్లు 3శాతంపెరిగాయి. జనవరి అమ్మకాలు 1,51,721 వరకూ పెరిగినట్లు ప్రకటించడమే ఇందుకుకీలకం. వేదాంత కంపెనీకి బ్రోకరేజి సంస్థలు డౌన్‌గ్రేడ్ ఇవ్వడంతో ఒడిదుడుకులకు లోనయ్యాయి. 250నుంచి లక్ష్యనిర్దేశిత ధరను 170కి తగ్గించాయి. ఇన్వెస్టర్లు ముఖ్యంగా ఆర్థికలోటునే చూసారు. ప్రాజెక్టులు, ఏడులక్షలకోట్ల రుణపరపతి వంటి వాటిపైనే ఎక్కువ దృష్టిపెట్టారు. మౌలికరంగ ప్రాజెక్టులపై వ్యయం పెరిగితే విదేశీపెట్టుబడులు పెరుగుతాయి. సహజంగానే ఎన్నికలముందు వస్తున్న బడ్జెట్‌కావడంతో వరాలు ఎక్కువగానే ఉంటాయి. బ్యాంక్ ఆఫ్ మెరిల్‌లించ్ హెడ్ జయేష్ మెహతా మాట్లాడుతూ ఆర్థికలోటు అక్ష్యాలకు అనుగుణంగానే ఉంది. 3.3శాతం లక్ష్యం నిర్దేశించినా 3.4శాతం పెద్ద కష్టమేమీకాదన్నారు. ఇండియారేంటింగ్స్ సైతం పెరుగుతాయని చెపుతున్నారు. ఏంజెల్‌బ్రోకింగ్ అయితే ఇన్వెస్టర్లు బడ్జెట్‌దృష్ట్యా అప్రమత్తంగా వ్యవహరించారన్నారు. రానున్న సిరీస్‌లో నిఫ్టీ 11వేలు, 10,700మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఐటి పరిమితి పెంపు ఐదులక్షలకు చేర్చడంతో కొంతమేర వ్యక్తిగత వినిమయ ఆదాయవ్యయాలు పెరుగుతాయని స్టాక్‌బ్రోకింగ్ కంపెనీలు చెపుతున్నాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.60 వేల కోట్లు కేటాయింపుల తో గ్రామీణ ఆర్థికవ్యవస్థ మెరుగుపడి వినియోగ రంగ కంపెనీలకు ఊతం ఇస్తుందని అంచనా.



ఆదాయపు పన్ను పరిమితి రూ.5లక్షలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆదాయపు పన్ను పరిమితిని గణనీయంగా పెంచారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు పెంచారు. వేతన జీవులు ఐదు లక్షలు దాటని సాలీనా ఆదాయం ఉన్న వారు పూర్తిస్థాయి పన్ను రిబేటును పొందుతారు. మూల ఆదాయవనరుల నుంచి మినహాయింపు ఇచ్చే టిడిఎస్ పరిమితిని ప్రస్తుతం ఉన్న పది వేల నుంచి రూ.40 వేలకు పెంచారు. అయితే ఇవి కేవలం పోస్టాఫీసు, బ్యాంకు పొదుపు పథకాలకు వర్తిస్తాయి. ఆర్థిక మంత్రి గోయల్ తన బడ్జెట్ ప్రసంగంలో టిడిఎస్ పరిమితిని పోస్టాఫీసు, బ్యాంకు పొదుపులకు పెంచామన్నారు. అలాగే ఏడాదికి రూ.2.4 లక్షల వరకూ ఇంటి అద్దెపై ఎలాంటి టిడిఎస్ ఉండదన్నారు. వేతన జీవులకు ప్రామాణికంగా తగ్గింపులు రూ.40వేల నుంచి రూ.50 వేలకు పెంచారు. మరీ ముఖ్యంగా సాలుసరి ఆదాయం రూ.5లక్షలకు దాటని వారు, వేతన జీవులకు పూర్తి స్థాయిలో పన్ను రాయితీ ఉంటుంది. వ్యక్తిగత ఆదాయపు పన్ను కూడా ఐదు లక్షలకు పరిమితిని పెంచారు.

టిడిఎస్ పరిమితి 40వేలకు పెంపు

ఇంటి అద్దెపై టిడిఎస్‌పరిమితి రూ.2.4 లక్షలకు పెంపు

ఎంఎస్ఎంఇ రంగానికి 2% వడ్డీరాయితీ

కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్ ఎన్నికల వరాలు

ఇపుడు ఉద్యోగాలు చేసేవారు ఇకపై ఉద్యోగాలిచ్చే స్థాయికి పెరగాలన్న లక్ష్యంతోనే వృత్తినైపుణ్యం కింద ఈ ఏడాది 15.56 కోట్ల ముద్రా రుణాలను పంపిణీ చేసామని, సగటున రూ.7 లక్షల 23వేల వంతున పంపిణీ జరిగిందని గోయల్ వెల్లడించారు. ఈ ఏడాదికి కోటి మంది యువతకు వృత్తినైపుణ్యంలో శిక్షణ ఇస్తామని వెల్లడించారు. ఇక మూలధన వ్యయం 3,36,292 లక్షల కోట్లుగా ఉంది. ప్రభుత్వ వ్యయం 13 శాతం పెరిగింది. సవరించిన అంచనాలతో చూసినా పెంచినట్లు వెల్లడించారు. సవరించిన ఆర్థిక లోటు 2019 ఆర్థికసంవత్సరానికి 3.4శాతంగా ఉంటుంది అని ఆర్థిక మంత్రి వివరించారు. 2030 నాటికి సమగ్ర హెల్త్‌కేర్ స్కీం అమలు చేస్తామని, ఆయుష్మాన్ భారత్‌కు అదనపు కేటాయింపులు చేసినట్లు వెల్లడించారు. ఎంఎస్ ఎంఇ రంగానికి చెందిన యూనిట్లకు రెండుశాతం వడ్డీ రాయితీ ఇవ్వనున్నామని, కోటి రూపాయల రుణం వరకూ రెండుశాతం రాయితీ ఉంటుంది. దేశంలో ప్రస్తుతం వందకుపైగా నిర్వహణలో ఉన్న ఎయిర్‌పోర్టులున్నాయని దేశీయంగా ప్రయాణీకుల రద్దీ గడచిన ఐదేళ్లలో రెట్టింపు అయిందని, ఇపుడు భారత్‌లో హైవేలపరంగా ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచిందన్నారు. పన్ను రాబడుల్లో 14శాతం వృద్ధిని సాధించామని, భారత్ సుంకాలను పూర్తిస్థాయిలో డిజిటైజ్ చేస్తున్నామని, ఎగుమతి దిగుమతుల లావా దేవీలు, ఆర్ఎఫ్‌ఐడి రవాణాకు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నల్లధనం నిర్మూలనకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, లెక్కలుతేలని గుప్తనిధులు 1.30 లక్షల కోట్లను స్వాధీనం చేసుకున్నా మని, 3.38 లక్షల డొల్ల కంపెనీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసామన్నారు. జిఎస్‌టి పన్ను రాబడులు సంతృప్తికరంగా ఉన్నాయని, 2019 జనవరిలో లక్ష కోట్ల రూపాయల వసూళ్లను అధిగమించామని గోయల్ వెల్లడించారు. జిఎస్‌టిపరంగా మధ్యతరగతి కుటుంబాలకు కొంత మేలు చేసామన్నారు. నల్లధనం నిర్మూలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఇక ప్రధానంగా ఎస్‌సిఎస్టీల సంక్షేమానికి 46,619 కోట్ల నుంచి కేటాయింపులను 52,474 కోట్లకు సవరించిన అంచనాల్లో ఉంటే ప్రస్తుత బడ్జెట్‌లో 76,800 కోట్లకు పెంచామన్నారు. ఇక ఐటి రంగంలో కృత్రిమ మేథను పెంపొందించేందుకు తొమ్మిదేళ్లపాటు విస్తరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ప్రాజెక్టులు 25శాతం మెటీరియల్‌ను ఎస్ఎంఇల నుంచే కొనుగోలు చేయాలని, అందులోనూ మూడుశాతం కేవలం మహిళలే సొంతంగా నడుపుతున్న ఎస్ఎంఇల నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించారు. స్థానిక వర్తకవ్యాపారం, పరిశ్రమరంగాన్ని వృద్ధి చేసేందుకు ప్రభుత్వరంగ సంస్థలకు జిఇఎం ప్లాట్‌ఫామ్ ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో లక్ష వరకూ డిజిటల్‌గ్రామాలను వృద్ధి చేస్తామన్నారు. జన్‌ధన్, ఆధార్, మొబైల్ నంబర్లు ఇకపై ఎంతో కీలకంగా పనిచేస్తాయన్నారు. గడచిన ఐదేళ్లలో 34 కోట్ల జన్‌ధన్ బ్యాంకు ఖాతాలను ప్రారంభించినట్లు వెల్లడించారు.

చాలెట్ హోటల్స్ ఐపిఒకు 1.58రెట్లు సబ్‌స్క్రిప్షన్

ముంబై, ఫిబ్రవరి 1: చాలా కాలం నుంచి ప్రైమరీ మార్కెట్ స్తబ్దుగా నిస్తేజంగా వుంది. అయితే 1641 కోట్ల చాలెట్ హోటల్స్ ప్రైమరీ మార్కెట్ లో నేలకొన్న నిస్తబ్దతను నిద్ర మాయం చేసే అవకాశం వుందా. నిజానికి చాలెట్ హోటల్స్ పబ్లిక్ ఇష్యూ మీద ఆధారపడుతుందని పరిశీలకులు చెబుతున్నారు. ఈ ఐపిఒపై ఇన్వెస్టర్లతో పాటు మిగతా దేశాలు ఆశలు పెట్టుకున్నాయి. ప్రైమరీ మార్కెటు కోసం మరో ఐదు ఇష్యులు సిద్ధంగా వున్నాయి. మార్కెట్లో హెచ్చుతగ్గులు బాగా ఎక్కువ అవ్వడంతో ఎవరూ సాహసించి ప్రైమరీ మార్కెట్లకు నిధుల సేకరణ కోసం రావడంలేదు. ఇష్యూ కొచ్చిన చాలా కంపెనీలు నిధుల సేకరణలో అనుకున్న విజయాలని సాధించలేకపోయాయి. అయితే చాలెట్ ఐపిఒ ఇంత వరకు 1.5శాతం సబ్‌స్క్రైబ్ అయ్యింది. 64.8



గత అక్టోబర్ కాలం నుంచి ఇంత వరకూ ఐపిఒలే యేవీ మార్కెట్లకు రాలేదు. వచ్చేవారం రహేజా గ్రూప్‌ప్రమోట్ చేసిన ఎసిఒ ఒకటి మార్కెట్లకు రాబోతుంది. చాలెట్ హోటల్స్ షేర్లు 275-280 మధ్య ఉండబోతుంది. మొత్తం 24.6 మిలియన్ల షేర్లు అమ్మకానికి పెడుతున్నారు. మొత్తం 950కోట్లు. గత ఆరు నెలల కాలంలో ఇదే అతిపెద్ద ఐపిఒ అవుతుంది. జెఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ మెహరా ఈ ఇష్యూపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ ఇష్యు వల్ల కేపిటల్ మార్కెట్లు మళ్లీ ఉత్తేజం పొందుతాయని, మరి కొన్ని ఇష్యూలు ప్రైమరీ మార్కెట్లలో వస్తాయని ఆయన అన్నారు. మిలియన్ల షేర్ల కోసం ఇన్వెస్టర్లు దరఖాస్తులు పెట్టుకున్నారు. ఈ ఇష్యూలో సంస్థాగత ఇన్వెస్టర్లు 4.6 రెట్లు సబ్‌స్క్రైబ్ చేశారు. హై నెట్ వర్త్ ఇన్వెస్టర్లు 1.11రెట్లు సబ్‌స్క్రైబ్ చేశారు. అయితే రిటైల్ ఇన్వెస్టర్లు కేవలం 2శాతం మాత్రమే సబ్‌స్క్రైబ్ చేశారు. దీన్ని బట్టి ప్రైమరీ మార్కెటు పట్ల ఇన్వెస్టర్లు అంతగా ఆసక్తి చూపించట్లేదని అర్థం అవుతుంది. బడ్జెట్‌లో పెద్ద ఇన్వెస్టర్లకు ప్రయోజనాలు అందుతాయని ఆశించిన వారికి ఆశాభంగమే ఎదురయ్యింది. ఓట్లను ఆకర్షించి ఎన్నికల బడ్జెట్‌గా బడ్జెట్ వుంది కాని, ఇన్వెస్టర్లను ఆకర్షించే విధంగా లేదు అని కొంత మంది అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు.

ఎస్‌బిఐ నికర లాభం రూ.3955కోట్లు

ముంబై, ఫిబ్రవరి 1: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాలను స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెల్లడించింది. బ్యాంకు నికర లాభం రూ.2416కోట్ల నుంచి రూ.3955కోట్లకు




పెరిగింది. త్రైమాసిక ప్రాతిపదికన చూస్తే మరింత అధికంగా అంటే 318శాతం పెరిగింది. కాగా, నికర వడ్డీ ఆదాయం 21శాతం పుంజుకొని రూ.22,691కోట్లకు చేరింది. త్రైమాసిక ప్రాతిపదికన దేశీయంగా నికర వడ్డీ మార్జిన్లు 2.92 శాతం నుంచి 2.97శాతానికి పుంజుకున్నాయి. ఇక స్థూల రానిబకాయిలు 9.95శాతం నుంచి 8.71శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పిఎలు కూడా 4.84శాతం నుంచి 3.95శాతానికి పెరిగాయి. ప్రొవిజన్లు, కంటెజెన్సీలు త్రైమాసిక ప్రాతిపదికన సగానికి క్షీణించి రూ.6006కోట్లకు చేరింది. అయితే మొండిబకాయిలకు ప్రొవిజన్లు రూ.13,971కోట్లకు చేరింది. ఎన్‌బిఎఫ్‌సిల నుంచి రూ.13,000కోట్ల రుణ పోర్ట్‌ఫోలియోలను కొనుగోలుచేసింది. దీంతో ఈషేరు ప్రస్తుత ఎన్ఎస్ఇలో మొదట రూ.303వరకూ పెరిగింది. ప్రస్తుతం 3 శాతం తగ్గి రూ.285వద్ద ట్రేడవుతోంది.

వేతన జీవులకు, పింఛన్‌దారులకు భారీ ఊరట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో వేతన జీవులకు, పింఛన్ దారులకు, మధ్యతరగతి కుటుంబాలకు ఆదాయ పన్ను పరిమితిపై భారీ ఊరట లభించింది. ఆదాయపు పన్ను పరిమితి రూ.2.5లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచారు. ఇకపై రూ.5లక్షలవరకు ఆదాయం ఉన్నవారు ఇకపై ఆదాయపు పన్ను చెల్లించవలసిన అవసరం లేదు. పొదుపు, పెట్టుబడులతో కలిపి రూ.6.5లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చారు. పోస్టల్, బ్యాంకు డిపాజిట్లపై టిడిఎస్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం పార్లమెంట్ లో ప్రకటన చేశారు. గోయల్ శుక్రవారం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఆదాయపు పన్ను పరిమితి అమలును వచ్చే ప్రభుత్వం భుజాలపై వేశారు. ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్‌ను 24గంటల్లో తీసుకోవచ్చునని తెలిపారు. బడ్జెట్ ప్రసంగంలో పీయూష్ గోయల్ వేతన జీవుల ఆదాయపు పన్ను మినహాయింపు ప్రకటించే సందర్భం సభికులను, టివిల ముందున్న సాధారణ ప్రజలను ఆకట్టుకుంది.

3కోట్ల మందికి ఊరట...

ఈ మధ్యంతర ఎన్నికల బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆదాయపన్ను పరిమితిని రూ.2.5 లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రమంత్రి పథకంపై సభ హర్షం వ్యక్తం చేసింది. ఈ ప్రకటనతో మూడు కోట్లమంది వేతన, మధ్య తరగతి ఉద్యోగులకు భారీ ఊరట లభించనుంది. గత కొద్దిరోజులుగా ఈ బడ్జెట్‌లో



ఆదాయపు పన్ను పరిమితి రూ.3లక్షలుగా ఉంటుందని, రూ.4లక్షలుగా ఉంటుందని, రూ.5 లక్షలుగా ఉంటుందని ప్రచారం సాగుతోంది. ఎట్టకేలకు కేంద్రమంత్రి దీనిని రూ.5 లక్షలుగా చేశారు. ఐదు లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను సున్నా అని చెప్పవచ్చు. శ్లాబుల విషయానికొస్తే, రూ.5లక్షల నుంచి రూ.10 లక్షల మధ్య ఆదాయం ఉంటే 20శాతం ఆదాయపు పన్ను ఉంటుంది. రూ.10 లక్షలపైన ఎంత ఉన్నా 30శాతం పన్ను ఉంటుంది. గతంలో రూ.5లక్షలలోపు ఉన్నవారికి రూ.12,500పన్ను ఉండేది. ఇపుడు అది సున్నా. పిఎఫ్‌లో పెట్టుబడులు పెడితే రూ.6.5లక్షలలోపు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది. గృహరుణాలు, ఇంటి అద్దెలు, ఇన్సూరెన్స్‌లు కలిపి రూ.6.5లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్నుఉండదు. సొంతిల్లు అద్దెకు ఇస్తే వచ్చే ఆదాయంపై రూ.2.5లక్షల వరకు పన్నులేదు. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో పొదుపు చేసేవారికి పన్ను మినహాయింపు ఇస్తారు. టిడిఎస్ పరిమితి రూ.40వేల నుంచి రూ.50వేలకు పెంచారు. పొదుపు ఖాతాలపై వచ్చే వడ్డీ రూ.10వేల నుంచి రూ.40వేలకు పెంచారు. సేవింగ్స్ పైనా రూ.40వేల వరకు పన్ను మినహాయించారు. మధ్యంతర బడ్జెట్‌లో ఉద్యోగుల, పింఛన్ దారులకు భారీ ఊరట లభించింది. స్టాండర్డ్ డిడక్షన్ రూ.40వేల నుంచిరూ.50వేలకు పెంచారు.

అశోక్ లేలాండ్ జోరు

ముంబై, ఫిబ్రవరి 1: అశోక్ లేలాండ్ జనవరిలో వాహన విక్రయాలు 9శాతం పుంజుకొని 19,741యూనిట్లకు చేరినట్లు ఆటో దిగ్గజం అశోక్ లేలాండ్ పేర్కొంది. మొత్తం విక్రయాల్లో అగ్రభాగాన్ని ఆక్రమించే భారీ, మధ్యతరహా వాణిజ్యవాహనాలు 8 శాతం పెరిగి 14,694యూనిట్లకు చేరినట్లు తెలియచేసింది. తేలికపాటి వాణిజ్య వాహనాలు 13శాతం పెరిగి 5047 యూనిట్లుగా నమోదయ్యాయి. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో దాదాపు 3 శాతం పెరిగి రూ.84వద్ద ట్రేడవుతోంది.



డాక్టర్ రెడ్డీస్ ఫలితాలు ఒకే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: డాక్టర్‌రెడ్డీస్ ఈ సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రవేశపెట్టింది. రెడ్డీస్ నికర లాభం 45శాతం పెరిగి రూ.485 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం మాత్రం అంతంత మాత్రం వృద్ధితో రూ.3850కోట్లకు చేరింది. నిర్వహణ లాభం ఆరు శాతం పెరిగి రూ.815కోట్లకు చేరింది. మార్జిన్లు 20.2శాతం నుంచో 21.1శాతానికి పెరిగింది. దీంతో డాక్టర్ రెడ్డీస్ షేరు మొదట రూ.2789వరకూ పెరిగింది. ఇది 52వారాల గరిష్టం కావడం విశేషం. అదేవిధంగా ప్రస్తుతం రెండు శాతం పుంజుకొని రూ.2772 వద్ద ట్రేడవుతోంది.




'ఓటాన్ అకౌంట్ కాదు ... అకౌంట్ ఫర్ ఓట్స్'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఆర్థిక శాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై కేంద్ర మాజీ మంత్రి చిదంబరం స్పందించారు. ఇది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లాగా లేదని, అకౌంట్ ఫర్ ఓట్స్ (ఓట్ల కోసం) లా ఉందని అన్నారు. అలాగే ఆయన గోయల్‌కు ధన్యవాదాలు తెలిపారు. దేశ వనరుల తొలుత పొందాల్సిన వాక్కు పేదలది అని కాంగ్రెస్ చేసిన ప్రకటనను కాపీ చేసినందుకు ధన్యవాదాలు అంటూ చిదంబరం ట్వీట్ చేశారు. పీయూష్ గోయల్ ఈ రోజు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రైతులకు, మధ్య తరగతి వారికి లబ్ధి చేకూర్చేలా పథకాలు ప్రవేశపెట్టారు. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు ఏడాదికి రూ.6వేలు అందించడం, వ్యక్తిగత పన్ను మినహాయింపును రూ. 5లక్షలకు పెంచడం, గ్రాట్యుటీ పరిమితిని రూ. 20లక్షలకు పెంచడంతో పాటు 60ఏళ్లు నిండిన వారికి ప్రతినెలా రూ.3వేల పింఛన్ వచ్చే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టారు. రక్షణ రంగానికి రూ.3లక్షల కోట్లు కేటాయించారు. మధ్యంతర బడ్జెట్ అయినప్పటికీ పథకాలు, కేటాయింపులు ఎక్కువగా ఉండడంతో చిదంబరం ఇది ఓట్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంటూ విమర్శించారు.



బడ్జెట్‌లో గోమాత


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: గో సంరక్షణ కోసం కృషి చేస్తున్నామంటూ చెప్పుకొస్తున్న మోదీ సర్కారు ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ ఈసారి ప్రత్యేకంగా చోటు కల్పించింది. శుక్రవారం తాత్కాలిక ఆర్థికమంత్రిగా పార్లమెంటులో బడ్జెట్‌ప్రవేశ పెట్టిన పీయూష్ గోయల్ తనప్రసంగ పాఠంలో గోవుల సంక్షేమానికి కూడా చోటుకల్పించారు. దేశంలోని ఆవుల సంరక్షణకు కేంద్రం ప్రత్యేకశ్రద్ధ తీసుకొందని పేర్కొంటూ త్వరలో కామధేను యోజన పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. గోవులను గౌరవించుకునేలా వాటిని అన్ని విధాల రక్షించుకునేందుకు ఈ పథకం రూపొందించామని చెప్పారు. ఈ పథకం ద్వారా గోవుల సంఖ్యను పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వివరించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టింది తాత్కాలిక బడ్జెట్ అయినప్పటికీ, ఎన్నికల ఏడాది కావడంతో కేంద్రం భారీ తాయిలాలు ప్రకటించింది. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇప్పటికే గోవధ నిషేధ చట్టం అమలులో ఉంది. కానీ దాని అమలు పక్కాగా జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత పథకం ద్వారా గోవు సానుకూలత రాబట్టుకోవచ్చనే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు భావిస్తున్నారు.



బడ్జెట్ మంత్రాంగం అధికారగణం వీరే..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: తాత్కాలిక బడ్జెట్ రూపకల్పనలో ఆర్థికశాఖకు చెందిన మహామహులు, సిబ్బంది అహోరాత్రులు శ్రమించారు. ఆర్థికశాఖ అధికారుల పనితీరు అమోఘమని ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసలతో ముంచెత్తారు. ఆర్థికవ్యవహారాల విభాగం కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ బడ్జెట్ రూపకల్పనకు కీలకంగా మారారు. ఆర్థికశాఖ కార్యదర్శి అజయ్‌నారాయణ్‌ఝా సీనియర్ అధికారిహోదాలో మొత్తం ప్రభుత్వ వ్యయం విభాగానికి ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఆయనకు 36 ఏళ్ల అనుభవం ఉంది. ఇక సుభాష్‌చంద్రగార్గ్‌కు ఆర్థిక మంత్రిత్వశాఖలోని వివిధ రంగాలకు సంబంధించిన పర్యవేక్షణ సంస్థల నియంత్రణ అధికారం ఉంది. ఆర్‌బిఐ, సెబి ఇతర ప్రధాన స్థాయి బ్యాంకింగ్‌ల సంస్థలను పర్యవేక్షిస్తుంటారు. రెవెన్యూ కార్యదర్శి అజయ్‌భూషణ్ పాండే రాబడుల పర్యవేక్షిస్తారు. కేంద్ర బడ్జెట్‌కు ఒక రూపం ఇవ్వడంలో ఆయన కూడా కీలకంగా వ్యవహరించారు. యుఐడిఎఐకి ఆయన చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిగాను, జిఎస్‌టి నెట్‌వర్క్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఇక ఆర్థికసేవల కార్యదర్శి రాజీవ్‌కుమార్ 1984బ్యాచ్ ఐఎఎస్ అధికారి. మొత్తం 21 ప్రభుత్వరంగ బ్యాంకుల పనితీరును పర్యవేక్షిస్తారు. ఆర్థికవ్యవస్థకు పెట్టుబడుల పునరుద్ధరణ అంశం కీలకంగా నిర్వహిస్తారు. ఇక దీపమ్ విభాగంలో కార్యదర్శిగా ఉన్న అతను చక్రవర్తి కూడా బడ్జెట్లో కీలకంగా వ్యవహరించారు. బడ్జెట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలు కీలకం. ప్రభుత్వరంగ కంపెనీలు కేపిటల్ మార్కెట్లకు చేరువ అయ్యేందుకు మార్గదర్శకాలను రూపొందించడం తోపాటు కేసీన పబ్లిక్ హోల్డింగ్ పరిమితిని పాటించే విధంగా చర్యలు తీసుకోవడంలో కీలక అధికారిగా పేరుగాంచారు. ఇక ప్రత్యక్ష పన్నులబోర్డు ఛైర్మన్‌గా సుశీల్ చంద్ర అత్యంత కీలకమైన వ్యక్తి. వ్యక్తిగత, ఆదాయపు పన్నులు కార్పొరేట్ పన్నుల వసూళ్లలక్ష్యాలను నిర్దేశించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆయన పాత్రే కీలకం. ప్రత్యక్షపన్నులపరంగా ఆర్థిక బిల్లును ఆయనే రూపొందించారు. ఇక తాత్కాలిక బడ్జెట్‌లో మరీ అంత పెద్ద మార్పులేమీ తీసుకురాలేదు. ఇక కేంద్ర పరోక్షపన్నుల బోర్డు ఛైర్మన్ ప్రణబ్ కె దాస్ పరోక్షపన్నుల విభాగాన్ని పర్యవేక్షించారు. అంతర్జాతీయంగా ఎదురయిన ట్రేడ్‌వార్‌నుంచి భారత్‌ను గట్టెక్కించేందుకు ఆయన కీలకంగా వ్యవహరించారు. అంతేకాకుండా కస్టమ్స్ సుంకాలపరంగా విదేశీ ఉత్పత్తులపై విధించే విధానాన్ని ఆయన కేటాయించారు. ఇక ఆర్థిక మంత్రిత్వశాఖలోని ప్రధాన ఆర్థిక సలహాదారు కృష్ణమూర్తి సుబ్రహ్మణియన్ కూడా బడ్జెట్ రూపకల్పనలో కీలకంగా ఉన్నారు. ఆర్థిక వ్యవస్థను పర్యవేక్షించడంలో ఆయన అత్యంత కీలకపాత్రను పోషించారు.

భారీ మార్పులతో రూపుదిద్దిన బడ్జెట్ అధికారులు సిబ్బందికి పీయూష్ అభినందనలు



కర్ణాటకలో సంకీర్ణం బాధ్యత మీదే : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి ఇటీవల కాం గ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలు హద్దు మీరు తున్నా రని, వాళ్లు ఇలానే వ్యవహరిస్తే సిఎం పదవి నుంచి తప్పుకుంటానని హెచ్చరించారు. దీంతో కర్ణాటకలో కాంగ్రెస్-జెడిఎస్‌ల మధ్య విభేదాలు మొదల య్యాయా...? రెండు పార్టీలకు ఒకరంటే ఒకరు పడటం లేదా...? సిఎం కుమారస్వామి విసిగెత్తి పోయారా... అనే సందేహాలు మొదల య్యాయి. సంకీర్ణ ప్రభుత్వంలో విభేదాలు ముదురుతున్నట్లు కనిపించింది. దీంతో జరిగిన విషయాలను ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆరాతీశారు. మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కొన్ని సూచనలు చేశారు.

రాహుల్ గాంధీతో సిద్ధరామయ్య భేటీ...

కర్ణాటకలో కాంగ్రెస్-జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలిపోకుండా చూసుకునే బాధ్యత మీదేనని మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఎఐ సిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ సూచించారు. ఆపరేషన్ కమలకు అవకాశం ఇస్తే మొదటికి మోసం వస్తుందని, ఎంఎల్‌ఏలు జారిపోకుండా చూసుకునే బాధ్యత మీదే అని సిద్ధ రామయ్యకు రాహుల్ గాంధీ సూచించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీతో మాజీ సిఎం సిద్ధరామయ్య భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని కుమారస్వామి చెప్పిన విషయం తెలిసిందే. మా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంటూ కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు చెప్పడం, కాంగ్రెస్ నాయకుల మీద జెడిఎస్ నాయకులు విరుచుకుపడటంతో సంకీర్ణ ప్రభు త్వంలో ముఖ్యమంత్రి కుమారస్వామి రాజీనామా చేస్తానని బహిరం గంగానే ఎందుకు చెప్పారు...? కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు ఏం మాట్లా డారు...? అంటూ సిద్ధరామయ్య నుంచి రాహుల్ గాంధీ సమాచారం తెలుసుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ సూచించారు. లోక్‌సభ సీట్ల విషయం లో రాహుల్‌తో సిద్ధరామయ్య చర్చ. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు కేటాయించే సీట్ల విషయంలో రాహుల్ గాంధీతో సిద్ధ రామయ్య, కెసి. వేణుగోపాల్ చర్చించారు. తమకు ఎక్కువ సీట్లు కేటాయించాలని జెడిఎస్ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని, వెంటనే సీట్ల పంపిణీ విష యంలో తుది నిర్ణయం తీసుకోవాలని రాహుల్ గాంధీకి సిద్ధ రామయ్య, కెసి.వేణుగోపాల్ మనవి చేశారు. సంకీర్ణ ప్రభుత్వంతో జెడిఎస్ నాయకులకు ఎక్కువ ప్రాధా నయత ఇస్తున్నారని, మమ్మల్ని పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు అసంతృప్తితో ఉన్నారని మాజీ సిఎం సిద్ధ రామయ్య రాహుల్ గాంధీకి చెప్పారు. జెడి ఎస్‌కు ఎక్కువ లోక్‌సభ స్థానాలు కేటాయిస్తే తాము సహకరించమని కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు అంటున్నారని తెలిసింది.

రోజుకు 17 రూపాయలు ఇస్తానంటారా: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: సార్వత్రిక ఎన్ని కలు సమీపిస్తున్న వేళ ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. నరేంద్ర మోడీ అసమర్థత కారణంగా రైతుల జీవితాలు దుర్భరమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న, సన్నకారు రైతులకు ఏటా 6 వేల ఆర్థిక సాయం అందిస్తామనడం రైతులను అవమానపరచడమే అని సోషల్ మీడి యా వేదికగా విమర్శించారు. ఈ మేర కు.. 'డియర్ నమో.. మీ ఐదేళ్ల అస మర్థ, అహంకారపూరిత పాలన మా రైతుల జీవితాలను నాశనం చేసింది. ఇప్పుడేమో రోజుకు 17 రూపాయలు ఇస్తామనడం రైతులను, వారి శ్రమను అవమానించడమే' అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాగా శుక్రవారం ఆర్థిక మంత్రి(తాత్కాలిక) పీయూష్ గోయల్ మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా దేశంలోని చిన్న, సన్నకారు రైతు లను ఆదుకునేందుకు మోడీ ప్రభుత్వం 'ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' అనే కొత్త పథకాన్ని ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రతిపాదించింది. తద్వారా ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు ఏటా 6 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం ఈ పథకం లక్ష్యం.


సిబిఐ తాత్కాలిక డైరెక్టర్ నాగేశ్వరరావుకు నోటీసులు జారీ చేసిన సుప్రీం కోర్టు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: సిబిఐ తాత్కాలిక డైరెక్టర్ ఎం నాగేశ్వరరావుకు సుప్రీం కోర్టు నోటీసులను జారీ చేసింది. తనను పోర్ట్ బ్లెయిర్‌కు బదిలీ చేయడాన్ని సవాల్ చేస్తూ డిఎస్‌పి ఎకె బస్సీ సుప్రీం కోర్టులో పిటీషన్ వేశారు. గత అక్టోబర్24న అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్‌కు బస్సీని బదిలీ చేస్తూ నాగేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటి సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మ, స్పెషల్ డైరెక్టర్ రాకేష్ ఆస్థానాల మధ్య వివాదం నేపథ్యంలో.. ఇద్దరి ని లీవ్‌పై వెళ్లాలని అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. తాత్కాలిక డైరెక్టర్‌గా నగేశ్వరరావును నియమించింది. బాధ్యతలను చేపట్టిన గంటల వ్యవధిలోనే బస్సీని నాగేశ్వరరావు బదిలీ చేశారు.



గోవా బీచ్‌లో మద్యం సేవిస్తే రూ. 2వేలు కట్టాల్సిందే

పనాజీ,ఫిబ్రవరి 1: గోవాలోని బీచుల్లో బహిరంగ మద్యపానం చేసే మందుబాబులపై అక్కడి ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. ఇకపై గోవా బీచుల్లో ఇతర ప్రదేశాల్లో ఎక్కడైనా బహిరంగంగా మద్యం సేవిస్తే రూ. 2వేల జరిమానా విధించాలని చేసిన పర్యాటక చట్టాల సవరణ బిల్లుకు ఆ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మద్యపానంతో పాటు ఆరు బయట వంటలు వండినా, సీసాలు పగులగొట్టినా ఇదే జరి



మానా వర్తించనుంది. ఎవరైనా ఒక వ్యక్తి ఈ ఉల్లంఘనకు పాల్పడితే రూ. 2వేలు జరిమానా, సమూహాలుగా ఏర్పడి నేరం చేస్తే రూ.10వేలు జరిమానా విధించే అవకాశం ఉంది. గోవా పర్యాటకశాఖ మంత్రి మనోహార్ ఆజ్గోంకర్ ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా దానికి రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. పర్యాటకులను ఆకర్షిస్తూ గోవాలోని ప్రదేశాలను స్వచ్ఛంగా వివాదరహితంగా ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకోన్నట్లు ఆయన పేర్కొన్నారు. జనవరి 24నే ఈ బిల్లుకు గోవా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోవాకు రాకపోకలు సాగిచే కొంతమంది పర్యాటకశాఖ ప్రతినిధులు గోవా బీచుల్లో అపరిశుభ్రత నెలకొందని వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అక్కడి ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది.

'హెచ్1బి'పై ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 1: నైపుణ్యమున్న విదేశీ ఉద్యోగులకు అమెరికా జారీ చేస్తు న్న హెచ్1బి వీసా నిబంధనల్లో ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు చేసింది. అమెరికాలో మాస్టర్ డిగ్రీలు చదివినా విదేశీ విదేశీ విద్యార్థులకే ఇకపై హెచ్1బి వీసాల జారీలో ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. భారత్, చైనా వంటి దేశాల్లో ఉన్నత విద్య అభ్యసించి ఉద్యో గం కోసం అమెరికాకు వెళ్లాలనుకునే ఐటీ నిపుణులపై ఈ నిర్ణయం ప్రతికూల ప్రభావం చేవనుంది. యుఎస్‌సిఐఎస్ నిబంధనల ప్రకారం ఇప్పటి వరకు ఏటా 65 వేల హెచ్1బి దరఖాస్తులను జారీ చేస్తున్నారు.



అమె రికాలో ఉన్నత విద్య అభ్యసించే విదేశీయుల కోసం మరో 20 వేల దరఖాస్తులను ఆహ్వాని స్తున్నారు. అయితే, హెచ్1బి వీసా ప్రక్రియలో మార్పు లతో 65 వేల వీసాల్లో కూడా అమె రికాలో ఉనన్త విద్య అభ్యసించిన విదేవీ వి ద్యార్థులకే ప్రాధా న్యం ఇస్తారు. ఈ కొత్త నిర్ణ యం 2019, ఏప్రిల్ 1 నుంచి అమల్లో కి వస్తుందని, అప్పటి నుంచే దరఖాస్తులను స్వీక రిస్తామని యుఎస్‌సి ఐఎస్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ సిస్నా తెలిపారు. దీని వల్ల ఏటా అమెరికాలో మాస్టర్స్ చేసిన 5,340 మంది విదేశీయులు అదనంగా లబ్ధి పొందుతారని వ్యాఖ్యానించారు.

ఆ డేటాను ప్రభుత్వం విడుదల చేయలేదు అది నిర్ధారణలేని సమాచారం: నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశంలో 2017-18 సంవత్సరంలో దేశంలో నిరుద్యోగ రేటు విపరీతంగా పెరిగి 45 ఏళ్ల గరిష్టానికి చేరిందంటూ జాతీయ నమూనా సర్వే సంస్థ తమ నివేదికలో పేర్కొందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు పలువురు.. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు కూడా చేశారు. అయితే, నిరుద్యోగ రేటు 45ఏళ్ల గరిష్టానికి చేరిందన్న అంశం ధ్రువీకరించని విషయమని అలాగే ఈ డేటా ఇంకా తుదిరూపుదిద్దుకునే ప్రక్రియలోనే ఉందని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లా డుతూ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకూ సమాచారాన్ని విడుదల చేయలేదు. ఇందుకు సంబంధించిన డేటా కాగానే మేము విడుదల చేస్తాము అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం వెల్లడికానున్న డేటాను 2011- 12లో వెల్లడైన డేటాను పోల్చి చూడడం కూడా సరైన పద్ధతి కాదు. డేటా సేకరణ పద్ధతుల కోసం ఇప్పుడు కొత్త విధానాలను అవలంబిస్తున్నాం. ప్రస్తుతం బయటకు వచ్చిన సమాచారాన్నే తుది డేటాగా భావించవద్దు. నీతి ఆయోగ్ వద్ద ప్రస్తుతం తుది డేటా లేదు. ఇటువంటి విశ్లేషణలు చేయా లంటే చాలా కచ్చితమైన సమాచారం కావాల్సి ఉంటుంది. సరైన డేటాను సేకరించే పనిలో ఉన్నాము. మార్చిలో దీన్ని మీ ముందు ఉంచుతాం. అని రాజీవ్ కుమార్ వివరించారు. ఈ విషయంపై నీతి ఆయోగ్ సిఈవో అమి తాబ్‌కాంత్ స్పందిస్తూ మేము ఏదో విషయాన్ని దాచి పెడుతున్నామంటూ వస్తున్న భావన సరైంది కాదు అని అన్నారు.




కర్ణాటకలోని అన్ని స్థానాల్లోనూ పోటీ చేస్తాం: బిఎస్‌పి!

బెంగుళూరు, ఫిబ్రవరి 1: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో ఏ పార్టీతోనూ పొత్తు కుదరకపోతే తాము 28 స్థానాల్లోనూ పోటీ చేస్తామని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్‌పి) తెలిపింది. ఆ పార్టీ కర్ణాటక ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి ఎన్ మహేశ్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఏ పార్టీతోనైనా పొత్తు పెట్టుకుంటే మాకు కేటాయించే స్థానాల్లో మేము పోటీ చేస్తాం. పొత్తులు కుదరకపోతే అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం. మా పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేస్తున్నాం. ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోవడానికి ఫిబ్రవరి 2న మా పార్టీ రాష్ట్ర కమిటీ భేటీ అవుతుంది. ఈ సమా వేశంలో మా పార్టీ రాజ్యసభ సభ్యుడు అశోక్ సిద్ధార్థతో పాటు పలువురు బిఎస్‌పి నేతలు పాల్గొంటారు' అని తెలిపారు. మే 2018లో కర్ణాటకలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో జెడిఎస్‌తో కలిసి బిఎస్‌పి పోటీ చేసింది. ఆ ఎన్నికల్లో బిఎస్‌పి 18 స్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. కర్ణాటకలోని చామరాజనగర్, మైసూర్, బీదర్, గుల్బర్గా, చిక్కోడి, రాయచూర్, చిక్కబళ్లపుర నియోజక వర్గాల్లో తమ పార్టీ బలంగా ఉందని మహేశ్ తెలిపారు. అయితే, ఒకవేళ ఏ పార్టీతో అయినా పొత్తు పెట్టుకుంటే, ఆ పరి స్థితులను బట్టి సీట్లు దక్కుతాయని అన్నారు. తాను లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయట్లేదని స్పష్టతనిచ్చారు. తాము ఇప్పటికీ తమ రాష్ట్రంలోనే సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఐదేళ్లపాటు సంకీర్ణ ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వివాదాస్పద వ్యాఖ్యలు చేయకుండా సిద్ధరామయ్య వారిని అదుపు చేయాలని ఆయన కోరారు. మరోవైపు ఫిబ్రరి మొదటి వారం నుంచి సీట్ల పంపకాలపై కాంగ్రెస్‌తో చర్చలు జరపాలని జెడిఎస్ నిర్ణయం తీసుకుంది. 12 స్థానాల్లో ఆ పార్టీ పోటీ చేయాలని భావిస్తోంది.

తల్వార్‌ను ప్రశ్నించేందుకు అనుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: విదేశీ వైమానిక సంస్థలకు ఆయాచిత లబ్ధి చేకూర్చేలా వ్యవహరించినట్లు ఆరోపణలను ఎదు ర్కొంటున్న దళారి దీపక్ తల్వార్‌ను ప్రశ్నించేందుకు ఢిల్లీ న్యాయస్థానం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి)ను అనుమతిం చింది. ఈ మేరకు ఆయనను 7 రోజుల కస్టడికి అప్పగించింది. లాభ దాయక మార్గాల్లో ఖతార్ ఎయిర్ వేస్, ఎమిరేట్స్, ఎయిర్ ఆరేభియా విమానాలను అనుమతించేలా తల్వార్ వ్యవహరించినట్లు న్యాయస్థానానికి ఈడి నివేధించింది. తద్వారా ప్రభుత్వ రంగ సంస్థ ఎయిరిండియా భారీగా నష్టపోయినట్లు పేర్కొంది. యూపిఏ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ వ్యవ హారంలో పౌర వ్యవహారంలో పౌర విమానయానశాఖ, నేషనల్ ఏవి యేషన్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఎయిర్ ఇండియాలకు చెందిన అధికారుల పాత్ర ఉన్నట్లు విచారణ సందర్భంగా తల్వార్ వెల్లడించారని తెలిపింది.




విమానంలో పేలుడు ఇద్దరు పైలట్లు మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: బెంగళూరులోని హెచ్ఎఎల్ విమానాశ్రయంలో మిరేజ్ 2000 ఫైటర్ విమానంలో పేలుడు సంభవించింది.



విమానం కూలిపోయి నేలపై పడినప్పుడు అందులో ఉన్న ఒక పైలెట్ మరణించాడు. మరో పైలెట్ బయ టికి వచ్చే ప్రయత్నంలో గాయాలపాలై మరణించాడు. ఆ విమానంలో ఉన్న ఇద్దరు పైలెట్లు స్వాడ్రన్ లీడర్ నాగి, స్వాడ్రన్ లీడర్ అబ్రో ల్‌లు ఉన్నారని ఐఎఫ్ అధికారులు పేర్కొన్నారు.

సంకీర్ణ భాగస్వాముల మధ్య సమరం: బిజెపి



బెంగళూరు, ఫిబ్రవరి 1: పాలక ప్రభుత్వం ఎటువంటి అడ్డంకులు కలిగించినా ప్రయత్నాలను మాత్రం కొనసాగిస్తానని ఇటీవల ఓటమిపాలైన భారతీయ జనతాపార్టీ నాయకుడు యెద్యూరప్ప పేర్కొన్నారు. ప్రతిపక్షపార్టీ అయిన భారతీయ జనతాపార్టీ కష్టపడి పనిచేస్తున్నట్లు కన్పిస్తుంది. కానీ లాభం మాత్రం సంకీర్ణ భాగ స్వాములైన కాంగ్రెస్, జనతాదళ్ (సెక్యూలర్)లు అనుభవిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వం ఎటువంటి అడ్డంకులు కలిగించినా ప్రయత్నాలను మాత్రం కొనసాగిస్తానని పార్టీ అధ్యక్షుడు మంత్రివర్గ అపేక్షితుడు బి.ఎస్ యెద్యూరప్ప వెల్లడించారు. భారతీయ జనతాపార్టీ ఇటీవల మూడుసార్లు ఓటిమికి గురికావడంతో పార్టీలోని సభ్యులు పార్టీ నుంచి వెళ్లిపోయారు. ఎప్పుడైనా, ఏమైనా జరిగి ప్రస్తుత పాలక ప్రభుత్వం పడిపోవచ్చు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డానికి మనం సిద్ధంగా ఉండాలని యెద్యూరప్ప పార్టీ కార్యకర్తలకు తెలియచేశారు. అంతేకాకుండా పాలక ప్రభు త్వంలో ఉన్న సంకీర్ణ కూటమిలో వ్యత్యాసాలు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు విసుగెత్తిపోతున్నారని, సంకీర్ణ కూటమిలో ఎప్పు డైనా చీలికలు రావచ్చునని ఒక సీనియర్ పార్టీ నాయ కుడు వెల్లడించారు. మంత్రివర్గం, రెబెల్ ఎమ్మెల్యే పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ ముందుగా హామీ ఇచ్చిం దని, తర్వా త మాట మార్చుతుందని ఆయన ఆరోపిం చారు. అభి వృద్ధి పనుల కోసం నియోజకవర్గం ఏమీ చేయడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విసుగుచెంద తున్నారని, దీనిపై హైకమాండ్ స్పందించడం లేదని సీనియన్ నాయకుడు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు తమ డిమాండ్లను, అసమ్మతిని తెలియచేస్తున్నారని, ఇటీవల హెచ్‌డి కుమారస్వామి నిర్వహించిన సిఎల్‌పి సమావేశంలో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ అసమ్మతిని తెలియచేసినట్లు యెద్యూరప్ప స్పష్టం చేశారు. కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను ఏకతాటిపైకి తెచ్చేందుకు తాను రాజీనామా చేస్తానని ముఖ్యమంత్రి భయపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఫిబ్రవరి ఎనిమిదిన రానున్న బడ్జెట్‌లో అసంతృప్తి ఎమ్మెల్యేల పరిస్థితి ఎలా ఉంటుం దో తెలుస్తుందని సీని యర్ నాయకుడు పేర్కొన్నారు. 2018 జూలైలో కుమా రస్వామి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉత్తర కర్ణాటక గురించి ఏమీ చెప్పలేదని,దీంతో అక్కడి వారు అసంతృప్తికి గురయ్యారని తెలియ చేశారు. ఇలాంటి సమయంలో బిజెపి గట్టిగా ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చునని అంచనా వేస్తుంది. 17 లోక్‌సభ స్థానాలపై హైకమాండ్ అసంతృప్తిగా ఉందని, సంకీర్ణ కూటమి వేరే వారిని చేర్చుకోవచ్చుని పార్టీ నిపుణులు పేర్కొన్నారు.

అమెరికాలో 400 మందికి కుచ్చుటోపీ!

వాషింగ్టన్, ఫిబ్రవరి 1: అమెరికా బ్యాకింగ్ వ్యవస్థలో చిన్న లోపాన్ని గుర్తించిన ఓ భారతీయ యువకుడు భారీ మోసానికి తెరలేపాడు. దాదాపు 400 మంది భారత సంతతి వ్యక్తులకు రూ. 5.59 కోట్ల మేర కుచ్చుటోపి పెట్టాడు. దీంతో నిందితుడిని జనవరి 25న అరెస్టు చేసిన పోలీసులు కనక్టికట్‌లోని ఓ కోర్టులో హాజరుపర్చి రిమాండుకు తరలించారు. 2013లో కిశోర్ బాబు అమ్మి శెట్టి(30) అనే వ్యక్తి అమెరికాకు స్టూడెంట్ వీసాపై వచ్చారు. ఇక్కడి బ్యాంకులు



పాటించే ప్రొవి జనల్ క్రెడిట్ విధానం కాశోర్‌ను ఆకర్శించింది. దీని కింద నగదు చెల్లింపులు జరిగినా రిజిస్టర్ కాక పోతే బ్యాం కులు ఆ మొత్తాన్ని కస్టమర్ల ఖాతాకు జమచేస్తాయి. ఈ నేపథ్యంలో వస్తువుల అమ్మకం, అద్దె ఇళ్ల ప్రకటన ఇచ్చే భారత సంతతి వారిని కిశోర్ టార్గట్ చేసుకున్నాడు. వారి బ్యాంక్ అకౌం ట్ వివరాలు తెలుసుకుని.. ఆ బ్యాం కుకు ఫోన్ చేసి కస్టమర్‌గా నటిం చేవాడు. తన ఖాతాకు డబ్బులు పంపిన ఇంకా రిజిస్టర్ కాలేదని బుకాయించేవాడు. దీంతో బ్యాంకులు ప్రొవిజనల్ క్రెడిట్ కింద ఆ మొత్తాన్ని ఖాతాల్లో డిపాజిట్ చేసేవి. అనంతరం ఆ డిపాజిట్ దారులకు ఫోన్ చేసి పొరపాటున వారి అకౌంట్లలో నగదు జమ చేశానని చెప్పేవాడు. బాధితులు నిజమని నమ్మి భారీగా నగదును సమర్పించుకున్నారు. ఈ ఖాతాలను సమీక్షించిన బ్యాంకులు, ఎలాంటి బదిలీలు జరగకపోవడంతో డిపాజిట్‌లను వెనక్కి తీసుకున్నాయి.

జూ సిబ్బందిపై దాడిచేసిన చిరుత

జలంధర్, ఫిబ్రవరి 1: హోషియార్‌పూర్ జిల్లా సరిహద్దులోని జాతీయ రహ దారి నుండి అధిక ప్రజానీకం ఉన్న గ్రామం లోకి ఒక చిరుతపులి ప్రవేశించింది. దాంతో జలంధర్ జిల్లాలోని లమ్మాపిండె ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. చిరుత జూ సిబ్బంది ఆరుగురిని కొన్ని గంటలపాటు ఎలుకను పట్టు కునేందుకు పిల్లి పరుగుపెట్టినట్లుగా వారిపై దూకేందుకు ప్రయత్నించింది. చిరుతను పట్టుకునేందుకు వచ్చిన వన్య ప్రాణి విభాగానికి చెందిన 12 మంది అది ప్రవేశించిన ఇంటి చివరలో ఉన్న టాయి లెట్‌కు తాళం వేశారు. 11 గంటలపాటు జరిగిన పోరాటంలో చిరుతను చండీఘర్ ఛత్‌బీర్ జూ సిబ్బంది మత్తు ఇంజక్షన్‌తో అడ్డు కోగలిగారు. చిరుతను బంధించేముందు అది సిబ్బందిపై దాడి చేస్తున్న సమయంలో ప్రజలు ఇళ్లపైకప్పులపై చేరి వీడియోలను తీసి రాళ్ళను విసిరారు. దాంతో చిరుతను బంధించేందుకు కొన్ని గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. చిరుతను బంధించేందుకు జన్నాన్ని అడ్డుకు నేందు పోలీ సులు ప్రయత్నించినా వారు కదలేదని జిల్లా ఫారెస్టు అధికారి కుష్వీందర్ సింగ్ చెప్పారు. చిరుతపులి మొదటి పరమ్‌జిత్ కౌర్ ఇంటి ఆవరణలోకి చేరింది. దాంతో పోలీసులు జూ సిబ్బంది సమాచారం అందించగా అక్కడికి వన్యప్రాణి విభాగం నుండి 12 మంది వచ్చారు. చిరుత జస్వీందర్ సింగ్ ఇంటిలోకి ప్రవేశించిది. అతడు సూ సిబ్బందితో కలిసి వలతో దాన్ని బంధించేందుకు ప్రయత్నిం చాడు. కాని అది జస్వీందర్‌పై దాడి చేసి ఇంటి నుండి తప్పించుకుంది. ఆ తరువాత గర్జిస్తూ వీధిలోకి వచ్చింది. దాంతో వీధుల్లో ఉన్నవారంతా భయంగా ఇళ్లల్లోకి పరుగులు తీశారు. గ్రామానికి చెందిన సుఖ్‌విందర్ కుమార్ మీద దాడి చేసి అతన్ని గాయపరిచిన చిరుత గత రాత్రి అక్కడ నుండి వెళ్లిపోయింది. గ్రామంలోకి చేరేముందు చిరుత పొలాల నుండి వచ్చి ఒక ఇంటిలోకి చేరింది. ఆ ఇంటి గేటు తాళం వేసి ఉంది. జూ అధికారులు దాన్ని అక్కడే బంధించేందుకు ప్రయత్నించారు. కాని అది లాఘవంతో వెంటనే తప్పించుకుందని డిఎఫ్ఓ కుషీ ్వందర్ సింగ్ చెప్పారు. అధికారులు దానిపైకి రెండు ఇంజక్షన్లు ప్రయోగించారు. కొన్ని నిమిషాలు అపస్మారకంలో ఉన్నప్పటికి చిరుత మళ్లీ పరుగులు పెట్టసాగింది. చాలా మంది దాని మీదికి రాళ్లు విసిరారు. దాంతో అది అక్కడున్న సిబ్బంది ఇతరులపై దాడి చేసిందని డిపార్టుమెంట్ అధికారి పేర్కొన్నారు. సిబ్బందిలో ఉన్న ఛత్‌మీర్ జూ డాక్టర్ ఎంపి సింగ్ చిరుత మీదికి మరో ఇంజక్షన్‌ను ప్రయోగించారని కుష్వీందర్ చెప్పారు. చిరుత స్పృహతప్పడంతో మూడు గంటల తరువాత చండీఘర్ డాక్టర్లు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారని డిఎఫ్ఓ వివరించారు. కొంత సమయం తరువాత చిరుతను బంధించినట్లు డిప్యూటీ కమిషనర్ జలంధర్, వరిందర్ కుమార్ శర్మలు స్పష్టం చేశారు. ఎటువంటి భయాందోళనలు లేకుండా ప్రజలు నిశ్చింతగా ఉండవచ్చునని పేర్కొన్నారు.



అమెరికాలో చలిగాలుల బీభత్సం!

చికాగో, ఫిబ్రవరి 1: అమెరికాలోని ప్రజలు చలికి వణికిపోతున్నారు. అత్యల్ప ఉష్ణోగ్రతకు తోడు.. అర్కిటికా నుంచి వీస్తున్న బయంకరమైన శీతల గాలుల ధాటికి జనం బయటికి రావాలంటేనే జంకుతున్నారు. అక్కడి మధ్య పశ్చిమ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఏకంగా అంటార్కిటికా ధృవం కన్నా తక్కువగా మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. విమానాల రాకపోకలు ఆగిపోయాయి. శరీర ఉష్ణోగ్రతలు కూడా ఎక్కడ పడిపోతాయోనన్న భయంతో స్కూళ్లు, వ్యాపార, వాణిజ్య కేంద్రాలు మూసివేశారు. ఈ శీతల గాలులకు ఇప్పటి వరకు దాదాపు 8 మంది మరనించినట్లు అధికారులు వెల్లడించారు. చలి గాలుల తీవ్రతకు అమెరికాలోని 12 రాష్ట్రాల ప్రజలు ఇంటికే పరిమితమయ్యారు. ఇండియానా, మిషిగాన్, ఇల్లినాయిస్, ఒహియో, అయోవా, డకోటాస్, నెబ్రస్కా ప్రాంతాల్లో తపాలా వ్యవస్థ మొత్తం స్తంభించిపోయింది. చలి తీవ్రతకు నయాగరా జలపాతం గడ్డ కట్టుకుపోయింది. నది ప్రవాహం కూడా నిలిచిపోయింది. చికాగో నగరాన్ని మొత్తం మంచు దుప్పటి కప్పేసింది. గురువారం తెల్లవారు జామున రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు తగ్గి పోయాయి. చికాగోలో బుధవారం ఉదయం మైనస్ 30.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమో దైంది. ఇల్లినాయిస్‌లోని రాక్‌ఫోర్డ్ పట్ట ణంలో మైనస్ 31 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కేవలం చికాగోలోని రెండు ఎయిర్‌పోర్ట్‌ల నుంచి వెళ్లాల్సిన దాదాపు 1,700 లకు పైగా విమానాలు రద్దయ్యాయి. రైలు సర్వీసులు కూడా నిలిచి పోయాయి. వృద్ధులు పిల్లల కోసం పలు చోట్ల 200లకు పైగా వెచ్చటి కేంద్రాలు (వార్మింగ్ సెటర్స్) ఏర్పాటు చేశారు. బస్సులను కదిలే వార్మింగ్ కేంద్రాలు గా వినియోగించుకునలా చర్యలు చేపట్టారు. చికాగోలోని వాధుల్లో జీవించే దాదాపు 16 వేల మంది కోసం శిబిరాలను పెంచారు.






Career
విద్య-ఉపాధి-వికాసం

లైబ్రరీలో వివిధ కోర్సులు



ప్రస్తుత కాలంలో మార్పు అధ్యయన రంగంలో కూడా వచ్చిందనే చెప్పాలి. కాని రంగంలో ఎన్ని మార్పులు వచ్చినా పుస్తకంకు ఉన్న విలువ తగ్గలేదు. అలాగే వాటిని భద్రపరిచే చోటయినా లైబ్రరీలకు కూడా డిమాండ్‌తగ్గలేదు. ఎందుకంటే విజ్ఞానాన్ని సంపాందించాలంటే పుస్తకాలు బాగా చదవాలి. అంటే అందరూ అన్ని పుస్తకాలు కోనలేం. మరి దీనికి పరిష్కార మార్గం లైబ్రరీ. అధ్యయనానికి అమ్మ వంటిది లైబ్రరీ కాలేజీ.. లైబ్రరీ రెండింటినీ విడదీయలేం. అయితే ఇప్పుడులైబ్రరీలు సైతం కొత్తరూపును సంతరించుకుంటున్నాయి.గతంలో విద్యార్థులు చదువుకోవాలంటే లైబ్రరీని ఎంచుకునేవారు. ప్రస్తుతం వీటినే స్టడీ రూం పేరుతో కొత్త రూపును దాల్చుకుంటున్నాయి. ఎవరైనా అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు చెబితే వారిని నీబుర్ర లైబ్రరీ అంటారు. అంటే లైబ్రరీ ప్రాముఖ్యతను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు.

ఇందులో భాగమే సమాచార నిర్వహణ, అన్వేషణలు డిజటల్ పద్ధతిలోకి మారడం. లైబ్రరీ ప్రాధాన్యం, నిర్వహణలో వచ్చిన ఆధునిక మార్పుల కారణంగా ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన మానవ వనరుల అవసరం పెరుగు తోంది. దీంతోలైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులకు ఉజ్వల అవకాశాలు అందుబాటులో ఉంటున్నాయి.

కోర్సులు

ప్రస్తుతం దేశంలో చాలా వరకు యూనివర్సిటీలు లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సును అందిస్తున్నియి. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, డిప్లొమా ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, బ్యాచలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫరేమషన్ సైన్స్ (డిఎల్ఐఎస్‌సి), మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ (ఎంఎల్ఐఎస్‌సి) తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్మీడియెట్/బ్యాచిలర్ డిగ్రీ/బిఎల్ఐఎస్‌సి అర్హతతో ఈ కోర్సుల్లో ప్రవేశించిచొచ్చు. ఉన్నత విద్య దిశగా వెళ్లాలనుకునే ఎంఫిల్ ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ పిహెచ్‌డి ఇన్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో

తెలుగు రాష్ట్రాల్లో దాదాపు అన్ని వర్సిటీలు లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులను అందిస్తున్నాయి. ఆయా వర్సిటీలు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష లేదా ప్రత్యేక ప్రవేశ పరీక్ష ద్వారా కోర్సులో ప్రవేశాలు కల్పిస్తారు. డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తదితర విద్యాసంస్థలు దూరవిద్యా విధానంలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేష్‌సైన్స్ కోర్సులను ఆఫర్‌చేస్తున్నాయి. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) కూడా లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులు అందిస్తోంది.



లైబ్రరీ ప్రొఫెషనల్‌సకు ఆధునిక నైపుణ్యాలు అందించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చడంలో న్యూఢిల్లీ లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ రీసోర్సెస్ ఇండియన్ నేషనల్ సైంటిఫిక్ డాక్యు మెంటేషన్ సెంటర్ వంటివి ముందు వరుసలో ఉన్నాయి .

కోర్సు స్వరూపం

అన్నికోర్సుల మాదిరిగానే లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులోనూ మార్పులు వచ్చాయి.గతంలో పుస్తకాలు, జర్నలిస్ట్సు నిర్వ హణకే పరిమితమైన శిక్షణ.. ప్రస్తుతం సిడిలు, మైక్రోఫిల్మ్స్ సేకరణ, శాస్త్రీయ పద్ధతుల్లో సమాచార సంరక్షణ తదితర అంశాల వరకు వెళ్లింది. ప్రధానంగా కోర్సులో ఇన్ఫర్మేషన్ సిస్ట మ్స్ మేనేజ్‌మెంట్, క్లాసిఫికేషన్, క్యాటలాగింగ సిస్టమ్స్, డ్యాక్యుమెంటేషన్, మెయింటెనెన్స్, లైబ్రరీ మేనేజ్‌మెంట్, రీసెర్చ్ మెథడాలజీ, కంప్యూటర్ అప్లికేషన్స్, ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్, ఇండెక్సింగ్, లైబ్రరీ ప్లానింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారు.



ఉపాధిఅవకాశాలు

స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలు. ప్రభుత్వ గ్రంథాలయ సంస్థలు, బ్యాంకుల శిక్షణాకేంద్రాలు, మ్యూజియంలు, ఎన్జీవోలు, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండ్రస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) తదితర ప్రతిష్టాత్మక పరిశోధన, అభివృద్ధి సంస్థలు. విదేశీ రాయబార కార్యా లయాలు, హైకమిషన్లు, యూఎన్ఒ, డబ్ల్యుహెచ్ఒ, యునెస్కోవంటి అంతర్జాతీయ సంస్థలు, గ్రథాలయ నెట్‌వర్క్‌లు, మీడాయాహౌస్‌లు, డిజిటల్ లైబ్రరీస్ ఆఫ్ ఇండియా.

జాబ్‌ప్రొఫైల్స్

లైబ్రేరియన్, లైబ్రరీ అసిస్టెంట్,ఇన్ఫర్మేషన్‌అసిస్టెంట లైబ్రరీఅటెండెంట్, డిప్యూటీలైబ్రేరియన్, ఇన్ఫర్మేషన్ అనలిస్టు. వేతనాలు: వివిధ సంస్థల్లో లైబ్రరీయన్లుగా చేరినవారికి ప్రారంభంలోనే రూ. 20వేల వేతనం లభిస్తుంది. డిఆర్‌డిఒ, భారత అంతరిక్షపరిశోధన సంస్థ(ఇస్రో) వంటి పరిశోధన సంస్థల్లో చేరితే సైంటిఫిక్ సిబ్బందికి సమాన స్తాయిలో జీతాలు అందుకోవచ్చు.

ఎయిర్ ఇండియాలో ఖాళీలు



ఎయిర్ ఇండియా ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో కా ంట్రాక్ట్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న కస్టమర్ ఏజెంట్ తదితర పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది. **ఖాళీలసంఖ్య:** 154, ఇందులో టెక్నికల్ జూనియర్ ఎగ్జిక్యూటివ్-4, కస్టమర్ ఏజెంట్ -150. **అర్హతలు:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కస్టమర్ ఏజెంట్ పోస్టులకు ఏదైనా డిగ్రీ, మిగితా పోస్టులకు సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ డిగ్రీ లేదా బిఇ/ బిటెక్, లైట్ మోటర్ వెహికిల్ లైసెన్స్, కంప్యూ టర్ పరిజ్ఞానం ఉండాలి. **పేస్కేల్ :** జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు రూ. 25,300/- కస్టమర్ ఏజెంట్‌లకురూ. 17,790/- **వయోపరిమితి:** 28 సంవత్సరాలకు మించరాదు. **ఫీజువివరాలు:** రూ. 500/- ఎస్టి,ఎస్సిలకు ఫీజు మినహాయింపు ఉంటుంది. **ఎంపికవిధానం:** స్క్రీనింగ్ టెస్ట్, ఇంట ర్వ్యూ/ గ్రూప్ డిస్కషన్ ద్వారా, **దర ఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో, **చిరునామా:** కొచ్చిన్ ఇంటర్నే షనల్ ఎయిర్‌పోర్ట్ బిల్డింగ్, ఎర్నాకుళం -683111, **ఇంటర్వ్యూ తేదీ:** ఫిబ్రవరి17, 18, **వెబ్‌సైట్:** www. airindia.inIcareers

బార్క్‌లో యుడిసిలు

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ పరిధిలోని బాబా అటామిక్ రిసెర్చ్ సెంటర్ వివిధ ప్రాంతాల్లో ఖాళీగా యుడిసి, స్టెనోగ్రాఫర్ పోస్టుల భర్దీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతుంది. **ఖాళీలసంఖ్య:** 60, **విభాగాలవారీగా ఖాళీలు:** అప్పర్ డివిజన్ క్లర్క్-47, ఇందులో జనరల్-32, ఒబిసి-11,ఎస్టి-4, స్టెనోగ్రాఫర్ -13 ఇందులో జనరల్-5 ఒబిసి-6,ఎస్టి-1,ఎస్సి-1 **అర్హతలు:** యుడిసి పోస్టులకు ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ, స్టెనోగ్రాఫర్ పోస్టులకు మెట్రిక్యులేషన్ తోపాటు స్టెనోగ్రఫీ, ఇంగ్లీష్ టైపింగ్‌లో ప్రావీణ్యం ఉండాలి. **వయోపరిమితి:** 18నుంచి 27 ఏండ్ల మధ్య ఉండాలి. **ఎంపికవిధానం:** రాతపరీక్ష , స్కిల్ టెస్ట్, రాతపరీక్షలోని ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. ఇందులో ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. డిస్క్రిప్టివ్‌లో ఇంగ్లీష్, కాంప్రహెన్షన్ ప్రశ్నలు ఇస్తారు.ఇవి ముంబై, తారాపూర్, విశాఖ, కోల్‌కత్తాలో ఉన్నాయి. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 25, **వెబ్‌సైట్:** www.barc.gov.in

సబార్డినేట్ స్టాఫ్‌పోస్టులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సబార్డినేట్ స్టాఫ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. **పోస్టు:** ఆర్మ్‌డ్ గార్డ్ **అర్హతలు:** పదోతరగతి ఉత్తీర్ణత. ఇంటర్ లేదా ఆపై తరగతులు చదివినవారు దరఖా స్తు చేసుకోకూడదు. రాష్ట్రభాష తప్పనిసరిగా వచ్చి ఉండాలి. **వయోపరిమితి:** 18నుంచి 25 ఏండ్ల మధ్య ఉండాలి. గరిష్టంగా 45 ఏండ్లు మించరాదు.

ఎంపికవిధానం: ఆన్‌లైన్ పరీక్ష ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్ష ద్వారా, ఆన్‌లైన్ పరీక్షకు 70 మార్కులు,ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షకు 30 మార్కులుఉంటాయి. **పరీక్ష కేంద్రాలు :** హైద రాబాద్, కరీంనగర్ **దరఖాస్తువిధానం:** ఆన్ లైన్‌ద్వారా,**దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి18 , **గమనిక:** ఈ పోస్టులు కేవలం ఎక్స్‌సర్వీస్ మెన్లకు మాత్రమే. **వెబ్‌సైట్:** www.union-bankofindia.co.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా:

ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

ఎన్‌ఎల్‌సిలో ఇంజినీర్లు

NLC India Limited (formerly Neyveli Lignite Corporation Limited)

ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్‌లో ఇంజినీర్లు, మెడికల్ స్టాఫ్ భర్తీకి ప్రకటన విడుదలైంది. డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ -9, బయోకె మిస్ట్రీ-1, ఆయుర్వేద ఫార్మసిస్ట్ -2,మెకానికల్ డిప్యూటీ చీఫ్ ఇంజి నీర్-6, ఎలక్ట్రికల్ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్-3, సిఅండ్ ఐ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్-2, ఎన్విరాన్‌మెంటల్ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్-4,ఎన్విరాన్‌మెంటల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్-8 **అంత ... లు:** పోస్టులకు అనుగుణంగా వేరువేరుగా ఉన్నాయి. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా,**దరఖాస్తు ప్రారంభతేదీ:** ఫిబ్రవరి4 **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి25, **హార్డ్‌కాపీలను పంపడానికి ఆఖరుతేదీ:** మార్చి4, **వెబ్‌సైట్:** www.nlcindia.com

తొలి విజయానికి వ్యూహాలు

విద్యార్థి దశలో మొదటి మెట్టుగా చెప్పే పదవతరగతిలో మంచి మార్కులు సంపాదించాలంటే పాటించాల్సిన నియమాలను చూద్దాం. పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో ఏం చదవాలి? ఎలా చదవాలనే ఆందోళన మొదలవుతుంది. కంగారు పడకుండా కొన్ని మెళకువలు పాటిస్తే వీటిని దూరం చేసుకోవచ్చు. విద్యార్థులకు, వారితో పాటు తల్లిదండ్రులకు కూడా ఎలా మొదటి మెట్టుకదా ఎలా రాస్తారో ఏమో అనే అనుమానం, కంగారు ఉండటం సహజం.కాని మీఈ కంగారును భయాన్ని పిల్లల ముందు ప్రదర్శించకండి. ఎందుకంటే అసలే కంగారుగా ఉండ విద్యార్థి తల్లిదండ్రుల భయం కూడా తోడైతే వారింకా ఆందోళనకు గురౌతారు. కాబట్టి తల్లిదండ్రులు ఈ విషయంలో కాస్త జాగ్రత్త వహించాలి. కష్టపడేతత్వం ఉంటే పదిలో పదికిపది జిపిఎ సంపాదించటం పెద్ద కష్టమేమీకాదు. మనం గుర్తుంచుకోవలసిన మరో ముఖ్యమైన విషయం ఏంటంటే చదివే టప్పుడు, రాసేటప్పుడు రాసిందిచాలు, చదివిందిచాలు అనేభావాన మనసులోకి రాకూడదు. ఇంకాస్త రాస్తే మరో మార్కు వస్తుంది అనే ధోరణిలోనే మీ ఆలోచన ఉండాలి. ఏపనినైనా ఒక పద్ధతి ప్రకారం, ప్రణాళికా బద్ధంగా చేస్తే విజయం సాధించడం సులువు. ఫార్ములాలు, ముఖ్మమైన సంవత్సరాలు, పద్యాలు, ముఖ్యమైన వాక్యాలను ఒక పేపర్ మీద రాసుకొని దానిని మీరు చదువుకునే టేబుల్‌దగ్గర్లో అంటించుకోవాలి. వాటిని రోజూ చదవాలి కాబట్టి ఈ విధంగా చేస్తే మనకు సమయం ఆదా అవుతుంది. మనం చదువుకునేటప్పుడు కావల్సిన పుస్తకాలను వెతక డానికి సమయం వృధా కాకుండా పుస్తకాలను తొందరగా గుర్తించేలా వాటికి మీకనుగుణంగా గుర్తులు పెట్టుకోవాలి. ప్రతీ సబ్జెక్టుకు కొంత సమయాన్ని కేటాయించుకొని దానికి అనుగుణంగా వాటిలో ముఖ్యమైన వాటిని ఎంచుకొని బాగా చదివి, వాటిని ఆతరువాత చూడకుండా రాయాలి. రాని ప్రశ్నలు ఏమైనా ఉంటే నేర్చుకొని మరల రాయాలి. ఇలా అన్నీ నేర్చుకునేవరకు చేయాలి.ఏవిధంగా చదివితే, ఎలాంటి అంశాలను ఎంపిక చేసుకుంటే సులువుగా ప్రిపరేషన్‌ను ముందుకు తీసుకుపోవచ్చు. పరీక్షల్లో ఎక్కువ మార్కులు స్కోర్ చేసుకోవచ్చు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి. మనకు ఉన్న జ్ఞానాన్ని బట్టి చదివే అంశాన్ని ఎంపిక చేసుకోవాలి. మనకు అప్పటికే తెలిసిన విషయం లేదా సబ్జెక్ట్ అయితే దానిని శ్రద్ధతో చదవచ్చు. దీంతో వాటిని నేర్చుకోవడం సులభం అవుతుంది. పరీక్షలో వాటికి సంబం ధించిన ప్రశ్నలు వచ్చినప్పుడు త్వరగా జవాబులు రాయవచ్చు. విద్యార్థి తనకు మాథ్స్‌లో త్రికోణమితి అధ్యాయంపై ఇంట్రెస్ట్ ఉంటే దానితోనే ప్రిపరేషన్‌ను ప్రారంభించాలి. దాని నుంచి కఠినంగా ఉండే చాప్టర్లకు వెళ్లాలి. ఇలా చేయడంతోపాటు పరీక్ష ల్లో కూడా ఎక్కువ మార్కులు సా ధించడానికి అవకాశం ఉంటుం ది. సారూప్యం ఉన్న అంశాలను ఒకదా నితో ఒకటి పోల్చుకుని చదవాలి. దీనివల్ల అలాంటి విషయాలను చదవడం తొందరగా పూర్తి చేయవచ్చు.

పరీక్ష లంటే భయపడితే చదివింది కూడా మర్చిపోయే ప్రమాదముంది. అందుకే భయాన్ని మీదరిచేరనీయకండి. నేర్చుకునేటప్పుడు పరీక్షలు రాసేటప్పుడు కూడా ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలి. నేను దీనిని తప్పకుండా నేర్చుకొని తీరతాను అనే పట్టుదలే ఉండాలి కాని, భయం ఉండకూడదు.

రివిజన్: పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ ఇంతకుముందు చదివిన ప్రశ్నలనే రివిజన్ చేస్తూ అవగాహన పెంచుకోవాలి.పరీక్షకు ముందుసబ్ హెడ్డింగ్స్, ముఖ్యమైన పాయింట్లు మాత్రమే చదవాలి. 1,2,4 మార్కుల ప్రశ్నలు,



బహుళైచ్ఛిక ప్రశ్నలపై పట్టు సాధించాలి. ఛాయిస్ లేని ప్రశ్నలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. రోజు ఒకటి లేదా రెండు వ్యాసరూప ప్రశ్నలు రాయడాన్ని సాధన చేస్తే పరీక్షలో వేగంగా తప్పులు లేకుండా విషయాన్ని వివరించవచ్చు. స్టడీ మెటీరియల్‌లోని ప్రశ్నలు రాయడాన్ని సాధన చేస్తే పరీక్షలో వేగంగా, తప్పులు లేకుండా విషయాన్ని వివరించవచ్చు. స్టడీ మెటీరియల్‌లోని ప్రశ్నలను ఇప్పటికే చాలా వరకు చదివి ఉంటారు. వాటిని మినహాయించి మిగతావాటి పై దృష్టి పెట్టండి. జవాబులను చదివేటప్పుడు బిట్లుగా వచ్చే పాయింట్లను అండర్‌లైన్ చేసి ఉంచుకోండి. పరీక్షలు సమీపించినప్పుడు వాటిని రివిజన్ చేయండి.

ప్రశ్నాపత్రం చదవాలి: పరీక్షల్లో విద్యార్థులంతా సాధారణంగా చేసే పొరపాటు ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదవకపోవటం. మొదట ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణంగా చదివితే ఎలా రాయాలి అనేదానిపై ఒక స్పష్టత ఏర్పడుతుంది. దేనికి ఎక్కువ సమయం కేటాయించాలి, దేనిని తక్కువ సమయంలో పూర్తిచేయవచ్చో తెలుస్తుంది.

రాసేవిధానం: ప్రశ్నలకు సమాధానాలు రాసేటప్పుడు ఏయే అంశాలను తప్పనిసరిగా రాయాలి. అనే దానిపై విద్యార్థులకు స్పష్టత ఉండాలి. అడిగిన ప్రశ్నకు ఏ పాయింట్లు ఉంటే పూపూర్తి మార్కులు పొందుతారో తెలుసుకొని ఉండాలి. మొదట ఆ ప్రశ్నకు కేటాయించిన మార్కులకు అనుగుణంగా తప్పనిసరిగా రాయాల్సిన అంశాల తర్వాతే, మిగితావి రాయటం మంచిది.

అవసరాన్ని బట్టి: అదనపు జవాబుపత్రాలను అవసరం ఉంటేనే తీసుకో ండి. ఎక్కువ పేజీల్లో సమాచారం ఉంటే మార్కులు ఎక్కువేమీ రావు. మనం రాసిన దాంట్లో విషయం ఉంటేనే మార్కులు వేస్తారు. జవాబుకు, జవాబుకు మధ్య ఎక్కువ ఖాళీలు ఉంచకూడదు. మనం అనవసరంగా ఎక్కువ ఖాళీలుంచి ఎక్కువ పేజీలు తీసుకోవటం వల్ల మూల్యాంకనం చేసేవారికి విసుగ్గా అనిపించి చెడు అభిప్రాయాన్ని ఏర్పరచుకునే ప్రమాదముంది.

సమయపాలన: చాలామంది విద్యార్థులు సమయం చూసుకోకుండా రాస్తూనే ఉంటారు. ఇలాంటి వారు తెలిసిన సమాధానాలను కూడా రాయకుండానే పేపర్ ఇవ్వాల్సి వస్తుంది.అందుకని ఆయా ప్రశ్నలకు నిర్దేశిత సమయాన్ని మాత్రమే కేటాయించుకోవాలి. మొదట వచ్చిన సమాధానాలు రాసి మరిచిపోయాం అనుకున్న వాటిని చివరలో ప్రయత్నించాలి. ప్రశ్నల నంబర్ వేయటం మరచిపోవద్దు. సమాధానాలల్లో సబ్‌హెడ్డింగులకు అండర్‌లైన్ చేయాలి, సమాధానంలో ముఖ్యమైన పదాలను అండర్‌లైన్ చేయడం మంచిది. అదనపు ప్రశ్నల జోలికి ముందేవెళ్లకుండా చివరలో సమయం ఉంటే రాయాలి. మార్జిన్ లను కొట్టాలి. లేకపోతే కనీసం మార్జిన్‌కు వదిలి సమాధానాలను రాయాలి. రాయడం పూర్తయిన తర్వాత సమాధాన పత్రాన్ని అంతా చదివి తప్పులుంటే సరిచేయండి.

చేతిరాత: పరీక్షల్లో చేతిరాతకు ప్రాధాన్యం ఉంటుంది. అందువల్ల దీనిపై శ్రద్ధవహించాలి. ఒకవేళ మీచేతిరాత బాగుండకపోతే, అర్థ మయ్యేలా రాస్తే సరిపోతుంది. దీనికేమీ కంగారు పడవలసిన అవసరంలేదు. ఏం రాసినా అర్థమయ్యేలా రాయండి. ప్రతీ రెండువాక్యాలమధ్య కొంచెం దూరం పాటించాలి. అది ఒకేలా ఉంటే చూడటానికి బాగుంటుంది.వీటిని పాటిస్తూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించండి.

ఆల్‌దబెస్ట్.

పిఎసిఎస్‌ల పదవీకాలం పొడిగింపు

హైదరాబాద్, పిబ్రవరి 1: వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘాల పాలకవర్గాల పదవీ కాలం పొడగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టిఎస్ యాక్ట్ 1964కింద ఆరు మాసాలు లేదా ఎన్నికలు జరిగే వరకు పిఎసిఎస్ కమిటీ పదవీకాలం పొడగించారు. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు సహకార శాఖ, మార్కెటింగ్ ముఖ్య కార్యదర్శి పార్థసారథి



తెలిపారు. డిసెంబర్‌లో పిఎసిఎస్‌లకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రంలో 2013 జనవరిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ఆ మరుసటి నెలలోనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు ఎన్నికలు జరిగాయి. పిఎసిఎస్‌ల పాలకమండళ్ల పదవీ కాలం 2018 జనవరితోనే ముగిసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా పర్సన్ ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ పిఎసిఎస్‌ల పదవీకాలాన్ని పొడగించింది.ఆ తర్వాత 2018 జూలైలో ఆగడువు ముగియడంతో 2018 ఆగస్టు 2న రెండో సారి మరో ఆరునెలలు పదవీకాలాన్ని పొడగించింది. అయితే ఆ గడువు కొన్ని సంఘాలకుఈ ఏడాది జనవరి 30న ఈ గడువు ముగియగా, మరికొన్నింటికి ఫిబ్రవరి 3నాటితో పూర్తికానుంది. ఈనేపథ్యలో మరోసారి పొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం ఉత్తర్వులిచ్చింది.

ఎన్‌సిపిలో చేరిన వాఘలే

అమ్మదాబాద్, ఫిబ్రవరి 1: కేంద్ర మాజీ మంత్రి గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శంకర్ సింగ్ వాఘలే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శరత్‌పవార్‌కు చెందిన ఈ పార్టీకి ఆయన జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. పార్టీ అధీ నేత శరత్‌పవార్ ఆయనను పార్టీలోకి అహ్వానించారు. వాగులే 2017జులైలో రాజ్యసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నుంచి బైయటకి వచ్చేశాడు. వాగులే తమ పార్టీలో చేరడం వల్ల పార్టీ బలపడుతుందని భవిష్యత్తులో దేశ రాజకీయాల్లో తాము గణనీయమైన పాత్ర నిర్వహిస్తామని శరత్‌పవార్ పేర్కొన్నారు.

"వాగులే జనసామాన్యంలో మంచి పేరున్న నేత. చాలా కాలం నుంచి మా పార్టీలో చేరవలసిందిగా కోరున్నాం అయన ఇప్పటి ఒప్పుకున్నారు. మనస్ఫూర్తిగా ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తూన్నాం. బిజెపికి వ్యతిరేక శక్తిగా ఆవిష్కరిం



చేందుకు ఏంతగానో తోడ్పడుతుందని శరత్‌పవార్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయంగా బలమైన శక్తిగా ఎదిగేందుకు మేం కృషిచేస్తున్నాం. వాగులే అపార రాజకీయ అనుభవం దీనికి ఏంతగానో తోడ్పడుతుంది అని కూడా శరత్‌పవార్ పేర్కొన్నారు. వాగులే వయసు 78 సంవత్సరాలు. అయిన మాట్లాడుతు కేంద్రంలోని ప్రభుత్వం అవినీతి ఊబిలో కూరుకపోయిందని అన్ని విషయాలలోనూ కటిన వైఖరి అవలంబిస్తూ దాని వల్ల భారతదేశం పలు ఇబ్బందులు ఎదర్కొంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరీ వల్ల రాజ్యంగ సంస్థలు పార్లమెంటు, ఆర్‌బిఐ, సిబిఐ, ఎలక్షన్ కమిషన్, సెంట్రల్‌విజిలెన్స్ కమీషన్ వంటి సంస్థలు ధ్వంసం అవుతున్నాయని, కొంత మంది సుప్రీంకోర్టు జడ్జిలు అపెక్స్ కోర్టులో వ్యవహారాలు సక్రమంగా లేవని బాహాటంగా విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. "దేశం క్లిష్ట పరిస్థితుల్లో వుంది. యువతకు ఉద్యోగాలు లేవు, వ్యవసాయం రంగం సంక్షోభంలో వుంది. ఈ తరుణంలో బిజెపిని వ్యతిరేకించే శక్తులన్ని ఏకం కావాలి. అందుకే పోరాటంలో కలిసేందుకు ఎన్‌సిపిలో చేరుతున్నాను అన్ని వాగులే అన్నారు". గుజరాత్ నుంచి లోక్‌సభకు పోటీ చేస్తారా అని అడగ్గా ఇంకా నిర్ణయించుకోలేదని చెప్పారు.

నకిలీ కాల్‌సెంటర్ గుట్టురట్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: తమ కాల్‌సెంటర్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని దేశవ్యాప్తంగా నిరుద్యోగులను ఆకర్షించి వారిని మోసం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను నోయిడా పోలీసులు ఆరెస్టు చేశారు. తాము ఒక కాల్‌సెంటర్‌ను నిర్వహిస్తున్నామని, అందులో ఉద్యోగాలు ఇస్తామని మొసం చేస్తూ వారి వద్ద నుంచి నగదు వసూలు చేస్తున్న సంస్థ నిర్వాహకులని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈ విధంగా మోసం చేసిన ఐదుగురు నిరుద్యోగుల ఫిర్యాదుపై పోలీసులు చర్యలు గైకొన్నారు. నెలంతా పనిచేయించుకొని జీతం యేగవేసి కొత్తవారిని నియమించుకుంటూ ఈ ఇద్దరూ నకిలి కాల్‌సెంటర్‌ను నిర్వహిస్తూన్నారు. ఇద్దరిలో ఒకరి వయసు 28సంవత్సరాలు కాగా, మరోకరి వయస్సు 30 సంవత్సరాలు. ఒకరు బి.టెక్ చదివితే, మరోకరు ఏడోవతరగతి వరకూ చదివి చదువు ఆపివేశారు.

ఒక పైస్టార్ హోటల్‌లో మేనేజర్ పోస్టును ఇప్పిస్తామని హోటల్ మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్‌ను వారు మోసం చేశారు. అ గ్రాడ్యుయేట్ నుంచి ప్రాసెసింగ్ నిమిత్తం 2.85లక్షల నగదు చెల్లించాలని కోరారు. సదరు నిరుద్యోగి 71వేల రూపాయలు చెల్లించి మిగతాది తరువాత ఇస్తానని చెప్పాడు. ఇలోగా వారి మోసం బయటపడింది. ఈ ఇద్దరూ మిత్రులు తెలంగాణలో ఒక నకిలి కాల్‌సెంటర్‌లో పనిచేసి తరువాత వారు కూడా నోయిడాలో ఈ రకమైన కాల్‌సెంటర్‌ను నెలకొల్పారు. అయితే వారి దగ్గర పనిచేస్తూన్న ఐదుగురికి మొదట



జీతాలు ఇచ్చారు. వీరి చేసిన మోసం గ్రహించలేక అ మహిళలు వివిధ సంస్థలకు అభ్యర్థులను పంపించి ప్రాసెసింగ్ క్రింద కొంత మొత్తాన్ని వసూలు చేసేవారు. ఈ ఐదుగురిని కూడా పోలీసులు అరెస్టు చేసి నిర్థోషులుగా గుర్తించి వదిలివేశారు. ఇద్దరు నిందితులు ఇపుడు కటకటాలు లెక్కపెడుతున్నారు.

పంజాబ్ యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన

ఫిబ్రవరి 1: గురువారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా పంజాబ్ యూనివర్సిటికి చెందిన విద్యార్థులు నేడు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వపించారు. పోరుగు దేశాలైన అప్ఘనిస్థాన్, బంగ్లాదేశ్,పాకిస్థాన్ నుంచి మైనార్టీ వర్గాలకు చెందిన కోందరు చట్టవ్యతిరేకంగా భారత దేశంలోకి ప్రవేశించిన వారికి భారతీయ పౌరసత్వం ఇచ్చేందుకు తలపెట్టిన బిల్లును వ్యతిరేకిస్తూ వీరంతా ప్రదర్శన నిర్వహించారు. 12విద్యార్థి సంఘాల పిలుపు మేరకు ఈ నిరసన ప్రదర్శలను జరిగాయి. విద్యార్థులు పెద్ద పెద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు చేశారు.

ఢిల్లీలో ఎన్నడూ లేనంత చలి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1: ఈ సంవత్సరం జనవరి నెలలో డిల్లీలో ఉదయం పూట ఎన్నడూ లేనంతగా చలి పౌరులను వనికించి వేసింది. 2013 నుంచి ఇంత వరకూ ఉదయం పూట ఇంతగా చలి ఎపూడు వారిని భాదించలేదని, కనిష్ట ఉష్ణోగ్రత 6.6డిగ్రీసెల్సియస్ అని వాతావరణ శాఖ పేరొక్నన్నది. 2017జనవరిలో ఉదయం పూట నమోదైన ఉష్ణోగ్రత 8.7డిగ్రీ సెల్సియస్, 2018 జనవరిలో కనిష్ట ఉష్ణోగ్రత 8డిగ్రి సెల్సియస్ ఉందని, ఈ సంవత్సరం అ ఉష్ణోగ్రత 6.6కు పడిపోయిందని



వాతావరణ శాఖ పేర్కొంది. ఈచలికి ప్రధాన కారణం బల మైన గాలులని, మోతాకు మించిన పోగమంచు అని , పేర్కొంటు 2015లో కనిష్ట ఉష్ణాగ్రత 19.3 డిగ్రీల సెల్సియస్ అని పేర్కొంది. గత సంవత్సరాలతో పోల్చితే చలిగాలుల తీవ్రత అధికంగా వుందని వాతావరణ శాఖ పేర్కొంది. 2018 డిసెంబర్ నెల కూడా గత 13సం వత్సరాలలో ఎన్నడూ చూడనంత చలిని అనుభవించిందని పేర్కొన్నది. చలికి తోడు పోగమంచు కూడా బాగా విస్తరించిందని పేర్కొన్నది.

అద్భుత క్షేత్రంగా నిర్మితమవుతున్న యాదాద్రి

❖ కృష్ణ శిలలతో ఆలయ నిర్మాణం

❖ నిరంతరం శ్రమిస్తున్న 1500మంది శిల్పులు

యాదగిరిగుట్ట, పిబ్రవరి 1 ప్రభాతవార్త: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనారసింహ్మాస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ప్రధానాలయం పునర్నిర్మాణంలో భాగంగా యాదాద్రి క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళాలని సిఎం కెసిఆర్ మనోసంకల్పంతో సుమారు రెండువేల కోట్ల రూపాయలతో యాదాద్రిని ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ ఆలయానికి గుంటూరు, ప్రకాశం, ఆల్లగడ్డ, హైద్రాబాద్‌లోని కోహెడ పరిసర ప్రాంతాలనుండి ఒకే రకమైన క్రిష్ణశిలలతో ఆలయాన్ని ఏకశిల నగరంగా ముస్తాబుచేస్తున్నారు. ఈఆలయానికి సప్తరాజగోపురాలు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఒక్కొక్క రాజగోపురం 20అడుగుల ఎత్తులో దీన్ని తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుండి మంచి అనుభవమున్న శిల్పులను సుమారు 15వందల మంది వరకు నిరంతరాయంగా ఈ ఆలయం కోసం శ్రమిస్తున్నారు. నాలుగు దిక్కులా నాలుగు రాజగోపురాలు పంచతల రాజగోపురాలుగా , గర్భాలయంలోని స్వయంభువు మూర్తులపైనా సుదర్శన విమాన రాజగోపురం భక్తులు లోనికి ప్రవేశించడానికి త్రిదల రాజగోపురం స్వామి వారిని దర్శించుకుని బయటకు వెళ్ళే మార్గంలో ఉన్న వైకుంఠ రాజగోపురంతో ఇప్పటికే సప్త రాజగోపురాలు పూర్తయ్యాయి.

భక్తుల వసతి సదుపాయాలు

కొండపైన రాబోయే రోజుల్లో అందంగా తీర్చిదిద్దిన ఆలయానికి భక్తుల రద్దీ పెరుగనున్న కారణంగా భక్తుల అవసరాలకు అనుగుణంగా వసతి సౌకర్యాలను కూడా వైటిడిఎ అధికారులు ఏర్పాటు చేసే ప్రణాళికలో ఉన్నారు. కొండపైకి మిషన్ భగీరథ నీటిని సుమారు 20లక్షల లీటర్ల మంచినీటిని నిత్యం సరఫరా చేసి క్యూలైనులు,డార్మిటరీ హాళ్లు, గర్భాలయం భక్తులు ఎక్కడైతే సేదతీరుతారో అక్కడక్కడ నీటి కుళాయిలను ఏర్పాటుచేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే కొండపైన భక్తులకు అవసరంగా మూడు డార్మెటరీ హాళ్ళు, రెండు లాకర్ గదులునిర్మాణం చేయనున్నారు. నలభైవేల మంది భక్తులు ఆలయంలో పట్టే విధంగా క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా వసతి గదులను ఎక్కువ సంఖ్యలో నిర్మాణం చేసేదిశంగా చర్యలు తీసుకుంటున్నారు.

కొండపైకి ఎల్ఇడి లైట్లు.

రాబోయే రోజుల్లో యాదగిరి క్షేత్రం విస్తృత స్థాయిలో అభివృద్ధి చెందుతున్నందున అదేదిశగా కొండపైన గర్భాలయం ఆలయం చుట్టూ నిరామణవీధులు ఆలయ ప్రాకారాలు, ఘాట్‌రోడ్లు తదితర ప్రాంతాల్లో అత్యాధునికమైన ఎల్ఇడి లైట్లతో విద్యుత్తుకాంతిని ప్రసరింపచేసేలా నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటికోసం కొండపైన 132/33కెవి కెపాసిటీగల సబ్‌స్టేషన్లను నిర్మాణం చేస్తున్నారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా నిరంతరాయంగా కరెంటును సరఫరా చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. దీనికోసం అత్యాధునిక మైన పరికరాలతో బయటికి విద్యుత్తు వైర్లు కనిపించకుండా అండర్‌గ్రౌండ్ మిషన్లతో నిర్మాణం చేస్తున్నారు.

కొండకు కట్టుదిట్టమైన భద్రత.

యాదాద్రి క్షేత్రానికి రాబోయే రోజుల్లో ఆలయం పెద్దదవున్నందున అంతేస్థాయిలో అటు ఆలయానికి ఇటు భక్తులకు మరోవైపు స్వామి వారికి గట్టి కట్టుదిట్టమైన బధ్రత ఏర్పాటు చేసేందుకు పోలీసుశాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం కొండపైన ఆలయానికి చుట్టూ సుమారు 18అత్యాధునిక కెమెరాలు బిగించేందుకు చర్యలు చేపట్టారు. వీటికోసం సుమారు 9కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.

హరిత మయంగా యాదాద్రి క్షేత్రం

స్వామి వారికి నిత్యకైంకరాల్లో భాగంగా ఆలయం చుట్టూ చంపక , మల్లిక, కేతకి, మల్లె, మందారం, గులాబి, దవణం, టేకు, అనేక సుగంధ ద్రవ్యాలతో కూడిన చెట్లను పెంచడానికి, ఆలయం చుట్టూ ఉద్యాన వనశాఖ అనేక పార్కులతో నందనవనంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే రాయగిరినుండి యాదగిరిగుట్ట వరకు రోడ్లకు ఇరువైపులా ఐదుకిలోమీటర్ల మేర అనేక రకాలైన చెట్లను పెంచి అందంగా ముస్తాబు చేస్తారు.

భక్తులకు విరివిగా ప్రసాదాలు

రాబోయే రోజుల్లో యాదగిరి లక్ష్మీనరసింహ్మాస్వామి వారిని దర్శించుకున్న ప్రతి భక్తులలో సగానికిపైగా ఇంటి వెళ్ళే సమయంలో ప్రసాదాలను తీసుకెళ్ళే ఆనవాయితీ వస్తుంది. పెరిగే భక్తులకు అనుగుణంగా లడ్డూ, పులిహోర, వడ వంటి ప్రసాదాలను ఎక్కువ మొత్తంలో



అందించేందుకు వైటిడిఎ అధికారులు అత్యాధునిక మిషన్లను తేవడానికి చర్యలు చేపట్టారు. సుమారు రూ. 5కోట్లను కేటాయించి ఈమిషన్లను తెస్తున్నారు. రోజుకు లక్ష లడ్డూలను తయారుచేసి ఇవ్వడానికి అవసరమైన మిషన్లను తీసుకొచ్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈమిషన్లను పరిశీలించడానికి ఇప్పటికే వైటిడిఎ వైస్‌చైర్మన్ కిసన్‌రావు ఆర్కెటిక్ ఆనందసాయి. ఇఓ గీతారెడ్డిలు బెంగళూరు, చెన్నయి, మద్రాసు వంటి పెద్ద పెద్ద నగరాలను అక్కడ తయారవుతున్న మిషన్లను పరిశీలించి వచ్చారు. వీటిని అతి త్వరగా తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

విస్తరించిన విష్ణుపుష్కరిణి.

పూర్వకాలం నుండి కొండకు వచ్చే భక్తులలో సగభాగం కొండపైన విష్ణుపుష్కరిణిలో స్నానమాచరించడం, స్వామి వారిని దర్శించడం విశేషంగా వస్తుంది. గతంలో ఉన్న విష్ణుపుష్కరిణి విస్తృత పరచి సుమారు రూ.5కోట్ల వ్యయంతో మొత్తం వెయ్యి గజాలకు అభివృద్ధి పరచే పనిలో పడ్డారు. అయితే వైటిడిఎ అధికారులు కొండపైన, కింద ఒకటి రెండు పుష్కరిణిలు నిర్మాణం చేస్తున్నారు. కొండకింద గండి చెర్వును అభివృద్ధిచేసి ఆపక్కనే కల్యాణ కట్టను లాకర్ గదులను ఏర్పాటు చేసి కొండకింద స్నానాలు అచరించి కొండపైకి స్వామి వారిని దర్శించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కొండపైన ఏర్పాటు చేసే పుష్కరణి మాత్రం కేవలం స్వామి వారికి బ్రహ్మోత్సవాల చక్రస్నానం తెప్పోత్సవం వంటి కార్య క్రమాలను ఉపయోగించేందుకు మాత్రమే ఈపుష్కరిణి ఉపయోగపడేలా చేస్తున్నారు.

హరిహర క్షేత్రంగా యాదాద్రి

యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహ్మస్వామి వారి దేవస్థానం గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ ఎక్కడా చేయని విధంగా హరిహర క్షత్రంగా విరాజిల్లుతుంది. ఈఆలయానికి కూడా సంవత్సరం ఆదాయం రూ.50కోట్లు ఉంటుంది. ఇందుకోసం ఈఆలయాన్ని కూడా అభివృద్ధి చేయాలని గతంలో ఉన్న 500గజాల స్థలంలో విస్తరించి ఉన్న శివాలయాన్ని విస్తృత పరచి ఎకరం స్థలంలో అభివృద్ధి పరుస్తున్నారు. ఈఆలయానికి చుట్టూఆలయ ప్రాకారానికి పంచరామ క్షేత్రాలకు అనుగుణంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా సప్త మాతృకలు, నవదుర్గలు, గణపి, నవనందులు వంటి విగ్రహాలను ఆలయ ప్రాకారాలకు శిల్పులు అమర్చే పనిలో పడ్డారు. ఆలయ మధ్యలో భక్తులే స్వయంగా అభిషేకం చేసుకునేందుకు స్పటిక లింగాన్ని ప్రతిష్టచేయనున్నారు. ఈశివాలయం మొత్తం తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామీజీ సూచనల మేరకు ఆలయ వాస్తు నిర్మాణాలు జరుగుతున్నాయి.

చిన్నజీయర్ స్వామి వారి చేతుల మీదుగా ప్రతిష్ఠ

యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహ్మాస్వామి వారి దేవస్థానం వాస్తు, ఆగమశాస్త్ర నిర్మాణాలకు అనుగుణంగా శ్రీశ్రీశ్రీ రామానుజ చిన జీయర్ స్వామి వారి ఆదేశాలమేరకు ఈ ఆలయ నిర్మాణాలు జరుగుతున్నందున ఆలయప్రతిష్ఠ కార్యక్రమాలు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముందు మార్చి 3తేదీ లేదా 13వ తేదీలను చిన్నజీయర్‌స్వామి నిర్ణయించారు. ఈతేదీలకు అనుగుణంగా ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేశారు. ఇప్పటికే ఆలయం మొత్తం 70శాతం పూర్తయినందున మిగిలిన 30శాతం ఈతేదీలలోపు పూర్తిచేయాలనేది సిఎం కెసిఆర్ ఆదేశం. ఇందుకోసం గత నాలుగు నెలల నుండే ఆలయ అర్చకులు వేదపండితులు, పురోహితులు స్వామి వారి మూలమంత్ర జపాలను గర్భాలయంలో నిర్వహిస్తున్నారు. ఆలయ పనులు పూర్తయితే ఈతేదీలలో ప్రతిష్ఠాకార్యక్రమాలు నిర్వహించేందుకు అటు వైటిడిఎ అధికారులు, అలయ అర్చకులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.

3వ విడతలో గృహప్రవేశాల వేడుక

❖ పేద, నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు 3లక్షల 400ల గృహప్రవేశాలు

❖ మంత్రి కాలువ శ్రీనివాసులు

విజయవాడ, పిబ్రవరి 1, ప్రభాతవార్త : 3వ విడతలో నిర్వహించే 3లక్షల 400 గృహ ప్రవేశాల వేడుకలను పేద, నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల లబ్ధిదారులకు అంకితం చేసేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలోని హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో 13 జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తొలి రెండు విడతల్లో నిర్వహించిన



ఫైల్ పోటో

గృహ ప్రవేశాలను ఎంతో సమర్థంగా నిర్వహించారని 3వ విడత గృహ ప్రవేశాలను కూడా సమర్థంగా నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అత్యంత సంతృప్తిని ఇచ్చిన ఈ పథకం పేదల సొంతింటి కలగా పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఈ సారి నిర్వహించే వేడుకలను లబ్ధిదారులకు అంకితం చేసే నినాదంతో అందిస్తామన్నారు. గతంలో అనుమతులు లేకుండా నిర్మించిన లక్షా 20 వేల ఇళ్ళను కూడా మంజూరు చేస్తూ మంత్రి మండలిలో తీర్మానించడం జరిగిందని వాటికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు త్వరలోనే విడుదల చేస్తామన్నారు. ఈలోగా ప్రాజెక్టు డైరెక్టర్లు క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి కంప్యూటీకరించాలన్నారు. 3వ విడత గృహ ప్రవేశాలు ఏయే తేదీల్లో నిర్వహించాలో విధివిధానాలను పంపిస్తామన్నారు. ఈఫిబ్రవరి 5 కల్లా పూర్తయిన ఇళ్ళ ఫోటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. చిత్తూరు జిల్లాలో పూర్తయిన 1800 ఇళ్ళ సముదాయాలను నీలాద్రిగా నామకరణం చేయాలని సూచనలు వచ్చాయని ఆమేరకు చర్యలు తీసుకుంటమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణానికి స్కోచ్ అవార్డులు సాధించిందని హౌసింగ్ కార్పొరేషన్ కార్యదర్శి, ఎండి కాంతిలాల్ దండే తెలిపారు. ఈసమావేశంలో సంస్థ ఛీఫ్ ఇంజనీర్ మల్లికార్జునరావు, ఓఎస్‌డవి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్యాలయ ఉన్నతాధికారులు సాయినాథ్, శ్రీరాములు, భాస్కర్, 13 జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లు, ఇతర హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు పిఆర్‌సిని అమలు చేయాలి

● ఎన్‌జిఓ నేత విద్యాసాగర్ డిమాండ్

విజయవాడ సిటీ, పిబ్రవరీ1 పభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల విద్యాలయ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా వేతన సవరణను అమలు చేయడంతోపాటు మధ్యంతర భృతిని ప్రకటించాలని ఉద్యోగ సంగాల జెఎసి జిల్లా అధ్యక్షులు ఎ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. పబ్లిక్‌సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ క్యాలెండర్‌ను గురువారం ఆయన ఏపిఐఐసి జోనల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు అన్ని ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తుందన్నారు. ఇటీవల 70 సంవత్సరాల పెన్షనర్లకు అదనంగా పదిశాతం పెన్షన్‌ను మంజూరు చేశారనారు. అలాగే అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులకు 6నెలల మెటర్నటీ లీవు సౌకర్యం కల్పిస్తూ ఉత్తరువులు జారీ చేయడంపై ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాల్లోసిపిఎస్ విధానం రద్దుపై ప్రభుత్వం తన వైఖరిని తెలియచేస్తూ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ సాంబశివరావు, కార్యదర్శి ఓ భాస్కరరావు, జాయింట్ సెక్రటరీ రవికాంత్, మహిళా ప్రతినిథులు ఎస్‌బి కనకదుర్గ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

రేరా వెబ్‌సైట్లలో రిజిస్ట్రేషన్ చేసుకోని నిర్మాణ దారులపై చర్యలు

హైదరాబాద్, పిబ్రవరి 1 ప్రభాతవార్త: రేరా వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని నిర్మాణ దారులపై చర్యలు తీసుకోనున్నట్లు రేరా చైర్మన్ రాజేశ్వర్ తివారి తెలిపారు. రేరా వెబ్‌సైట్‌లో నమోదు కాని నిర్మాణ దారులపై అపరాధ రుసుము విధించాలని నిర్ణయించారు. 2017 జనవరి నుంచి 2018 ఆగస్టు మధ్యలో నిర్మాణాలు చేపట్టిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. స్థిరాస్థి వ్యాపారులు, నిర్మాణదారులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పలుమార్లు హెచ్చరికలు జారీ చేశాం. గత యేడాది నవంబర్ 30లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉండగా, ఆశించిన స్పందన రాలేదన్నారు. అపరాధ రుసుము విధిస్తూ దశల వారీగా గడువును పొడగించుకుంటూ వచ్చామన్నారు. ఇప్పటి వరకు నమోదు చేసుకోని నిర్మాణదారులకు మరో అవకాశం ఇస్తున్నామన్నారు. రూ.2లక్షల అపరాధ రుసుంతో వచ్చే నెల ఫిబ్రవరి 15 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు.

ఏపిలో 8 మంది డిఎస్‌పిల బదిలీ

విజయవాడ,పిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం 8మంది డిఎస్‌పిలను గురువారం బదిలీ చేసింది. అనంత పూర్‌లో పనిచేస్తున్న ఏ శ్రీనివాసులును కదిరి ఎస్‌డి పిఓగా బదిలీ చేశారు. అలాగే వెయిటింగ్‌లో వున్న ఎం వెంకటేశ్వరరావును ఏలూరులో నియమించారు. వెయిటింగ్‌లో వున్న ఎవిఐ ప్రసన్న కుమార్‌ను నార్త్ విశాఖకు, నార్త్ విశాఖలో పనిచేస్తున్న బివిఎస్ నాగేశ్వరరావును



ఏసిబికి, విజయవాడ ఈస్ట్ ఏసిబి వివి భాస్కర్‌ను మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు, వెయిటింగ్‌లో వున్న ఆర్ శ్రీనివాస్‌ను విశాఖకు, విశాఖలో పనిచేస్తున్న డిఎస్ఆర్‌విఎస్ఎన్ మూర్తిని శ్రీకాకుళంకు, ఇంటలిజెన్స్‌లో పనిచేస్తున్న ఎం ధనుంజయులును విశాఖ ట్రాఫిక్ డిఎస్‌పిగా బదిలీలు చేశారు.

552 క్యారెట్ల వజ్రం గుర్తింపు

న్యూయార్క్, పిబ్రవరి 1 ఉత్తర అమెరికాలో 552 క్యారెట్ల బరువు కలిగిన భారీ వజ్రాన్ని కనుగొన్నారు. కెనడా వాయువ్య ప్రాంతంలో డొమినియమ్ వజ్రాల గనిలో ఈ డైమండ్‌ను గుర్తించారు. 552 క్యారెట్ల బరువుతో పసుపు రంగులో మెరిసిపోతున్న ఈ వజ్రం దాదాపు కోడిగుడ్డంత పరిమాణంలో ఉంది. ఇప్పటివరకు కనుగొన్న పెద్ద వజ్రాల్లో ఇది ఒకటి. బరువునే పేరుగా 552అని ఈ వజ్రాన్ని పిలుస్తున్నారు. న్యూయార్క్‌లోని ఫిలిప్స్ వేలం కేంద్రంలో ఆదివారం వరకు ఈ వజ్రాన్ని ప్రదర్శనకు ఉంచనున్నారు.



తొలిసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి పీయూష్‌గోయెల్



బడ్జెట్ ప్రసంగం చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి పీయూష్‌గోయెల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఆర్థిక మంత్రిగా రెండుసార్లు బాధ్యతలు నిర్వహించిన కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ రైల్వేమంత్రిగా తన వంతు ఎక్కువ నిధులను తెచ్చుకున్నారు. 1.58 లక్షలకోట్లు కేటాయింపులు జరిపారు. బడ్జెట ప్రసంగం మాత్రం మొట్టమొదటిసారి చేసారని చెప్పాలి. ఆర్థికమంత్రిగా రెండోసారి తాత్కాలిక బాధ్యతలు చేపట్టిన గోయల్ బడ్జెట్‌ను తొలిసారి ప్రవేశపెట్టారు. గతంలో ఐదుసార్లు కేంద్ర బడ్జెట్‌ను అరుణ్ జైట్లీయే ప్రవేశపెట్టారు. ప్రస్తుతం అనారోగ్య కారణాలరీత్యా అమెరికాలో చికిత్స తీసుకుంటుండటంతో గోయల్ బడ్జెట్ ప్రసంగం చేసారు.

అటల్‌బిహారీ వాజ్‌పేయి హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన వేద్‌ప్రకాష్ గోయల్ కుమారుడు పియూష్ గోయల్. 1964జూన్ 13న ఆయన జన్మించారు.

ముంబయిలో ముతుంగాలో పాఠశాల విద్యను పూర్తిచేసిన గోయల్ సిఎ అభ్యసించి అఖిల భారత స్థాయిలో రెండోర్యాంక సాధించారు. తర్వాత రాజకీయాల్లోనికి అడుగుపెట్టి బిజెపిలో చేరారు. ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా బోర్డుల్లో ప్రభుత్వ నామినీ సభ్యునిగా ఉన్నారు. బిజెపిలో కూడా అనేక కీలకపదవులు చేపట్టారు. 2016లో మహారాష్ట్రనుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. విద్యుత్, బొగ్గుగనులశాఖలకు సహాయ మంత్రిగా పనిచేసారు.


పీయూష్ గోయల్ నేపథ్యంపై ఇపుడు అందరి నోటా చర్చజరుగుతున్నది.

2017 సెప్టెంబరు3న గోయల్‌రైల్వేమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. గోయల్ ఆర్థిక మంత్రిగా రెండుసార్లు తాత్కాలిక బాధ్యతలుచేపట్టారు. గత ఏడాది మేనెలలో అరుణ్‌జైట్లీ కిడ్నీ సంబంధిత శస్త్రచికిత్స కోసం ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో గోయల్‌కు ఆర్థికశాఖ బాధ్యతలు అప్పగించారు. 2ఊ018 మేనుంచి ఆగస్టువరకూ ఆయన ఈ పదవిలోకొనసాగారు.

ఇటీవల జైట్లీ మరోసారి అనారోగ్యఆనికి గురై చికిత్స నిమిత్తం అమెరికావెళ్లారు. దీనితోగోయల్ మళ్లీ తాత్కాలిక ఆర్థిక మంత్రి బాధ్యతలు చేపట్టారు. ఈ హోదాలోనే లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్‌ప్రవేశపెట్టారు.

న్యాయ శాఖకు రూ.666.66 కోట్లు

- ఎన్నికల సంఘానికి రూ.12.14 కోట్లు
- ఓటర్ల చైతన్యం కోసం రూ.16.67 కోట్లు
- తాత్కాలిక బడ్జెట్‌లో గోయెల్ కేటాయింపులు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఈ ఏడాది వేసవిలో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించనున్న దృష్ట్యా శు క్రవారం లోక్‌సభలో ప్రవేశపట్ట్న కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్ న్యాయమంత్రిత్వ శాఖకు అదనంగా రూ. 666 కోట్లను కేటాయించారు. 2019-2020కి ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో ఎన్నికల నిర్వహణకుగాను రెవెన్యూ పద్దు కింద న్యాయమంత్రిత్వ శాఖకు అదనంగా రూ. 666.66 కోట్లు కేటాయించారు. ఎన్నికల కమిషన్‌కు సంబంధించినంత వరకు న్యాయమంత్రిత్వ శాఖ పరిపాలనా మంత్రిత్వశాఖ వ్యవహరిస్తుంది. ఎన్నికల నిర్వహణ కోసం రవాణా, వ్యూహరచన సంబంధిత భద్రతా సిబ్బంది నిర్వహణకుగాను హోంమంత్రిత్వ శాఖకు కొన్ని నిధులు కేటాయించాల్సి ఉంటుంది. హోంమంత్రిత్వ శాఖ వ్యయం చేసిన కొంత మొత్తాన్ని ఆ తర్వాత న్యాయమంత్రిత్వ శాఖ తిరిగి ఆ శాఖకు ఇచే స్తుంది. రెవెన్యూ పద్దు కింద విడిగా ఎన్నికల సంఘానికి రూ.12.14 కోట్ల అదనపు నిధులను బడ్జెట్‌లో కేటాయించారు. అలాగే ఓటర్లలో అవగాహన ప్రచారం కింద,కార్యాలయ భవన నిర్మాణం కోసం డిడిఎ నుంచి భూసేకరణ కోసం మూలధన పద్దు కింద రూ. 16.67 కోట్లు కేటాయించారు. వేలాదిమంది పోలింగ్ సిబ్బంది, భద్రతా బలగాలు భాగస్వాములయ్యే లోక్‌సభ ఎన్నికలు ఓ మహాక్రతువు వంటింది. ప్రస్తుత లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 3వ తేదీన ముగుస్తుందని, అంతకుముందే తదుపరి లోక్‌సభ ఏర్పాటు కావాల్సి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికలతోపాటే ఆ ం ధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను కూడా ఎన్నికల సంఘం నిర్వహించే అవకాశం ఉంది. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ గడువుకన్నా ముందే రద్దయిందని, ఆ రాష్ట్రంలో ఆరు నెలలలోపుగా ఎన్నికల సంఘం మళ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. జమ్మూ కాశ్మీర్‌లో గత ఏడాది నవంబరులో అసెంబ్లీ రద్దయిందని, కాగా వచ్చే మే నెల వరకు ఆ రాష్ట్ర అసెంబ్లీ ఏర్పాటు కావాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికలతోపాటే జమ్మూకాశ్మీర్‌కు కూడా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే అక్కడి భద్రతా పరిస్థితిపైనే ఎన్నికల నిర్వహణ ఆధారపడి ఉంటుంది. సిక్కిం అసెంబ్లీ గడువు వచ్చే మే 27 వరకు ఉందని, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ గడువు వరుసగా జూన్ 18, జూన్ 11, జూన్ 1గా ఉంది. కాగా మొదటి విడత పోలింగ్ ఏప్రిల్ 7న, చివరి విడత మే 12 తేదీన ఉంటుంది.

భారీగా వ్యవ'సాయం'

రైతులకు గోయెల్ వరాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1: వ్యవసాయరంగానికి గిట్టుబాటుధరలు, రైతాంగానికి ప్రత్యేకప్యాకేజి, వడ్డీరాయితీ రూపేణా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో సుమారు 1.5 లక్షలకోట్లు ఆర్థికసాయం ప్రకటించింది. ఐదు అసెంబ్లీల ఎన్నికల్లో ఎదురయిన ఓటమి అనుభవాన్ని పరిగణనలోనికి తీసుకున్న కేంద్రంలోని ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ఓటు బ్యాంకుకు గండిపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంది. గ్రామీణ రైతులు, సన్నచిన్నకారు రైతులు,గ్రామీణ వ్యవసాయ కూలీలను పరిగణనలోనికి తీసుకుని ఆమోఘమైన పథకాలనుప్రకటించింది. ఐదు ఎకరాలకు లోపు ఉన్న రైతులకు ఏడాదికి మూడు విడతలుగా చెల్లిస్తారు. ఈపథకానికి కిసాన్ సమ్మాన్‌నిధి అని పేరుపెట్టారు. ఈ ప్రయోజనం నేరుగా డిబిటి విధానంలో రైతుల ఖాతాలకే చేరుతుంది. కేంద్ర ప్రభుత్వమేనేరుగా నిధులు అందిస్తుంది. 12కోట్లమంది రైతులకు లబ్దిచేకూరుతుందని అంచనా. ఈపథకాన్ని డిసెంబరు 2018నుంచి అమలుకు వచ్చేలా డిజైన్‌చేసారు. అంటే రైతులకు అదనంగా మరికొంత మొత్తం లభిస్తుంది. కిసాన్ సమ్మాన్‌నిధికి ప్రభుత్వం రూ.75వేల కోట్లు కేటాయించింది. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు వందరోజుల ఉపాధికల్పనకుగాను ఇప్పటివరకూ ఉన్న 55 వేల కోట్లనుంచి 60వేల కోట్లకు పెంచారు. దేశజనాభాలో 65శాతం వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్న సంగతి తెలిసిందే. వేతనజీవులుపోను గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీని సైతం పెంచింది. 60వేల కోట్లకు చేర్చడం ద్వారా జనాభాలో మూడుకోట్ల మందికి లబ్దిచేకూరేవిధంగా మార్పులు తెచ్చింది. అంతేకాకుండా సకాలంలో రుణాలు చెల్లిస్తే మరో మూడుశాతం రాయితీ, రెండుశాతం వడ్డీరాయితీతో పంటరుణాలు ఇస్తోంది. పంటరుణాలకు ఈసారి 11 లక్షలకోట్లనుంచి 12లక్షలకోట్లకు పెంచుతున్నట్లు సంకేతాలిచ్చిన సంగతి తెలిసిందే. కిసాన్ సమ్మేళన్ నిధికింద సుమారు 12కోట్ల మంది సన్నచిన్నకారు రైతులకు లబ్దిచేకూరుతోంది. పంటసాగుకు, విత్తనాలు ఎరువులు కొనాలన్నా రైతులు ఇప్పటివరకూ కాబూలీ వాలాలు, సొసైటీలు, బ్యాంకులపైనే ఆధారపడేవారు. ఇకపై ఈ సబ్సిడీలభారం తగ్గించి నేరుగా రైతు ఖాతాలకే ఆర్థికంగా మేలుచేకూర్చాలని నిర్ణయించింది.

ఐదు ఎకరాలబూమి సాగుచేసే రైతులకు రైతు కుటుంబాలకు ఈ ఆర్థికసాయం అందుతుంది. వాస్తవానికి ఈ పథకాన్ని 1.12.2018వ తేదీనుంచే అమలుచేస్తున్నారు. బ్యాంకు ఖాతాలో మూడు సమానవాయిదాల్లో రూ.2వేలు చొప్పున అమలుచేస్తారు. 12కోట్లమంది సన్నచిన్నకారురైతులు ఈపథకానికి అర్హులుగా ఉంటారు. ఇక పశుసంవర్ధక శాఖపరంగా రూ.750 కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా గోసంరక్షణకు అంటే గోశాలల నిర్మాణం,పశుగ్రాసం, దాణా వంటి వాటికి ఈ నిధులు కేటాయిస్తారు. ఇక డిసెంబరునెలనుంచే అమలుకే రూ.20వేల కోట్లు కేటాయించింది. 2019-20 ఆర్థికసంవత్సరానికిగాను రూ.75వేల కోట్లు కేటాయించారు. మత్స్యపరిశ్రమను ఆదుకునేందుకు కిసాన్‌క్రెడిట్ కార్డును అందిస్తూ గత బడ్జెట్‌లోనిర్ణయించారు. ఇపుడు మరికొంత ఊరటనిచ్చే నిర్ణయాన్ని ఆర్థికమంత్రి పియూష్‌గోయల్ ప్రకటించారు. కిసాన్‌క్రెడిట్‌కార్డునుంచి పశుపోషణ, మత్స్యపరిశ్రమ రైతులు జరిపే లావాదేవీలపై రెండుశాతం వడ్డీరాయితీని గోయల్‌ప్రకటించారు. అలాగే సకాలంలోచెల్లిస్తే మూడుశాతం వడ్డీరాయితీ లభించింది. ప్రకృతివైపరీత్యాల రుణాలకు మరో రెండుశాతం వడ్డీరాయితీ లభిస్తుంది.

రైతుకు ఆర్థిక సాయం

- 5 ఎకరాల లోపు రైతుకు రూ.6 వేలు
- కేంద్ర బడ్జెట్‌లో రైతుబంధు తరహా పథకం

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం రైతులకు ఆర్థికంగా సాయం చేసేందుకు ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రకటించింది. 2019 బడ్జెట్‌లో భాగంగా కేంద్రం ఈ పథకాన్ని అమల్లోకి తెస్తోం ది. ఈ ఆర్థిక సంవత్సరం నుండే ఈ పథకం అమలవుతుంది. ఇందులో భాగంగా 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఏడాదికి 6 వేల రూపాయలు ఇవ్వనున్నారు. ఒక్కో వాయిదాలో 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా ఈ ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండా రైతుల ఖాతాలో జమ చేస్తారు. తొలి విడతలో భాగంగా జమ చేసే 2 వేల రూపాయల నగదును బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. డిసెంబర్ 2018 నుండి మార్చి 31 వరకు తొలి విడతగా గుర్తించనున్నారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 12 కోట్ల మంది రైతులు లబ్ది పొందుతారు. ఈ పథకాన్ని అమలు చేయడం ద్వారా కేంద్రంపై సంవత్సరానికి 75 వేల కోట్ల రూపాయల మేర భారం పడనుంది. 2019-20 ఆర్థిక సంవత్సరానికి 75 వేల కోట్ల రూపాయలను, 2018-19 సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయింపులు జరిపింది. కాగా 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఏడాదికి 6 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం అంటే నెలకు 500 రూపాయలు ఇవ్వడమవుతుంది. ఒక రైతు కుటుంబంలో ఐదుగురు సభ్యులు ఉన్నారనుకుంటే వారిలో ఒక్కొక్కరికి రోజుకు 3.30 రూపాయల సహాయం అందుతుందన్న మాట. ప్రస్తుతం దేశంలో వ్యవసాయ వృద్ధి రేటు జీడీపీలో 2.5 శాతం ఉంది. అది 12 శాతానికి పెరిగితే తప్పించి రైతుల ఆదాయం రెట్టింపు కాదని వ్యవసాయ నిపుణులు ఇప్పటికే అంచనా వేశారు. మరో మూడేళ్ల కాలంలో 2.5 శాతం ఉన్న వృద్ధి రేటు 12 శాతానికి చేరుకోవడ ఎలా సాధ్యపడుతుందనేది ప్రశ్నార్థకమే అవుతోంది.



దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో..

దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారిగా రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా శాలపల్లి-ఇందిరానగర్ గ్రామంలో 2018 మే 10వ తేదీన సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరావు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున ఖరీఫ్, రబీ సీజను లో 8 వేల రూపాయలను పెట్టుబడి సాయం కింద చెక్ రూపంలో పంపిణీ చేశారు. అయితే 2018 అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఈ పెట్టుబడి సాయాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఈ పథకం కోసం 2018-19 సంవత్సరానికిగాను బడ్జెట్‌లో 12 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయిం చింది. 2018 అసెంబ్లీ ఎన్నికల అనంతరం రైతు బంధు పథకంలో ఇచ్చే పెట్టుబడి సాయాన్ని ఖరీఫ్, రబీ సీజనులకుగాను ఎకరానికి 10 వేల రూపాయలకు పెంచింది. తెలంగాణ రాష్ట్రంలో రైతు బంధు పథకం అమలుకు దాదాపు 58 లక్షల మంది రైతులకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించారు. సాగు భూమి ఉన్న ప్రతీ రైతు ఈ పథకానికి అర్హులే. గరిష్ట భూ పరిమితి అనే నిబంధనలు ఏమీ లేవు. అయితే భూమి లేని వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు ఈ పథకం వర్తించదు. రైతు బంధు అమలు కోసం ప్రభుత్వం వ్యవసాయ, ఆర్థిక, బ్యాంకింగ్, సమాచార శాఖ అధికారుల అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 8 బ్యాంకుల ద్వారా వీటి చెక్కుల పంపిణీ జరుగుతోంది. పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉన్న రైతులకే ఈ సాయం అందిస్తారు. కాగా తెలంగాణ రైతు బంధు పథకానికి, కేంద్రం ప్రకటించిన రైతు బంధు పథకానికి తేడా ఉంది. రైతు బంధు పథకానికి రాష్ట్రం మొత్తం మీద ఏడాదికి దాదా పు 15 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. అదే కేంద్రం రైతులకు ఆర్థిక సాయం కింద ఇచ్చేది దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకూ కలిపి 75 వేల కోట్ల రూపా యలు. రుణ మాఫీ, రైతు బంధు లాంటి పథకాలు సరైనవి కావని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ రజినీష్‌కుమార్ వ్యాఖ్యానించారు.



ఇదే దారిలో మరికొన్ని రాష్ట్రాలు

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు బంధు పథకంవైపు ఇతర రాష్ట్రాలు ఆసక్తి కనపరుస్తున్నాయి. ఇప్పటికే ఇదే తరహా పథకాన్ని ఒడిశా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు కొన్ని మార్పులతో ప్రవేశపెట్టాయి. ఒడిశాలో 'కృషక్ అసిస్టెన్స్ ఫర్ లైవ్లీహుడ్ అండ్ ఇన్‌కమ్ ఆగ్మెంటేషన్ష్ (కాలియా) పేరిట రైతు బంధు తరహా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకోసం బడ్జెట్‌లో 10 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకాన్ని రాష్ట్రంలోని 30 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులకు వర్తింప చేస్తామని ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకంలో భాగంగా ఏటా ప్రతీ రైతుకు రెండు విడతలుగా రూ. 10 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిం చనున్నట్లు సీఎం నవీన్ పట్నాయక్ ప్రకటించారు. అలాగే కౌలు రైతులు, కూలీలు కూడా దీని పరిధిలోకి వస్తారు. కాలియా పథకం ద్వారా రాష్ట్రంలోని 92 శాతం మంది అన్నదాతలకు లబ్ది చేకూరుతుంది. అలాగే జార్ఖండ్ ప్రభుత్వం కూడా ఏడాదికి ఎకరానికి 5 వేల రూపాయల చొప్పున రైతులకు అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం 5 ఎకరాల వరకూ పరిమితిని విధించింది.

రైతులకు ప్రత్యేక ఖాతా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: సార్వత్రిక ఎన్నికలను పరిగణనలోనికి తీసుకుని రూపొందించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రధాని మోడీప్రభుత్వం ఓటు బ్యాంకు ఎక్కువ ఉన్న మూడురంగాలపైనే దృష్టి కేంద్రీకరించింది. గ్రామీణ ఓటు బ్యాంకు పటిష్టతకు ఎన్నో వరాలు కురిపించింది. ప్రత్యేకించి ఆదాయ పరిమితిని ఐదులక్షలకు పెంచింది. 6.5 లక్షలవరకూ వేతనజీవులు ఎలాంటి పన్నులు చెల్లించనవసరం లేదు. రెండుహెక్టార్ల భూమికి తక్కువ ఉన్న రైతులకు సాలీనా ఆరువేల రూపాయలు లబ్దిపొందుతారు. కేంద్ర ఆర్థిక మంత్రి పియూష్‌గోయల్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ఎన్నికల విజయానికి సంకేతం ఇచ్చినట్లుగా ఉంది. అసంఘటితరంగ కార్మికులు, వేతనజీవులు, రైతులు ఈ మూడు రంగాలకు అత్యధికప్రాధాన్యతనిచ్చింది. ఆదాయపు మద్దతు పథకాలు మొదటిగా ఉంటే బీమాపథకాలు రెండోది కాగా పన్ను మినహాయింపులు మూడోది అనిస్పష్టం అయింది. పియూష్‌గోయల్ తన బడ్జెట్‌ప్రసంగంలో కిసాన్ సమ్మాన్‌నిధి పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద సాగుచేసే భూమి రెండు హెక్టార్లవరకూ ఉన్న రైతులకు సాలీనా రూ.6వేల చొప2న అందుతాయి. ఈ పథకం నేరుగా లబ్దిని మూడువిడతలుగా నేరుగా వారి ఖాతాలకు జమచేస్తారు. ఇందుకోసం ప్రభుత్వం 75వేల కోట్లు కేటాయించింది. ఆదాయపు పన్ను పరిమితిని సాలీనా ఐదులక్షలకు పెంచింది. వారికి ఎలాంటి పన్నులు ఉండవు. అలాగే వేతనజీవులు 6.5 లక్షలవరకూ పన్నులు చెల్లించనవసరం లేదు. ఇపుడు ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80సి కింద మినహాయింపుపరిమితిని 1.5లక్షలకు పెంచింది. ఇక వేతనజీవులకు ప్రామాణిక తగ్గింపులు 40వేలనుంచి 50వేలకు పెంచింది. అదనంగా రూ.4700 కోట్లకుపైగా మూడుకోట్ల వేతనజీవులకు లబ్దిచేకూరుతుందని గోయల్‌వెల్లడించారు. ఇక మూలవనరులవద్దనే పన్ను మినహాయింపును ప్రస్తుతం ఉన్న రూ.10నుంచి రూ.40వేలకు పెంచారు.

అద్దె ఆదాయంపై పన్ను మినహాయింపు పరిమితిని ఇపుడు రూ.1,80 లక్షలనుంచి రూ.2.40 లక్షలకు పెంచింది. అంతేకాకుండా ఆదాయపు పన్ను విధింపు నోషనల్ రెంట్, అంటే రెండో ఇల్లు ఉన్న వ్యక్తులకుసైతం మినహాయింపుఉ కల్పించారు. ఒక ఇంటికంటే ఎక్కువ ఉన్న వారికి సైతం నిర్దిష్టమైన మినహాయింపులిచ్చింది. ఇక మధ్యతరగతి కుటుంబాలకు కొంత ఉపశమనం కల్పించింది. రెండుప్రాంతాల్లో నివాసం ఉంటున్న కుటుంబాలకు వారి పిల్లల విద్య, తల్లితండ్రుల సంరక్షణ వంటి వాటిలో ఊరట కల్పించింది. అదేవిధంగా మూలధన లబ్ది కింద ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 54కిందఒక గృహం కంటే మరో రెండు నివాస గృహాలున్నట్లయితే వారి మూలధన లబ్ది రూ.2కోట్లకు మించకుండా ఉంటే వారికి కూడా జీవితంలో ఒకసారి మినహాయింపు పొందే అవకాశం కల్పించింది. ఇక ప్రధాన మంత్రి శ్రమయోగిమానధన్ పథకం కింద నెలవారీ పింఛను అసంఘటిత రంగ కార్మికులకు రూ.3వేలుగా నిర్ణయించింది. వీరికి 60 ఏళ్లు దాటి ఉండాలి. నెలకు రూ.100 చెల్లించి స్కీంలో చేరినవారికి ఈ పథకం వర్తిస్తుంది. 29ఏళ్లకే ఈ పథకంలో చేరినవారు ఇందుకు అర్హులవుతారు. 18 ఏళ్లకు చేరినవారికి ఈ పథకం కింద నెలకు రూ.55 మాత్రమే ఉంటుంది. ఇక ఆర్థిక సమన్వయం సంతులనం ప్రకారంచూస్తే ప్రధాన మంత్రి బడ్జెట్‌కు ఎక్కువ పెద్దపీటవేసారు. ఆర్థికలోటు ఈ ఏడాదికి 3.3శాతంగా ఉంటుందని వెల్లడించారు. 2019-20 ఆర్థికసంవత్సరానికి 3.4శాతంగా ఉంటుందని అంచనా. 2020-21నాటికి ఆర్థిక లోటు 3శాతానికి తీసుకురాగలమని వెల్లడించారు.

ఎవరికెంత ఆదా అవుతోంది?

- వేతన జీవులకు, పింఛన్‌దారులకు భారీ ఊరట
- ఆదాయపు పన్ను పరిమితి రూ.5 లక్షలు

ప్రభాతవార్త, హైద రాబాద్: వేతన జీవులకు, పింఛన్ దారులకు, మధ్య తరగతి వారికి అసలు సిసలు సమస్య ఏదైనా ఉందంటే అది ఆదాయపు పన్ను. వచ్చే జీతం లో భారీ మొత్తం పన్ను చెల్లింపులకే సరిపోతుంటుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ లో వేతన జీవులకు, పింఛన్ దారులకు, మధ్యతరగతి కుటుంబాలకు ఆదాయ పన్ను పరిమితిపై భారీ ఊరట లభించింది. ఆదాయపు పన్ను పరిమితి రూ. 2.5లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచారు.ఇకపై రూ. 5 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు ఇకపై ఆదాయపు పన్ను చెల్లించ వలసిన అవసరం లేదు. పొదుపు, పెట్టుబడులతో కలిపి రూ.6.5లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చారు. పోస్టల్, బ్యాంకు డిపాజిట్లపై టిడిఎస్ పరిమితిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం పార్లమెంట్‌లో ప్రకటన చేశారు. గోయల్ శుక్రవారం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఆదాయపు పన్ను పరిమితి అమలును వచ్చే ప్రభుత్వం భుజాలపై వేశారు. ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్‌ను 24గంటల్లో తీసుకోవచ్చునని తెలిపారు. బడ్జెట్ ప్రసంగంలో పీయూష్ గోయల్ వేతన జీవుల ఆదాయపు పన్ను మినహాయింపు ప్రకటించే సందర్భం సభికులను, టివిల ముందున్న సాధారణ ప్రజలను ఆకట్టుకుంది. అయితే, కేంద్రం వేతన జీవుల కోసం ఆదాయపు పన్ను పరిమితి పెంపు వల్ల ఎవరికెంత లాభం చేకూరుతుందో తెలుసుకునేందుకు ప్రభాతవార్త ప్రత్యేక కథనం.



3 కోట్లమందికి ఊరట

ఈ మధ్యంతర ఎన్నికల బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఆదాయపన్ను పరిమితిని రూ.2.5లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రమంత్రి పథకంపై సభ హర్షం వ్యక్తం చేసింది. ఈప్రకటనతో మూడు కోట్లమంది వేతన, మధ్య తరగతి ఉద్యోగులకు భారీ ఊరట లభించనుంది. గత కొద్దిరోజులుగా ఈ బడ్జెట్‌లో ఆదాయపుపన్ను పరిమితి రూ.3లక్షలుగా ఉంటుందని, రూ.4లక్షలుగా ఉంటుందని, రూ.5లక్షలుగా ఉంటుందని ప్రచారం సాగుతోంది. ఎట్టకేలకు కేంద్రమంత్రి దీనిని రూ.5లక్షలుగా చేశారు. ఐదు లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను సున్నా అని చెప్పవచ్చు. శ్లాబుల విషయానికొస్తే...రూ.5లక్షల నుంచి రూ.10లక్షల మధ్య ఆదాయం ఉంటే 20శాతం ఆదాయపు పన్ను ఉంటుంది. రూ.10లక్షలపైన ఎంత ఉన్నా 30శాతం పన్ను ఉంటుంది. గతంలో రూ.5లక్షలలోపు ఉన్నవారికి రూ.12,500పన్ను ఉండేది. ఇప్పుడు అది సున్నా. పిఎఫ్‌లో పెట్టుబడులు పెడితే రూ.6.5లక్షల లోపు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది.గృహరుణాలు, ఇంటి అద్దెలు, ఇనూ స్రెన్స్‌లు కలిపి రూ.6.5లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్ను ఉండదు. సొంతిల్లు అద్దెకు ఇస్తే వచ్చే ఆదాయంపై రూ.2.5లక్షల వరకు పన్నులేదు. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో పొదుపు చేసేవారికి పన్ను మినహాయింపు ఇస్తారు. టిడిఎస్ పరిమితి రూ.40వేల నుంచి రూ.50వేలకు పెంచారు. పొదుపు ఖాతాలపై వచ్చే వడ్డీ రూ.10వేల నుంచి రూ.40వేలకు పెంచారు. సేవింగ్స్ పైనా రూ.40వేల వరకు పన్ను మినహాయించారు. మధ్యంతర బడ్జెట్‌లో ఉద్యోగుల, ఫించన్ దారులకు భారీ ఊరట లభించింది. స్టాండర్డ్ డిడక్షణ్ రూ.40వేల నుంచి రూ.50వేలకు పెంచారు. అలాగే రెండో గృహానికి కూడా అద్దె చెల్లించే వారికి ఈ మేరకు ఆదాయపు పన్ను మినహాయింపు నిచ్చింది. మరి ఎవరికెంత ఆదా అవుతుందో చూద్దాం.

- బడ్జెట్‌లో ఉద్యోగులకు, పెన్షనర్లకు స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.40వేల నుంచి రూ.50వేలకు పెంచింది. అంటే రూ.10వేలు పెరుగుదల ఉంది. దీనర్థం రూ.5లక్షల నుంచి రూ.10లక్షల మధ్య ఆదాయం కలిగిన వారికి రూ.2,080 ఆదా అవుతుంది. అదే రూ.10లక్షల నుంచి రూ.50లక్షల మధ్య ఆదాయం కలిగిన వారు రూ.3,120మిగులుతుంది. ఇక రూ.50లక్షల నుంచి రూ.కోటి మధ్యలో ఆదాయం ఉన్నవారికి రూ.3,432 ఆదా అవుతుంది. ఇక రూ.కోటికి పైగా ఆదాయం ఉంటే రూ.3,588 మిగులుతుంది. ఈ గణాంకాల్లో సెస్సు, సర్ చార్జీలు కలిసి ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం స్టాండర్డ్ డిడక్షన్ రూ.40వేలు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఇది రూ.50వేలుగా ఉంటుంది.
- పన్ను మినహాయంపు వల్ల ఎక్కువగా లాభపడింది మాత్రం రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్నవారే. 2019 బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం వీరు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ ట్యాక్స్ కేటగిరీలో ఉన్న వారు ఇదివరకు రూ.13వేలు పన్ను చెల్లించేవారు. అంటే రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి రూ.13వేలు మిగిలినట్లే. అదే మీ ఆదాయం రూ.5లక్షలు దాటితే...అప్పుడు సాధారణ పన్ను రేట్లు వర్తిస్తాయి. ఇవి 5శాతం, 20శాతం, 30శాతంగా ఉన్నాయి. వీటికి సెస్సు, సర్‌చార్జ్ అదనం. ఇక్కడ మరో విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఆదాయం రూ.5లక్షలు దాటినా కూడా పన్ను భారం తప్పించుకోవచ్చు. పన్ను ప్రయోజనాలు అందించే ఇన్వెస్ట్‌మెంట్ సాధనాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఈ ప్రయోజనం పొందొచ్చు. వీటికి క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక వ్యక్తికి రూ.6.5లక్షల ఆదాయం వస్తోంది. ఇందులో రూ.1.5లక్షలను సెక్షన్ 80సి వర్తించే సాధనాల్లో ఇన్వెస్ట్ చేశారు. అప్పుడు రూ.1.5లక్షల వరకు డిడక్షన్ కోసం క్లెయిమ్ చేసుకోవాలి. అప్పుడు ఆదాయం రూ.5లక్షలకు తగ్గుతుంది. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం స్టాండర్డ్ డిడక్షన్, సెక్షన్ 80డి మార్గాల్లో కూడా డిడక్షన్ పొందొచ్చు.

పన్ను లెక్కింపు ఎలానో చూద్దాం

అంశాలు	ప్రస్తుతం	బడ్జెట్ ప్రతిపాదన ప్రకారం
బేసిక్ శాలరీ+డిఏ	రూ.3,77,200	రూ.3,77,200
ఇతర ట్యాక్సబుల్ అలవెన్సులు	రూ.1,72,800	రూ.1,72,800
స్థూల వేతనం	రూ.5,50,000	రూ.5,50,000
స్టాండర్డ్ డిడక్షన్	(రూ.40,000)	(రూ.50,000)
డిడక్షన్ తర్వాత ఆదాయం	రూ.5,10,000	రూ.5,00,000
ఆదాయపు పన్ను	రూ.14,500	రూ. 12,500
సెక్షన్ 87ఏ రిబేట్	-	రూ.12,500
రిబేట్ తర్వాత పన్ను	రూ.14,500	-
సర్‌చార్జ్ : 10/15	-	-
సర్‌చార్జ్ తర్వాత పన్ను	రూ.14,500	-
ఎడ్యుకేషన్ సెస్సు: 4శాతం	రూ.580	-
మొత్తం పన్ను, సర్‌చార్జ్, ఎడ్యుకేషన్‌సెస్	రూ.15,080	-


రూ.5.5లక్షల స్థూల ఆదాయం కలిగిన ఉద్యోగికి రూ.15,080 మిగులుతోంది.
ఇక రూ.10లక్షల స్థూల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ.2,080 ఆదా అవుతుంది.

నిరుద్యోగం కట్టడి సందేహమే!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: నిరుద్యోగసమస్య దేశంలో గడచిన 45ఏళ్లలో ఎన్నడూ లేనంతగా గరిష్ట స్థాయికి చేరుకుందని నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ వెల్లడించింది. ఈ సమస్య 2019 సంవత్సరానికిఎనిమిదిశాతానికికూడా పెరగవచ్చని అంచనా. దేశంలోయువతకుఏటా రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 2014లో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రధానిమోడీ ఇచ్చిన హామీతో ఆరోజు ఆయనకే ఎక్కువ మొగ్గు చూపించారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న 15 కోట్లమందిలో ఎక్కువశాతం మంది బిజెపికి ఓటువేయడం వల్ల ఆ పార్టీకి 31శాతం ఓట్లు పెరిగాయి. ఇక 2019 ఎన్నికల్లో 13కోట్లమంది మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకోబోతున్నారు. గ్రామీణ ప్రాంతాలకంటే పట్టణ ప్రాంతాల్లోని స్త్రీ పురుషుల్లో నిరుద్యోగశాతం గణనీయంగాపెరిగింది. పురుషుల్లో నిరుద్యోగులసంఖ్య 18.7శాతంగా ఉంటేమహిళల్లో ఏకంగా 27.2 శాతంగా ఉంది. గత ఏడాది రైల్వేల్లో 63వేల దిగువమధ్యస్థాయి ఉద్యోగాలకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తే కోటి 90 లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారు. వారిలో పిహెచ్‌డిలు కూడా చేసిన ఉద్యోగులసంఖ్య ఎక్కువగా ఉండటం వల లసమస్య తీవ్రతను తెలియజేస్తోందని వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్రమోడీప్రభుత్వం నిరుద్యోగసర్వే వివరాలను బహిర్గతంచేయలేదు. అనధికారికంగా నివేదికలోని అంశాలు వెలుగులోనికి వచ్చాయి. మోడీ ప్రభుత్వం పార్లమెంటులోప్రవేశపెట్టిన బడ్జెట్‌ప్రతిపాదనల్లో రానున్న ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని వివిధ వర్గాలను మెప్పించేందుకు ప్రయత్నించడం కనిపిస్తోంది. అయితే అలాంటిప్రతిపాదనల్లో కూడా నిరుద్యోగుల ఊసుకూడా లేకపోవడం శోచనీయం. ఈ నేపథ్యంలో 2014లో మొదటిసారి ఓటుహక్కును వినియోగించుకున్నవారిలో 2019లో తొలిసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్నవారిలో ఎంతమంది బిజెపికి ఓట్లు వేస్తారన్నది కూడా సందిగ్ధమే.



ఓట్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లా ఉంది



రోజుకు రూ. 17 ఇచ్చి రైతులను అవమానిస్తారా? : రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ పెదవి విరిచింది. ఇప్పటి వరకు మోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్లు ఏవీ సామాన్య ప్రజలకు మేలు చేకూర్చలేదనీ, ఈ తాత్కాలిక బడ్జెట్ కూడా దానికి భిన్నంగా ఏమీ లేదని పేర్కొంది. ఈమేరకు బడ్జెట్‌పై శుక్రవారం ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై ఆయన మండిపడ్డారు. నరేంద్ర మోడీ అసమర్థత కారణంగా రైతుల జీవితాలు దుర్భరమయ్యాయనీ, ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న, సన్నకారు రైతలకు ఏటా రూ. 6 వేల ఆర్థిక సాయం అందిస్తామడనడం రైతులను అవమానపరచడమే అని విమర్శించారు. మీ ఐదేళ్ల అసమర్థ, అహంకార పూరిత పాలన మా రైతుల జీవితాలను నాశనం చేసింది. ఇప్పుడేమో రోజుకు రూ. 17 ఇస్తామనడం రైతులను వారి శ్రమను అవమానించడమేనని ట్వీట్ చేశారు. ఇన్నాళ్లు రైతులను విస్మరించి ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇప్పుడు రైతులు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. మోడీ ఐదేళ్ల అసమర్థ, అహంకార పాలన రైతుల జీవితాలను నాశనం చేసిందనీ, వారిని వ్యక్తిగతంగా అవమానించడమేనని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రకటనను కాపీ చేసినందుకు థ్యాంక్స్

తాత్కాలిక బడ్జెట్‌పై కాంగ్రెస్ నేతల స్పందన

మద్దతు ధర పేరుతో మోసం : మల్లికార్జున ఖర్గే



లోకసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ ఇవాళ కేవలం జుమ్లాలు మాత్రమే బయటికి వచ్చాయి. పథకాలు ఇంకెప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందే అంశాలన్నీ మీడియాలో లీక్ అయ్యాయనీ, ఇది రహస్య నియమాలను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. పంటలకు మద్దతు ధర పేరుతో మోదీ ప్రభుత్వం మరోమారు రైతులను మోసం చేయడానికి ముందుకు వస్తున్నదని చెప్పారు. ఇన్నాళ్లు రైతులను మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

ఓట్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది : చిదంబరం



ఆర్థిక శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ ఓటాన్ అకౌంట్ మాదిరిగా లేదనీ, ఓట్ల కోసం రూపొందించిన బడ్జెట్‌లా ఉందని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం అన్నారు. దేశ వనరులు పొందాల్సిన హక్కు పేదలది అని కాంగ్రెస్ చేసిన ప్రకటనను కాపీ చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక శాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై చిదంబరం ట్విట్టర్‌లో స్పందించారు. తాత్కాలిక బడ్జెట్‌లో రైతులకు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా పథకాలు ప్రవేశపెట్టారు. ఐదెకరాల లోపు ఉన్న రైతులకు రూ. 5 వేలు అందించడం, వ్యక్తిగత పన్ను మినహాయింపును రూ. 5 లక్షలకు పెంచడం, గ్రాట్యుటీ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచడంతో పాటు 60 ఏళ్లు నిండిన వారికి ప్రతీ నెలా రూ. 3 వేల పింఛన్ వచ్చే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రక్షణ రంగానికి రూ. 3 లక్షల కోట్లు కేటాయించారనీ, మధ్యంతర బడ్జెట్ అయినప్పటికీ పథకాలు, కేటాయింపులు ఎక్కువగా ఉండటంతో ఇది కచ్చితంగా ఓట్ల కోసం ప్రవేశపెట్టిన బడ్జెటనే చెప్పాలని చిదంబరం అభిప్రాయపడ్డారు.

అంచానలకు తగిన విధంగా లేదు : శశిథరూర్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాలకు తగిన విధంగా లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంటు సభ్యుడు శశి థరూర్ అన్నారు. బడ్జెట్ ఊరించి ఊరించి ఉసూరుమనిపించిందని వ్యాఖ్యానించారు. తాత్కాలిక బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ మధ్యతరగతి వారికి ఇచ్చిన ఆదాయం పన్ను మినహాయింపు మాత్రం ఊరట కలిగిస్తున్నదన్నారు. వ్యవసాయ ఆధారిత మద్దతు పథకంలో భాగంగా ప్రతీ సంవత్సరం నేరుగా రైతుల ఖాతాలో జమచేసే రూ. 6000 ఏ మేరకు సరిపోతుందని ప్రశ్నించారు. నెలసరి రూ. 500 ఏ విధంగా రైతులకు మేలు చేస్తుందో కేంద్ర ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. అంత చిన్న మొత్తంతో రైతు గౌరవప్రదంగా బతకడం సాధ్యమేనా అని నిలదీశారు.

కేంద్ర సాయం మాకొద్దు : మమతా బెనర్జీ



పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ నెల ముందే గద్దె దిగిపోయినట్లు ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. తమ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలనే కేంద్రం కాపీ కొట్టిందనీ, వాటి పేర్లనే మార్చి కొత్తగా ప్రకటించారని విమర్శించారు. కేంద్రం ఇస్తామన్న రైతు సాయం తమకు వద్దని తేల్చి చెప్పారు. ఐదెకరాలు గల రైతులకు ప్రతీ ఏటా ఆరువేల రైతు సాయంను అందిస్తామని కేంద్రం బడ్జెట్‌లో పేర్కొన్న విషయం తెలిసిందే. సమాఖ్య వ్యవస్థను బీజేపీ నేతలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. మరికొన్ని నెలల్లో ఎన్నికలు ఉన్నందునే కేంద్రం ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ఆరోపించారు. దీనిని ఎన్నికల వ్యూహంగా మమతా బెనర్జీ అభివర్ణించారు.

దక్షిణ మధ్య రైల్వేకు గణనీయ కేటాయింపులు

- అడిషనల్ జిఎం జాన్‌థామస్
- మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 5,924 కోట్లు
- కొత్త మార్గాలకు రూ.834 కోట్లు
- డబ్లింగ్ మార్గాలకు రూ. 1,905 కోట్లు

సికింద్రాబాద్ (మెట్టుగూడ) ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : సౌత్ సెంట్రల్ రైల్వేకు 2019-20 సంవత్సరానికి ఈ బడ్జెట్‌లో గణనీయమైన కేటాయింపులు జరిగాయని సౌత్‌సెంట్రల్ రైల్వే అడిషనల్ జనరల్ మేనేజర్ జాన్‌థామస్ పేర్కొన్నారు. బడ్జెట్ సందర్భంగా సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన బడ్జెట్ హైలెట్స్ కార్యక్రమంలో రైల్వే అడిషనల్ జిఎం. జాన్‌థామస్ మాట్లాడుతూ రైల్వేకు వేర్వేరు విభాగాల కోసం, మౌలిక సదుపాయాల కల్పనకు 2019-20 సంవత్సరానికి గాను రూ. 5.924 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో మంజూరు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం రూ.5,752 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిదంగా కొత్త మార్గాల కోసం, బడ్జెట్‌లో రూ.834 కోట్లను విడుదల చేసిందన్నారు. రెట్టింపు పనుల కోసం, బడ్జెట్‌లో రూ.1905 కోట్లను, ట్రాఫిక్ సౌకర్యాల కోసం రూ.138 కోట్లు, ప్రయాణికుల సౌకర్యం కోసం రూ.229 కోట్లు,బద్రతకు ప్రత్యేక శ్రద్ద జోన్‌గా తీసుకోవడం జరిగిందన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల్లో భద్రత, వాహన రద్దీ, అధునికంగా 541 అర్వోబిలను నిర్మించడం జరిగిందన్నారు. రైల్వే చరిత్రలో ఇది ప్రమాదాలు తక్కువ ఉన్న సంవత్సరం అన్నారు. బ్రాడ్ గేట్ కాపాలా లేని గేట్లను తొలగించడం జరిగిందన్నారు. అదేవిదంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు కేటాయింపు జరిగిందన్నారు. అక్కన్న పేట మెదక్ కొత్త రైల్వే మార్గ నిర్మాణానికి రూ10 కోట్లు. ఓబుల్ వారి పల్లె, క్రిష్ణ పట్నం కొత్త రైల్వే మార్గ నిర్మాణానికి రూ. 30 కోట్లు, ముత్కేడ్ పర్భణీ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.34.50 కోట్లు గుంటూర్ తెనాలి డబ్లింగ్, విద్యుదీకరణకు రూ. 5 కోట్లు, ఎంఎంటిఎస్ ఫేజ్ -2 రూ. కోట్లు,నిర్మాణంలో ఉన్న భారి ప్రాజెక్టుకు కేటాయింపు జరిగిందన్నారు. మనోహరా బాద్, కొత్త రైల్వే మార్గ నిర్మాణానికి రూ.200 కోట్లు, మునిరాబాద్, మహబూబ్‌నగర్ కొత్త రైల్వే నిర్మాణానికి రూ.275 కోట్లు, బద్రాచలం, సత్తుపల్లి నిర్మాణానికి రూ. 405 కోట్లు ఖాజి పేట్ బల్హార్షా మూడోవ రైల్వే మార్గ నిర్మాణానికి రూ.265 కోట్లు, నడికుడి, శ్రీకాళాహస్తి రైల్వే మార్గానికి రూ.700 కోట్లు అన్నారు. కడప, బెంగులూర్ కొత్త రైల్వే మార్గానికి రూ 210 కోట్లు, గు ంతకల్లు, కల్లూరు డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ,15 కోట్లు, గుంటూరు, గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ280 కోట్లు, విజయవాడ, భీమవరం, నిడదవోలు డబ్లింగ్ విధు ్యదీకరణకు రూ.175 కోట్లు, కోటి పల్లి, నర్సాపూర్ కొత్త పల్లి రైల్వే నిర్మాణానికి రూ.200 కోట్లు, సికింద్రాబాద్,మహబూబ్‌నగర్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, గుత్తి, దర్మవరం డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.126 కోట్లు, కాజి పేట, విజయవాడ మూడోవ రైల్వే మార్గ నిర్మాణానికి రూ. 110 కోట్లు, విజయవాడ, గూడురు మూడో రైల్వే నిర్మాణానికి రూ.350 కోట్లు, ఘట్‌కేసర్ టూ యాదాద్రి ఎంఎంటిఎస్ ఫేజ్ -2 కోసం రూ.20 కోట్లు, విజయవాడ, ఖాజి పేట రేణిగుంట, వాడి,గుత్తి బైపాస్ మార్గ నిర్మాణానికి రూ.146 కోట్లు, చెర్ల పల్లి వద్ద శాటిలైట్ టర్మినల్ అభివృద్ధికి రూ.5 కోట్లు, ఖాజిపేట వద్ద పిరియాడిక్ ఓవర్ హౌజింగ్ వర్క్‌షాప్ నిర్మాణానికి రూ.10 కోట్లు,కర్నూల్ వద్ద మిడ్‌లైఫ్ రిహ్యాబిలిటేషన్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం . రూ.80 కోట్లు,తిరుపతి రూల్వే స్టేషన్ రెండవ ప్రవేశద్వారం అభివృద్ది పనులకు రూ.12.45 కోట్లు, మౌలాలి వద్ద ఇనిస్టిట్యూట్ రైల్వే ఫైనాన్స్ మానేజ్‌మెంట్ నిర్మాణానికి రూ.1.5 కోట్లు, తిరుచానూరు రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ. 6కోట్లను విడుదల కానున్నట్లు అయన వివరించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్యరైల్వే ముఖ్య ప్రజా సంభందాల అధికారి సిహెచ్.రాకేష్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.



బడ్జెట్ అంశంపై మాట్లాడుతున్న అడిషన్ జిఎం. జాన్ థామస్

మోడీ విజనరీ బడ్జెట్ ఇది

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోడీ విజనరీ బడ్జెట్ ఇదని..2030 వరకు అభివృద్ధి, సంక్షేమంలో రాణించేలా ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇదని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు డా.కె. లక్ష్మణ్ కొనియాడారు. సమూల మార్పులు తెస్తూ..అవినీతిరహిత, సమాజ నిర్మాణం చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అంతరాల్లేకుండా బడ్జెట్ ఇదని, దానికి ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్ ఇవ్వడం అదే కోవలోకి వస్తుందన్నారు. ఆర్థిక సంస్కరణలు, జీఎస్టీ, నోట్ల రద్దు వల్ల పారదర్శకత పెరిగిందన్నారు. పేదల భవిష్యత్ కోసం ప్రజలు తాత్కాలిక కష్టాలు పట్టించుకోలేదన్నారు. జీడిపి పెరుగుదల, ఆదాయ పన్ను చెల్లించేవారి సంఖ్య పెరిగిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ కౌన్సిల్‌తో పన్నుల్లో సమూల మార్పులు తెచ్చారన్నారు. వ్యవసాయం లాభసాటి చేసేందుకు, ఆదాయం రెట్టింపు చెయ్యడం కోసం, విద్యుత్‌సమస్య లేకుండా, యూరియా సమస్యలేకుండా, ఎరువుల కొరత లేకుండా మోడీ ప్రభుత్వం చేసిందని లక్ష్మణ్ పేర్కొన్నారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే బడ్జెట్‌లో లేదు: రావుల

తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన గిరిజన యూనివర్సిటీ గానీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గానీ, ఏపికి రావాల్సిన హోదా బడ్జెట్‌లో ప్రస్తావనే రాలేదని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం 3 నెలల్లో దిగిపోతున్నా తెలుగు రాష్ట్రాలను విస్మరించిందని ఆయన మండిపడ్డారు. బిజెపి మద్దతుదారులుగా ఉన్న టిఆర్ఎస్, వైఎస్సార్సీలు ఒకసారి ఆలోచించుకోవాలని కోరారు. బిజెపి గొడుగు కింద వైఎస్సార్సీ, టిఆర్ఎస్ పనిచేయడం శోచనీయమన్నారు.

రైల్వే కార్మికులను విస్మరించింది: రాఘవయ్య

సికింద్రాబాద్ (మెట్టుగూడ) ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : ఈ సాధారణ బడ్జెట్ రైల్వే కార్మికులను పూర్తిగా విస్మరించే విదంగా ఉందని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్, ఎన్ఎఫ్ఐఆర్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య ఆరోపించారు. సికింద్రాబాద్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయంలో అయన మాట్లాడుతూ రైల్వే కార్మికులు,ఉద్యోగులు బడ్జెట్‌పై పూర్తిగా అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఒక్క కొత్త పోస్టును కూడ ప్రకటించలేదన్నారు. రైల్వే మంత్రి తమ కార్మిక సంఘాలకు ఇచ్చిన ఏఒక్క హామిని నెరవేర్చలేదన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయమన్నా అ విధానంపై బడ్జెట్‌లో ప్రస్తావన రాలేదన్నారు. తాము రైల్వే కార్మికుల సమస్యలపై అర్థిక మంత్రిత్వ శాఖకు ఇచ్చిన ఏ ఒక్కటి కూడ పరిష్కారం అయ్యే విధంగా ఈ బడ్జెట్‌లో చర్చకు రాకపోవడం దారుణమన్నారు.

రాజ్యాంగ విరుద్ధంగా బడ్జెట్: పొన్నం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్, ఫిబ్రవరి 1: టాక్స్ పరిధి పెంచి వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామని చెప్పటం దారుణమని తెలంగాణ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ తెలిపారు. వోట్ల కోసమే కేంద్రం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందన్నారు. బిజెపి వ్యాపారసు_ల పార్టీ అని మరోసారి తేలిపోయిందన్నారు. పేదలను పట్టించుకోకుండా బడాబాబులకు ఐటీ తగ్గించడం ఏమిటీ అని ప్రశ్నించారు. మొత్తంగా ఈ బడ్జెట్ రాజ్యాంగ విరుద్దంగా ఉందని తెలిపారు. టాక్స్ పరిధి పెంచి వచ్చే ఏడాది నుంచి అమలు చేస్తామని చెప్పటం దారుణమన్నారు. మోడీ ప్రభుత్వం వ్యాపారస్తుల మన్ననలు పొందే ప్రయత్నం చేసింద న్నారు. పన్ను ఎగవేతదారుల గురించి ఎందుకు మాట్లాడలేదన్నారు. బిజెపి అన్ని వ్యవస్థలను నాశనం చేసిందన్నారు. దేశంలో ఏ స్కీమ్ వచ్చినా వీళ్లే ఆదర్శం అన్నట్లు కెటిఆర్ కవితలు,డప్పుకొట్టుకుంటున్నారని విమర్శించారు. కెటిఆర్ మా స్కీమ్‌ని మోడీ కాపీ కొట్టారంటే కవిత కాపీ కూడా సరిగా కొట్టలేకపోయారని అంటున్నారు.

తెలుగు విద్యార్థులను విడిపించాలని యుఎస్ కాన్సులేట్‌కు కెటిఆర్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 1: నకిలీ పత్రాలతో అమెరికాకు వెళ్లి అక్కడ చదువు పేరుతో ఉద్యోగాలు చేస్తున్న విద్యార్థులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వాళ్లలో తెలుగు విద్యార్థులు కూడా ఉన్నారు. దీంతో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన విద్యార్థులను విడిపించేలా కృషిచేయాలని యూఎస్ కాన్సులేట్ జనరల్ కేథరిన్ హడ్డాకు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. కేథరిన్ హడ్డాతో భేటీ అయిన కెటిఆర్... తెలంగాణ, యూఎస్ సంబంధాల గురించి చర్చించారు. ఈ నేపథ్యంలో నకిలీ యూనివర్సిటీ మోసంలో చిక్కుకుపోయిన తెలుగు విద్యార్థుల గురించి కేథరిన్‌తో కెటిఆర్ చర్చించారు. వారిని విడిపించేందుకు యూఎస్ ప్రభుత్వంతో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు.



కేథరిన్ హాడ్డాతో కరచాలనం చేస్తున్న కెటిఆర్

ఇప్పటివరకు 130మంది విద్యార్థుల అరెస్టు

అమెరికా వీసా మోసంకు సంబంధించిన కేసులో డెట్రాయిట్ పోలీసులు ఇప్పటివరకు 130మందిని విదేశీ విద్యార్థులను అరెస్టు చేశారు. హోమ్‌ల్యాండ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఇమ్మిగ్రేషన్ శాఖ అండర్‌కవర్ ఆపరేషన్‌తో నకిలీ వీసా నిర్వహిస్తున్న ముఠాను పట్టుకున్న విషయం తెలిసిందే. విద్యార్థులను అక్రమంగా వీసాలు ఇప్పించిన 130మంది విదేశీ విద్యార్థులను కూడా అరెస్టు చేశారు. అయితే నకిలీ వీసాలు పొంది, ఇమ్మిగ్రేషన్ రూల్స్‌ను ఉల్లంఘించిన 130మంది విదేవీ విద్యార్థులను అరెస్టు చేసినట్లు ఐసిఈ ప్రతినిధి కారిసా కట్రెల్ తెలిపారు. అరెస్టుల సంఖ్య మున్ముందు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా అల్లుకుపోయిన వీసా దళారులను పట్టుకునేందుకు అమెరికా భారీ ఆపరేషన్ నిర్వహించింది. అక్రమ పద్ధతిలో అమెరికాకు వచ్చి, ఆతర్వాత ఫర్మింగ్టన్ వర్సిటీలో చేరిన విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. వాస్తవానికి ఫర్మింగ్టన్ వర్సిటీ ఓ ఫేక్ అని, దాన్ని అమెరికా పోలీసులే తమ అండరకవర్ ఆపరేషన్ కోసం వినియోగించినట్లు తేలింది. ఫెడరల్ నియమావళి ప్రకారం పూర్తి స్థాయి కోర్సులో చేరని విద్యార్థులను అదుపులోకి తీసుకుంటున్నట్లు ఐసిఈ వెల్లడించింది. బాధిత విద్యార్థులు హోమ్ లాండ్ సెక్యూరిటీ అధికారులతో మాట్లాడవచ్చని అమెరికా అధికారులు తెలిపారు. అయితే అరెస్టయిన తెలుగు విద్యార్థుల కోసం న్యాయ సహాయం చేస్తామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాస్ ప్రకటించారు. విద్యార్థులను విడిపించేందుకు న్యాయనిపుణుడు జొన్నలగడ్డ శ్రీనివాస్‌తో చర్చిస్తున్నామన్నారు. అరెస్టుల విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన పనిలేదని మరో సమావేశంలో ఎపి ఎన్ఆర్‌టి అధ్యక్షుడు వేమూరి రవికుమార్ స్పష్టం చేశారు.తాజాగా కెటిఆర్ ఈవిషయంపై కలుగుజేసుకుని యూఎస్ కాన్సులేట్ జనరల్‌తో మాట్లాడారు.

అటెండర్ మృతిపై కోర్టు ప్రాంగణంలో ఆందోళన

- జడ్జి వేధింపుల వల్లే టీనా మృతి : బాధితుల ఆరోపణ



కోర్టు ముందు ధర్నా చేస్తున్న బాధితులు

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్: మహిళా న్యాయమూర్తి వేధింపుల వల్లే కోర్టులో పని చేస్తున్న అటెండర్ మృతి చెందారన్న అభియోగంతో బాధిత కుటుంబ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఆందోళన చేపట్టడం సంచలనం రేకెత్తిస్తోంది. అటెండర్ మృతదేహంతో బైఠాయించి మరీ నిరసన దీక్షను చేపట్టి నినాదాలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొల్పారు. భారీగా పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సాయంత్రం వరకు శ్రమించాల్సి వచ్చింది.

వరంగల్ జిల్లా కోర్టు ఆవరణలో కలకలం రేపిన సంఘటన పూర్వాపరాల్లోకి వెళితే మహిళా జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి అనిరోస్ క్రిస్టియానా వేధింపులు తాళలేక జిల్లా కోర్టు అటెండర్ టీనా మరణించిందని కుటుంబ సభ్యులు సంచలన ఆరోపణలు చేశారు. ఇంతకు ముందు మహిళా న్యాయమూర్తి వేధింపులు భరించలేక ఆత్మహత్యకు విఫలయత్నం చేసిన టీనా ఆసుపత్రిలో చికిత్స పొందిందన్నారు. తాజాగా మహిళా జడ్జి వేధింపులు కొనసాగడంతో అటెండర్ టీనా తీవ్ర మనోవేదనకు గురై అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించిందని కుటుంబ సభ్యులు వెల్లడించారు. టీనా మృతదేహాన్ని అంబులెన్స్‌లో జిల్లా కోర్టు ప్రాంగణానికి తీసుకువచ్చి ప్రధాన ద్వారం వద్ద ధర్నాకు దిగారు. మహిళా జడ్జిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. దీంతో అనేక గంటల పాటు కోర్టు ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధితులను అదుపు చేసేందుకు యత్నించారు. అంతకంతకు ఆందోళన ఉధృత రూపం దాల్చడంతో సాయంత్రం ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని హామీ ఇవ్వడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. టీనా ఘటనపై విచారణ జరిపి మహిళా జడ్జిపై చర్యలు తీసుకోవాలంటూ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసి వినతి పత్రాన్ని సమర్పించారు.

అనుమానాస్పదస్థితిలో కంది ఐఐటి విద్యార్థి మృతి



మృతి చెందిన ఐఐటి విద్యార్థి అనూరూద్

సంగారెడ్డి, ప్రభాతవార్త ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కంది గ్రామ పరిధిలోని ఐఐటి హైదరాబాద్ లో తెల్లవారు జామున అనూరూద్ అనే యువకుడు అనుమానస్పద స్థితిలో ఫోర్త్ ఫ్లోర్ నుండి మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ అనురుద్‌ను ఐఐటి క్యాంపస్ లోని ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి అత్యవసర చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిన్నఅర్ధరాత్రి వరకు క్యాంపస్ లోని హాస్టల్‌లో తన ఫ్రెండ్ రూంలో ఉన్న అనిరుద్ తన ట్యాబ్‌ను చూస్తూ కిందికు వసు_న్న క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయాడని భావిస్తున్నరు. తమ కొడకు మృతిపై ఏలాంటి అనుమానాలు లేవని,ప్రమాధవశాత్తు జరిగిన ఘటన గానే బావిస్తున్నామని మృతుని తల్లిదండ్రులు మీడియా కు వెల్లడించారు.

యథావిధిగా నేటినుంచి నుమాయిష్ ప్రారంభం

గోషామహల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలోభాగంగా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారంరాత్రి చోటుచేసుకున్న అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. అగ్నిప్రమాదం సంభవించడంతో గురువారం,శుక్రవారంనుమాయిష్‌ను మూసివేశారు. తిరిగి నుమాయిష్‌ను శనివారంనుంచి కొనసాగుతుందని కార్యదర్శి జివి.రంగారెడ్డితెలిపారు.అదే విధంగా మరోనాలుగురోజులు పొడగించినట్లు తెలిపారు.శుక్రవారం ఉదయం నుంచి కాలిన శిథిలాలతొలగింపు పనులు ప్రారంభకాగా వాటిని పొక్లెయిన్ సహాయంతో శిథిలాలను తొలగించేపనులు యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. అగ్నిప్రమాదంలోకాలిపోయిన స్టాల్స్ స్థానంలోకొత్తస్టాల్ స్‌ను ఏర్పాటు చేసుకుని స్టాల్స్‌యాజమానులు అమ్మకాలు చేసుకునేందుకుగాను అనుమతి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా బాధితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలంటూ నగర బిజెపి అధ్య క్షులు, శాసనమండలి సభ్యులు ఎన్.రామచంద్రరావు, బిజెపినాయకులు ఉమామహేంద్ర, వెంకట్‌రెడ్డి, బండారి రాధిక, రేణుక తదితరులు ఆందోళనదిగారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో ఇతరులు ఎగ్జిబిషన్‌మైదానంలోకి ప్రవేశించకుండా కొద్దిసేపు గేట్లను మూసివేశారు. అబిడ్స్ఏసిపి బిక్షంరెడ్డి పర్యవేక్షణలో సిఐ సుబ్బయ్య,ఎస్ఐలు సుధాకర్,శ్రీను,నరేందర్‌లు పోలీసుబలగాలతో బందోబస్తును ఏర్పాటుచేశారు.

క్లూస్‌టీం ఆరా

ఎగ్జిబిషన్‌మైదానంలో జరిగిన అగ్నిప్రమాదంపై క్లూస్‌టీం అధికారులు విచారణచేపట్టారు.కాలిపోయిన స్టాల్ స్‌లవద్ద బాధిత స్టాల్స్‌హోల్డర్‌లనుకలిసి వివరాలను సేకరించారు.ప్రమాదం షార్ట్‌సర్కూట్స్‌ద్వారా జరిగిందా,లేక సిగరేట్ అగ్గిపుల్లవెలిగించడం ద్వారా అని అన్వేసిస్తున్నారు.

బాధితులకు రూ. 70 లక్షలు చెల్లించాం: కార్యదర్శి జివి.రంగారెడ్డి

అగ్నిప్రమాదంతో రెండురోజులుగా నిలిపివేసిన నుమాయిష్‌ను శనివారంనుంచి యధావిధిగా పునఃప్రారంభించనున్నట్లు ఎగ్జిబిషన్‌సొసైటి

మరోసారి సర్వేచేసిన రెవెన్యూ అధికారులు,

కార్యదర్శిజివి.రంగారెడ్డి తెలిపారు.ఎగ్జిబిషన్‌సొసైటి మేనేజింగ్‌కమిటి సమావేశంలో అగ్నిప్రమాదంపై చర్చించిన అనంతరం కమిటి శనివారంనుంచి నుమాయిష్‌నుయధావిధిగా కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.మధ్యాహ్నం3గంటలనుంచి రాత్రిపదిన్నరగంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు.కాలిపోయిన స్థలంలో నూతనస్టాల్‌లనురెండురోజులలోనిర్మించి నిర్వాహకులు అప్పగించడంజరుగుతుందన్నారు.బాధిత స్టాల్‌హోల్డర్‌లకు స్టాల్‌అద్దెలను వారికి తిరిగి చెల్లించడం జరుగుతుందని ఇప్పటివరకు92మందికి దాదాపు70లక్షల రూపాయలనుఅద్దెను చెల్లించడంజరిగిందన్నారు.ప్రమాదఘటనపై సొసైటి కమిటి వేయడం జరిగిందన్నారు.కమిటిరిపోర్ట్,రెవెన్యూఅధికారులనుంచి నివేధిక వచ్చిన తరువాత బాధితులకు తగిన నష్టం పరిహారం చెల్లిస్తామని హామినిచ్చారు.అదేవిధంగా ఎగ్జిబిషన్‌ను మరోనాలుగురోజుల పొడగిస్తున్నామని తెలిపారు.

18 నుంచి కేంద్ర ఆర్థిక సంఘం పర్యటన

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్,ఫిబ్రవరి1: కేంద్ర ఆర్థిక సంఘం ఈనెల 18,19,20 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనుంది. మొదటి రెండు రోజులు హైదరాబాద్‌లో సిఎం కెసిఆర్, అధికారులతో జూబ్లీ హాల్‌లో సమావేశం కానుంది. మూడో రోజు ఫీల్డ్ విజిట్‌కు కేంద్ర ఆర్థిక సంఘం వెళ్లనుంది. కాళేశ్వరం,మిషన్ భగీరథ పనులను కేంద్ర ఆర్థిక సంఘం పరిశీలించనుంది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు అసెంబ్లీ సమవేశాలు ఈనెల 20 తేదీ తర్వాతే నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

భువనగిరిలో 10 నుంచి ట్వంటీ ట్వంటీ క్రికెట్ టోర్నీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి1: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బిపిపిఎల్ లీగ్ నిర్వహిస్తున్నట్లు టిపిసిసి కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి వెల్లడించారు. ఫిబ్రవరి 10 నుంచి 22 వరకు ట్వంటీ ట్వంటీ క్రికెట్ టోర్నమెంట్ జరుపుతున్నామన్నారు. మునుగోడు సూపర్ కింగ్స్, జనగామా ఛాలెంజర్స్,ఆలేరు సన్‌రైజర్స్,భువనగిరి లయన్స్,యాదగిరిగుట్ట రాయల్స్,నకిరేకల్ వారియర్స్,ఇబ్రహీంపట్నం రైడర్స్ అనే 8 టీమ్‌లను సెలక్ట్ చేస్తున్నామన్నారు.జ ఇండియన్ క్రికెట్ టీమ్ మాజీ కేప్టెన్ అజారుద్దీన్ ఈ టోర్నమెంట్‌కు అతిధిగా వస్తున్నారన్నారు.

ఆన్‌లైన్‌లో శ్రీవారి ఆర్జితసేవా టిక్కెట్లు

మార్చి13న హైదరాబాద్‌లో శ్రీవారి విగ్రహప్రతిష్ఠ: టిటిడి ఇఒ సింఘాల్



డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో టిటిడి ఇఒ సింఘాల్, జెఇఒ శ్రీనివాసరాజు

తిరుమల,ఫిబ్రవరి1ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి ఆర్జిత సేవలకు సంబంధించి మే నెల కోటాలో మొత్తం 70,786టికెట్లను శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు టిటిడి ఇవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఆన్‌లైన్ డిప్ విధానంలో 11,486 సేవాటికెట్లు విడుదల చేశామని ఇందులో సుప్రభాతం 8,091, తోమాల 140, అర్చన 140, అష్టదళపాదపద్మారాధన240,నిజపాద దర్శనం 2,875 టికెట్లు ఉన్నాయని ప్రకటించారు. ఆన్‌లైన్‌లో జనరల్ కేటగిరిలో 59,300 సేవాటికెట్లు ఉండగా వీటిలో విశేష పూజ 2000, కల్యాణం 14,725, ఉంజల్‌సేవ 4,650, ఆర్జితబ్రహ్మోత్సవం 7,425, వసంతోత్సవం 14,300, సహస్రదీపాలంకారసేవ 6,200 టికెట్ల ఉన్నాయని వివరించారు. అనంతరం అన్నమయ్య భవనంలో జరిగిన డయల్ యువర్ ఇవో కార్యక్రమంలో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇవో సమాధానాలిచ్చారు. అంతకుముందు భక్తులతో మాట్లాడుతూ ఇవో సింఘాల్ తెలంగాణా రాష్ట్రరాజధాని హైదరాబాద్‌లో 28కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న శ్రీవారి ఆలయాన్ని మార్చి 13వతేదీ విగ్రహప్రతిష్ఠ చేస్తామన్నారు. దీంతో హైదరాబాద్‌లోని స్థానిక భక్తులకు శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందన్నారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్‌రాజధాని అమరావతిలో 150కోట్ల రూపాయలతో అధునాతనంగా విశాలంగా నిర్మించనున్న శ్రీవారి ఆలయానికి భూకర్షణం జరిగిందని, సిఎం చంద్రబాబునాయుడు పాల్గొని శ్రీవారి సేవకుల పనితీరును,సేవలను, టిటిడి చేపడుతున్న ధార్మికకార్యక్రమాలను అభినందించారని తెలిపారు. తమిళనాడులోని కన్యాకుమారిలో 22.50కోట్లరూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో విగ్రహప్రతిష్ఠ జరిగిన తరువాత భక్తులు రోజుకు 4వేలమంది వరకు దర్శించుకుంటున్నారని, వారాంతంలో ఐదువేలమందివరకు వస్తున్నారని తెలిపారు. తిరుమలలో ఫిబ్రవరి 12న సూర్యజయంతిని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వరస్వామి ఒకేరోజు ఏడువాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారని. వేలాదిగా వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు సింఘాల్ పేర్కొన్నారు. 12వతేదీ తెల్లవారుజామున 5.30గంటల నుంచి రాత్రి 7గంటలవరకు వివిధ వాహనాలపై శ్రీవేంకటేశ్వరుడు భక్తులను కటాక్షించనున్నారు. ఈ సందర్భంగా రథసప_మిన అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దుచేశామన్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుమలలోని 10 అతిధిగృహాల్లో చాపలు, దిండ్లు, రగ్గులు,దుప్పట్లు అదనంగా అందిస్తున్నామని ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు,తిరుపతి జెఇవో పోలభాస్కర్, సివిఎస్‌వో గోపినాథ్‌జెట్టి, ఛీఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

5,19న వృద్ధులు, దివ్యాంగులకు శ్రీవారి ప్రత్యేక దర్శనం

6,20న చంటిపిల్లలకు



వృద్ధులు వేచివుండే కంపార్టుమెంట్

తిరుమల,ఫిబ్రవరి1ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రశాంతంగా..సాఫీగా దర్శనం చేసుకునేందుకు వృద్ధులు,దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిద ండ్రులకు టిటిడి ప్రత్యేక సదుపాయం కల్పించిన విషయంవిదితమే. ఈనెలలో 5,19తేదీల్లో మంగళవారం రెండురోజులు వృద్ధులు, దివ్యాంగుల భక్తులకు, 6,20వతేదీల్లో బుధవారం ఐదేళ్ళలోపు చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనం కల్పిస్తోంది. మొత్తం 4వేలమందికి ఈ అవకాశం కల్పిస్తోంది. ఉదయం 10గంటలకు స్లాట్‌కు వెయ్యిమందికి, మధ్యాహ్నం 2గంటల స్లాట్‌కు 2వేలటోకెన్లు, సాయంత్రం 3గంటల స్లాట్‌కు వెయ్యిమందికి టోకెన్లుజారీచేస్తారు. ఆదార్‌కార్డుతో ఈ దర్శనం ఉచితంగా కల్పిస్తోంది. సాధారణరోజుల్లో ఏడాదిలోపు చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనం కల్పిస్తే ఈప్రత్యేకరోజుల్లో ఐదేళ్లలోపు చంటిపిల్లలు తల్లిదండ్రులు 6,20తేదీల్లో సుపథం మార్గం దా ్వరా స్వామివారిని దర్శించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవచ్చు.

మంచిక్రీడారుడుగా రాణించాలి

తిరుమలలో జయచంద్ర



తిరుమల,ఫిబ్రవరి1ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామివారి ఆశీస్సులతో ఇంకా మంచిక్రీఢాకారుడుగా రాణించాలని, అంత ర్జాతీయస్థాయిలో రాష్ట్రఖ్యాతిని నిలపాల న్నదే తన లక్ష్యమని నేషనల్ ఛాంఫియన్ స్కేటింగ్ క్రీఢాకారుడు జి.జయచంద్ర తెలిపారు. ఇష్టదైవం తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామివారిపై భక్తి విశ్వాసాలతో తన తల్లిదండ్రులతో కలసి స్వామివారిని దర్శించుకున్నానన్నారు. శుక్రవారం ఉద యం విఐపి బ్రేక్‌దర్శనాల సమ యంలో వీరంతా శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసా దాలు అందుకున్నారు. తిరు మలకు చేరుకునే ముందు జయచంద్ర తిరుపతి అలిపిరి నడకమార్గంలో మెట్లపై స్కేటింగ్ చేస్తూ తనభక్తిని చాటు కున్నాడు.

కర్కోటకుడికి యావజ్జీవం

- మద్యానికి డబ్బు ఇవ్వలేదని తల్లి హత్య

- 9వ అదనపు జిల్లా కోర్టు తీర్పు

చిత్తూరు, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తలీగల్: మద్యం వ్యసనానికి బానిసైన ఓ కొడుకు కిరాతకంగా తల్లిని హత్య చేసాడు. మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదనే కారణంతో ఘోరానికి పాల్పడ్డాడు. కన్న తల్లిని కడతేర్చిన ఖర్కోటకుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1000 జరిమాన విధిస్తూ 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జీ కపర్థి శుక్రవారం తీర్పు చెప్పారు. వికోట మండలం శివనికుప్పం కు చెందిన రామక్రిష్ణప్ప, బెల్లమ్మ దంపతులు వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. వీరికి కుమారులు సుబ్ర మణ్యం, సురేష్‌లతోపాటు కుమార్తె పుష్ప లు వున్నారు. పెద్దకుమారుడు సుబ్ర మణ్యం (29) మద్యం వ్యసనానికి బానిస య్యాడు. అందినకాడికి అప్పులు చేసాడు. ఈ క్రమంలో రామక్రిష్ణప్ప తనకున్న కొద్దిపాటి పొలాన్ని గ్రామంలోని ఓవ్యక్తికి కౌలుకు ఇచ్చాడు. కౌలుకు సంబంధించిన రూ. 50వేల నగదులో రూ.40వేలను ఆటో కొనుగోలు నిమిత్తం చిన్నకొడుకు సురేష్‌కు ఇచ్చాడు. మరో రూ.10వేలను ఇంటి ఖర్చుల నిమిత్తం భార్య బెల్లమ్మకు ఇచ్చి దాచిపెట్టాల్సిందిగా కోరాడు. ఈ క్రమంలో రామక్రిష్ణప్ప కూలీ పనుల నిమిత్తం రామకుప్పం మండలం చెల్దిగానిపల్లెకు వెళ్లాడు. 2018 జనవరి 1వ తేది రాత్రి 7గంటల ప్రాంతంలో మద్యం తాగానికి డబ్బులు ఇవ్వాల్సిందిగా తల్లి బెల్లమ్మను సుబ్రమణ్యం అడిగాడు. దీనికి బెల్లమ్మ నిరాకరించింది. ఈ సందర్భంగా బెల్లమ్మతో సుబ్రమణ్యం గొడవకు దిగాడు. బెల్లమ్మను చంపేస్తా నంటూ హెచ్చరించాడు. అర్థరాత్రి అనంతరం గాడ నిద్రలో వున్న బెల్లమ్మ నోటికి గుడ్డ కట్టి గొంతు నులిమి సుబ్రమణ్యం హత్య చేసాడు. 2వ తేది ఉదయం 8గంటల ప్రాంతంలో మన వరాలు భార్గవి స్కూలుకు వెళుతూ అవ్వ బెల్లమ్మ ఇంటికి వెళ్లింది. అక్కడ మృతి చెందిన బెల్లమ్మను చూసి కేకలు వేస్తూ గ్రామస్తులకు తెలియజేసింది. గ్రామస్తుల సమాచారంతో రామక్రిష్ణప్ప శివని కుప్పంకు చేరుకొన్నాడు. వికోట పోలీ సులకు ఫిర్యాదు చేసాడు. సుబ్ర మణ్యంను అదుపులోకి తీసుకొన్న పోలీ సులు తమదైన శైలిలో విచారించడంతో హత్య జరిగిన తీరు వెలుగు చూసింది. ఈ ఘటనకు సంబంధించి సాక్షుల విచారణతో పాటు సాంకేతిక అంశాలను పరిగణలోకి తీసుకొంటూ సుబ్రమణ్యంకు 9వ అదనపు జిల్లా జడ్జీ కపర్థి యావజ్జీవ శిక్షతో పాటు జరిమాన విధించారు. కాగా సుబ్రమణ్యంను వికోట పోలీసులు కడప సెంట్రల్ జైలుకు శుక్రవారం సాయంత్రం తరలించారు.

కోస్టల్ బ్యాంకు చైర్మన్, ఓ టివి చానల్ అధినేత

చిగురుపాటి జయరామ్ దారుణ హత్య

నందిగామ శివార్లలో రోడ్డు పక్కకు తోసి ఉన్న ఓ కారులో శవం లభ్యం, హత్యకు కారణాల అన్వేషణలో అధికారులు

వివాహేతర సంబంధాలే హత్యకు కారణాలుగా అనుమానిస్తున్న పోలీసులు

నందిగామ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: కోస్టల్ బ్యాంక్ చైర్మన్,ఓ టివి ఛానల్ అధినేత చిగురుపాటి జయరామ్(50) దారుణ హత్యకు గురయ్యారు. నందిగామ మండల శివారుల్లోని అయితవరం గ్రామం వద్ద 65వ జాతీయ రహదారి పక్క పంట కాల్వలోకి తోసి వున్న ఓ కారులో జయరామ్ శవాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు,హతుడిని వేరే చోట ప్రత్యర్థులు చంపి,కారులో తీసుకుని వచ్చి అక్కడ పడేసి ఉండవచ్చునని పోలీసులు అను మానిస్తున్నారు. హత్యకు ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి వివాహేతర సంబంధాలు కారణంగా పొడసూపిన ఆర్థికపరమయిన కక్షలుగా పోలీసులు అభిప్రాయపడుతున్నారు.చిగురుపాటి కారు డ్రైవరు సతీష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హతుడు రెండు రోజుల కితం హైదరాబాద్‌లో నివాస గృహం నుంచి ఒక్కరే కారులో విజయవాడ లోని బంధువుల ఇంటికి బయలు దేరి,శవమై కని ఏంచినట్లు సన్నిహితులు చెబుతున్నారు.హతుడు డ్రైవరును,అంగరక్షకున్ని వద్దని చెప్పి కారులో ఒ ంటరిగా ఇంటి నుంచి బయటకు వచ్చినట్లు సన్ని హితులు చెబుతుంటే పోలీసుల ప్రాథమిక విచా రణలో పంతంగి తదితర ప్రాంతాల్లోని టోల్‌ప్లాజాల వద్ద లభ్యమయిన సీసీ పుటేజీలో అతనితో పాటు కారును నడుపుతూ మరో వ్యక్తి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.జయరామ్‌ది ముమ్మాటికి హత్యని, అందుకు కారణాలు అన్వేషిస్తున్నామని, ఇందుకు సంబంధించి హంతకులను పట్టుకునేందుకు తమకు కొన్ని కీలకాధారాలు లభించినట్లు ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, డిఎస్పీఅత్తలూరి చంద్రబోస్‌స్పష్టం చేసారు. గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత శుక్రవారం తొలి గంటల్లో అయితవరం రోడ్డు పక్క పంటకాల్వలో తెలుపురంగు కారు దిగబడి వుండటాన్ని రాత్రి గస్తీ పోలీసులు గుర్తించారు. వెంటనే కారులోకి వెళ్ళి చూడగా, కారు వెనుక సీట్లో పగిలిన బీరుసీసా,తల,శరీరంలోని ఇతర భాగాల్లో గాయాలయి రక్త స్రావమవుతున్న శవాన్ని గుర్తించారు.తొలుత ప్రమాదవశాత్తు కారు రోడ్డు పక్క గుంటలో పడి వుంటుందని పెట్రోలింగ్ సిబ్బంది భావించినా,వెనుక సీట్లో శవం ఉండటంతో అనుమానంతో ఉన్నత పోలీసు అధికారులకు సమాచారం అందచేసారు. వెంటనే నందిగామ డిఎస్పీ అత్తలూరి చంద్రబోస్, సిఐ పివి రమణ ,ఎస్ఐ మురళీకృష్ణ,సంఘటనా స్థలాలను చేరుకుని,పరిస్థితులను సమీక్షించారు.శవం కారులో పడి వున్న తీరు బట్టి అది హత్యగా భావించారు.హతున్ని ఒక పథకం ప్రకారం ఎక్కడో



ఘటనా స్థలం వద్ద విచారిస్తున్న పోలీసు అధికారులు,హత్య ఉదాంతాన్ని వివరిస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి,(ఇన్‌సెట్) హత్యకు గురైన కోస్టల్ బ్యాంకు చైర్మన్ చిగురుపాటి జయరామ్

చంపేసి, కారులో తీసుకుని వచ్చి ప్రమాదంలో మరణించినట్లు నమ్మించే విధంగా హంతకులు వ్యూహ రచన చేసినట్లు నిర్ధారణకు వచ్చారు.హతుని కారు నెంబరు,జేబులో లభ్యమయిన వివరాల ద్వారా అతని కోస్టల్ బ్యాంకు అధినేతగా గుర్తించారు. పోలీసుల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి. మృతుడు జయరామ్ రాష్ట్రంలోను, అమెరికాలోను వ్యాపార లావాదేవిలు నిర్వహిస్తు న్నారు. ఆర్థిక సంస్థల నిర్వాహణతో పాటు పలువురు భాగస్వామ్యంతో ఆయనకు ఔషధ కంపెనీలు,ఇతర వ్యాపార సంస్థలున్నాయి.అతని భార్యాపిల్లలు అమెరికాలోని ఫ్లోరిడాలో ఉంటున్నారు.జయరామ్ కొంత కాలం అక్కడ కొంత కాలం విజయవాడ, హైదరాబాద్‌లో ఉంటారు.గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఆయన అంచెలంచలుగా వ్యాపారంలో వృద్ధి చెందారు.ఈ క్రమంలో ఆయనకు వ్యాపారపర మయిన శతృవులు అదికంగానే ఉన్నారు.ఇటీవల భాగస్వామ్య పక్షాల నడుమ చిన్నపాటి అభిప్రాయ బేదాలు వచ్చాయి.కుటుంబంలోను కొందరితో మనస్పర్ధలున్నాయి.భార్యకి అతని స్వల్ప కలహాలున్నట్లు చెబుతున్నారు.ఇదంతా ఒక కోణం కాగా మృతుడు వివాహేతర సంబంధ అంశాల్లోను గతంలో కొన్ని వివాదాలను ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆయన వారం రోజుల కితం విజయవాడ వెళ్ళారు.ఆ సమయంలో డ్రైవరును ఆయన వెంట తీసుకుని వెళ్ళారు,అయితే గత నెల 30న ఆయన డ్రైవరును,అంగరక్షకున్ని వద్దని విజయవాడ బయలు దేరారు.ఆ తరువాత ఒక రోజంతా ఫోను అందుబాటులో లేరు. గత నెల 31న తాను విజయవాడ వస్తున్నానని,రూమ్ బుక్ చేయాలని కోస్టల్ బ్యాంకు ఎండికి ఫోన్ చేసారు.శు క్రవారం తొలిగంటల్లో ఆయన శవంగా కన్పించారు. హైదారా బాద్ నుంచి ఆయన ఎన్ని గంటలకు బయలు దేరారనే అంశాన్ని పక్కన పెడితే పంతంగి టోల్ ప్లాజా వద్ద,చిల్లకల్లు టోల ప్లాజాల వద్ద తెల్లని నిండు చేతుల చొక్కా ధరించిన వ్యక్తి డ్రైవింగ్ సీట్లో కూర్చు నుండి టోల్ చెల్లించినట్లు దృశ్యాలు నమోదైనట్లు గుర్తించామని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి వివరించారు.అతనేవ్వరో విచారిస్తున్నట్లు చెప్పారు, హతుడు శవం పడున్న కారు సీట్లో రెండు బీరు,రెండు మద్యం,రెండు సూట్ కేసులు వున్నట్లు తెలిపారు.శవం తలపైన.ముఖంపైన రక్తపు గాయాలున్నట్లు తెలిపారు.ఈ కేసులో నిందితులు తెలివైన వారని,హత్యను ప్రమాదంగా చిత్రీకరించేందుకు వీలుగా కారును రోడ్డు పక్కకు నెట్టి వేసారన్నారు.

అంతేకాకుండా చాకచక్యంగా కారు అద్దాలను పగులగొట్టారన్నారు.హత్యకు దారి తీసిన అంశానికి సంబంధించి తమ వద్ద ఒక కీలక సమాచారం ఉందని,అయితే ఇంకా ఆ దిశలో పూర్తి స్థాయి విచారణ జరపాల్సి వుందన్నారు.ప్రస్తుతం ఈ హత్యకు సంబంధించి పలువురిని విచారిస్తున్నట్లు చెప్పారు.హతుని కారుని అనుసరించి వచ్చిన కార్ల నెంబర్లును బట్టి,అవి ఎవ్వరివీ అనే దిశలోను విచారణ సాగుతుందన్నారు.జయరామ్ హత్య ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించింది.పోలీసులు హత్యకు సంబంధించి అయిదు నిఘా బృందాలను ఏర్పాటు చేసి హైదారాబాద్,విజయవాడలకు పంపించారు.జయరామ్ కారు డ్రైవరు సతీష్‌ను, మేనకోడళ్ళుశిఖా చౌదరి,మాధురి కొందరు బంధువులు,వ్యాపార భాగస్వాములను పోలీసులు విచారిస్తున్నారు.

సిబిఐ డైరెక్టర్‌ను ఇంకా ఎందుకు నియమించలేదు?

కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర దర్యాప్తు సంస్థ డైరెక్టర్‌ను ఇంకా ఎందుకు నియమించలేదని సర్వోన్నత న్యాయ స్థానం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తాత్కాలిక వ్యక్తిని అలాంటి ఉన్నత పదవిలో ఎక్కువ కాలం ఉంచడం సమ్మతించదగినది కాదని అభిప్రాయ పడింది. జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ నవీన్ సిన్హాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ అంశంపై విచారణ చేపట్టింది. సిబిఐ డెరెక్టర్ పదవీ చాలా కీలకమైందని ఇప్పటికే ఆ పదవిని భర్తీ చేసి ఉండాల్సిందని వ్యాఖ్యానించింది. దీనిపై ప్రభుత్వం తరుపున అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ వాదిస్తూ...ఇప్పటికే దీనిపై ప్రధానితో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీ సమావేశమైందని, శుక్రవారం మరోసారి సమావేశం నిర్వహించనుందని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక డైరెక్టర్‌గా కొనసాగుతునన నాగేశ్వరరావు నియామకంలోనూ కమిటీ ఆమోదం ఉందని వివరించారు. శుక్రవారం సమావేశం జరగనందున్న అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న కోర్టు ఈవిషయంలో విచారణను ఫిబ్రవరి ఆరో తేదీకి వాయిదా వేసింది. అలోక్ వర్మ తిరిగి నియమితులైన తర్వాత చేపట్టిన దస్త్రాల విషయంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే డైరెక్టర్ విచారణ కొనసాగించాలని అటార్నీ జనరల్‌కు కోర్టు సూచించింది. నాగేశ్వరరావు ను తాత్కాలిక ప్రాతిపదికన నియమించడం పట్ల కామన్ కాజ్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన వ్యాజ్యంపై శుక్రవారం విచారించిన కోర్టు ఈ మేరకు వ్యాఖ్యానించింది. పిటిషనర్ తరుపున వాదించిన ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్...నూతన డైరెక్టర్ నియామకంలో కమిటీ పారదర్శకత పాటించేలా ఆదేశించాలని కోర్టును కోరారు. దీనిపై స్పందించిన కోర్టు...ముందు నియామకం జరగనివ్వండి. తర్వాత నియామక ప్రక్రియలో ఏమైనా అవతవకలు జరగడం, పారదర్శకత పాటించినట్లు అనిపిస్తే కోర్టులో సవాల్ చేయొచ్చని పేర్కొంది. ఈ అంశాన్ని విచారిస్తున్న ధర్మాసనం నుంచి జస్టిస్ ఎన్‌వీ రమణ తప్పుకోవడంతో జస్టిస్ అరుణ్ మిశ్రాతో కూడిన మరో నూతన ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికే జస్టిస్ రంజన్ గోగొయ్, జస్టిస్ సిక్రీ తప్పుకున్న విషయం తెలిసిందే. నాగేశ్వరరావు నియామకం ఎంపిక కమిటీ సిఫార్సుల మేరకు జరగలేదన్న పిటిషన్‌దారుల ప్రధాన ఆరోపణ. అలాగే తాత్కాలిక డైరెక్టర్ నియామకానికి ప్రాతిపదికగా తీసుకున్న అంశాలను సైతం వివరించాలని వారు పిటిషన్‌లో కోరారు.

కేంద్రం రాష్ట్ర విభజనపై ఏపికి ఏమిచ్చింది?

- తాత్కాలిక బడ్జెట్ సమావేశాల్లో నిప్పులు చెరిగిన బాబు

అమరావతి,ఫిబ్రవరి1,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజనలో ఆనాటి నేతలు ప్రస్తుతం పాలనలోఉన్న నేతలు ఏపి ప్రభుత్వానికి అన్నివిధాల సాయం అందిస్తామని ప్రగల్భాలు పలికి నాలుగున్నరేళ్ళుగా విభజన చట్టం హామీలను నెరవేర్చడంలోను ప్రత్యేకహోదా ఇవ్వడంలో కేంద్రం పూర్తిస్థాయిలో విస్మరించిందని ఈ పరిస్థితుల్లో కేంద్రాన్ని క్షమించే ప్రసక్తేలేదని కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి అభాసుపాలు చేస్తూ సీబిఐ,ఈడి దాడులు చేయించి తమమీద అక్రమంగా కేసులు బనాయించినా పోరాటం ఆగదని సీఎం చంద్రబాబు నాయుడు ఆక్రోషం,ఆవేశం,నిస్పృహతో ఆరోపించారు.శుక్రవారం అసెంబ్లీ సమావేశాలకు సీఎం బాబు కేంద్రం నిరసన, తన అభిప్రాయం వెలిబుచ్చుతూ బాబు 40ఏండ్ల రాజకీయ చరిత్రలో ఏనాడు నల్లచొక్కాతో అసెంబ్లీకి హాజరుకాకపోయినా తాత్కాలికంగా నల్లచొక్కా వేసుకొని కేంద్ర విధివిధానాలు ప్రత్యేకించి నరేంద్ర మోదీపై తుర్పారా బట్టారు.కేవలం నరేంద్రమోదీ తనచెప్పుచేతల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకే నిధులు మంజూరు చేస్తున్నారే తప్పా సంబంధిత ప్రాంత ప్రజల సమస్యలపై ఆయన ఆలోచించడం లేదని బాబు దుయ్యబట్టారు.నరేంద్రమోదీ ముఖ్యమంత్రిగా పనిచేసి ఏమి వెలగబెట్టారో ఆరాష్ట్ర ప్రజలకు,దేశ ప్రజలకు తెలుసని బాబు స్పష్టంచేశారు.నరేంద్ర మోదీ గురించి రాష్ట్రంలో ఉన్న నాయకులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు బిజేపి శ్రేణులు పొగడ్తలు చేయడం కాదు.రాజ్యాంగ పరంగా రాష్ట్రానికి ఏమి చేశారో కాని అసెంబ్లీలో ఉన్న ఇరువురు ఎమ్మెల్యేలను నిలదీశారు.కేవలం బిజేపి చంద్రబాబు నాయుడుతోపాటు రాష్ట్రప్రజలను టార్గెట్ చేసుకోకుండా రాష్ట్ర విభజన అనంతరం ఏమి మేలు చేశారని బహిరంగంగా తెలియజేయాలని ఆయన డిమాండ్‌చేశారు.అయితే అధికార దాహంతో తానుగాని తమ పార్టీ శ్రేణులు గానీ ఏనాడు ప్రకటన ఇవ్వడం కానీ ఉన్నది లేనట్లు చెప్పుకోవడం కానీ జరగలేదని ఈ పరిస్థితుల్లో బిజేపి ఏపిలో అధికారదాహంతో నరేంద్రమోదీ,అమిత్‌షాలు రాష్ట్ర పర్యటనకు రావడంపై బాబు ప్రశ్నించారు.నరేంద్ర మోదీ అమిత్‌షాలు రాష్ట్రంలో పర్యటించినంత మాత్రాన ఐదుకోట్ల ఆంధ్రులకు రాష్ట్రానికి చేసిన అన్యాయంపై ఎటువంటి పరిస్థితుల్లో కేంద్రాన్ని నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని ఆయన స్పష్టంచేశారు.అసెంబ్లీ శాసనమండలి సమావేశాలంటే ఇటు రాజ్యాంగ పరంగా,అటు దేవునికి సాక్ష్యమిచ్చే విధంగా ఇవ్వన్ని పవిత్ర సమావేశాలను ఈ సమావేశాలకు వైసీపీ,పలుపార్టీలు బహిష్కరించడంపై బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఏదైమైనా రాజ్యాంగ పరంగా న్యాయబద్ధంగా సమస్యలను పరిష్కరించుకోవాలే కానీ రాజకీయ కోణంలో ఏఒక్కరూ ఆలోచించకూడదని బాబు పేర్కొన్నారు.నూతన రాష్ట్రంలో అన్ని సమస్యలేనని గత నాలుగున్నరేళ్ళలో ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని పరిశ్రమలు,ఐటి కంపెనీలు,కీయా మోటార్స్,దేశస్థాయిలో విద్యా సంస్థలు, తదితర ఎన్నోన్నో నూతన రాష్ట్రంలో తాముసాధిస్తే బిజేపీలో కొనసాగుతున్న ఎమ్మెల్యేలు తమపై చేస్తున్న ఆరోపణలు సత్యదూరమన్నారు. కేవలం తమ పార్టీ చేపట్టిన బృహత్తర కార్యక్రమాలను జీర్ణించు కోలేకనే తమపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.

ఊరడింపా! పరిష్కారమా?

సిఎం హామీపై తిరుమల నిర్వాసితుల అనుమానాలు!

తిరుమల,ఫిబ్రవరి1ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత చిత్తూరుజిల్లాలో తిరుమల కొండపై ఏళ్లతరబడి నివాసముంటున్న స్థానికుల సమస్యల పరిష్కారానికి స్వయంగా చంద్రబాబు ఇచ్చిన హామీపై తిరుమలనిర్వాసితుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నో ఏళ్ళుగా నాయకులు ఇచ్చిన హామీలు పరిష్కరించడంలో విఫలమై పోయారని, తాజాగా ముఖ్యమంత్రి టిటిడి అధికారులకు చేసిన సూచనలు వల్ల ఏమాత్రం లాభంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపధ్యంలో తిరుమలవాసులు తిరుపతిలో చేపట్టిన రిలేదీక్షలు శుక్రవారం మూడవరోజుకు చేరుకున్నాయి. ఎన్నోఏళ్లుగా తిరుమలలో నివాస ముంటున్న నిర్వాసితుల సమస్యలపై అటు ప్రభుత్వం ఇటు టిటిడి నిర్లక్ష్యధోరణితో వ్యవహరి స్తోందన్నారు.




ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎంపి చింతామోహన్

వరుణ దేవుడు పగబట్టాడు: చంద్రన్న కరుణించాడు

సిఎం ఆదేశంతో విడుదలైన గంగ, ఫలించిన ఎస్‌సివి దౌత్యం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల రైతులు వేసిన పంటల్ని కాపాడుకొనుటకు తెలుగుగంగను ఇవ్వాలని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు ముఖ్యమంత్రిని మొరబెట్టుకున్నారు.ఆయన కృషి ఫలించింది. గంగ అధికారులు నీటిని విడుదల చేశారు. శుక్రవారం కండలేరు పూండి కాలువలో నీరు ప్రవహించింది. అధికారులు గంగ కాలువలో వేసిన అడ్డంకులను తొలగించారు. శుక్రవారం ఉదయం 500 క్యూసెక్కులు, మధ్యాహ్నం 300 క్యూసెక్కుల్ని విడుదల చేశారు. దాంతో రైతాంగంలో ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. అయితే ఈ నీరు చాలదని కనీసం 1200 క్యూసెక్కులు విడుదల చేస్తే పది రోజుల పాటు పంటల్ని కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు సమయస్ఫూర్తితో వ్యవహరించాలని మాజీ శాసనసభ్యుడు ఎస్.సి.వి నాయుడు పిలుపు నిచ్చారు.



కేంద్రం ప్రత్యేక నిధులివ్వాలని డిమాండ్

- పునర్వ్యవస్థీకరణ చట్టం అమలుపై స్వల్ప వ్యవధి చర్చ

- మండలిలో వాడివేడిగా చర్చలు కొనసాగిన వైనం

వెలగపూడి,సచివాలయం,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టం అమలుపై శాసనమండలిలో శుక్రవారం జరిగిన స్వల్ప వ్యవధి చర్చలో కేంద్రం సాధారణ నిధులు కాకుండా ప్రత్యేక నిధులివ్వాలనేది మనప్రభుత్వ డిమాండ్‌గా శాసన సభా వ్యవహారాల శాఖమంత్రి యనమల రామ కృష్ణుడు తెలిపారు.మండల వైస్ చైర్మన్ రెడ్డి సుబ్ర హ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాసన మండలి పక్షనేత రామకృష్ణుడు పైవిధంగా సభలో వివరించారు.రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్ సాక్షిగా పునర్విభజన చట్టంలో పొందుపరిచిన అంశాల అమలుపై కేంద్రానికి చిత్తశుద్ధిలేకుండా ఏపిని మోసం చేయడంపై సభ్యులకు వివరించారు.ప్రపంచంలోనే అత్యంత సుందరమైన రాజధాన్ని నిర్మించుకోవాలని అందుకోసం ఆస్థానాలాంటి పలు దేశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సూచించిన విషయాలను గుర్తుచేశారు.మరి ముఖ్యంగా ఢిల్లీని మించిన రాజధాన్ని నిర్మించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిసహకారం అందిస్తుందని పలుమార్లు చెప్పారని తెలిపారు.ప్రధాని మాటలను గౌరవిస్తూ ఏపి ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన పెట్టుకొని ముఖ్యఅతిధిగా ఆహ్వానిస్తే నీరు,మట్టి ఇచ్చి అవమానించారని తెలిపారు.కొత్తగా ఏర్పడే రాష్ట్రాలకు ప్రత్యేకనిధులు ఇవ్వాల్సిన అవసరం ఉండగా కేంద్రప్రభుత్వం కేవలం రూ.1500కోట్లు ఇచ్చి చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేయడం దారుణమన్నారు.ఏపి ప్రభుత్వం రాజధానిలో అంతర్గత రోడ్లు,పార్కులు,తాగునీరు,డ్రైనేజీలకు నిర్మాణాలకు సంబంధించి రూ.48వేల కోట్లు అంచనా ఉండగా కేవలం రూ.1500కోట్లు ఇవ్వడంపై ఆంధ్రులను అగౌరవపరచడమే నని తెలిపారు.అయితే కేంద్రం నిధులివ్వకపోయినా ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లోను ఆపేది లేదని ఎంతఖరైనా రాష్ట్రప్రభుత్వం భరించి దేశానికి గర్వకారణంగా నిలవాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని అందువలనే ఎన్ని అడ్డంకులు ఎదురైన,ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.అదే విధంగా రాష్ట్ర పేద,బడుగు,బలహీన వర్గాలకు మేలు చేసేలా గతంలో ఎన్నడూ లేనిపథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి అందర్ని ఆదుకునే విధంగా ముందుకుళుతుందన్నారు.రాష్ట్ర విడిపోయే నాటికి రూ.16వేలకోట్లు ఆర్థికలోటు బడ్జెట్‌తో పాటు లక్ష 40వేలకోట్లు అప్పులున్నాయన్నారు.గడిచిన 4సంవత్సరాల్లో ఈ అప్పులు రూ.2లక్షల 40వేలకోట్లుకు చేరిందన్నారు.అయితే కేంద్రంనుంచి రావాల్సిన నిధులు లక్షా 19వేల కోట్లు రాష్ట్రానికి ఇస్తే ఈ ఇబ్బందులును ఎంతో తేలిగ్గా అధిగమించగలమని తెలిపారు.ఇప్పటికే అమరావతి రాజధాని నిర్మాణాలను స్ఫూర్తిగా తీసుకొని పలు రాష్ట్రాలు రాజధానులు నిర్మించుకోవాలని ప్రతిపాదనలు పెట్టుకొంటున్న విషయాలు ఇప్పటికే వినవస్తున్నాయని తెలిపారు.ముందుగా పలువురు ఎమ్మెల్సీలు ఏపి పునర్విభజన చట్టం అమలుపై పలు విషయాలను సభలో అధ్యక్షునికి వివరించారు.

మూడో వన్డేలో భారత్ ఓటమి.



సిరీస్ 2-1తో నెగ్గిన మిథాలీరాజ్ సేన

ప్రభాతవార్త స్పోర్ట్స్‌ప్రతినిధి: భారత మహిళల జట్టుతో శుక్రవారం జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్ విజయం సాధించింది. భారత జట్టు నిర్దేశించిన 150పరుగుల విజయ లక్ష్యాన్ని ఆతిథ్య జట్టు 29.2ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను మిథాలీ సేన క్లీన్‌స్వీప్ చేయకుండా న్యూజిలాండ్ అడ్డుకుంది. కాగా, మూడు వన్డేల సిరీస్‌లో ఇప్పటికే మొదటి రెండు వన్డేల్లో మిథాలీసేన విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, చివరి వన్డేలో న్యూజిలాండ్ ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించి మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో అంతరాన్ని తగ్గించింది. ఈమ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా కివీస్ పేసర్ అన్నా పీటర్సన్ (4/21)ధాటికి భారత జట్టు 149 పరుగులకే ఆలౌటైంది. రెండో వన్డేలో హాఫ్ సెంచరీలతో నాటౌట్‌గా నిలిచిన ఓపెనర్ స్మృతి మంధాన, మిథాలీరాజ్‌లు తక్కువ స్కోరుకే వెనుదిరగగా, మిగతా ఆటగాళ్లు ఎవరూ పెద్దగా ఆకట్టుకోలేదు. దీంతో 39 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి టీమిండియా కష్టాల్లో పడింది. ఈ క్రమంలో దీప్తి శర్మ, హెర్మాన్ ప్రీత్ కౌర్‌లు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. నాలుగో వికెట్‌కు 48 పరుగులు జోడించిన అనంతరం హర్మన్‌ను పీటర్సన్ పెవిలియన్‌కు చేర్చింది. ఓవైపు వికెట్లు పడుతున్నా దీప్తి శర్మ (90బంతుల్లో 4ఫోర్లతో 53) అర్ధసెంచరీ చేసింది. ఈ క్రమంలో అర్ధ సెంచరీ అనంతరం దీప్తి శర్మ కూడా పీటర్సన్ బౌలింగ్‌లోనే వెనుదిరిగింది. చివర్లో హేమలత (13), గోస్వామి (12)లు పరవాలేదనిపించారు. కివీస్ బౌలర్లలో పీటర్సన్ నాలుగు, లీ తహుహు మూడు వికెట్లు తీయగా కెర్ రెండు వికెట్లు, కాస్పెరెక్ ఒక వికెట్ తీశారు. అనంతరం టీమిండియా నిరేశించిన 150 పరుగుల లక్ష్యాన్ని 29.2ఓవర్లలో రెండు వికెట్లు చేధించింది. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌లలో సుజే బేట్స్ (57), కెప్టెన్ సాటర్త్ వెయిట్ (66నాటౌట్)లు అర్ధ సెంచరీతో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. కివీస్ పేసర్ పీటర్సన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించగా ఈసిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన టీమిండియా ఓపెనర్ స్మృతి మంధానకు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.



అంత ఈజీ కాదు



న్యూఢిల్లీ: రియో ఒలింపిక్స్ ఛాంపియన్, స్పెయిన్ స్టార్ షట్లర్ కరోలినా మారిన్ లేకపోయినా ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టైటిల్ నెగ్గడం అంత సులువు కాదని భారత స్టార్ షట్లర్ పివి సింధు అభిప్రాయపడ్డారు. ముంబైలో ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు వచ్చిన పివి సింధు మీడియాతో మాట్లాడారు. ముందు జాతీయ ఛాంపియన్‌షిప్ ఉంది. ఆ తర్వాత ఆల్ ఇంగ్లాండ్, అతిపెద్ద టోర్నీల్లో అదొకటి. అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని కోరుకుంటున్నా. నూటికి నూరు శాతం కష్టపడితేనే ఫలితం ఉంటుంది. ఈ ఏడాది మరికొన్ని సూపర్ సిరీస్‌లు కూడా ఉన్నాయి. అనంతరం ఒలింపిక్ క్వాలిఫికేషన్స్ ఉంటాయి. వీటన్నింటికి ఫిట్‌గా ఉండాలని సింధు అన్నారు. ఈ ఏడాది జరిగే ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌కు మారిన్ దూరం కావడంతో భారత షట్లర్ల సింధు, సైనాలకు ఓ సువర్ణావకాశాన్ని ఇటీవలే కోచ్ విమల్ కుమార్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై సింధు మాట్లాడుతూ దురదృష్టవశాత్తూ మారిన్ మోకాలికి శస్త్రచికిత్స జరిగింది. గాయాలు క్రీడల్లో భాగం. మారిన్ లేనంత మాత్రాన ఆల్ ఇంగ్లాండ్ టైటిల్ గెలవడం సులువని అనుకోనని అన్నారు. తొలి 10 నుంచి 15ర్యాంకుల్లో ఉన్న క్రీడాకారిణుల ఆట సమానం. ఒకరు లేకపోతే టైటిల్ గెలవొచ్చని భావించలేం. ఆల్ ఇంగ్లాండ్‌లో ప్రతి మ్యాచ్ కీలకం. చెన్ యుఫెయ్, బింగ్జియావో (చైనా), సుంగ్ హ్యున్ (కొరియా), రచనోక్ (థాయ్‌లాండ్)బాగా ఆడుతున్నారని పివి సింధు చెప్పుకొచ్చారు. మార్చి 6న ఆల్ ఇంగ్లాండ్ టోర్నీ ప్రారంభం కానుంది.

స్వింగ్‌లో కింగ్‌ని : బౌల్ట్



హామిల్టన్: బంతిని స్వింగ్ చేసేందుకు పరిస్థితులు అనుకూలం గా ఉంటే తాను భిన్నమైన బౌలర్ గా కనిపిస్తానని న్యూజిలాండ్ పేసర్ బౌల్ట్ అన్నాడు. భారత్‌తో జరిగిన నాలుగో వన్డేలో 10ఓవర్లు వేసిన బౌల్ట్ 21 పరుగులిచ్చి 5వికెట్లు తీశాడు. టీమిండియాను 92 పరుగులకే కుప్పకూల్చాడు. మ్యాచ్ విజయం తర్వాత అతడు మీడియాతో మాట్లాడాడు. పరిస్థితులు అనుకూలంగా ఉండటం వల్లే ఇలా జరిగింది. గాల్లో బంతి అలా కదలడం చాలా బాగుంది. బంతి స్వింగ్ అవుతున్నప్పుడు నేనో భిన్నమైన బౌలర్‌గా కనిపిస్తాను. నాలుగో వన్డేలో అలాగే అనిపిం చింది. సిరీస్‌ను ఓటములతో ఆరంభించడం చిరాకు పరిచే అంశం. మాకుమంచి నైపుణ్యాలు ఉన్నాయి. వనరులు ఉన్నాయి. అనుకూలంగా ఉన్న రోజు మేం రెచ్చిపోగలం. ఓపెనింగ్ బౌలర్‌గా బౌలింగ్ దళాన్ని ముందుకు నడిపించడం, బ్యాట్స్‌మెన్‌ను తప్పుదారి పట్టించడం నా బాధ్యత. తిరిగి పుంజుకున్నం దుకు సంతోషంగా ఉంది. భారత్‌లో కోహ్లి లేడు. టాప్ ఆర్డర్‌పై ఒత్తిడి పెంచాలన్నది మా ప్రణాళిక. అమలు చేశాం. విజయం సాధించామని బౌల్ట్ అన్నాడు.

అరుదైన రికార్డు...



న్యూఢిల్లీ: భారత మహిళల వన్డే జట్టు కెప్టెన్ మిథాలీరాజ్ అరుదైన రికార్డు నెలకొల్పింది. న్యూజిలాండ్‌తో హామిల్టన్ వేదికగా శుక్రవారం జరిగిన మూడో వన్డేతో భారత్ తరుపున 200వన్డేలాడిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచింది. 1999, జనవరి 25న ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన మిథాలీకి ఇది 200వ వన్డే. భారత్ తరుపు 200వన్డేలాడిన మిథాలీ 51యావరేజితో 6,622 పరుగులు చేసింది. ఇందులో ఏడు సెంచరీలు, 52 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఈ 200వన్డేల్లో 180సార్లు బ్యాటింగ్‌కు వెళ్లిన మిథాలీరాజ్ ఏకంగా 51సార్లు నాటౌట్‌గా నిలిచిన ఆమె ఆరుసార్లు డకౌట్‌గా వెనుదిరిగింది. ఇప్పటికే మహిళల క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌వుమెన్‌గా మిథాలీ కొనసాగుతోంది. బ్యాట్స్‌ఉమెన్‌గానే కాకుండా మిథాలీ వన్డే కెప్టెన్‌గా భారత మహిళల జట్టుకు అనేక అదు భుతమైన విజయాలను సాధించింది. ఆమె నేతృత్వంలో టీమిండియా 122 మ్యాచ్‌లాడగ 75మ్యాచ్‌లో విజయం సాధించింది. ఇప్పటివరకు 85 టీ20 మ్యాచ్‌లాడిన మిథాలీ 2,283పరుగులు సాధించింది. టీ20ల్లోనూ అత్యధిక పరుగులు సాధించిన భారత మహిళా క్రికెటర్ మిథాలీనే కావడం విశేషం. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 28బంతుల ఎదుర్కొన్న మిథాలీ 9 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పెవిలియన్‌కు చేరింది.



శతకాల కరువుకు తెర

సిడ్నీ: క్రికెట్ ప్రపంచాన్ని అద్వితీయ ఆటతో కొన్నేళ్లు శాసించిన ఆస్ట్రేలియా జట్టు ప్రస్తుతం సంధి దశలో ఉంది. ఎంతలా అంటే...ఆ జట్టు ఓ టెస్టు శతకం కోసం 113 రోజులు ఎదురు చూడాల్సి వచ్చింది. భారత్‌తో ఇటీవల ముగిసిన టెస్టు సిరీస్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడినా కంగూరులు ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఒక్క సెంచరీ కూడా సాధించలేకపోయారు.మరో వైపు అదే సిరీస్‌లో పుజారా రెండు, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ తలో శతకం బాదేశారు. టీమిండియా 72ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆ గడ్డపై టెస్టు సిరీస్‌ని గెలిచింది. సొంత గడ్డపై భారత్ చేతిలో సిరీస్ ఓటమితో ఢీలాపడిన కంగారులు... ఎట్టకేలకు మళ్లీ పుంజుకు న్నారు. శ్రీలంకతో కాన్‌బెర్రా వేదికగా శుక్రవారం ఆరంబమైన రెండో టెస్టులో కొత్త ఓపెనర్ జో బర్న్స్ (243బంతుల్లో 26ఫోర్లతో 172బ్యాటింగ్), మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ (204బంతుల్లో 21ఫోర్లు, ఒక సిక్సర్‌తో 161)భారీ శతకాలతో ఆ జట్టు శతకాల కరువు తీర్చేశారు. 2018 అక్టోబర్‌లో ఆఖరిసారి ఉస్మాన్ ఖవాజా ఆస్ట్రేలియా తరుపున శతకం సాధించాడు.ఆ తర్వాత మళ్లీ భారత్‌పై ట్రావిస్ హెడ్‌చేసిన 84పరుగులే ఆ జట్టుతరుపున టెస్టుల్లో అత్యధికం కావడం కొసమెరుపు.

భారత్‌లోనే ప్రపంచకప్

దుబాయ్: ప్రభుత్వం నుంచి పన్ను మినహాయింపు లేకుంటే భారత్‌లో నిర్వహించాలనుకున్న 2021 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 వన్డే ప్రపంచకప్‌లను ఇతర దేశాలకు తరలిస్తామని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ)ని హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ టోర్నీలు భారత్‌లోనే జరుగుతాయని ఐసిసి చీఫ్ దేవ్ రిచర్డ్‌సన్ స్పష్టం చేశారు.




పన్ను మినహాయింపులు ప్రపంచ క్రికెట్‌కు చాలా ముఖ్యం. ఎందుకంటే ఐసిసికి వచ్చే ప్రతి రూపాయి మళ్లీ ఆట కోసమే ఖర్చుపెడ్తాం. ఉదాహరణకు వెస్టిండీస్ జట్లు రెవిన్యూ పొందలేవు. అలాంటి జట్లకు ఐసిసి అండగా ఉంటుంది. ఇక భారత్‌లో నిర్వహించే టోర్నీలకు ఇతర దేశాలకు తరలించే ఆలోచనలైతే లేవు. ఆ సమయానికి భారత ప్రభుత్వం నుంచి పన్ను మినహాయింపు లభిస్తుందని ఆశిస్తున్నాం. 2016లో జరిగిన టీ20 ప్రపంచకప్‌కు భారత ప్రభుత్వం పన్నుల రూపంలో రూ.161.32కోట్లను వసూలు చేసింది. ప్రసారకర్తగా సోని స్పోర్ట్స్ ఈ పన్నులను చెల్లించాకే, మిగిలిన మొత్తాన్ని ఐసిసికి అందించింది. దీంతో తమకు జరిగిన నష్టాన్ని బిసిసిఐ భర్తీ చేయాలని ఐసిసి డిమాండ్ చేసింది. ఈనేపథ్యంలో తమ నష్టాన్ని చెల్లించకపోతే... భారత్‌లో జరిగే మెగా టోర్నీలను ఇతర దేశాలకు తరలిస్తామని హెచ్చరించింది.

అందుకే ఆ గ్రూప్‌లో లేవు...

దుబాయి: ఐసిసి ఇటీవల ప్రకటించిన 2020 టీ20 ప్రపంచకప్ షెడ్యూల్‌పై భారత్-పాకిస్తాన్ అభిమానులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రపంచకప్లఓ దాయాదుల పోరు అంటే అభిమానులకు ఎప్పుడైనా పండుగే. అలాంటి ఈ షెడ్యూల్ లీగ్ దశలో భారత్-పాక్‌ల మధ్య పోరు లేదు. ఇరు జట్లు వేర్వేరు గ్రూపుల్లో ఉండటమే దీనికి కారణం. అయితే దీనిపై కూడా రిచర్డ్సన్ వివరణ ఇచ్చారు.

ఐసిసిపై పిసిబి మండిపాటు

లాహోర్: దక్షిణాఫ్రికా క్రికెటర్ ఆండిలే ఫెహ్లుక్వాయోపై జాతి వివక్ష వ్యాఖ్యలు చేసినందుకు పాకిస్తాన్ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్‌పై ఐసిసి నాలుగు మ్యాచ్‌ల సస్పెన్షన్ వేటు వేయడంలో అర్థంలేదని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) మండిపడింది. తప్పు చేసినట్లు బహిరంగంగా చెప్పడంతో పాటు...వ్యక్తిగతంగా ఆండిలేని కలిసి మరీ సారీ చెప్పినా ఐసిసి అనాలోచితంగా చర్యలు తీసుకుందని పిసిబి చీఫ్ ఇషాన్ మణి విమర్శించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో ఆండిలే బ్యాటింగ్ చేస్తుండగా వికెట్ల వెనుక కీపింగ్ చేస్తున్న సర్ఫరాజ్ 'ఏయ్ నల్లోడా...ఈ రోజు మీ అమ్మ ఎక్కడ కూర్చుంది....? నీకు ఏం కావాలని ఆమెను ప్రార్థించమన్నావ్..?' అంటూ స్లెడ్జింగ్‌కి దిగిన విషయం తెలిసిందే. ఆ వివాదాస్పద వ్యాఖ్యలపై సర్ఫరాజ్ అహ్మద్ బహిరంగ క్షమాపణలు కోరగా...అందరూ అంగీకరించారు. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుతో పాక్‌కి సత్సంబంధాలు ఉన్నాయి. కానీ...ఫెహ్లుక్వాయో ఆ వ్యాఖ్యలపై బాధపడ్డాడని భ్రమించిన ఐసిసి మధ్యలోకి దూరి...సర్ఫరాజ్ అహ్మద్‌పై చర్యలు తీసుకుంది. అన్నీ సర్దుకుపోతున్న తరుణంలో



సస్పెన్షన్ వేయాల్సిన అవసరం ఏంటి...? క్రికెటర్లు ఏమైనా స్కూల్ పిల్లలు అనుకుంటున్నారా...? పిసిబి ఛీఫ్ మండిపడ్డాడు.

పిడబ్ల్యుఎల్ విజేత హరియాణా హ్యామర్స్



నోయిడా: వరుసగా మూడు సీజన్లు రన్నరప్‌తో సరిపెట్టుకున్న హరియాణా హ్యామర్స్ జట్టు నాలుగో సీజన్‌లో మాత్రం మెరిసింది. తొలిసారి ప్రో.రెజిలింగ్ లీగ్ (పిడబ్ల్యుఎల్)ఛాంపియన్‌గా అవతరించింది. ఫైనల్లో హరియాణా హ్యామర్స్ 6-3తో గతేడాది విజేత పంజాబ్ రాయల్స్‌ను చిత్తుగా ఓడించింది. తొమ్మిది బౌట్‌లలో వరుసగా ఐదు బౌట్‌లలో గెలిచి హరియాణా జట్టు ట్రోఫీని ఖాయం చేసుకుంది. విజేత ఖరారు కావడంతో పంజాబ్ రాయల్స్ చివరి నాలుగు బౌట్‌లలో మూడింటిలో గెలిచినా ఫిలితం లేకపోయింది. హరియాణ హ్యామర్స్ తరుపున అలెగ్జాండర్ ఖోట్‌యాన్‌స్కీ (125కేజీలు), అలీ షబనోవ్ (86కేజీలు), కిరణ్ (మహిళల 76కేజీలు), రవి కుమార్ (57కేజీలు),అనస్తాసియా నిచిత (మహిళల 57కేజీలు), తయానా ఒమెల్ చెంకో (మహిళల 62కేజీలు) గెలుపొందారు. పంజాబ్ రాయల్స్ తరుపున బజరంగ్ పూనియా (65కేజీలు), అమిత్ ధన్‌కర్ (74కేజీలు), అంజు (53కేజీలు) నెగ్గారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.